భారతి




భారతి

సాహిత్య
మాస పత్రిక

సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

ఆంధ్రపత్రికా ముద్రణాలయము,
మద్రాసు.

సంపుటము 31 సంచిక 3
మార్చి, 1954.
విడిప్రతి వెల ఒకరూపాయి



ఆంధ్ర ప్రజానీకానికి మా ప్రచురణలు

ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రికద్వారా ఆంధ్ర ప్రజానీకమునకు పరిచయము చేసిన యీ క్రింది ప్రచురణలు మావద్ద చిల్లరగాను, టోకుగాను దొరకును.

రాజూపేద	(మార్క్‌ట్వేన్)	2-0-0
టామ్‌సాయర్	(,,)	2-0-0
హకల్‌బెరీఫిన్	(,,)	2-0-0
విచిత్రవ్యక్తి	(,,)	2-0-0
కాంచనద్వీపం	(స్టీవెన్సన్)	1-8-0

పై ఐదింటికి అనువాదం: నండూరి రామమోహనరావు

అల్లీబిల్లీలోకంలో అమ్మాయికథ 1-0-0

(లూయీకెరోల్) అనువాదం : వి. డి. ప్రసాదరావు

కౌంట్ ఆఫ్ మాంట్..క్రిస్టో (అలెగ్జాండర్ డ్యూమా)

(రెండుభాగములు) ఒక్కొక్క భాగము 3-8-0

అనువాదం : సూరంపూడి సీతారామ్

డాన్ క్విక్‌సెట్ మూలం : సెరివాన్‌టెజ్ 2-0-0

(అనువాదం) విశ్వాత్మల నరసింహమూర్తి

రెండు మహానగరాలు (తెన్నేటి సూరి) 3-0-0

ఆత్మకథ రెండుభాగములు (మహాత్మాగాంధీ)

ఒకొక్క భాగం 5-0-0

శ్రీమద్భగవద్గీత (కా. నాగేశ్వరరావుపంతులు) 4-0-0

ఆంధ్రవాఙ్మయ చరిత్ర 2-0-0

శ్రీ మదాంధ్ర మహాభారతము

ఉద్యోగపర్వము 1-0-0

బసవపురాణము (పాల్కురికి సోమనాథకవి) 4-0-0


ఆంధ్రగ్రంథమాల, మదరాసు 1.

విషయానుక్రమణిక

మార్చి 1954

— ం —





చిత్రకారుడు: శ్రీ వి. సంజీవరావు.



విజయ
ఫాల్గునము

భారతి

సంపుటము 31
సంచిక 3

హిరణ్యాకశ్యపుని దుండగములు

శ్రీ కొమాండూరు కృష్ణమాచార్యులు

మును కనకాక్షకశ్యపులు భూరితపంబొనరించి యంబుజా
సనుని ప్రసన్నుఁ జేసికొని సర్వవిధంబుల చే నవధ్యులై
ఘనతరశక్తి లోకముల గారియ వెట్టి కుబేరగోత్రభి
ద్వనజభవాదిలోకముల దాడులు వెట్టికలంచి రుద్ధతిన్.

నాకవధూపభోగ్యమగు నందనవాటిక దుష్టదానవా
నీకములాక్రమించి సురనిర్ఝరపూరములన్ గలంచి కా
మాకుల చిత్తవృత్తులయి యచ్చరలన్ బలిమిన్ గ్రహించి యా
మూకలు గల్పపాదప సమూహములన్ బెకలించి రుద్ధతిన్.

సురకరిరాజ కుంభముల ఘోరతగిట్టి దృఢైకముష్టి జ
ర్జరిత మొనర్చి పైని సురరాజు కిరీటముఁదన్ని కేశముల్
కరమున బెట్టిమర్చికొని కర్కశ పాశనిబద్ధుఁ జేసి యా
శరవర వీరవాద జయశబ్దములంగొని పోయె వీటికిన్.

పురహరుశూల మా దివిజపూర్వజువక్షముదాకి వర్మపుం
బరుసత విస్ఫులింగకణ పంక్తుల మిట్టిపడం బ్రహాసభా

సురముఖుఁడయ్యె నయ్యసుర, ఘోరతవజ్రశతార పాత భీ
కరముగ దాక వామకరఘాతమునన్ మరలించె నుగ్రతన్.

ఘనతర కోపవేగమున గన్నుల నిప్పులు రాల నంతకుం
డని మొన సర్వలోక భయదార్చిరఖండము కాలదండమున్
గొని దనుజేంద్రుపైన గిరికూట కఠోర గదాభిఘాత సం
జనిత మహాస్ఫులింగ కణజాలముతో నిల గూల్చె నచ్యుతా!

శాసితశత్రుండా యముడు సర్వసుపర్వచమూసమూహ సం
త్రాసము సేయ నాదనుజదర్పమడంగఁగఁ గాలపాశము
ద్భాసిత లీలనెత్తి గళబంధ మహోగ్రత నాక్రమింప బా
హాసిలతాశితాగ్రవలనాహతులన్ దెగవేసె నుద్ధతిన్!

ఆ వైవస్వతు డప్పు డాతనికి దండాధ్యక్షుడై యుండె పా
కావాసాధిపతిత్వముంబడసె హవ్యాస్వాది వైశ్వానరుం
డా వీరాగ్రణి కోశపాలన విధిన్ యక్షేశుఁడుండెన్, మహా
దేవుండాతని పాశుపాల్య విధి నుద్దీపించెనుద్యోగియై!

అసురావాసము నాక్రమించు పితృదేవార్హంబులౌ హవ్యక
వ్యములందానె హరించి లోకములయం దవ్యాహతైశ్వర్య శౌ
ర్యములందెవ్వడు నాకు సాటియని దుర్గర్వాంధుఁడై బ్రహ్మవి
త్తమునిల బుత్రుని ధిక్కరించుచు సభాస్తంభంబు ఘట్టించినన్ !

ప్రాదుర్భవించె నప్పుడు
నీ దివ్య నృసింహమూర్తి; నిర్హ్రాద మహా
నాదాస్ఫోటిత తారా
మేదుర రోదోంతరాళ మిహిరాకులమై!

శతకోటి ప్రతిమాన శాతనఖ దంష్ట్రాటంకపంచాస్యము
న్నతశైలోపమ దివ్యకాయము మహానాదంబు నిర్ఘాతని
ష్పతితాంభోధర బృందకేసర సటాప్రాగ్భారభీమాక్షు మ
ద్భుతమాసీదు నృసింహరూపము కృపాపూర్ణంబు భక్తాళికిన్!

తతపాతాళ మహీధ్రకందర సమాధ్మాతోగ్రగర్జారవ
ప్రతినాదంబు సటావిధూతనిపతత్ప్రస్ఫీత తారాగణం
బతివేల్లద్భ్రుకుటీ భుజంగయుగరోషాగ్నిచ్ఛటాధూమధూ
సితసంధ్యాభ్రము నీ నృసింహ విభవావేశంబు భావించెదన్ !

ఆధునికప్రభుత్వసిద్ధాంతం: హైందవ వేదాంతం

శ్రీ సి. రాజగోపాలాచారి

[illegible]దేశములనుంచి విశేషాసక్తితో విచ్చేసిన పలువురు ప్రముఖులు హిందూమత వేదాంత సారమును మథించి శోధించిరి. ఈ విదేశీయ విద్వాంసుల స్వీయమత సంప్రదాయములకును వారు పరిశోధించిన విషయములకును ఎంత విపరీత వ్యత్యాసమున్నదో గమనించినచో, వారు ఎటువంటి అసాధారణ సూక్ష్మగ్రహణ శక్తి గలవారో బోధపడ గలదు. వారి ప్రజ్ఞాప్రభావములు గొప్పవైనప్పటికీ, సర్వ సమగ్ర విషయగ్రహణమునకు పైజెప్పిన సంప్రదాయ వ్యత్యాసము తప్పక గొప్ప ఆటంక మునక తప్పదు. ఇక మనదేశపు తత్త్వవేత్తల విషయమై ఆలోచించినచో మన విద్వాంసులయందున్న చిక్కేమియన, శిరోజముల లెక్కించెదరు గాని, సిగసొగసు చూడలేరు. నుడి పరీక్ష చేసెదరు గాని సౌందర్యము చూడలేరు. హిందూ వేదాంత తత్త్వము నందుగల లౌకిక పారధర్మ్యలక్షణమును ముఖ్యాంశముగా ముచ్చటించుటయే యీ ప్రసంగములో నా ప్రధానోద్దేశము. ఈ ఆధునిక కాలములో, యీ నవయుగములో, లౌకిక పారధర్మ్యములను బాధ్యతలను సక్రమముగా సమర్థముగా నిర్వర్తించనిచో, మానవ కోటికి అభ్యుదయము గాని అభివృద్ధి గాని అసంభవము. అటువంటి లౌకిక పారధర్మ్యనిర్వహణమునకు తగిన ఆత్మవివేకమును మనుష్యులలో ఉదయింపజేసి వికసింపజేయగల ప్రభావము హిందూమత వేదాంతములో గలదని నా సిద్ధాంతము.

అంతే కాదు. మరొక విషయముకూడ నేను సిద్ధాంతీకరించెదను. ప్రత్యక్ష ప్రకృతిశాస్త్ర పరిశోధనలవల్ల గ్రహించిన సత్యములకును, మతవిశ్వాసములకును పొత్తు కలియక సమన్వయము లేక యుండిన అటువంటి మతసంఘములోని వారి మనః ప్రవృత్తి సవ్యముగా నుండజాలదు. భారతదేశములోని సర్వేశ్వరోపాసనా విధానమున కంతటికి మూలకందమైన వేదాంత తత్త్వము ఆధునికశాస్త్ర విజ్ఞానమునకు చక్కగా పొత్తు కుదిరియున్నది. ఇంత చక్కని పొత్తు ఏ అన్యమత సిద్ధాంతములతో కలియలేదని నేను వాదించుచున్నాను. కడపటి విషయమైనప్పటికి కడు ముఖ్యవిషయ మింకొకటి కలదు.

లోకకళ్యాణమునకు, నియమబద్ధమైన పురోభివృద్ధికి—వర్తమాన యుగములో అట్టి నియమబద్ధాభివృద్ధికి—కావలసిన పరిస్థితులను కల్పించుటకు హిందూ వేదాంత తత్త్వసారమునందుగల స్థిరవిశ్వాసము అత్యంతానుకూలమై యున్నది.

వేదాంతతత్త్వ ఆచరణానురక్తి

భారతదేశములోని సంస్కృతి పరిణామ వికాస పూర్వచరిత్రను గమనించినచో, హిందూ వేదాంతతత్త్వ విషయమై నేను నిర్వచించిన అంశములు అసత్యములుగా కన్పించుచున్నవని ఒకవేళ ఊహించినచో, అందుకు నేను మనవిచేసెడి సమాధాన మొకటి కలదు. ఇటీవలి కాలమందు ఈ హిందూ వేదాంతతత్త్వమునందలి స్థిరవిశ్వాసము కొంత క్షీణించుటయే అందుకు కారణము గాని, ఆ వేదాంత తత్త్వాంతర్గత దోషము కాదు. యుగములో వచ్చిన రాజకీయ పరివర్తనల మూలమున ప్రజ్ఞాసమునకు ఆత్మ మతవిశ్వాసమునకు ఉండవలసిన అనుబంధము భగ్నమైనది. అందువలన యిటీవల గడచిన శతాబ్దములలో హిందూవేదాంతతత్త్వమునందు ప్రత్యక్షాచరణరూపానురక్తి లేకుండ పోయినది. బాహ్యగౌరవ భక్తిప్రపత్తులు మాత్రము ఇంకను మిగిలియున్నవి. నేను వచించినట్లుగా ఈ వేదాంత తత్త్వసిద్ధాంతముల లౌకిక ప్రయోజన ప్రభావముల నన్నింటిని పరీక్షించుటకిప్పుడు మనకు తరుణము లభించినది. మన మతవిశ్వాసముల ననుసరించి యనుష్ఠించి మన జీవితములను తీర్చి దిద్దుకొనుట కనువైన సందర్భావకాశము లిప్పుడు మనకు లభించినవి.

ప్రాచీన భారతవర్షమందు ఏ వేదాంత తత్త్వము నిర్వచించి నిరూపింపబడెనో, అది ఆధునిక వర్తమాన కాలపరిస్థితులకుకూడ ప్రత్యేకముగా ప్రసక్తముగా అనుకూలించగలదని నా దృఢవిశ్వాసము. భౌతికశాస్త్రవిజ్ఞాన వికాసమునుమూలమున ఇప్పుడు లోకములో వర్తించు

చున్న కట్టుబాటులకును విషయపరిజ్ఞానమునకును యీ హిందూవేదాంత తత్వము అత్యంత సమన్వయ శుద్ధిగల్గినదై యున్నది. ప్రపంచములోని ఏయితర మత వేదాంతతత్వమైనను, విశ్వాసమైనను ఇంతటి సమన్వయశుద్ధి కలదికాదని ముమ్మాటికీ నా నమ్మకము. ఆ కారణముచేత వెనుకటి కాలములోకంటె, ఈ కాలములో ఎక్కువ పరిపూర్ణాత్మ విశ్వాసముతో శిరసావహించి ఆచరించుటకు ఈ వేదాంత తత్వ మత్యంత ప్రశస్తమై యున్నది.

ఇంచుమించుగా ఇతరమతము లన్నింటికి, దైవభీతి ఆధారభూతముగా నున్నది. సర్వలోకాధిపతి యొకడు శిక్ష విధించునను భయమునను సరించి ఇతరమతములు ప్రవర్తించుచున్నవి. సర్వలోకాధీశుని ఏకచ్ఛత్రాధిపత్యమునే నమ్మకొని అదియే మనకు దిక్కనెడి సాధారణ ఆత్మ దౌర్బల్య మొకటి కలదు. వేదాంతము వెనుకబడిన పిమ్మట ప్రజలలో మిగిలియున్న హిందూమతావశిష్ట భ్రష్టభాగముల యందు అటువంటి ఆత్మ దౌర్బల్యము అవలక్షణముగా ఏర్పడియున్నది. హిందూ వేదాంతము ధర్మమే జగదాధారభూతమని నిర్వచించుచున్నది. కాని, సర్వలోకాధిపతియొక్క పరిపాలన పాలైయున్నదని నిర్వచించలేదు. న్యాయస్థానముల మూలమున ప్రవర్తింపజేయబడు న్యాయచట్టములను శాసించెడి శాసనకర్తలు నిర్వచించెడి ధర్మమువంటి ధర్మము జగత్తున కాధారముకాదు. ప్రకృతి శాస్త్రరీత్యా నిర్వచింపబడెడి సృష్టిధర్మమే జగదాధారభూతమని హిందూ వేదాంత సిద్ధాంతమై యున్నది.

హిందూమత విశ్వాసము, శాస్త్రవిజ్ఞానము.

భగవద్గీతయందు 9 వ అధ్యాయములోని 4 మొదలు 40 వరకు గల శ్లోకములలో స్పష్టముగా చెప్పబడి యున్నది. సమస్త భూతములును భగవంతునియందంతర్భూతములై యున్నవి. కాని, ఆభగవంతుడు సమస్త భూతమయజగత్తుకు భిన్నముగా అతీతుడైయున్నాడు. సమస్త భూతములకు అతడే మూలకందము - అతడే ఆధారభూతుడు. అయినప్పటికీ అతడు యీ జగత్తు కాదు - దీనికి అతీతుడు. ప్రకృతినే సాధనముగా చేసికొని, అనంతకోటి జీవజాలములను, భూతములను మరల మరల ఉద్భవింప జేయుచున్నాడు. ఈసమస్త భూతములును ప్రకృతి ధర్మమునే ఆధారముగా గలవై ప్రవర్తించునట్లుగా చేయుచున్నాడు. ఈ ప్రకృతి ప్రభావము వల్లనే చరాచర మయజగత్తు ఆవిర్భవించి, దాని మూలముననే, జగత్తంతయు క్రమపరిణామ వికాసమును చెందుచున్నది. ఈ విషయము ఉపనిషత్తులను పరిశీలించినయెడల తేటతెల్లము కాగలదు. సర్వజగత్తుకు మూలాధారమైన ఒక చైతన్యతత్వముయొక్క, స్వయంభువశక్తియొక్క ఆత్మసాక్షాత్కార ఫలిత పర్యవసానమే యీ విశ్వమయజగత్తు అని ఉపనిషత్తులు ఉద్ఘోషించుచున్నవి. నేటి ప్రకృతిశాస్త్రము ఈ ప్రకృతి అంతయును ధర్మబద్ధమని నిర్వచించుచున్నది. ఆ విషయమునే హిందువుల పవిత్రప్రమాణ గ్రంథములు ఏనాడో ఊహించి నిరూపించియున్నవి. అది అఖండమైన ప్రజ్ఞావిశేషము. మహోత్కృష్టమైన ఊహాసామర్థ్యము. దానినే భగవత్ప్రేరిత ఆత్మప్రబోధమని చెప్పినను తప్పులేదు.

జీవశాస్త్రములోను భౌతిక శాస్త్రములోను సూత్రీకరింపబడిన మూల సిద్ధాంతములను ఏనాడో హిందూ వేదాంతశాస్త్ర మూహించి నిర్వచించి యుండెనని వాదించుటలో తప్పు లేదు. ఉపనిషత్తులందు కాన్పించెడి వివిధవిషయ విమర్శ యంతయును కేవలము శాస్త్రవిజ్ఞాన పరిశోధనల ఫక్కిలో నున్నది. పరిశోధన యవసరమనియు సత్యమునే శిరసావహించవలెననియు, ఉపనిషత్తులు నిరంతరముగా నొక్కి వక్కాణించుచున్నవి. అసాధారణ అద్భుత దివ్య మహత్తులను నమ్మ హిందూమత విశ్వాసము ప్రవర్తించుటలేదు. ప్రకృతిశాస్త్రశిక్షణకు విరుద్ధముగా వర్తించుచు, వివిధావసరములకు వివిధ భక్తిప్రపత్తుల నుపదేశించెడి మతవిశ్వాసములు దంభప్రగల్భములుగా పరిణమించగలవు. హైందవ వేదాంత మిట్టి దోషమును దరిజేరనీయదని నా వాదము.

ఈనాడు భౌతికశాస్త్రము ప్రతిపాదించెడి ప్రకృతి సిద్ధమైన పరిణామ సిద్ధాంతము ప్రాచీనుల వేదాంతతత్వమునందేనాడో సూచింపబడి సూత్రీకరింపబడినది. ఈ విధమున భౌతిక శాస్త్రముతో వేదాంతతత్వమును సవ్యముగా సమన్వయించుటకు తగినరీతిని వేదాంతతత్వము ప్రతిచేయబడినది. అదేవిధముగా మానవకోటి అభ్యుదయము నందవలెనన్న హద్దుపద్దులేని పరస్పర పోటాపోటీలతో కూడిన స్వలాభాపేక్షతో వర్తించి వ్యవహరించుట తగదనియు, అటువంటి ప్రవర్తన మానవకోటి అభ్యుదయాభివృద్ధికి అసంగతమనియు మన

ప్రాచీన వేదాంతవిద్యవిశదీకరించియున్నది. మానవుడు తాను నిర్వర్తించెడి ప్రతి వృత్తి కర్మయును తన శక్తి కొలది లోకసంగ్రహార్థము చేయవలసియున్నదనియు, స్వలాభాపేక్షకొరకు కాదనియు, హిందూ ధర్మము శాసించుచున్నది. ఈ ధర్మసూత్ర పర్యవసానముగా ప్రతివృత్తి వ్యాపార కర్మయును లోకసంగ్రహార్థమే యగుటవల్ల గౌరవార్హమైనదే యని భగవద్గీత నొక్కి వక్కాణించుచున్నది. స్వార్థరహితమైన నిష్కామ కర్మ ఏవిధముగా ఉత్కృష్టమైనదో, ఆ పరమార్థమును భగవద్గీత వివరించుచున్నది అంతేకాదు. అట్టి నిష్కామ కర్మయే భగవత్కైంకర్యమనియు, పుణ్యకార్యమనియు ప్రబోధించుచున్నది. దీనినే కర్మయోగమని పరిపాటిగా పల్కుచున్నాము. కాని, పరిపూర్ణముగా దాని పరమార్థమును గ్రహించుట లేదు. విన్యుక్తకర్మాచరణ మంతయును కృష్ణార్పణమని చేయవలెనేగాని, ఆత్మలాభార్థమై చేయవలదని చెప్పబడి యున్నది. ఏ మానవుడైనను స్వధర్మనిర్వహణయందు దీక్షాపరతంత్రుడై దానిని నిర్వర్తించినప్పుడు మోక్షశ్రీని

ఏ మానవుడు తన విన్యుక్త ధర్మమును నిర్వర్తించునో, అట్టి మానవుడు యీ జగత్సంభవ కారణుడైనవానిని, సర్వ జగద్వ్యాపకుడైనవానిని ఆరాధించినవాడగుచున్నాడు. ఏ మానవుడైనను తాను పరధర్మమును నిర్దుష్టముగా నెరవేర్చుటకంటె, స్వధర్మములను అసంపూర్తిగా అనుష్ఠించినప్పటికీ, అదియే ప్రశస్తతరమైనపని. సహజస్వధర్మ నిర్వహణమునందు అనర్థములు కన్పించినప్పటికి అట్టి సహజ స్వధర్మ నిర్వహణమును విడనాడరాదు. మంటవెంట పొగ లెగయువిధముననే ప్రతి మానవజీవితధర్మము వెంట దగిలియుండెడి అనర్థము లేవో కొన్ని యుండక మానవు. ఎవడు నిస్సంగుడై నిర్లిప్తచిత్తుడై స్వలాభాపేక్షావిరహితుడై వ్యవహరించునో వాడే సరియైన సన్యాసి. ఈ ధోరణిలో ఇటువంటి నిస్సంగత్వమునే భగవద్గీత ప్రవచించుచున్నది.

క్రమబద్ధమైన ఆర్థికవిధానము

స్వలాభాకాంక్షతో లోకమందు విలసిల్లిన అర్థపద్ధతి పూర్తిగా అసంతృప్తికరమైనదని తేటతెల్లమగుటవల్ల, అట్టి అర్థపద్ధతి స్థానే మరొక క్రొత్త ఆర్థిక పథకము యీనాడు సర్వే సర్వత్ర వర్తింపచేయబడుటకు ప్రయత్నింపబడుచున్నది.

నూతన ఆర్థికతంత్రమునకు ఆధ్యాత్మిక మూలాధార సూత్రములను భగవద్గీత నిరూపించుచున్నది. ఈ గీతా శ్లోకములనే నేను సంగ్రహించి ఆంగ్లములోనికి అనువదించితిని. కాని, యీ గీతాశ్లోకములను సక్రమముగా గ్రహింపని విమర్శకులు యీ గీతా శ్లోకములన్నియును స్వలాభ స్వప్రయోజనముల కంగీకృతముగా, సర్వదోష పరిహారముగా చెప్పబడినవే యని అనుచున్నారు. సతర్కముగా, సబుద్ధి పూర్వకమైనచో ఆయూహము విడకవాయమునను.

ఆధునిక లోక పరిస్థితులయందు జీవితావసర వ్యయప్రమాణము వృద్ధియైనది. జనసంఖ్యాభివృద్ధివల్ల చిక్కులతో కూడిన పెక్కు సమస్యలేర్పడినవి. ఈ కారణములు గాక, ప్రజానీక మొక పథకబద్ధమైన అర్థపద్ధతికి లోబడి, స్వపరిపాలనా సమర్థమై వ్యవహరించవలెను. ప్రతి వ్యక్తియొక్క వృత్తి వ్యాపార విషయములలో సమష్టిశ్రేయోధికారబాధ్యత ప్రభుత్వమత్యంతము వహించవలెను. ఈరీతిగా అధికారము వహించి నిగ్రహించుటవల్ల, అట్టి పద్ధతి సర్వత్ర జనసంకటముగా నుండవచ్చును. మనఃక్లేశము కలుగవచ్చును. ప్రతి మానవుడు సహజముగా సర్వస్వతంత్రుడై సంచరించవలెనని కోరుచుండును. గనుక, అట్టి అభీష్టమున కిట్టి నిగ్రహము నిరోధకరమై కన్పించును. కాబట్టి మానవుడు స్వతంత్ర వ్యక్తిత్వములో స్వతంత్ర ప్రతిభను ప్రజ్ఞను తన జీవిత వృత్తి వ్యాపారములలో చూపించి, కొంత ఆత్మానందమును పొందగోరుచుండును. అట్టి ఆత్మ స్వాతంత్ర్యమును, ఆత్మ ప్రేరణమును అణచివేయకుండునట్లుగా, అధికారము నములుపరచి ఆర్థిక తంత్రమును నడిపించవలెను. బాహ్యప్రభుత్వాధికారమొకటి వెలుపలనుండి శాసించి నిగ్రహించుచున్న కారణముచేతనే, ఆర్థిక నిగ్రహము వ్యక్తుల కాగ్రహకారణము కాగలదు. ఆర్థిక పథకమును సక్రమముగా నిరూపించి, ఆధ్యాత్మిక చింతానిబద్ధ మొనర్చిన యెడల, నియమబద్ధమైన ఆర్థిక వ్యవహార విధానము వ్యక్తిగతోత్సాహమునకుగాని, వ్యక్తి సంతుష్టికిగాని, వికటించెడి వికృతివిషయముగా నుండజాలదు. పరోపకారచింతతో, లోకసంగ్రహార్థమై, లోకులు ప్రవర్తించి వ్యవహరించవలసిన నియమముల, అందుకు అవసరమైన చిత్తప్రవృత్తిగాని, నియమనిగ్రహములుగాని, ఆత్మవిశ్వాసము వల్లను అంతర్గత సంకల్పశుద్ధివల్లను ఉద్భవింపవలెను.

సమష్టి సామాజిక కృషి యనునది పెక్కు జనులొక్కుమ్మడిగా చేసెడి కృషి పర్యవసానము. అందువల్ల వ్యక్తులు వేర్వేరుగా తమకు తాము ఉల్లాసముతో ఉవ్విళ్ళూరుచు, తమ పనిలో తాము తనివిచెంది తన్మయానందము నందవలెను. లేనియెడల, సమష్టికృషి సఫలము కానేరదు. ఆనందమనునది వ్యక్తికి వర్తించునదే గాని, సంఘమనునది స్వతంత్ర రసానుభవముగల మూర్తి కాదు. కాబట్టి అట్టి అప్రతిహత ఆత్మసంకల్పతేజమొకటి వ్యక్తికి ఏ విధముగా ఏర్పడగలదో ఆ ప్రసక్తి ప్రమేయమును మనము కనుగొని కల్పించవలెను. అట్టి కార్యప్రేరణ కారణము ఆనందకందమై యుండవలెను. భయప్రేరితమైయుండరాదు. కనుక, సవ్యముగా సమర్థముగా యీ వ్యవహార ప్రపంచమును నిగ్రహించుటకు మతవిశ్వాస మత్యంత ప్రధానమనియు, ప్రశస్తమనియు నా వాదము. సమష్టి శ్రేయమునకై కలసిమెలసి కృషిచేయుటయం దానందము నందునట్లొనర్చి జనుల గార్యతత్పరులనుగా చేయగల్గిన ప్రబల ప్రభావము మత విశ్వాసములో మహోత్కృష్టముగా నున్నది. హిందూమత చిత్తప్రవృత్తియొక్క సారసంగ్రహ మీ ధర్మసిద్ధాంతము. ఇది ఏనాడో భగవద్గీతలో బోధింపబడియున్నది.

గడచిన 19 వ శతాబ్దములో అయిరోపా ఖండమునకు ఐశ్వర్యమునిచ్చి భాగ్యభోగ్యముల చేకూర్చినటువంటి **వ్యవహారపథకము** యీనాడు కూడ న్యాయమైనదని వాదించెడివారు అరుదు. వివిధ వ్యాపార వ్యవహారశాఖలయందు వ్యక్తుల స్వతంత్ర వ్యాపార పోటీలకు బదులుగా, సహకార సక్రమ సమష్టి సామాజికకృషి తరతమ గమన వేగములతో సాగవలసియున్నది.

ఈ ఆధునిక ఆర్థిక విధానము స్వలాభాపేక్షా ప్రసక్తినిగాక, తద్విరుద్ధ ప్రసక్తిని పురస్కరించుకొని వర్తించుచున్నది. ఆ కారణముచేత, కేవలము భౌతిక భాగ్యభోగ్యాపేక్షగాక, అందుకు విరుద్ధమైన విశిష్టమైన మరొకయపేక్ష యనగా ఆధ్యాత్మిక మోక్షాపేక్ష ఏర్పడవలసియున్నది. భౌతిక తర్కసూత్రము ననుసరించి దాని నే ప్రమాణముగా స్వీకరించి కమ్యూనిజం తన వాదన సాగించి, స్వసంకల్పములను సాధించవచ్చును. దేశములో విప్లవముగాని, గొప్ప దుర్దశ గాని, సర్వవ్యాప్త సంక్షోభముగాని సంభవించినప్పుడు, మతవిశ్వాసమువంటి ఆవేశమొకటి ప్రజాహృదయము నావరించియుండును నెడ విషయమును విస్మరించుచుందురు. వ్యక్తి స్పర్థా విరహితమైన సమష్టి సంఘటిత ఆర్థికవిధానము కొంతవరకు ఫలప్రదమైనయెడల, దానికి కీలకమైన మూలకారణము, మతోద్ధరణ దీక్షావేశ తుల్యమైన సంకల్పావేశ మొకటి విప్లవ ఫలితముగాగాని ఘోర సమర ఫలితముగాగాని ప్రభవించవచ్చును. అట్టి సమయావేశ మేర్పడినప్పుడు స్వార్థ చింత అంతరించును. ఇటువంటి సంకల్పావేశము, మత విశ్వాసమునకు సమముగా, దానికి బదులుగా, తాత్కాలిక ప్రభావముకలదై పనిచేయవచ్చును. కాని, అది స్థిరముగా చిరకాలముండెడిది కాదు.

మతాసహ్యం: అది ఆత్మవినాశకరం

వ్యక్తిగతమైన సొంత వ్యాపార లాభాపేక్షలతో పోటాపోటీలతో యారంభమందు అయిశ్వర్యప్రదమై వర్థిల్లిన ఆర్థిక విధాన ఫలితముగా, సంపద సమ విభాజ్యముగాక, అసమ విభాజ్యమైనది. అటువంటి ఆర్థికపరిస్థితిలో, అధికధనాఢ్యులకు అల్పధనాఢ్యులకంటె ఎక్కువ శక్తి ప్రభావము కలవారగుటకు కారణము, ఆ హెచ్చుతగ్గులవల్లనే సిద్ధించుచున్నది. ఎత్తయిన ప్రదేశమునుండి క్రిందికి జలపాతమువలె నీరు ప్రవహించుచున్నప్పుడు, ఆ నిమ్నోన్నత తారతమ్యమువల్లనే ప్రవాహము ప్రచండశక్తిగలదై విద్యుచ్ఛక్తి నుద్భవింప జేయుచున్నది.

అటువంటి ఆర్థికవ్యవస్థమూలమున లభించెడి శక్తిప్రభావము కూడ అటువంటిదే. కొందరు జనులు నిర్ధనులై దరిద్రులై ఒకే రాజ్యములో గాని వేరొక రాజ్యములో గాని బ్రతుకుచుండవలసివచ్చును. సామ్యమైనంతవరకు అన్యరాజ్యములోని ప్రజలే అవిధముగా పేదలైయుండుట వీలైన వ్యవహారము. వారు అవిధముగా పీల్చి పిప్పిచేయబడినవారగుటమూలమున, వారి కెదురుగా మరొకచోట లక్ష్మి తాండవించుటకు సాధ్యమగుచున్నది. కాని, యీ కాలములో ప్రజాదారిద్ర్యము లజ్జావహము. స్వదేశములో నే కొన్ని వర్గములవారు దరిద్రులైయుండినప్పటికీ, మరొక సీమలో నివారే కృశించుచుండినప్పటికీ, దారిద్ర్యమనునది యుండుట సిగ్గుచేటు. అంతే కాదు. ఇతర జనులదరిద్రస్థితి నే తనకు తగినతరుణముగా పురస్కరించుకొని, స్వలాభైశ్వర్యముల గడించి ధనవంతుడగుట ఘోర నేరముగా పరిగణింపబడుచున్నది.

సంపదను సాధించి సమకూర్చినప్పుడు, అందు మూలముగా, అన్యత్ర కలిమిలేముల తారతమ్యము గాని హైన్య దైన్యములు గాని జనుల కేర్పడకుండునట్టి సిద్ధాంత మిప్పుడు సర్వసమ్మతమై యున్నది. వర్గ వ్యత్యాసము లుండకతప్పదనియు, దురదృష్టుల దైన్య మనివార్యమనియు అట్టిది సహింపవలెననియు వాదించుట కిప్పు డవకాశములేదు. వ్యక్తిగతమైన పోటాపోటీ వ్యాపారము యంత్రీకరణములో ఆపస్థతి, అంతర్గతముగా సాగుచున్నను బాహాటముగా సాగుచున్నను, అది బలవంతులదే రాజ్యమనెడి జాంగల జంతు వర్తనమునకు ప్రతిగా నున్నది.

మనకబ్బిన సౌఖ్యములను ఇతరుల కర్పించి మిన్నకుండుట యుక్తతరము కాదు. ఎవరి శక్తి కొలది వారు కృషిచేసి ఎవరి యుక్తిని వారు సాధించుకొనవలెననియు, ఒక వ్యక్తి చేసెడి కృషిలో వేరొక వ్యక్తికి ప్రసక్తి లేదనియు, అది ప్రవేశింపరాని పవిత్ర ప్రదేశమనియు, భావించుట యిప్పుడు భావ్యము కాదు. సంఘ సమష్టి క్షేమలాభముల దృష్ట్యా, వ్యక్తిగత పరిశ్రమయం దితరులు జోక్య ప్రవేశములు గల్పించుకొనుట యీనాడు లోక సమ్మతమే గాక, బహుధా విధాయకమగుచున్నది.

ప్రాత ఆర్థిక సిద్ధాంతములను నిర్మూలించి, విశ్వశ్రేయస్సే సర్వాధారసూత్రమని ప్రవర్తింపజేయుటకును, వ్యక్తిస్పర్ధ వ్యాపార రహితముగా సంఘమును పునర్నిర్మాణము చేయుటకును, కాలకర్మవశమున కంకణబద్ధులై అట్టి ఉద్యమ నాయకులై నడిపించినటువంటి పురుషులు కొందరు తమ తంత్రమునకు వాటమైన యవకాశమొకటి ఎట్ట ఎదుట కన్పించిన తోడనే, అట్టి అవకాశమును ఉపయోగించుకొనవలెనను భ్రమలో పడిరి. దారుణమైన విప్లవమును రెచ్చగొట్టుటకు వీలుగా, జనులలో మున్ముందుగా, అసంతుష్టి కొంత ఏర్పడవలెనని వారు గ్రహించిరి. కాని, మతవిశ్వాస మనునది జనులలో ఆత్మసంతుష్టిని పెంపొందించుచుండును. కనుక వారు మత వ్యవస్థనుకూడ నిర్మూలించుటకు పూనుకొనిరి. మత విశ్వాసము ప్రజలను ప్రమత్తులనుగా జేసెడి నల్లమందు వంటిదనియు, ప్రాత ఆర్థిక వ్యవస్థ కిదియొక అంగమనియు, వారు వాదించిరి. సర్వసమత్వవాదులు అవిఘ్నముగా ప్రజలకున్న పారలౌకిక చింతను పరిమార్చుటకు పూనుకొనిరి. వారి ప్రయత్నము ఫలప్రదము కాజాలదనియే ఆశించెదముగాక! మానవ జీవిత వ్యాపారమును స్వార్థరహిత మొనర్చునట్టియు, వ్యక్తిగత స్వలాభాపేక్షకంటె లోకశ్రేయమునకే జీవితప్రవృత్తిని కేంద్రీకరించునట్టియు ఆధ్యాత్మిక తత్త్వమును వారు నిర్మూలింప సంకల్పించిరి. జీవితములో సంభవించెడి దురవస్థలను ఓర్పుతో భరించుటకు మతవిశ్వాసము స్త్రీపురుషుల కుపకరించుచున్నది. ఉచ్చనీచ తారతమ్య వ్యత్యాసములను మానవులు మత విశ్వాసమువల్లనే భరింపగల్గుచున్నారు. మానవులలో స్థాయీభేదవ్యత్యాసములు అంతర్థానము కావలెను గనుక, అట్టి తారతమ్యస్థితిని భరించి సహించుటకు సాయమొనర్చెడివన్నియు అంతరించవలెననిరి. అందువల్ల, మతమనెడి వ్యవస్థ హతము కావలెనని వారు నిశ్చయించిరి. దీనిని బలప్రయోగమువల్లనైనను, లేదా, ఇతర సూక్ష్మతంత్రోపాయ ప్రభావమువల్లనైనను నెరవేర్చవలెననిరి.

ఈ స్వార్థరహిత నూతన ఆర్థిక వ్యవస్థను సముష్టించి దాని చేయూత నొసంగెడి మతవిశ్వాసమును నిర్మూలింప నిశ్చయింపబడినది. కాని స్వలాభాపేక్షా రహితముగా సంపద్వృద్ధి చేయవలెనను నూతన ఆర్థికసిద్ధాంతమును బలపరచగల్గినట్టి వంటిది నిజముగా పారలౌకిక చింతగల్గిన మతవిశ్వాసమే గాని మరొకటి కాదు. ఇట్టి మతవిశ్వాసమును నిర్మూలింపవలెననెడి ఉద్యమము, యీ ఆర్థిక విప్లవములో చేర్చబడిన అనవసర కార్యక్రమముగా నున్నది. ఇట్టి ప్రయత్నము, ఇట్టి ఉద్యమము, కేవలము ఆత్మసంకల్పవిఘాత చర్యయై యున్నది. అట్టి మత విశ్వాస నిర్మూలనమువల్ల కలిగెడి దుష్ఫలితములను పైకి కన్పించనీయకుండ, ఆర్థిక విప్లవావేశములోనవి మరుగుపడు నట్లొనర్చుచున్నారు. కాని, ఆ మత విశ్వాసమున కీయావేశము సుస్థిరమైన ప్రత్యామ్నాయము కాజాలదు. ఈవిధమైన విప్లవావేశములో ఒక వర్గము యెడల మరొకవర్గము స్థిరస్థాయిగ ప్రతికక్షిభావమును వహించుట గాని, స్త్రీపురుషు లట్టివీరావేశముతో సదా ప్రవర్తించుట గాని సాధ్యమయ్యెడి పని కాదు. ఆరీతిగా సదా సంచరించుచుండవలెననెడి సంకల్పముకూడ వారికి లేదు. అందువల్ల కొంతకాలము జరిగినపిమ్మట స్వార్థరహిత సంపద్వృద్ధిని ప్రోత్సహించు నిమిత్తమై, జనులకు ఏవో కొన్ని స్వప్ర

ప్రయోజనావకాశములను తాత్కాలిక సమాధానార్థమై కల్పించుట అవసరమగుచున్నది.

వెనుకటి ప్రాత ఆర్థికవ్యవస్థకు ఏ స్వలాభాకాంక్ష ఆధారభూతమై యుండెనో, దానినే ప్రచ్ఛన్నరూపములో సాగించుటకు తిరిగి అనుమతింపబడుచున్నది. స్వార్థతత్వమును నిర్బంధివిధిగా అమలుపరచుటకు సాధ్యముకాదు. స్వార్థరహిత తత్వమును కేవలము ప్రభుత్వవర్గపు మెలకువవల్ల అమలుపరచుటకు సాధ్యముకాదు. అధికారుల అజమాయిషీ, క్రమక్రమముగా క్షీణించెడి స్వభావముకలది. అట్టి అధికార ప్రభావము అడుగంటుచున్నప్పుడు, ప్రజలకు కొన్ని స్వలాభాపేక్షలను గుప్తముగా గూఢముగా కల్పించవలసివచ్చును. మరొక సమాధానపద్ధతి లేదు. ఇదివరకు వ్యక్తిగత లాభప్రయోజనమే లోకవ్యవహార ధర్మసూత్రముగా బాహాటముగా అంగీకరింపబడెను. కాని, యిప్పుడు ఆ పద్ధతినే ప్రచ్ఛన్నముగా ప్రవర్తింప జేయనగును.

క్రియాశక్తి

"సంఘము" అనునది ఏకవచన ప్రయోగముగా నుండినప్పటికి, ప్రత్యక్షస్వరూపములోను, మానసిక ప్రవృత్తి విషయములోను, అది బహువచనార్థకమైన సమూహవాచకము. మానవు లనేకులు చేరినప్పుడు సంఘమేర్పడుచున్నది. అట్టి సంఘములోని ప్రతి మానవుడు తన ప్రత్యేక విశిష్టవ్యక్తిత్వమును గోల్పోజాలడు. మనము పరార్థచింతతో సమహితత్వము నెంత సాధకము చేసినప్పటికి, వ్యక్తియొక్క ప్రత్యేకత్వమును ప్రత్యగాత్మను రద్దుచేయజాలము. ఈ మూలసిద్ధాంతమును మన మంగీకరించిన పిమ్మట, సార్వజనిక సమష్టిశ్రేయమున కనువర్తించునట్లుగా, ప్రతి మానవుని వ్యక్తిత్వము, భావములోను బాహ్యప్రవర్తనలోను, ఏరీతిగా సదా సజీవమైయుండునట్లు చేయగలము? ఉపనిషత్ప్రతిపాదితమైన వేదాంతమార్గమునే అనుసరించినటువంటి భగవద్గీతలో నిర్వచింపబడిన జీవితధర్మప్రకరణము పైప్రశ్నకు ప్రత్యుత్తరమిచ్చుచున్నదని నేనిపుడు నిరూపించుచున్నాను. బాహ్యప్రభుత్వభటుల భయము కంటె, ఎక్కువ సమగ్రమై, గూఢచారుల రహస్యాన్వేషణకంటె హెచ్చుగా "జాగ్రత! జాగ్రత!" యని ప్రబోధించగలిగినదై, వర్తించెడి అంతర్యామిశాసనమొకటి మతవిశ్వాసమువల్ల ప్రజా హృదయములో వర్తింపజేయబడును. ప్రభుత్వాధికారుల అజమాయిషీలకు, నిర్బంధ విధానములకు ప్రత్యామ్నాయముగా మత సంబంధమైన ఆత్మప్రబోధమును ప్రవర్తింపజేయుటలో నీపరమరహస్యమైన పరమహంసక్రియ యిమిడియున్నది.

హిందూమతములోనున్న యొక విశిష్ట లక్షణమును వివరింప దలంచితిని. ఇతర మతములం దెందును లేని విశేషలక్షణ మిది. అది భగవచ్ఛక్తిని గురించిన విశిష విస్పష్ట సిద్ధాం
తాను ఆరాధించెడి, తాను ఉపాసన చేసెడి, ఇష్టదైవము యొక్క నామరూపము లెట్టివైనను, యితరులు తదితర దైవముల నారాధించి-ఉపాసించకూడదని హిందువైనవాడు నిరసించి నిషేధింప వీలులేదని, హిందూమత సనాతన సంప్రదాయము శాసించుచున్నది: తన యిష్టదేవమును కొండమీది కెక్కించవచ్చు. తన యిష్టదైవమును గొంతెత్తి కీర్తించవచ్చు, కాని, పరరూపుల పెర పేరుల బరగు దేవతలయందు సత్యము లేదనిగాని, దేవాంశ లేదనిగాని దూషించరాదు. ఇటువంటి సహనము హిందూమత సుస్థిర సంప్రదాయముగుటవల్ల, యీ సర్వతత్వ సంకలిత ప్రపంచమందు, సంఘ సంక్షోభములేకుండ, భక్తి తత్పరుని భక్తి విశ్వాసము అతని ఆత్మవికాసమునకు అంతః సాక్షి ప్రబోధమునకు సాధనభూతము కాగలదు. హిందూమతము ఎంత పురాతన సనాతనమతమో, అంతటి నవయౌవనానుకూల వర్తనతత్వము కలదై యున్నది. తరచు పారాయణ చేయబడెడి భగవద్గీతా ప్రముఖశ్లోకములందు 4, 7, 9 అధ్యాయములలో హిందూమతముయొక్క యీ మహోత్కృష్టతత్వము నొక్కి వక్కాణింపబడియున్నది. ఆరాధనవిధానము లెన్నివిధములైనను, అవి యన్నియును భగవంతుని చెంతకే దారి చూపును.

మానవులు భగవంతుని ఏరూపమున గొల్చినప్పటికి, వారిపై భగవంతుడు కృపజూపునని భగవద్గీతలో బాహాటముగా నిర్వచింపబడెను. మానవు లేవిధముగ

యీశ్వరోపాసన చేసినప్పటికి, వారందరును యీశ్వరునే చేరగలరని గీత యుద్ఘోషించుచున్నది. గీతాప్రవచనకాలమందు ప్రవర్తించుచున్న బహువిధారాధనవిధానముల కన్నింటికిని పరమావధియొక్కటే యని గీతలో ప్రస్తావింపబడెను. సర్వవ్యాప్త సూత్రముగా నిర్వచింపబడిన యీ మహావాక్యము నేడు వెలసిన ప్రతిమతమునెడలను వర్తించును.

హిందూమతమునెడల అచంచలమైన విశ్వాస మేర్పడుటకు కారణభూతమైన యీ పరమ ధర్మసూత్రమును పురాతనకాలమున హైందవ యోగిపుంగవు లేరీతిగా గ్రహింపగల్గిరో యొక్కింత పరికించి యోచించినయెడల, విస్మయానందముతో భక్తిప్రపత్తితో తన్మయులము కాక మానము. మన పూర్వుల నుండి మనకు సంక్రమించిన యమూల్య రత్నమిది యని కొనియాడదగిన యీ మహోత్కృష్ట జీవిత ధర్మోపదేశము ప్రపంచ శాంతికి ప్రజాభ్యుదయమునకు లోకకల్యాణమునకు ఆత్మవికాసమునకు అమోఘ తారక మంత్రము.

నిస్సంగత్వము

దీనినంతను ఆమోదించవచ్చు. కాని, నిస్సంగత్వ విషయమేమిటియని సంశయాత్ముడు ప్రశ్నించవచ్చు. కర్మసిద్ధాంతము మాట ఏమిటి? నిరంతర కృషిని ఎడతెగని పనిపాటులను చేయవలెననియు, సాంఘిక బాధ్యతా నిర్వహణ మవశ్య కర్తవ్యమనియు చాటించుచున్న యీనాటి కార్మిక యుగధర్మమునకు, కర్మసన్యాసము నుపదేశించెడి మతము గాని, జరుగవలసినది జరుగకమానదనెడి యద్భవిష్యవాదుల నిస్పృహా తత్వబోధాన్విత మతము గాని, ఏరీతిగా అనుకూలించి అక్కరకు రాగలదు? మున్ముందుగా ఒక్క విషయమును నేను మనవి చేయవలసియున్నది. మానవులు తమ జీవితవ్యాపారముల నన్నింటిని విడనాడుకొని మౌనులై జోగులై ముక్కుమూసికొని కూర్చుండవలెనని హిందూ వేదాంత ముపదేశించుటలేదు. హిందూమతము నిస్సంగత్వమును బోధించుచున్న మాట నిజమే. కాని, ఆధునిక నవయుగ పౌరధర్మములకు హిందూమత మనుకూలించదని వాదించెడివారు సూచించెడి, ప్రస్తావించెడి నిస్సంగత్వమును మాత్రము హిందూమతము బోధించుటలేదు. దుర్భ్రమలను మిథ్యా వ్యామోహములను విడనాడవలెనని బోధించుచున్నది. రాగపాశబద్ధులమై యుండరాదని వేదాంతము లోకమునకు వెల్లడించుచున్నది.

వేదాంతతత్వము మనకు బోధించునది ఆత్మవికాసమార్గము. మన ముఖ్య జీవితాభీష్టములయొక్క నిజతత్వమును నిరూపించుచున్నది. నిర్వ్యామోహత్వావశ్యకతను నొక్కి వక్కాణించుచున్నది. మనకు యీనాడు కలుగుచున్న ధర్మసందేహములు నాడే శ్రీకృష్ణునకు నివేదింపబడినవని వర్లుగా భగవద్గీతయందు ఈ విషయములన్నియు విపులముగా వివరింపబడి పలుమారు ప్రస్తావింపబడెను. బుద్ధిని లగ్నము జేయవలెననియు అసంగత్వము అవసరమనియు చెప్పబడెను గాని సన్యసింపవలెనని చెప్పబడలేదు. ఏ పని చేసినప్పటికి, వ్యామోహ రహితముగా నిస్సంగత్వముతో నిర్వర్తింపవలెనని భగవద్గీతయందలి ప్రతి యధ్యాయమునందును జపింపబడి యున్నది. ఆ శ్లోకముల నిచట ఉదాహరించవలసిన అగత్యము లేదు. ఈ విషయమై సందేహావకాశము లవలేశము లేదు. భోగవాంఛలును భోగలాలసత్వమును పరస్పర సమష్టి శ్రేయోభివృద్ధికై కృషిచేయుటకు ఆటంకములు గనుక, అట్టి ఆటంకములను అవరోధములను తొలగించవలెనని ఉపనిషత్తులును భగవద్గీతయును ప్రబోధించుచున్నవి. ఈ భోగలాలసత్వమే అనగా కామమే బుద్ధిని భ్రమ ప్రమాదములకు పాల్పడజేసి, క్రోధమును, చిత్తసంక్షోభమును, ఆవేదనను, ఆక్రోశమును కల్పించుటకు కారణభూతమగును.

ఆపర్మప్రాయముగను పౌరుడు తన విధ్యుక్త ధర్మములను విధులను నిస్సంగుడై నిష్కాముడై నిర్వర్తించవలెను. అతని జీవితచర్యలన్నియును స్వప్రయోజన స్వలాభమునకుగాక విశ్వశ్రేయమునకై సమర్పితములు. అదియే గీతలలోని మహోపదేశము. అట్టి యుత్కృష్టోపదేశమువల్లనే, అది వేదాంత తత్వ సంప్రదాయమున కొంతటి ప్రమాణ గ్రంథమో, నేటి నవనాగరిక యుగములోకూడ అంతటి ప్రసిద్ధగ్రంథమై యున్నది. సర్వజగదాధారమైన మూల సత్యమును ఉపనిషత్తులుపదేశించుచున్నవి. అట్టి ఉపనిషదుద్భవామృతమునుండి, వర్తమాన కాలపౌరులకు అచంచలమైన ఆత్మస్థైర్య మొకటే ఆవిర్భవించగలదు. దాని కనుపానముగా భగవద్గీత ప్రబోధించెడి నిష్కామ స్వధర్మాచరణనిష్ఠనుకూడ అనుష్ఠించినయెడల ప్రతిపౌరుడును లోకోద్ధారకుడై ధర్మ ప్రతిష్ఠాపన కవతరించిన పరమేష్ఠివలె వెలయగలడు.

ఈ వేదాంతతత్వమే, ఇట్టి మతోపదేశమే, గాంధిమహాత్ముని నిర్విరామ జీవితకృషిని లోక

కళ్యాణమునకు దివ్యసిరాజనముగా సమర్పించుటకు సాధనభూతమైనది. ఆయన జీవితము నిర్భయముగా, నిశ్చలచిత్తముతో నిరంతర మానవసేవానిమగ్నమై సాగుటకే వేదాంతసారప్రబోధమే ప్రబల కారణము. ఈ విషయమై ఘంటాపథముగా గంటలకొలది వాదించుటకంటె ఆధునిక లోకచరిత్రయందు కన్పించెడి యీ పవిత్ర చరిత్రయనెడి ప్రత్యక్ష ప్రబల నిదర్శన మొక్కటియే చాలు.

ఇక కర్మసిద్ధాంత విషయమై విమర్శింపవలెను. కర్మకును తత్ఫలితమునకును గల కార్యకారణసంబంధ మొక ప్రబలప్రకృతి ధర్మసూత్రము. ఆ ధర్మసూత్రమును ఆధ్యాత్మిక విషయములకుకూడ వర్తింపజేయుటయే హిందూమతము ప్రతిపాదించెడి కర్మసిద్ధాంతమై యున్నది. పాంచభౌతిక జడప్రపంచములోగాని మానసిక ప్రపంచములోగాని నీవు చేసిన పనుల ఫలిత పర్యవసానములనుండి నీవు తొలగి మెలగుటకు వలనుపడదు. భౌతిక దేహమే మనకుగల సర్వస్వమనుటకు వీలులేదు గనుక, యీ దేహములో అనశ్వరమైన అక్షయమైన ఆత్మతత్త్వ మొకటియున్నది గనుక, అదియు మానవున కొక స్థాయిని కల్పించుచున్నది గనుక, ఉపాధు లెన్ని మారినప్పటికి, ఈ జన్మ పారంపర్యమునకు మరణకారణమున కార్యకారణ సంబంధ విరమణ అసంభవము. తన మానసిక దైహికవ్యాపార ప్రవర్తనలవల్ల మానవుడనుక్షణము తన మూర్తిని తానే తీర్చి దిద్దుకొనుచున్నాడు. మరణముతో అతడు శూన్యమగుటలేదు. కాని తన జీవిత వ్యాపారకర్మలవల్ల తనకు తానే పరికల్పించుకొన్న మరొక ఉపాధిలోనికి ప్రవేశించును. ఇదే హిందూసిద్ధాంతము. దీనిని మీరు అంగీకరించవచ్చు; నిరాకరించవచ్చు - లేదా మార్గాంతర సిద్ధాంతముల నన్వేషించవచ్చు. ఈ కర్మసిద్ధాంతమును అంగీకరించినట్లయితే, పౌరుడైన ప్రతి మానవున కది కల్పించెడి స్వీయధర్మ నిర్వహణబాధ్యతా పరిజ్ఞానము మహోత్కృష్టము.

విశ్వకారణమును గూర్చియు, విశ్వలక్షణమును గూర్చియు తర్కించి ఎంత తడవు వాక్యార్థములు చేసినను, సర్వసహేతుక సంశయ విచ్ఛేదకరమైన సమాధానమునుగాని సిద్ధాంతమునుగాని ప్రతిపాదించుట సాధ్యముకాదు. మన జ్ఞానము విధిగా సంకుచితము స్వల్పము పరిమితము కనుక అపరిమితము అనంతము అయిన దానిని గురించిన అగాధ విషయములను మర్మములను గ్రహించి వివరింపజాలము. మానవ వ్యక్తిత్వమునకు మూలకీలకము ఆత్మయని అంగీకరించినయెడల ప్రకృతి శాస్త్ర సూత్రములకు హిందూమత కర్మసిద్ధాంతము సమన్వయమైనరీతిగా మరొక మత తత్త్వమేదియును సమన్వయము కాజాలదు. జగత్తునందలి శక్తియంతయును అనశ్వరమనెడి అక్షయశక్తి సూత్రమును భౌతిక శాస్త్రము ప్రతిపాదించుచున్నది. ఈ అక్షయ శక్తి సూత్రమునే నైతిక ప్రవృత్తికి గూడ హిందూమత కర్మ సిద్ధాంతము వర్తింపజేయుచున్నది. కర్మ సిద్ధాంతముగాని, అక్షయశక్తి సూత్రముగాని విశ్వవ్యాప్తమైన జగదేక ధర్మముయొక్క భిన్నకళలై యున్నవి.

యద్భవిష్యవాదము

స్థిరమైన దైవనిర్ణయము ననుసరించి యీ జగత్తు సంభవించుచున్నదనియు, మనము చేయగలిగిన దేమియు లేదనియు, మన భవిష్యత్తు ఎట్లున్నదో అట్లే జరుగక తప్పదనియు వాదించుట యద్భవిష్యవాదము. పశ్చిమ దేశములో వెలసిన యద్భవిష్యవాదమునకు యీ కర్మసిద్ధాంతము సమమని భావించుట దుర్భ్రమ. యద్భవిష్యవాదమును విశ్వసించుటవల్ల మానవునకు స్వయంకృషియందు విశ్వాసము శూన్యమగును. ప్రకృతి ధర్మసూత్రములకు అట్టి తత్త్వము అశాస్త్రీయమై అయుక్తియుక్తమగును. కాని, హిందూ వేదాంతమునందు బోధింపబడిన విధినిర్ణయవిధానము అట్టిదికాదు. ఒక కారణమువల్ల ఒక కార్యము జరుగుచున్నదనెడి, సుస్థిర అచంచల కార్యకారణసిద్ధాంతమే యీకర్మసిద్ధాంతము. భౌతిక జగత్తులోని స్థావరజంగమపదార్థములగూర్చి న్యూటను పండితుడు ఆ సిద్ధాంతమునే స్పష్టీకరించియున్నాడు. వేదాంతశాస్త్రము ఆ సిద్ధాంతమునే ఆత్మగతిగమనమునకు వర్తింపజేయుచున్నది. ఒక పనిని చేసి, దాని ఫలితములనుండి తప్పించుకొనుటకు సాధ్యమగునా? ఒక ఫలిత పర్యవసానమును ఆశించెడివాడు, ఆ ఫలితమును చేకూర్చగల కార్యము నొకటి చేయవలసియుండును. అట్టి కార్యమును చేయనివాడు అట్టి కార్యఫలితము నాశింపజాలడు. ఒక తలంపుగాని, చర్యగాని, సంభవించినప్పుడు, దాని సహజసిద్ధ ఫలితమునుండి తప్పించుకొన సాధ్యముకాదు.

ఇదే కర్మసూత్రము. మేజస్ట్రేటును చూచి భయపడుటవల్ల గాక, ఈ అప్రతిహత న్యాయశాసనమును జ్ఞప్తియందుంచుకొనుటవలనే ప్రజలు తమ పౌరధర్మములను విధులను నిర్వర్తించుచు, నిషిద్ధ విష

యనులవల్ల వైరాగ్యలంపటము, యీ కర్మసిద్ధాంతమును శిరసావహించి యనుసరించుట శ్రేయస్కరము కాదా?

కర్మసిద్ధాంతము ఆత్మస్వాతంత్ర్యము లేదని త్రోసివేయుటలేదు. స్వతంత్ర స్వయంప్రేరణ శక్తి గాని, స్వయంకృషి గాని నిరర్థకమని కర్మసిద్ధాంతము త్రోసివేయుట లేదు. పైగా మిక్కిలి స్వాతంత్ర్యమునకు, స్వేచ్ఛాకృషికి సంపూర్ణాభయహస్తము నిచ్చుచున్నది. నీవు తలంచు తలంపులు, నీవు పలికెడి పలుకులు, నీవు చేసెడి చేతలు, నీకు నీవే నిష్ఠమై వర్తింపజేసికొను నిగ్రహానిరోధములు, ఇవన్నియు ఫలప్రదములే కాక మానవు. ఏకృషియును వృథకాబోదు. ఎవరి కృషిఫలితములను వారే అనుభవింప గలరు. ఒకరి కృషిఫలితముల నింకొకరు అపహరింప జాలరు. ఇది నిజమైన మైన స్వాతంత్ర్యము కాదా?

మానవుని భవిష్యత్తంతయును అతని చేతులలోనే పూర్తిగా యిమిడియున్నదనెడి సూత్రమునకు మించిన స్వాతంత్ర్యసూత్ర మింకొకటి యుండజాలదు. "కర్మ" యను మాటకు అర్థము "పని". కాబట్టి ఈ సూత్రమును బోధించెడి వేదాంత తత్త్వము మన పని పాటులకు సంబంధించిన ధర్మసూత్రమే గాని, మానవుని స్వయంకృషికి ప్రతికూలమైనది కాదు. "విధి" యనగా ధర్మము. అది అప్రతిహతమైన యము గాని, విఫలీభూతశాసనము గాని కాదు

ఉత్తరజన్మవాదమునకు పక్షిణాన్యాయ మెంతదూర ముగానున్నదో, యవ్విధిష్యసిద్ధాంతమునకును, కర్మసిద్ధాంతమునకును అంతటి వత్యాస మున్నదని నిరూపించుట కింకను నేను విస్తరించి వివరించవలయునా? మానవుడు తాను తలంచెడి తలపులవల్లను చేసెడిచేతల వల్లను క్రమపరిణామవికాసమును పొందగల్గుచున్నాడు. అట్టి నిరంతరవికాసమునకు గాని పరిణామావకాశమునకు గాని, మరణకారణమునగూడ విరమణలేదు. ఇదే హిందూమతము - క్రయిస్తవ మతభక్తులకును, వైష్ణవభక్తులకును యీ సందర్భములో నొక సంశయము కలుగవచ్చు. కర్మఫలము తప్పదనెడియెడలను, చేసిన పాపకార్యముచే గడించుకొనినదాని ననుభవింపక తప్పదనెడియెడలను భగవత్కృపకు హిందూమతములో తావులేదా? యని ప్రశ్నించగలరు. ఉన్నది. తావున్నది - ఆత్మపరితాపము నందినవారికే భగవత్కృప ప్రాప్తించును. పరితాపము, పశ్చాత్తాపము అనునది మానవుని ఆత్మశుద్ధికొరకు చేపట్టిన ఆత్మసాధనకృషి. అది ఆత్మవిజయమునకు తోడ్పడుమనెడి భగవంతుని దయాఫలభిక్ష కాదు. ... తపస్సువల్ల హృదయపవిత్రత సిద్ధించును. తపముతో కలిగిన అట్టి అద్భుతమైన సాధ్యము ... మని తపస్వి తలపోయును. కాని, తపస్సువల్ల తపస్వికి కలిగెడి ఆనందశోభాతరంగములలో ... అంతమాత్రమున నది కర్మసిద్ధాంతమును తారుమారు చేయ నేరదు.

తపస్సుకూడ తదితర కర్మలవలెనే ప్రయత్నమునకు తగిన పరిపూర్ణఫలితములను పొందగలదు. సాలికమును దుష్టత్వమును సంహరించుశక్తి జనించెడి సమరమే తపశ్చర్య. అట్టి సమరము సాగుచున్న సమయమునందె, సమర విజయానందమునుకూడ సాధకుడనుభవించుచుండును. సమరక్లేశమును విజయోత్సాహమును సమ్మిళితమైన ఆనందపరవశత్వ మిది. సాధకుని దుఃఖతాపమువల్లను, అతడు కష్టముల కోర్చుటవల్లను అనుభవింపబడిన కర్మ హరింపబడినదగుచున్నది. కనుక కర్మ సిద్ధాంతమునకును, కృపా సిద్ధాంతమునకును పరస్పర వైరుధ్యము లేదు.

ఈ సందర్భములో నొక ప్రశ్న రావచ్చును. పునర్జన్మ సిద్ధాంతమును మనము అంగీకరించినప్పటికి, యీ జన్మలో మనము చేసిన కర్మలకు ఫలము మరొక ఉత్తర జన్మలో మనకు ప్రాప్తించునని చెప్పినప్పటికీ, గత జన్మ జ్ఞానము మనకు లేనియెడల పూర్వ జన్మకర్మ ఫలితము ననుభవించుచున్నానునెడి యుపదేశప్రయోజన మేమిటి? అట్టి పూర్వకర్మ జ్ఞానము లేని సందర్భములో ఈ కర్మ సిద్ధాంతము మానవులను నూతన స్వయంకృషి కెట్లు ప్రేరేపించి ప్రోత్సహించ గలదు? ఉత్తరజన్మలో మరొక రూపమున అవతరించెడి వ్యక్తిని నేనే యని మీరు నిరూపించు చున్నారు. కాని ఆ విషయజ్ఞానము నాకిప్పుడు లేదు సరిగదా ఉత్తర జన్మలోనైనను ఉండబోదు. మరొక ఉత్తర జన్మలో నేను సుఖమనుభవించగలనను ఆశతో యీ జన్మలో నేనెందుకు కృషి చేయవలెను? కొన్ని త్యాగముల నేనెందుకు చేయవలెను? ఈ జన్మలోని సౌఖ్యభోగములను కొన్నింటినెందుకు నిగ్రహించ వలెను? భోగాపేక్షాపరుడు యీవిధముగా తన ధర్మసందేహమును బయటపెట్టగలడు. అందుకు సమాధాన మిదిగో.

సన్మార్గానందము

ఒక మంచిపనిని చేసినప్పుడు దాని ఫలితపర్యవసానముల మాట ఎట్లున్నప్పటికి, దానివల్ల నీకు ప్రాప్తించెడి లాభ ప్రయోజనముల మాట ఎట్లున్నప్పటికి, మిత్రమా! అట్టి సత్కార్య నిర్వహణములోనే నీవు ఆనంద నిమగ్నుడవు కావా? సత్కార్యాచరణానందానుభవము సహజ మానవస్వభావము. పిన్నల విషయములోనైనను పెద్దలవిషయములోనైనను, యీ మాట నిజమని గ్రంథస్థానుభవజ్ఞానమును, అగ్రంథస్థానుభవజ్ఞానమును ఋజువు చేయుచున్నవి. ఏక గ్రామములోని సహచరనివాసులు గాని, ఏక కుటుంబములోని ఆత్మజనులు గాని సహజాభిలాషతో సహకరించి పరస్పరము సాయపడుచుందురు. అట్టి చేదోడు వాదోడు చర్యలయందు స్వలాభప్రయోజనము మృగ్యమైనను తాము చేసిన పని మంచిదని యెంచి మించిన చేతోమోదము నందుచుందురు.

స్వగ్రామ క్షేమ విషయములోనైనను, స్వదేశ క్షేమ విషయములోనైనను, ప్రజలు ఆసక్తి ప్రసక్తి లేనివారు కారు. ప్రకృతిశాస్త్రజ్ఞులు గురుత్వాకర్షణ యని పేర్కొనుచున్నట్టి విశ్వవ్యాప్త పరస్పర వస్త్వాకర్షణ శక్తి యొకటి యున్నదనుట ఎట్టి నిస్సంశయమైన సత్యమో, పుణ్యకార్యాచరణానందమును పరస్పరసహాయ జనిత సంతోషమును అట్టి నిర్వివాదాంశములైన నిత్యసత్యములే. అఖండమైన ఏకైక విశ్వాత్మ అనేకమై వెలసినది. అనేక రూపముల వెలసిన వన్నియు మరల ఏకమగుటకు ప్రాకులాడుచు, పరస్పర మాకర్షింపబడినవగుచున్నవి. బహుముఖముల విలసిల్లిన భూతములన్నియు పెక్కు పరస్పరాకర్షణ శక్తుల మూలమున ఒక్కటియై తొల్లింటి ఏకత్వమునే పునః ప్రతిష్ఠింప గోరుచున్నవి. మానవులు తమ దేశమునకై తమ రాజ్యమునకై త్యాగముల జేయుచున్నారు. పుట్టబోవు పౌరుల యోగక్షేమములకై త్యాగముల జేయుచున్నారు. భవిష్యత్పురుషాంతరముల భావిభాగ్యోదయములకై సౌఖ్యసంపదలకై త్యాగముల జేయుచున్నారు. ఇట్టి మహాత్యాగము లొనర్చుటయందు మహదానందమును మానవులు బాలగోపాలము పొందుచున్నారు. అట్టి మహోత్త్యాగముల సత్ఫలితముల గాని భవిష్యల్లాభముల గాని గణించక గుణించక నిరీక్షింపకయే సహజఅవ్యాజానందమును పొందుచున్నారు. నేటి రాజమార్గములమనము నాటెడి వృక్షరాజముల చల్లని నీడను ప్రాణము లేచివచ్చిన యట్లున్నదని హాయినెందగల మానవులెవరో మన మెరుంగనేరము. అయిననేమి? చెట్లను మనము నాటుచున్నాము. ఉత్తర జన, నొకటి లక్ష్యమున నిడుకొని, మన జీవితప్రవృత్తి నిప్పుడొప్పుగా నిగ్రహించుటలో కూడ మనము పై జెప్పిన రాజమార్గమునే యనుసరించుచున్నామని యెరుంగవలెను. భవిష్యత్తులో లోకము సుజనసంభరితమగుట కొరకై మన మిప్పుడు సత్కార్యాచరణ మవశ్య కర్తవ్యమగుచున్నది. హిందూమత సిద్ధాంతానుసారముగ ఈ పురుషాంతరములోని మనమే మరొక జన్మప్రాప్తి యనంతర పురుషాంతర సంతాన మగుచుందుము. కనుక, ఉత్తరోత్తర ఉత్తమజాతిని ఉద్భవింపజేయుట కిప్పుడు మన కలవియైన సకల సుగుణముల నలవరచుకొనవలసి యున్నది. మనము పుణ్యము మూటగట్టుకొని, పాపకర్మలకు పశ్చాత్తాపము నందవలెను. ఈ పుణ్యభూమిపై మన జీవాత్మలకు సత్ప్రతిష్ఠ జేసి, సత్పురుషులమై మరల మన మవతరించెదము గాక! పూర్వకర్మవిజ్ఞానవిహీనులమై మరల మేను దాల్చినను మేలు గాని కీడు కాదు. అట్టి పూర్వజన్మస్మృతి మనకు మన మతిని చెరచెడి మితిమీరిన బరువగును గాని తదితరము కాదు.

కనుక, యిప్పటికంటె ఉత్తరజన్మలో మనము మరింత మంచివారమై పుణ్యాత్ములమై యవతరించెదము గాక! మనమందర మట్టి సంకల్పముతో గట్టి కృషి చేసినయెడల, దురితమడగును. ధర శుభ భరితమగును. వేదాంత తత్త్వసాధన విధాన మిది. ఇది దివ్యాత్మ పరిణామవాదము. మేలుజాతి మానవవంగడము నొకటి చేకూర్చుట కిది శాస్త్రీయపద్ధతి. మనము పుంజాల పశువుల వంగడమును బాగు చేయుటకు పాటుపడుట లేదా? అట్టి ప్రయత్నములు మనకు ఫలప్రదములు కాలేదా? మానవజాతిని కూడ దేహసౌష్ఠవమునందును ఆత్మతేజమునందును అత్యున్నత స్థాయిలోనికి గొనితెచ్చుటకై మనము ప్రయత్నించెదము గాక! పెట్టలకు పుంజులకు పూర్వజన్మజ్ఞానము శూన్యము. అయిననేమి? గోసంతతిని సంస్కరించి సముద్ధరించుటకు గోపాలకులు పడినపాట్లు గోవులు గ్రహింపలేవు. మన పూర్వజన్మలో మన మెవరో మన కెరుక లేకున్న మన కేమి కొరత? అది మన కెరుకపడమిదియె కరము శుభకరము.

సహకారము

వేదాంతసరణి ననుసరించిన సత్కర్మాచరణ ప్రయోజనము లిరుతెరంగులు- అందువలన నరుడు ఆత్మానందము నందగలడు. అంతియగాక అట్టి సుజనుల పునర్జన్మ ఫలితముగా భూతలము పుణ్యపురుషుల కాలవాలమై పుణ్యభూమియగును. గ్రామస్థుల పరస్పర సద్భావ సహకారమైనను, మాతృదేశ భక్త్యావేశమైనను, విమల వేదాంత మార్గమైనను ఇవియన్నియు ఏకలక్ష్య కేంద్రావిర్భూతములైన క్రమ విస్తృత జలవలయముల వంటివి. సహకారము వలన స్వగ్రామము చక్కబడును. మాతృదేశ భక్తివలన స్వదేశము సుదేశమగును. వేదాంత మార్గానుసరణమువలన జగతి సద్గతి నొందును.

ఇంత తడవు నేను తరచిన విషయముల నిపుడు సంగ్రహించి మరొకమారు మనవిచేసెదను. ప్రకృతి శాస్త్రసూత్రములను తిరస్కరించెడి మతములు చిత్తశుద్ధిలేని కపట నాటకములై మసక బాహ్య పటాటోప మంత్ర తంత్ర పరతంత్రములగును. హిందూ వేదాంతము మాత్రము అత్యంతాధునిక శాస్త్రవిజ్ఞానముతో శ్రుతి కలిసినదని ప్రశస్తినందినది. ఇది మొదటి విషయము. ఇక రెండవ విషయము. స్వార్థచింతను అంతమొందించుటవల్లనే మానవకోటి శాంతిసౌఖ్యముల వర్ధిల్లగలవని వాదించిన [illegible]లను, సంఘసమష్టి సహకారాధార సంపద్విధానమే లోకాభ్యుదయ సాధనమని వాదించినవారలను, అట్టి అభినవ ఆర్థిక వ్యవస్థా నిర్మాణమునకు హిందూమత తత్త్వజ్ఞానము అత్యంతానుకూలమైయున్నది. ప్రజాస్వామ్య ప్రభుత్వ పద్ధతియందుగల శాసనాధికారబలము నిది తలదాల్చి బలపరచుచున్నది. ఇక మూడవ విషయము. హిందూ వేదాంతము సర్వమతనిరతిని, పరమతసహనమును విధ్యుక్త పవిత్రధర్మములుగా పేర్కొని ప్రశంసించియున్నది. ఈవిధమున హిందూ వేదాంతతత్త్వము మానవసంస్కృతికి విశేషాభ్యున్నతి నొసగూర్చు ప్రశస్తప్రభావముగలదై ప్రవర్తించుచున్నది. రసాయనశాస్త్రవేత్తతోగాని, భూగర్భశాస్త్రవేత్తతో గాని యీ వేదాంతతత్త్వవేత్తకు వివాదములేదు. అంతియగాక అఖిలప్రపంచ సద్ధర్మపరిపాలనకు దివ్యమైన నవ్యమైన సవ్యమైన భక్తిప్రపత్తి సహిత సహకారవిధానమున కొక ఆధ్యాత్మిక ప్రాణప్రతిష్ఠను ఈ హిందూ వేదాంతము చేయుచున్నది. ఇది మానవుల మధ్య పెట్టు జోకొట్టెడి నల్లమందు మాత్ర మాత్రము కాదు. ఇది అద్భుత నిగ్రహశక్తి యుక్తమైన యఖండాభ్యుదయ చైతన్య తేజమై విరాజిల్లగలదు.

(పాట్నా కాలేజిలో చెప్పిన రస్సెల్ మెమోరియల్ ఉపన్యాసము)

అనువాదం : దాసు వామనరావు



ఉషస్స్వాగతం

శ్రీ వి. ఆనందాచార్యులు

ఉదయాద్రి శిఖరంపు టూర్పుసైసుడిగొంచు
నీలిమబ్బులతోడ మేలమాడి
కమలినీగర్భస్థ తమసంబుఁబోనాడి
తేట తేనియనీట తీర్థమాడి
నునుమంచుపరపుపై కనుమూసి జగతిని
దోబూచులాడి సంతోషపరచి
పువ్వుగుండె చిదిమిన పొంగిపారెడు తేనె
[illegible] నినుని సప్తాశ్వాల కెరుకఁ జేసి
కనునులిపి మేలుకొన్న జగమ్ము కంటి
కొసల జేగురుచాయతో పెనగులాడి
సుప్తచైతన్య ధార విశుద్ధ దీప్తి
గంపన మొనక్కె నరుణ ప్రాగ్గర్భరుచులు.

వగరుల చిగురొత్తి పొగరెక్కు కోయిల
నగము నగమ్మగ స్వరములూదు
తీయ తేనియఁ ద్రావి తెమలించు మధుపమ్ము
కూనిరాగాలతో కునియుచుండు
పూతపసిండి పుప్పొడిమేసి పవనమ్ము
నడకసాగక వడవడ వడంకు
చిటిపొటితరగల చిన్నారిచేతుల
నోలలాడుచు తమ్మిడోలలూగు
అరవిడిన కండ్ల సిగ్గుదొంతరల మలచి
అరుణరేఖల మేలి పయ్యెంటకొసల
మసలు క్రొంజిగ్గు వెల్గుల పసిడిఁ జిమ్మ
ఉదయ సంధ్యాంగి నటనలు కదలువేళ

ప్రాగ్దిశాంగన తపఃపరిపూర్ణముగ్ధ త
తొగరులీనెడు మబ్బుఁ దొలగఁద్రోయ
పసిడివెల్గుల గమిఁ గొసరిపుక్కిటఁబట్టి
గాలి పిల్లలు పడగలను విప్ప
వడివడి సుడియు పుప్పొడుల దుమారమ్ము
చిరుగాలిగుండెల సురభిళింప

ఉసిగొల్పు లేవలపు సెగలకు గరిక
తెలిమంచు మేల్ముసుగులనుతీయ
ఆ మహోదయవేళ విశ్వాంతరాళ
గర్భగోళమ్ము చీల్చి యాకాశమందు
కాంతు లెగసెను పృథివిని శాంతి వెలసె
భాను డుదయించె కన్నుల భ్రాంతి తొలగ.

వేవెలుంగుల దొర వేంచేసినాడని
ప్రాగ్దిశ బంగారు పంటలాడగా
దినరాజు భువిపైకి దిగివచ్చినాడని
చిరుగాలి మొనల తుంబురులు మొరసె
ఉదయగిరిస్వామి కదలి కాల్కడుపంగ
మధుపాళి గానసంపదలు పొదల
జలజాప్తమిత్రుడు చనుదెంచినాడని
సెలయేటి యెద తరగలయి పొంగ
దినకరుని నులివెచ్చనౌ దీప్తబాహు
బంధనోపగూహన మృదుస్పర్శకతన
తనువు పులకింప నటియించి కనులు విచ్చి
తమ్మి తన యెద మెత్తదనమ్ము పఱచె.

ఎవ్వరి నిట్టూర్పు లినుని బాహువులకు
వెచ్చందనమ్ములు పెంచె నిపుడు
ఎవరి చల్లనిగుండె యినుని కన్ తుదలకు
మెత్తందనమ్ముల నొత్తె నిపుడు
ఎవరి కంటిమెరుపు లినుని మెయిజిగికి
నరుణారుణత్వమ్ము నెరపె నిపుడు
ఎవరి కన్నులజీర లినుని వెలుగులకు
నృత్త విన్యాసమ్ము నేర్పె నిపుడు
ఎవరి కందోవ నిండు గరువపు చూపుల్క
లెగసి దెసల చెర్లాటలో నినుని మేన
పులకలనుఁ దేర్చె మేల్కొలుపులను దీర్చె
నాయుషస్సుందరి కివె జోహారు లిదుగో.

సాహిత్యంలో సత్యదృష్టి

శ్రీ చిరుమామిళ్ల శివరామకృష్ణప్రసాద్

మానవుని జీవితచరిత్రమునందు, రానున్న ప్రతిదినము, ఒక క్రొత్తపుటను సృష్టించుచునే యున్నది. ఒకదినమునకు, మరియొక దినమునకు పోలిక కానరాదు. సృష్టియందంతటను, ఈ భిన్నత్వ మపారముగ గానుపించుచున్నది. విభిన్నత, యుత్కృష్టతను సృష్టించును. ఒక మానవునివలె వేరొక మానవుడు, ఒక ప్రదేశమువలె వేరొక ప్రదేశము, నేటివలె రేపు, రూపమునందును, గుణమునందును, ఒకేరీతిగా నుండినచో, ఈ జగన్నాటక మిన్నినాళ్ళు, నవరసభరితమై, ఎప్పటికప్పుడు నూతనమై, నవ్యముగనుండెడిది కాదు.

రానున్నదానికై ఎదురుజూచుటతోడనే మానవుడు తన కష్టముల మఱచి, ఆశతో కాలము గడుపుచున్నాడు. ఆలోచనమునందు, ఆశయమునందు, ఆచరణమునందు, వేషమునందు, భాషయందు, మానవుడు మార్పును కోరుచునే యున్నాడు. అట్టి మార్పులను సంతరించుకొని, వానివలన కలిగిన క్రొత్త యనుభవమువలన, వెనుకటి వానిని విస్మరించి, ఎప్పటికపుడు, జీవితము నిస్సారము కాదని తృప్తిని వెలువరించుకొనుచున్నాడు. ఆశయమునకు, ఆలోచనమునకు, సన్నిహిత సంబంధమున్నది; అవి పరస్పరాశ్రితములని కూడా అనవచ్చును

ఇది యంత్రయుగము. యంత్రము మానవునకు క్రొంగ్రొత్త యనుభూతిని సంతరించిపెట్టినది. ఈ క్రొత్త యనుభవమువెంట, క్రొత్త యాశయము లీరికలెత్తినవి, ఆశయముల ననుసరించి యాలోచనములును మార్పునకాలవాలమైనవి. అందులకే నేడు, యథాతథముగ భావమును ప్రకటించుట మానవున కలవాటులోనికి వచ్చినది; అనగా పూర్వముకన్న నేడు మానవుడు సత్యమును ప్రకటించుటయందు ముందడుగు వేయుచున్నాడను భావము కాదు; వస్తుసందర్శనము వలన కలుగు మనోవికారమును, యథాతథముగ, మానవు డక్షరరూపమున చూడగోరుచున్నాడని యర్థము. యంత్రము మానవుని [illegible]కముగ [illegible] పెట్టుచున్నది కాని మానసికముగ [illegible] గావించుచున్నది. బాహిరక వస్తుపరి[illegible]ను, అభివృద్ధిని, మానవుడు నేడు కోరుచున్నాడు కాని, అంతరంగిక పారి[illegible]మునకు, [illegible] ప్రాముఖ్య[illegible] నొసంగుటలేదు. యంత్రము [illegible] హృదయ[illegible]నందలి, లలితములగు భావముల సంతరింప[illegible]; కృత్రిమ[illegible] [illegible] పించుచున్న[illegible] [illegible] నేడు, యంత్రములు [illegible] [illegible] సేకరింపవలసిన [illegible] యంత్ర [illegible] మానవున కాయత్తమొనరించి పెట్టుచున్నవి. అందులకే సృష్టియందున్న ప్రతివిషయము సులభముగ తన కవగాహనము కావలయునని మానవుడు నేడు త్వరపడుచున్నాడు.

ఒక విషయమును తేలికపలుకులతో స్పష్టముగ వివరించిననే గాని, నేటి నాగరకుడగు మానవుడు దానిని చవిజూచి సంతసింపలేకున్నాడు. హృదయపరివర్తనమునకు, సదా పరిశోధనమునకు, అనువగు, లలితములు, సత్యసమ్మతములు, భావోద్దీపకములగు రచనములు నేడు రాణించుటలేదు. సంగీతమునందు, సాహిత్యమునందు, చిత్రలేఖనమునందును, ఇంతియె! ఒకపాట సంగీతశాస్త్రము నలవరచుకొనక తేలికదై, గాలిలో విలీనమై, తాత్కాలికానందమును గూర్చినను, ఒక గేయము భావబంధురముగాక, సులభముగ నప్పటికప్పు డేదో భావమును స్ఫురింపజేసినను, ఒక రేఖ వినూత్నము గాక, ఒక యవ్యక్త భావమును శోకత్తింప సమర్థము గాక, తోలిచూపునకు మాత్ర మేదో మోదమునుగూర్చినను, ఆ సంగీతము, ఆ కవిత్వము, ఆ చిత్రలేఖనము, నేడు నాగరకలోకమున గారవింపబడును. మనమునకు 'శ్రమ' గూర్పక, సులభముగ కొంతయేని వింతగ తోచినచో, అది

నేడు సంఘమునం దాదరమునకు పాత్రమైనశాస్త్రముగా పరిగణింపబడుచున్నది. ఆలోచించుటకు, అవగాహన మొనరించుటకు, యంత్రము, మానవునకు సాయ మొనరింపలేకపోవుచున్నని. యంత్రముపై ఆధారపడియున్న నేటి మానవ సంఘ ముంగులకే లలితకళల కాదరణము చూపలేకపోవుచున్నది.

ఆలోచనమునుగూర్చు పెక్కు అర్థవంతములగు గ్రంథములు నేడు ప్రచారములోనికి వచ్చుటలేదు; వానికి సంఘమునం దాదరము కానరాదు. 'కవులు కేవల మూహాగానమునందు కాలమును బుచ్చుచు, సారస్వతమువలన, వలయు ప్రయోజనమును సంఘమునకు గూర్పక, కాలమును వమ్మొనరించుచున్నా'రని కొందరు నేడు నిరుత్సాహమును వెలువరించుచున్నారు. మఱియొకవర్గమునకు చెందినవారు, 'కవులు భోగలాలసులై, 'రమణీప్రియ దూతిక తెచ్చి యిచ్చు కప్పురవిడెము, ఆత్మకింపయిన భోజనము'ను వాంఛించుచు, తమ రచనములను ధనికవర్గము నలరింప వెలువరించుచు, అసహజములగు వర్ణనములతో, కృత్రిమ సంఘమును తమ గ్రంథములయందు ప్రతిబింబింపజేయుచున్నా'రని నిరసించుచున్నారు. నేటి వాఙ్మయమునకేగాదు సకలాంధ్ర వాఙ్మయమునకును, వీరీ యపవాదును గల్పించియున్నారు.

సత్యమునకు దూరమై, ఆంధ్రసాహిత్య మిట్లు కృతకమై, తెలుగునాట నిన్నినాళ్ళు వెలుగొందెనని పలుకుట, సాహసము గాకపోదు. విషయవిమర్శనమునందు శ్రద్ధవహించి, గ్రంథాంతర్గత భావసందోహమును, శ్రమ యనక సవ్యముగ సేకరించి, పరిశీలించి, నాటి సాంఘిక, రాజకీయ, మత పరిస్థితుల నాకళింపొనరించుకొని, కొంత 'పాటు బడిన'చో నిజము నిలుకడమీద తెలియకపోదు!

ఆమూలాగ్రముగ నీ విషయమును పరామర్శింప, ఈ క్లిష్టమగు వ్యాస ముద్దిష్టము కాలేదు. విషయమును స్పృశియించి, విపుల విశదీకరణమునకు ప్రాజ్ఞులను పురిగొల్ప నిది యుద్దేశింపబడినది:

కవులు, 'ప్రకృతిశోభావిలాసలాలసులు.' వస్తుసందర్శనమువలన నుత్పన్నమైన భావములను, వారు, లలితములు, అర్థవంతములు, ఆలోచనాసంధాయకములు, అగు శబ్దముల సహాయమున వెలువరింతురు.

'హృదయ' మున్న ప్రతిమానవునియందు, భావము లుత్పన్నమగును. ఆ యుత్పన్నమైన భావముల వైఖరి, హృదయసంస్కారముపై నాధారపడియుండును. అందులకే, భావములనుబట్టి మానవుని హృదయమును కనుగొనుట కవకాశము కలదు. కవి హృదయమునకును, సామాన్య మానవుని హృదయమునకును, అంతర మెంతయేని గలదు. ఇరువురును, ఒకే వస్తువును పరికించినను, ఒకే దృశ్యమును తిలకించినను, మానవునకు, కవియైన మానవునకు, అనుభూతియందు పోలిక కనుపింపదు. సామాన్యున కుద్భవించిన భావములేగాక, సరిక్రొత్త భావములు కవి హృదయమునందు పొడసూపును.

జగద్విఖ్యాతి గనిన 'తాజమహలు' కట్టడమునందుపయోగింపబడిన చలువరాతియందున్న చుక్కలు, సామాన్య మానవునకు 'రాతియందున్న మక్కలె!' కాని, కవి వానిని గాంచి యేమనుచున్నాడు?

"ఒక్కొక్క రాతిలో నిమిడి
యున్నవి నేటికి, షాజహాను భూ
భుక్కు గుండెలో నుడికి
పోయిన నాడులలోని రక్తపుం
జుక్కలు."

అని ఢిల్లీసుల్తానునకు తన పట్టపురాణియందు గల సాంద్రానురాగమును పాఠకున కెఱుకపరచి, గడచిపోయిన యుగములనాటి చరిత్రమునందొక పుటను దీసి కనులయెదుట బెట్టుచున్నాడు. ఇట్టి యుదాహరణముల నెన్నింటి నేని జూపింపవచ్చును. వీనియందలి భావవిన్యాసమును, శబ్దముల కులుకుందనమును గుర్తించి, యానందము ననుభవించుటకు, పాఠకుడు రసార్ద్రహృదయుడు కావలయును. యంత్రములు, హృదయమునందు రసోద్దీపనమును గావింపజాలవు. మానవహృదయ మిట్లు నీరసమై, ఈ యంత్రయుగమున, రసమయములైన రచనముల ననుభవింప నేరక పోవుచున్నది.

"యతి విటుడు గాకపోవుటె ట్లస్మదీయ
కావ్య శృంగార వర్ణనాకర్ణనమున
విటుడు యతిగాక పోరాదు వెస మదీయ
కావ్య వైరాగ్యవర్ణనా కర్ణనమున?"

అని ప్రబంధయుగమునం దొక కవి ప్రతిజ్ఞ గావించియున్నాడు. తన ప్రతిభా వ్యుత్పత్తుల సహాయమున, రసోదంచితములగు శబ్దముల మూలమున, పాఠకుని మన స్సత్త్వమును, మన స్సత్త్వము నేగాదు, జీవిత

సర్వస్వమును మార్పొనరింపగలనని, కవి ప్రతిన గావించుటలో, ఆనాటి పాఠకుని హృదయ మెంత రసమయమై యుండెనో, విశదమగుచున్నది. ఆనాటి సంఘపరిస్థితిని మాత్రము మనసునందుంచుకొని కవి గావించిన పై ప్రతిజ్ఞను విని, "కలవరింతలు" గాని పేర్కొని త్రోసివేయుట పాడి కా నేరదు.

రాజానుగ్రహమును బడయుటకు కవి, సాహిత్యమును, సత్యమునకు దూరమొనరించి, పొగడ్తల పాలమునందే విహరించియున్నాడనుట సమంజసము కానేరదు. ఆనాటి సంఘ మానాటి రచనముల యందు గానుపింపక తప్పదు. నిన్న మొన్నటివరకు, రాజకీయ రంగమునందు రాజులే ప్రాముఖ్యమును వహించియున్నారు; కవులను, కావ్యములను, రాజులే ఆదరించియున్నారు. అందుచే రాజులను గూర్చిన విషయము లా కావ్యములయందు ప్రస్తరింపబడుట సహజము.—ఇది ప్రజాయుగము, ప్రజలే కవుల నుద్ధరింప నున్నారు. ప్రజాస్వామ్య పరిపాలనా విధానము సాంప్రదాయములు, ఇక కావ్యములయందు గోచరించును. సజీవమగు భాషయందు, వాఙ్మయమునందు, కాలమహాపురుషుని వింతచెయిదము లిట్లు లోచన గోచరము గాక తప్పదు.

ఈనాడు రైలుబండిపై వారణాసికేగి, ఒక వృద్ధు తమ పూర్వుడొకడు, నడచి వారణాసి కేగ నేరక మధ్య మరణించెనని, అపహాస్య మొనరింప దొరకొను టెంత యసమంజసమో, అట్లే ఆనాటి కవులు కప్పురపు తావులతో కవిత్వమును గుబాళింపజేసి, ప్రజాసమూహమును విస్మరించిరని, ఈనాడు, విసుగు కొనుటయు నట్టిదియే యగును. ఆనాటి సంఘ మర్యాద లానాడు, ఈనాటి సంఘ మీనాడు, వాఙ్మయమునందు వర్ణింపబడక తప్పదు. అందులకు కవులను నిరసింపవలసిన పనిలేదు. ప్రపంచమునందే వాఙ్మయమును పరీక్షించినను, వాఙ్మయ మెచ్చటేని, ఆనాటి మానవసంఘ పరిస్థితిని ప్రతిబింబించునదిగా కానుపింపక తప్పదు.

రాజాదరణము గల దినములందును, కవులు సాహిత్యమును కేవలము పొగడ్తలతో నింపి, యథాతథముగ విషయములను విశదపరుపక విడచినారనుట సత్యదూరము. సంఘమునందు, రాజులయందు, గల లోపములను, సత్యసంధుడగు కవి వెలువరింపక విడిచి పెట్టి యుండలేదు. ఎచ్చట యధికారము దుర్వినియోగము చేయబడుచున్నదో, అచ్చట కవి నిర్భయముగ పరిపాలకులను విమర్శించి యున్నాడు:

వసుధేశుడు చెలువేడుట,
పరబంధము కొఱకు గాక, దానముకొఱకా?"

అని, అధిక సంకముల మూలమున ధనము నార్జింప దలచిన భూనాయకుని, కవి నిరసించి యున్నాడు. ఈ పద్యమునందలి యుపమానము నిచ్చట పేర్కొనియుండలేదు. పేర్కొనుటకు వీలు లేనంతటి తీవ్రమగు భాషలో, దానిని, కవి పొందు పరచియున్నాడు. రాజున కాగ్రహము వచ్చునని, సత్యమును కవి యణచియుంచ దలచినచో నిట్టి యుపమానము నే గాక నిట్టి రచనమునకును, గడంగి యుండెడివాడు కాడు.

"నమ్మని గ్రంథం బొక్కటి
యిమ్మగ నే నృపతికైన గృతియిచ్చిన నీ
కొమ్మని యీయగ యర్థం
బిమ్మహి మున్నంగనేల యిట్టి మహాత్ముల్."

అని కేవలము ధనమునకే గోరి కావ్యములను రాజుల పాలొనరించినారా కవులు?

"బాలరసాలసాల నవ
పల్లవకోమల కావ్యకన్యకన్,
కూళలకిచ్చి యప్పడుపు
కూడు భుజించుట కన్న సత్కవుల్
హాలికులైన నేమి, గహ
నాంతర సీమల గందమూల కౌ
ద్దాలికులైన నేమి, నిజ
దారసుతోదరపోషణార్థమై."

అని కాదా మూఢులగు నరపతుల దిక్కుజూచుట కేని వారు నిరాకరించినది? అంతియేగాక, తోటి వారలను:

"అతి కుటుంబ రక్షణాపేక్ష బ్రాహ్మలి
కృతులు మూఢభూమిపతులకిచ్చి
చచ్చి నిరయమునకు జనుకంటె హరిహరా
ర్పణము చేసి సుగతి బడయరాదొ?"

అని హెచ్చరిక గావించియున్నారు.

రాజనీతి కుంటువడిన సమయములయందు, కవు లద్దానిని సవరించుటకు వెనుకాడి, తమ ధర్మ

మును విస్మరింపలేదు. అభ్రంకషణమగు సత్తమపథము వెంట రాజులు ప్రవర్తింప వలయుననియే, వారు శాసించియున్నారు.

“ఆజ్ఞలేని నృపుడు, అరయ చిత్తర్వులో
నున్న రాజు, జూడ నొక్క రూపు
యాన ద్రోయు సుతుని నైనను దండింప
కున్న రాజ్యమేలనుండు చెడక?”

అని నిర్మలమగు భాషలో, నీతి నియమములను, పక్షపాతరహితముగ రాజెట్లనుసరింపవలయునో వివరించి,

‘భూపతికి కుటుంబమన్న భూమియే కాదె?’ అను పరమసత్యమును జ్ఞప్తి కెలయించుచున్నారు. ఇచ్చట ‘భూపతి’యను శబ్దన్వయమునకు కేవలము, ‘రాజు’ అను ప్రాతి నిర్వచనమునే జోడింపవలసిన పనిలేదు. కాలము ననుసరించి ప్రజలే భూమిపతులైనందున, రాజ్యపాలనాకర్తలైన ప్రజాప్రతినిధులు—రాజులనే, కవులు స్తోత్రమొనరించిరని, వారి రచనములవైపికనైన పెడమొగము త్రిప్పక, పాలనాభారము వహించువారలకు కవులేమి చెప్పిరో, చెప్పుచున్నారో తెలిసికొన ప్రయత్నించుట యుక్తము.

రాజులనే గాదు, స్వార్థపరులైన రాజాశ్రితులను కవులు దోసమున్నచోట నిందింపక విడిచిపెట్టినది లేదు.

‘ఎండినయాళ్ళ గోడెరిగింప డెవ్వడు
పండిన యాళ్ళన్న ప్రభువులంత!
మాన్యమ్ములీయ సమర్థు డొక్కడు లేడు
మాన్యముల్ జెరుప సామంతులంత!’

అని, కేవలము తమ యుదరపోషణ నిమిత్తము రాజుల సన్నిధియందు చెలకొని, ప్రజల కష్టనిష్ఠురములను పాటింపక, రిత్తవాక్యములతో కాలమును వ్యర్థబుచ్చు వారలను కవులు విమర్శించియే యున్నారు.

రాజుల నిట్లు కవులు దోషమున్న సమయముల యందు దూషించి, ప్రజాసమూహమును ప్రశంసించి యుండలేదు. ప్రజలయందును దోసములున్నచో వారు తీవ్రముగ మందలింపక విడచిన ఘట్టములేదు. ఒక యజమానికడ సేవజేయుచు, సమయమునకు భృతిని బడయజాలని సేవకునకు, విషవాత్మకమగు ప్రబోధమును కవి యెట్లు గావించుచున్నాడో గమనింపుడు:

‘అడిగిన జీతం బీయని
మిడిమేలపు దొరనుగొలిచి మిణుకుటకం టెన్
వడిగల యెద్దులగట్టుక
మడిదున్నుక బ్రతుకవచ్చు మహిలో సుమతీ.’

అసంతృప్తి కలిగినచోట నిలచియుండి, ఆత్మగౌరవమును వమ్మొనరించుకొని యూడిగ మాచరింప మానవుని, కవి యెన్నడును ప్రోత్సహించి యుండలేదు.

ధనమునే సర్వస్వముగ నమ్మి, ఘనగర్వమున పరుల యభ్యున్నతిని పరికింపనొల్లక, తన సుఖమునకు తానైన వలయు ధనమును వెచ్చింపనొల్లని లోభిని, పూటబత్తెముతో బ్రతుకుచు, పరులకు వలయు సాయమును గావించి, లోకమున కుపకరింప ముందడుగు వేయు నిరుపేదను, పోల్చి చూపి సంఘమునందు ధనమును గాంచి గాక, గుణమునుగాంచియే వ్యక్తులకు గౌరవము చూపవలయునను పరమసత్యమును, కవి, ఈ క్రింది పద్యమునందెంత హృద్యముగ పొందుబరచినాడో, గమనింపుడు:

‘కలిమిగల లోభికన్నను
విలసితముగ పేదమేలు వివరింపంగా
జలచెలము మేలు కాదా?
కులనిధి యంబోధికన్న గువ్వలచెన్నా.’

ధనికవర్గము నలరింప కవులు కాలమును వ్యయ బరచినారని పలుకువారందరొకింత యోపికతో, పై పద్యమునందలి కవిహృదయమును గుర్తింప యత్నించుట యుచితము.

సమయము వచ్చినచో, నొక వ్యక్తినే కాదు, ఒక సంఘమునే కాదు, గ్రామమునందలి మానవుల నందర కవి విమర్శించుటకు వెనుదీయలేదు.

‘నెమలిపురి యమపురముగా
యముడాయెను బసివిరెడ్డి, యంతకు మిగులన్
యమదూతలైరి కాపులు
గ్రమమెరుగని దున్నలైరి కరణాలెల్లన్’.

అని, యథాతథముగ కవి యొక గ్రామ రాజకీయజీవితమును వర్ణించి, తన యునికికి ప్రమాదము వచ్చినను:

'సార్వభౌముని భుజాస్తంభ మెక్కెనుగదా
నగరివాకిటనుండు నల్లగుండు'

అని, తా ననుభవించిన శిక్షలను వర్ణించుచు, సత్యమునే నిత్యమును, ప్రకటించుటకు కవి భయపడి యుండలేదు.

కేవల మూహాగానముతో, కల్పనల గారడితో, పొగడ్తలతో, కవులు కాలమును బుచ్చి సంఘమునం దనామకులై యుండక, చరిత్రయొక్క గమనమునందే, మార్పులను కొన్ని సమయములయందు గొనివచ్చి యున్నారు :

'రాయరాహుత్తుగండ రాచరికమునకు వచ్చి
అరట్లకోట గోరాడునాడు,
సమ్మెట నరపాల సార్వభౌముని కందు
తిలపుల కరుల డీకొలుపునాడు,
....
....
.........చచ్చితో, యూరలేవో,
తెరచి నిలు కుక్క జొచ్చిన తెరగుగాను
కన్నడంబేల జొచ్చితో, గజపతీంద్ర!..."

ములుకులబోలు పై పలుకులతో, దురాక్రమణ కాంక్షతో నీతి నియముల బోనాడివచ్చిన భూనాయకునకు బుద్ధిగఱపి, రాజ్యమునందు శాంతిని నెలకొల్పి, శత్రురాజును మట్టుబెంచి, కవి దేశమును రక్షించిన సమయము లున్నవి. ఆంధ్రవాఙ్మయమును పరిశీలించి నచో నెన్నియో సంఘటనము లిట్టివి కానుపించును.

'కదలుమిట, మాని, దివిజ గంగాభవాని'

అని, ప్రవహించుచున్న నదియొక్క గమనమునే, కవి తన యమోఘవచనమువలన మార్చినట్టు కథలున్నను, అవి మానవాతీతములగు విషయములు గావున, వానిని విస్మరించి, కేవలము చరిత్ర నాధారపరచుకొనియున్న పై సంఘటనములనే పరీక్షించి, రాజకీయరంగమునందు, కవి కిట్టి గౌరవ ముండుటకు కారణము, అతని సత్యసంధతి, సద్విమర్శనాదీక్ష కరణముగాక మరొండుకాదని తెలిసికొనగల్గుచున్నాము. వాఙ్మయసందేశమును సామాన్యప్రజలే కాదు. రాజులును వినమ్రులై, చెవియొగ్గిరని పై విషయము విశదము చేయుచున్నది.

విస్తృతమైన తమ లోకానుభవమును, మానవుల యభివృద్ధికి వినియోగింప నాలెన్నియో గ్రంథములను రచియించి, [illegible] [illegible] నిర్మలమొనరింప, [illegible] [illegible] రచియించి, తమ సందేశమును [illegible] [illegible] కున్నను కవులు తమ [illegible] [illegible] యున్నారు :

'ఘనమును బ్రాతఃచ్ఛాయయు,
వనితాజన యౌవనంబు, వండిన మాన్నం
బును, గడు మూర్ఖస్నేహం
బును, నిల నివి యల్పకాలభోగ్యము లధిపా.'

నిత్య జీవితమునందు మనికివచ్చు [illegible] విపులముగ, సందర కవగాహనము [illegible] బరచి, సంఘమునందు వలయు సంస్కారములను [illegible] వచ్చుటకు కవులు ప్రయత్నించియున్నారు. [illegible] మ సమయములయం దుత్సాహమును, సంతాప సమయములయందు శాంతిని, సంఘమునకు వారు తమ రచనముల మూలమున గల్గించియున్నారు. తమ ప్రబంధమును భద్ర మొనరించుకొన వారు కావ్యములను [illegible] యింపలేదు. చంద్రు డెందులకు వెన్నెలను వెలార్చుచున్నాడో, కుసుమ మెందులకు సౌరభమును గుబాళించుచున్నదో, అవ్యక్త మధురగీతముల నెందుకు పక్షిగణము గాన మొనరించుచున్నదో, అందులకే కవి, తన పద్యముల నక్షరాస్య లోకమున కర్పించుచున్నాడు. ఇందు స్వార్థము లేదు, పరుల నానందపరచవలయు ననెడి వీరి కోరిక యవ్యాజము.

కాల మహాప్రవాహమునందు మార్గము లేని ప్రయాణము గావించుచు, స్వార్థపిశాచము వన్నంట, సంఘకారమునందు కన్ను గానక నడచుచున్న మానవుని మేలు కొల్పి కవి గావించిన యత్న మనల్పము :

"పురుషులందు పుణ్యపురుషులు వేరయా."
"తలలు బోడులైన దలపులు బోడులా?"
"చెఱకు రసముకన్న చెలి మాట తీపురా."
"ఇంటిలోని పోరు, ఇంతింత గాదయా."
"దినరు దినపూర్వ పరభాగజనితమైన
ఛాయపోలిక గుజన సజ్జనుల మైత్రి."
"చంపదగినయట్టి శత్రువు తన చేత
జిక్కెనేని కీడు చేయతగదు;
పొసగ మేలుచేసి పొమ్మనుటే చాలు."

మొదలగు పద్య పాదములు, మానవజాతి నిలచియుండునంతవరకు, మార్గదర్శకములై నిలిచియుండగలవు. ఇట్లెన్నెని యుదాహరణములను జూపి, మానవసంఘము కవి కెట్లు ఋణపడియున్నదో వివరింపవచ్చును.

రాజకీయమునందు, సాంఘికాది విషయములయందు, కవు లిట్లు మానవుని యున్నతికి దోహదము గావించియుండగా, ఎందులకు ముఖ్యముగా నీ కాలమున కవు లూరక యూహాగానమును గావించిరని గావించుచున్నారని, లోకము తలంచుచున్నదియో? దీని సమగ్రముగ విచారింపవలసియున్నది:

జీవితమున నొక్క విషయములయందు యాంత్రికముచ ఉడిగ మానవుడు, నేడు, తొల్లింటి లక్షణములను కొన్నింటిని గోల్పోయి, కేవలము వస్తుపరిశోధనమునందు, అభివృద్ధియందు (*Material progress*) కాలమును, జవసత్త్వములను ధారపోయుచు, ఆంతరంగిక, ఆధ్యాత్మికోన్మీలనమునందు (*Spiritual development*) విముఖుడై యుండుటచే పరమసత్యములగు విషయములను వినుటకు విసుగుచెందుచున్నాడని, యీవ్యాసము యొక్క తొలిభాగమునందే వివరించియున్నాడను. రాజకీయముగ స్వాతంత్ర్యమును మనము సంపాదించినను, మన భావములు, వేషములు, ఇంకను, మన వ్యక్తిత్వమును చాటునవిగా లేవు. అందులకే:

'తనదు బాసకన్నతల్లి యెవ్వానికి
సత్యమన్యభాష సవతితల్లి,
తనదు ధర్మమందు తాను మ్రగ్గుట లగ్గు,
అన్యధర్మమది భయావహమ్ము.'

అని, కవి హెచ్చరిక చేయుచున్నాడు. ఇట్టి కఠిన సత్యములనే, కవి వివరించుచుండుటచే వాని పలుకులు ములుకులై, నేటి నాగరకున కులుకు గూర్చుచున్నవి. కాలము గడచినకొలది, కవి గావించు హెచ్చరికలయందలి సత్యము విస్పష్టము కాగలదు.

ఎల్లవేళల మనవలెనే కవి యూహింపవలయును, మనవలెనే లోకప్రవృత్తిని కవి గాంచవలయునని మనము తలంచుట పాడి కానేరదు. మన, కవిదితములగు కొన్ని యనుభవములు, కవియగు మానవునకు కలుగుచుండును. అతని యనుభూతియందు, వ్యత్యాసములున్నవి. సామాన్యమానవుని విధమున నొకొక్కతరి వాని యాలోచనములు సులభములై, అందరకందుబాటునం దుండును. అప్పుడు సకల మానవలోకమునకు, కళ్యాణసంధాయకములై వాని యాలోచనములు ప్రగాలుట కవకాశము గల్గుచున్నది. వేరొక సమయమునందు, అతడు భావబంధురమగు రచనములతో, మన కతీతుడై, తన యనుభూతియందు తాను నిమగ్నుడై, తన లోకమును, తానే సృష్టించుకొని, తన యానందమును తానే యనుభవించుచు, కావ్యామృతమున తన రసనముల వెలయించి, తృప్తిపడును. ఆ లోకమునందు, ఆ యనుభవమునందు, మనమును కొంత విహరించి, కొంత యనుభవింపదలంచిననో, మన మాయంతరమున కెగబ్రాకవలయును. అందులకు మనమసమర్థులమై, సంస్కారరహితులమై, యత్నమునల్పముగ, నొనరింపవలయునే గాని, కవి, నిరర్థకముగ యూహాగానముతో కాలమును వమ్మొనరించుచున్నాడని పరిహసించుట సరికాదు. ఇప్పుట, మనకు, యంత్రము సాయమొనరింపజాలదు; మన యాశయమిచ్చుట, కన్నులకు గానుపించు వస్తుసంచయాభివృద్ధి కాదు; అనిర్వచనీయము అనంతము, అసదృశము, అగు నొక యనుభవమును సాధించుటయందు, లగ్నము కావలసియున్నది. ఈ యనుభూతియే, మనయందలి 'పశుత్వమును' పరిహరింపజేయును. మానవునియందు 'పశుత్వ'ముండుటచేతనే అరిషడ్వర్గమునకు దాసుడగుచున్నాడు. నేడు, 'నాగరికత'యను కృత్రిమ నామమువలన నాచ్ఛాదితమై, అణుశక్తి నాశ్రయించి, మానవసంఘము, సర్వనిర్మూలనోన్ముఖమై నడచుచున్నది!

కవి రచనములయందు, రెండంతరము లున్నవని కనుగొనగలుగుచున్నారము. ఒక యంతరము, లోకమున కడుపు కన్నము, కట్టుటకు వస్త్రము, గోరుచు, జీవితమును లోకమునందు బాహిరక సుఖమునకు మాత్రమే వినియోగింపదలంచువారికిని, వేరొక యంతరము, జీవితరహస్యము నెఱింగి, మానవత్వమును మెక్కవోనీక, హృదయశాంతికిని, లోకశాంతికిని, యత్నమొనరించు, రసార్ద్రహృదయులగు ప్రాజ్ఞులకును, నిర్ధారితములై యున్నవి. ఎవరి యభిరుచి నెంట వారు కావ్యసందేశము నాలింపవచ్చును. ఇరువర్గములవారికిని కవులందుబాటునందున్నారు. ఈ యంత్రయుగమున తొలివర్గమునకు చెందినవారు సంఖ్యయందు హెచ్చుగ నుండుటచే, సారస్వతమున కీ యపవాదు వచ్చినది.

కాలము ననుసరించి యాంధ్రకవిత్వమునందును కొన్ని మార్పులు వచ్చియున్నవి. ప్రజల యభిరుచిని కవులు పాటించియున్నారు. అయినను మన యాశయములకు ప్రకృతము దూరముగ నున్నవని, తొల్లింటి రచనములను త్రోసివేయుట సరికాదు. కాల మెంత మారినను, సత్యములగు విషయములయందు పరివర్తన మెట్లుండును? వాని విలువను తగ్గించుటకు కాలపురుషునకును సాధ్యము కానేరదు; అవి మానవహృదయ వికాసమునకు శాశ్వతముగ సహాయ మొనరించును :

"కవిసమయము" అను నొక విశిష్ట కవితా సంప్రదాయము మన కవుల రచనములయందు గానుపించుచున్నది. ఇది సామాన్య మానవుని, యనుభూతి కతీతము. అందుచే నది కవిత్వమును, నిరుపయోగ మొనరించి, ఒక యస్వాభావిక పరిస్థితిని కలిగించుచున్నదని మనమనుటకు కారణము, మన మా యనుభవమునందు వీసమేని చవిచూడలేని స్థితియందుండుటయే! భావమునందు తానొకడై, సంపూర్ణ గ్రహణ పారీణుడైన పాఠకున కిట్టి రచనలు లుద్దిష్టములై యున్నవి. హాసము తెల్లనై, రౌద్ర మెఱ్ఱనై యుండుననుట, ఒక సుకుమార భావవిన్యాసమును, అక్షరరూపమున వివరించుట యగును :

'కనీనికల్ వికసితోత్పల పంక్తుల, గ్రు
మ్మరింపగా '

అను నొక పద్యపాదము నుదాహరణముగ గైకొని, 'కనీనిక లెంత; ఉత్పల పంక్తులు, అందును, వికసితోత్పల పంక్తులెంత; కనీనికలనుండి ఇవి గ్రుమ్మరింపబడు టెట్లు సాధ్యపడును? ఇది యస్వాభావిక రచన, ఇది మానవున కేవిధముగను, ఉపయుక్తము కానేరదు.' అని, పెదవి విఱచి, పెడమొగము త్రిప్పుట, సమంజసము కాదు. ఇందొక భావము, ఒయ్యారముగ నొదిగియున్నది. జవరాలొకర్తుక, విలాసముగ బరపిన చూపునం దొక యపూర్వ రూపలావణ్యము ద్యోతకమైనది; వికసించిన కలువ పూవులను, పంక్తులుగా గ్రుమ్మరించినచో నెట్టి చక్కదనము గానుపించునో, అట్టి యందము, చందము, ఆ సమయమునం దావిలాసినీ దృక్కులయందు స్ఫురించినదని భావము. మనస్సునందొక చిత్రమును నిర్మించుకొని, ఒక యాలోచనమును గావించుకొని, ఒక యనుభూతిని సృష్టించుకొని, ఒక తీరు ఆనందము ననుభవింపవలసిన బాధ్యత, పాఠకుని యందు. అతని భావనాబలమునందు నిలిచియున్నది. భావము, అతీతమైన భావము నెట్లో కవి అక్షర రూపమునకు గొనివచ్చి, పాఠకునియం దానందమును పురిగొల్ప పాటుపడుచున్నాడు. ఆ యానందము ననుభవించుటయో, లేక నిత్యజీవితమున కీ రచన సాయ మొనరింపదని త్రోసివేయుటయో, పాఠకుడు తన హృదయ సంస్కారము ననుసరించి నిర్ణయించుకొనును.

"కలంకత్తి దూసినా! ప్రపంచ [illegible]
[illegible] తగగా పాడినట్లు."

అని యొక ఆధునికకవి, ఒక [illegible] [illegible] పేర్కొనియున్నాడు. ఇందును, ఒక యుదాత్తమైన భావము దాగియున్నది. ఇట్టి భావయుతములగు రచనములను, కొలది యోపికతో పరీక్షించి, అందు గానుపించు, అనుభూతార్థ స్మృతిని గుర్తించుట లెస్స.

శబ్దాలంకారముల పరిస్థితి ఎట్లున్నను, అర్థాలంకారములు, కొన్ని స్థలములయందు, కవిత్వమును, నేటి 'నాగరకు'నకు అసహజములు, అప్రయోజనములగు భావముల కాకరమైనదానిగా, నిర్ణయించుకొనుటకు అవకాశమును గూర్చినవి.

'అలంకారములు', సాధారణముగ సమర్థుడగు కవి రచనమునం దలంకారముగ, గానుపించును. ఒక సమయమునం దలంకార ముద్దేశ్యపూర్వకముగ, నొక విషయ విశదీకరణమునకు సహాయకారిగ సమర్థుడగు కవిచే జొప్పింపబడవచ్చును. మరికొన్ని సమయములయందు, కవి భావోన్మీలనమునందే హృదయమును లగ్న మొనరించి, రచనమును సాగించు సమయమున నప్రయత్నముగ నలంకారములు, కవి కెరుక లేకయే రచనమున బ్రవేశించుటయు జరుగుచుండును.

ముఖ్యముగ నర్థాలంకారములయందు ఉత్ప్రేక్ష కవియొక్క భావోన్మాదమును బ్రస్ఫుటమొనరింప సమర్థమైయున్నది. భావమెన్ని విధముల కవి డెందమున నుద్భవించి, వింతదృశ్యముల నూహాప్రపంచమున చిత్రించునో ఉత్ప్రేక్ష, అతిశయోక్తి మొదలగు నలంకారములు పాఠకునకు విశదపరచి, యాతని బుద్ధివికాసమునకు దోహదము గావించును. నిత్యజీవితమున నివి, యెట్లుపకరించునని ప్రశ్నించుట పాడికాదు. 'జీవితము; ధనమార్జించుట, భుజించుట, వస్త్రములనలంకరించుట, నిద్రించుట, విహరించుట మొదలగు పనుల కూడికమాత్రమే కాదు; ఇవన్నియు

శారీర సంబంధములు; మనస్సునకు చెందిన జీవితము వేరొండుగలదు; ఘనకాంక్షచే కఠినమై, అసహన దావానలముచే కృశియించి, స్వార్థపిశాచముచే పీడింప బడుచు, తహతహ లాడుచున్న మానవుని హృదయ మును కమ్రతసేచనమై, ఈ యలంకారములయందు నిండియున్న, శిరీషకుసుమసదృశములు, రసార్ద్రములు, అగు భావములు విలసిల్లును. వీనివలన కలుగు పరివర్తనము కన్నులకు గనుపింపదు, వీనులకు వినుపింపదు, కాని డెందమున కనుభవైకవేద్యమై యలరారును.

అర్థాంతరన్యాసాలంకార ముదాహరణ పూర్వకముగ నొక విషయమును సిద్ధాంతీకరించును. కవి యందుగల లోకానుభవమును విస్పష్టమొనరించి, కవి సత్యసమ్మతములగు విషయముల నెట్లు వెలువరింప బ్రయత్నించుచున్నాడో పాఠకున కెఱిగించుట కీ యలంకార మన్నివిధముల సమర్థమైయున్నది. ఉత్ప్రేక్షాది యలంకారములును, పాఠకునియందు చిత్తవికాసమును గల్గించి, స్తబ్ధమైయున్న మనసుకు కొంత చైతన్యమును సమకూర్చును:

"దమయంతీకేళి ధాత్రీధర శిఖరహరి
న్మణి ప్రభాదర్భసందో
హంబుజాండాఘూలి భగ్నస్యదభవముప
తావాస్త లజ్జావనమ్ర
త్వముమై నుత్తాన గాముక్త సురభివద
నాంతఃస్థమై లీల నత్యు
గ్రము గోగ్రాస ప్రదాన వ్రతసుకృతము
తోరంబుగా వీటికిచ్చున్."

ఇది, శ్రీనాథుని 'మహాస్రగ్ధర.' ఇందుత్ప్రేక్షా గమ్యోత్ప్రేక్ష, అతిశయోక్తి రూపకము, ఉదాత్తము, అను నైదు గుణాలంకారము లున్నవి. ఈ వృత్తమునందు, కుండినపురవర్ణనము వస్తువు. దమయంతియొక్క క్రీడాశైల శిఖరము, మరకతమయ మగుటచే, దాని కిరణసందోహ మతిరయమున నూర్ధ్వముఖముగా దర్భవలె ప్రసరించి, బ్రహ్మాండముయొక్క డిప్పకు తగిలి, వేగము భగ్నముకాగా లజ్జాభరమున తల వంచెను. అచట కామధేనువు తల క్రిందుగా మేయుచున్నందున, ఈ పచ్చని కిరణములు కామధేనువున కాహారరూపమున నోటిలోనికి జొచ్చినవి.—కామధేనువునకు నిత్యమాహార మొసరగుట మహాపుణ్యము, కావున నిట్టి పుణ్యమును, ఆ నగము మున కా క్రీడాశైలమిచ్చుచున్నది; అని ఇందలి తాత్పర్యము.

దర్భకు లజ్జాభర మెట్లు కల్గును? కిరణము లసెడు దర్భకు, కామధేనువు తృప్తిచెందు టెట్లు? అందుచే కలుగు పుణ్యమేమి? ఇది యసంగతము; ఇట్టి రచనములు కాలమును వమ్మొనరించునని కొందర పహసింపవచ్చును.

ఇది యొక చిత్రమైన భావన. ఒక వింత చిత్తరువు హృదయ ఫలకమునం దీవృత్తము మూలమున ముద్రితమైనది. మఱియు, 'అంకురములే దర్భలై, దర్భలకే లబ్ధియుండి, అది తలవంచినచో, దానిని మేసి కామధేనువు తనిసినచో నెంతటి మహాపుణ్యమో అంతటి మహాపుణ్యమువలన ఎంతభోగమో అంతటి భోగములో ఆయూరివారున్నా' రని, ఒక యాలోచనాతరంగము పాఠకుని మనసునం దుత్పన్నమగుచున్నది.—శరీరమునకువలెనే మనసునకు కొంత యాహారమావశ్యకము. ఈ యాహారమును కవులే సంతరించి పెట్టగలరు. ఒక యనిర్వచనీయమైన సుఖానుభూతి మనసున కిట్టి భావముల మూలమున కలుగుటయు, సహజము.

'ధ్వని' ప్రధానమైన రచనము, పాఠకుని అవగాహనాపటిమను పరీక్షించును. ప్రతి విషయమునందును సులభసూత్రమును (*Made-easy Method*) వెదకుచున్న నేటి నాగరకుడు, ధ్వని ప్రధానమైన కవిత్వమును, 'అందిక పొందికలేనికూర్పుతో కవులు, ఏవో గాలిమేడలను కట్టుచున్నా' రని యనుటలో వింత కానరాదు. సారస్వతము సత్యసమ్మతముగ కానరాదని యనుట కీ ధ్వని ప్రధానమైన రచనమొకకారణమై నేటివారలకు గన్పించుచున్నది.

ఒక తన్వంగియొక్క సుకుమార సౌందర్యమును వర్ణింప దొరకొనిన కవి, పెక్కు పుటలు నింపుట కన్న, ఒక్క తేటగీతిలో ధ్వని ప్రధానమైన శబ్దముల మూలమున, నొక యొయ్యారమగు భావమున కొయ్యారము నెట్లాపాదింపజేయుచున్నాడో తిలకింపుడు:

"తరుణి, దిరిశిన పూవుల దండను మొల
నూలుగ ధరించి, కౌడలకా దునుము మఱచె;

వాని బరువున తాళగాలేని దనువు
లేనటుము క్రుంగిపోయె బాలికకు నకట!"

చెప్పదలచిన దేమో స్పష్టముగ చెప్పినాను. ఇక భావనా చిత్రమును తయారొనరించుకొనవలసిన భారము పాఠకుని పై నున్నది.

"చెలియ! నీ వన్నిమారులు
గలసితివె, యింతవరకు గాంతునితోడన్,
కలయాపు జెప్పుమని, యొక
చెలువుక, ప్రియమార నొక్క చెలువుక నడిగెన్."

"భ్రాతాపొత్తి మొకండునుకటె, యిది లె
ఖ్ఖల్ వ్రాయ జేహారమా?
చేతోనాథుని పేరు నా మనసులో
చేకొన్న యల్లంత నే
నా తల్లీ! విను, నన్ను నేనె మరతున్,
నా కెట్లు సిద్ధించు నా
భ్రాతా వ్రాయగ నందు, నాయువిద సం
క్షిప్తయై పల్కెనన్."

ఈ సంభాషణము విన్నాడు, నిత్యము భగవంతుని నామమును స్మరించుచు, 'సంఖ్యాగణనాతిగర్వమున', కాలము గడుపుచున్న యొక జరత్సన్యాసి యంటనె:

. "...త్రిప్పుచున్న జపమాలన్ దీసి సన్యాసి, తా
గంగా గర్భమునందు వైచుచును, 'ఇం
కన్ నేను సన్యాసినా?
శృంగారాంగులు నాకు నొజ్జ'లనుచున్,
చేమోడ్చె నవ్వారికిన్."

'ఒక చిన్న విషయమును వివరించి, ఒక పెద్ద పాఠమును చెప్పకయే లోకమున కీపై పద్యముల యందు హృద్యముగ కవి చెప్పియున్నాడు. కొంచె మాలోచించి, రసాస్వాదన మొనరించుట చెల్లును గాని, విషయమునం దందిక, పొందిక, లేదనుట సరి కాదు.

నే డాంధ్ర రాజకీయరంగమునం దింకను, పొగల సెగల వెలయించుచున్న రాజధానీ సమస్య నేనాడో, అజ్జరపు పేరయ కవి, తన ఉడయనంబి విలాసమునందు:

"భామా, విను, శ్రీరామచంద్ర భూభాగమున [illegible]
తారహారంబునకు [illegible]
[illegible]
[illegible]."

అని పలికి, యిప్పుడు [illegible]తము, 'బెజవాడ'గ నే వ్యవహరింపబడి, ఇక '[illegible]' వ్యవహారమునం [illegible] కలసిపోటుతో, 'విజయవాడ'గా మారిన పట్నమే [illegible] కన్నిదినముల నర్హమైనదని, తెలిసి, సత్యాసు నే కవులు తమ కావ్యములయందు [illegible]ంచిరని, [illegible]న్నారు.

కథాగమునసునం [illegible], కవుల [illegible]విక వర్ణనములను [illegible]ంచి, పాఠకుని 'రామాయ'ణము చూచికొనజేసెపొయినను సత్యాగారుసు; మన శాస్త్రములను, జ్యోతిషమును, పదార్థవిజ్ఞానశాస్త్రమును, ఆకళింపొనరించుకొని, వన్ని వేళయున కనుకుణముగ, శబ్దసందోహమును, విషయమును, నిర్ణయించుకొని వర్ణనముల గావించి యున్నారనుట కసంఖ్యాకములగు నుదాహరణములను జూపింపవచ్చును.

హనుమంతుడు, సముద్రమును లంఘింపబోవు తరుణమునందలి, యీ వర్ణన మెంత స్వభావసిద్ధముగ నున్నదో, గమనింపుడు:

"చువ్వన మేను వంచి రవి
సోకగ దోక విదల్చి పాదముల్
నివ్వగబట్టి, బాహువులు
వీచి, మొగంబు బిగించి, కొంచెపా
జవ్వన నూగి ముందరికి
జాగి, పిఱిందిగి దూకి, వార్ధిపై
తివ్వన దాటె వాయుజుడు,
తెక్కలతో గిరురాద్రియో యనన్."

శ్రీరాముడు ధీరోదాత్తుడే గావచ్చును; కాని యాకస్మిక సతీవియోగమునకు గురియైనాడు. లక్ష్మణునితో నడవియంతయు నడచివచ్చి, సీతజాడ తెలియక, బడలి, వియోగభరము దుర్భరము కాగా:

"తపనుడు వేపబొచ్చెనను
　　దమ్ముడా, వృక్షము క్రింద బెట్టుము; నా
తపనుడు రేయిలేదు వసు
　　ధావర, చంద్రుడు గాని, చంద్రునిన్
నృపసుత, నౌ నెక్కెఱింగితివి?
　　నీవు మృగాంకము మాటమున్కి; నా
చపల మృగాక్షి, చంద్రముఖి
　　జానకి, యెక్కడ నున్న దానవే?"

అని పలవించినాడు. మన స్తత్వ మెంత స్వభావ సిద్ధముగ నీ పై పద్యమునందు వర్ణింపబడినదో గమనింపుడు! 'మృగాంకము' అను శబ్దద్వయము స్ఫురించినంతనే, 'మృగాక్షి' మనసున బారినది; మృగాక్షి; అందును, చపలమృగాక్షి యగు జానకి మరల జ్ఞప్తికి గావచ్చినది! అంతకు కొలది నిముసములకు పూర్వమే, 'తపనుడు రేయి లేడు' అని కల్లోలముగ నున్న మనసును సరిచేసుకొనవలసి వచ్చినది. గ్రంథ విస్తర భీతిచే క్లుప్తముగ నీ పద్యమును పరామర్శింప వలసి వచ్చినను, మన స్తత్వమును చక్కగా నెఱిగిన కవు లస్వభావికములగు పాత్రలను సృష్టించి, సాహిత్యమును సత్యదూర మొనరింపలేదనుట కీ యుదాహరణములు చాలుననుకొందును.

ప్రకృతి వర్ణనమునందును, కవులు; అస్వభావికముగ రచన జరిపి యుండలేదు.

"అగురులతోనమృద్దిక న
　　మ్రాన మయూఖుని సోముతో నా, సం
గమనగు వేరువిద్దుకు ము
　　దమ్ముల జక్కిలిగింత, పుంశ్చలీ
సమితికి చుక్కవాలు, నవ
　　సారసలక్ష్మి దొలంగు బావ, కో
కములకు గుండె తల్లడము,
　　కైరవ మిత్రుడు తోచె దూర్పునన్."

అని, సరసములగు భావములతో, సరళములగు భాషతో, గావించిన చంద్రోదయవర్ణన మెంత యనుక సత్యసమ్మతమై, స్వభావసిద్ధమై యున్నదో పై పద్యమే తెలుపుచున్నది.

ఇట్లెన్నెని యుదాహరణముల, నుద్ధరించి చూపవచ్చును. శ్రద్ధతో, ననురక్తితో, కొంత, 'శ్రేష్ఠ' యనుకొనక, యాత్మించి గూచినచో, వాఙ్మయసందేశము, సత్యమై, యుపయుక్తమై కానుపింపగలదు.



కడాపటి ఎండుకొమ్మ

శ్రీ కవికొండల వెంకటరావు

తనువూ తరువూ ఒకలాగే ఎదిగేని అనుకొనేలా కొన్నాళ్లు కోమలంగానే అగపించేవాడు ఆ చెట్టుక్రింద అతగాడు. అతగాడి పేరు బహూత్ ఆనందగళ్! ఏ దేశం నుంచివచ్చి యీదేశంలో పర్యటిస్తున్నాడో ఎవ్వరికీ తెలియదు. కొందరి మతంలో ఉత్తరాదిబిడ్డగా దోచేవాడు. కొందఱిమతంలో— అరవబిడ్డగా దోచేవాడు. కొందరిమతంలో ఆసేతు హిమాచలం వ్యాప్తమైయున్న చెప్పన్న రక్తనాళాల రక్తం అతనిలోనే వున్నాయి అనేవారు. ఇంతకూ రూపం ఏర్పడి గర్భరూపం వెలువడ్డాక ఎవరంత వారు వారు. దాన్నే వ్యక్తిత్వం అంటారు. ఆ స్వరూపాన్ని మళ్ళీ ఎంచి,కొంచడంవుండే అది సంకుచితస్వభావం. ఇంతకూ "నీ పేరెవరు?" అని అడిగితే సమాధానమొచ్చేవి "బహూత్ ఆనందగళ్" అని. ఇంకేం కావాలి మనకు? ఒక మనిషి, ఆ మనిషికో పేరు తయారయ్యె! అ.ని చాలదూ పెద్దకథ అతగాణ్ణిగురించి వ్రాయడానికి?

బహూత్ ఆనందగళ్ లోకానికి తెలియబడసాగింది తాను ముసలివాడయ్యాకే! అందాకా "ఎక్కడ నీ కాపురం?" అని అడిగితే "ఇక్కడే!" అనేవాడు; కాని "ఇక్కడ!" అని అతడు చూపినచోటున ఒక గున్నమామిడిచెట్టు లేచిం దతనిచుట్టూ తోరణం కట్టినట్టు. అనుపచ్చని కొమ్మలతో, ఒక్కొక్కప్పుడు గుమ్ముగుమ్మున పరిమళించే పువ్వులతో, పిందెలైనప్పుడల్లా కాయతో పండుతో, ఎడ తెరిపిలేని చోద్యం చూపెడుతూ, "బహూత్ ఆనందగళ్" తనచాయనున్నాడని చాటేదే కాదు. బహూత్ ఆనందగళ్ కూడా ఆ చెట్టుయొక్క నిశ్వాసమే తన నిశ్వాసంగా, ఆచెట్టునీడనుగూరుచుండి, ఆ చెట్టు గాలి పీలుస్తూ చైతన్యం కలిగివుండేవాడు చెట్టుతో సరిసమానంగా సజీవుడై.

కానైతే చెట్టుకూ మనిషికీ ఒక తేడ వుంది. చెట్టు ఏటేటా ఆకురాలి, అదో అలవాటన్నట్టు, తోడ్తో చిగురోసుకుంటూ, ఎప్పటికప్పుడు చిగురుచేత చిఱుతగా, అప్పటికప్పుడు పుట్టినట్టుగా లేలేతగా అగుపిస్తూనే పైకి మానై లేచిపోతుంది. మనిషి అలాకాదు. వాని బాహ్యస్వరూపం బాల యౌవన కౌమార వార్ధక్యావస్థలనన్నింటినీ

వేటుకేటుగా నిరూపించి పారేస్తుంది. చిన్నప్పుడున్న నేవళీకం యౌవనమప్పుడుండదు. యౌవనమప్పుడున్న ఉద్రేకం కౌమారమప్పుడుండదు. కౌమారమప్పుడున్న కార్యదీక్ష వార్ధక్యమప్పుడుండదు. మఱి వార్ధక్యమప్పుడుండే నిరర్థక వ్యాపారత్వము మఱెన్నడూ వుండదు. చెట్టో? చెట్టల్లా కాదు. ఏటేటా చిగురుపెట్టి, ఏటేటా పూతపూసి, ఏటేటా కాస్తుంది, తాను బ్రతికున్నన్నాళ్లూ మళ్ళీ ఎత్తూ ఏపూ ఎక్కణ్ణుంచి వస్తాయో, కొండంత ఎత్తు, కొత్త రూపం ప్రతిపాదిస్తూనూ వుంటుంది.

*

పోనీ కథలో మన మనుకునే చెట్టు ఎదిగి ఎండిపోయిందనే అని అనుకొందాం! మఱిక ఇగిరిపోవడానికి అందులో పస ఏమీ లేదని ఓ నిర్ధారణకు వచ్చాం అని అనుకోండి.—వెలుపల పెఱిగే చెట్లమాట? అవి ఒకదానిమీద ఒకటి బలిసి, తీగల జొంపాలతో పెనేసుకుపోయి, పురుగు ప్రాకడానిక్కూడా ఎడంలేకుండా, వనం వామనం ఏకరూపమూ అన్నట్టు కాబడతాయే!

ఎందుకూ? వ్రాస్తూ వ్రాస్తూ పెఱటివైపు పరకాయించాను. ఆ పెఱట్లో మామిడి చెట్టు, మామిడిచెట్టును చేరి దబ్బమొక్క, దబ్బమొక్కమీద కెగబ్రాకి విరజాజితీగ, విరజాజితీగచెంతనే చేతికాయలందేలా కాసిన చెన్నంగి కొబ్బరిచెట్టు! ఇందులో ఏ ఒక్కదాన్ని విడదీసి చూడ్డానికి వల్లకాదన్నంత పచ్చి పచ్చందనం. చూడ ముచ్చటేసింది! నా కాపాళంగా కలం క్రిందపడేసి ఓ నిమేషం అటువైపు చూడ బుద్ధివేసింది—

అంతలో మళ్ళీ ఏదో వ్రాస్తూవున్నా నన్న సంగతి జ్ఞాపకం వచ్చి కథలోని మ్రానునుగురించి, మనిషిని గురించి యోచిస్తున్నానుగదా—మ్రాను మ్రాను నిలువునా, ఈ లోకాన్ని దిగవిడిచి యేమైందో అన్నట్టు, మాయమై పూరుకుంది. అంత ఎత్తుచెట్టూ వేరునుండి పేరుదాకా ఊహించి అనుకోవలసి వచ్చింది, "ఎక్కడున్నాం మనం? ఏ చెట్టుక్రింద వున్నాం?" అని—అసలు చెట్టే లేదక్కడ!—అలాగంటే ఆ మనిషికి కోపం! ఆ మనిషే మాఱిపోయే వున్నాడు శతవృద్ధు అయి! కాని అక్కడే కూర్చుని వున్నాడు—పేరడిగితే, "బహూత్ ఆనంద్‌గళ్" అని అంటూ.

బహూత్ ఆనందగళ్ నేనీ కథ వ్రాసేసరికి ముసలివాడై యుండడమే కాకుండా మౌనంకూడా దాల్చాడు. ఇఖతణ్ణి ఏమడిగినా లాభం లేదని చుట్టూ పరకాయించాను. చెట్టు వుండే పట్టు, పట్టుమీది ఆకాశం అంతా తిఖాళీగా కాపడింది. "ఇక్కడ ఓ

చెట్టు వుండేదే?" అన్నాను మునీలత్కణ్ణి అడిగినట్టూ కాకుండా అడగనట్టూ కాకుండా! "ఈ చెట్టా?" అన్నట్టు, ఒక విత్తనం, టెంకలాంటిదాన్ని చూపించాడు ఆ వృద్ధు. మునీలిమనిషిలో, ఏదో ఒకరకంగా ప్రత్యుత్తరం, ఆడేపాళపు చైతన్యం వుందికదా అని సంతోషించాను. "టెంక, మామిడి టెంకా?" అన్నాను. అతడు ఆ టెంకను మోసేపాళపు బలం కూడా లేనివాడ వున్నాడు. టెంక పైకెత్తి ఆలా సాచినకొద్దీ అతగాడి వ్రేళ్లు కొంకర్లు పోసాగాయి. నేను ఆ టెంక నందుకుంటూ "ఇది మామిడి టెంకేను!" అన్నాను. అతగాడు "కాబోలు" అన్నట్టుగాను, చెట్టు అక్కడుంటే, ఎందుదున్నా, దాన్ని జేర్లబడేలాగూ జరిగాడు. ఒరిగిన ఆమనిషికి నేలే తగిలింది కాని చెట్టు తగల్లేదు. తగలడానికి చెట్టుంటూ వుంటేగా అక్కడ? కథలో అంతాఖాళీ!

* * *

పెఱట్లో వేలువంకచూస్తే దడి. దడిమీదకో పొట్టికాకరపాదు,. ఇటూ అటూ పాకి, చిక్కగా పాకి, కాయలు కొన్ని పండి ఎఱ్ఱగా కనిపిస్తూవుంటే, కొన్ని ఆకు చాటున కాపడకుండా పసరుమయంగా ఇఱుక్కుపోసాగాయి. పువ్వులు పసుప్పచ్చగా విప్పారి నక్షత్రాల్లా అసంఖ్యాకాలు పొడగట్టజొచ్చాయి. — "కంటి చూపున కింత చేటు క్రమ స్వరూపమే కథలో అంతఖాళీయేమా?" యని ఒకింత విమర్శించాను. ఆలా విమర్శిస్తూనే కలం మళ్ళీ పోనిచ్చాను కాగితం వెంబడి. కథలో ఈమాటు మనిషి వ్యక్తికూడా అగోచర మయ్యాడు. కథకంతకూ ఆధారశేషంగా నా అరచేతిలో ఆ విత్తనపు టెంకమాత్రమే మిగిలి వుంది దానిమీద అడిగాను దాశేపోయే వాళ్ళను, "ఈ టెంక పాత్తే చెట్టవుతుందా?" అని. ఊసుపోక అడుగుతున్నానని వాటఃవారుల వూహా! సత్యము తెలిసికోవాలని నా వూహా! ఒక్కళ్ళూ జవాబుచెప్పిన పాపాన్ని పోలేదు.

"చెట్టయితే కావచ్చునుగాని మఱి మనిషిమాత్రం మళ్లీ కనబడదు." అంది ఆకాశవాణి. ఆకాశవాణిని తిరిగా నా పెక్క-రించి వెంటనే అన్నాను "మనిషిమాత్రం ఎందుకు కనబడదు?" అని. అంటూ నేనలాగే వున్నాను నా చేతిలో ఆ టెంక కూడా మాయమై ఊరుకుంది.

*

పెఱటికేసి చూచాను. ఈమాటు పచారుగా మరోప్రక్కకు వెళ్ళి చూచాను. అక్కడ తోటమాలి దొరువులోంచి నీళ్లు మోస్తూ క్రోటను కుండీల్లో పోస్తున్నాడు. "అయ్యాగారు కథ ఏమాత్రం పొడుగు వ్రాశారు?" అని అన్నాడు ఆ తోటమాలి. నేను కథలో జరిగిన సంగతి

అంతా చెప్పాను వానితో. "ఎంక కూడా మాయమైందిటండీ?" అని ఆశ్చర్యపోసాగాడు.

"ఏమి అలా ఆశ్చర్యపోతున్నావు?" అన్నాను. "ఆ ఎంకండి! బాబూ! పెద్ద అయ్యగారు వెనకటి తరంలో తరిగి పారేసిన పండుతొలూకుదండి!" అన్నాడు. "మునీలివాడు?" అని ప్రశ్నించాను. "వాడు పెద్దఅయ్యగారి తోటమాలీ అండి" అన్నాడు. "అక్కడుండే చెట్టు?" అని అడిగాను. "అదే ఎటుకకు రాకుండా వుంది. ముదిచెట్టు! ముదిచెట్టు!" అని జ్ఞాపకం చేసుకుంటూవున్నట్టుగా అభినయించాడు. "ఎంకగల చెట్టు కాబట్టి మామిడిచెట్టు అయియుండాలి" అని అన్నాను నేను. "మామిడి చెట్టేలెండి. పుల్ల మామిడా? తియ్యమామిడా? అని యోచించేను." అన్నాడు వాడు గొంతు సవరించుకుంటూ. "ఎంకేది చిన్నబాబులూ!", అని అడిగాడు. "చూచేవా! ఎంక యింకా ఎక్కడుందిరా? అప్పుడే మాయమైపోయింది!" అన్నాను ఏదో నిజంగా నా చేతికి వచ్చినట్టు, అది నిలబడకుండా మాయమైపోయినట్టు. "ఎంకంటూ వుంటేశాన! తిరుగ చూతేస్తే తెలిసిపోతది, పండేతలికి, పులుపో తీపో." అన్నాడు, కానడి బుజాన్ని మార్చుకుంటూ మా నిజం తోటమాలి. కథలో మునీలి తోటమాలి మటీ వాటం పెడి మాయమైనట్టు అయిపోయాడు. హారతి కర్పూరం హరించిపోయినట్టు హరించిపోయాడు అని అనుకోండి పాఠకులు! ఒక్క అతడన్నమాటేమిటి? కథలో చెట్టు, ఎంక, అన్నీకూడా మాయమై పోయినాయి. మళ్ళీ కనబడలే!

*

అయి కొన్నాళ్ళకో కోమలరసాలాన్ని రోడ్డు ప్రక్కన చూచాను. నా చేతిలోనే ఎంక మొలిచిందా అని అన్నట్టు ఇట్టే ముట్టుకు చూచాను. లేలేతగా మనస్సుకు తట్టడమే కాకుండా, చిగురు చేతికి తగలడమేకాకుండా, ఎఱ్ఱగా కంటికికూడా కనిపించింది. ఇక దానిమీదకో కోయిల వాలి గానం చేయడమే తరువాయి అని అనిపించింది.

ఇలా వుండగా ఆ గున్నమామిడి చెట్టు కొమ్మల్లో ఒక కోలాహలం వినిపించింది, గానానికి బదులు. ఏమిటా అని చూస్తును గదా, ఎండు పుడుకలతో పేర్చిన ఒక కాకిగూడు. ఆ కాకిగూడులో, పగిలీ పగలడంలో "కు! కు! కు!" అని అంటూవున్న ఒక కోయిలగుడ్డు. ఆగుడ్డు కూనను కాలితో తన్ని చెదరగొట్టి పారేస్తూవున్న ఒక కాకి. గమ్మున తప్పెట కొట్టాను. తల్లి కాకీ కోయిలపిల్లా రెండూ కూడా ఎగిరిపోతూ బులబులాగ్గా పేర్చబడ్డ గూడును నేలకు పడగొట్టి పారేశాయి.

ఆ గూడును చూస్తునుగదా అది అంతా ఎండుపుల్లల్తో నిర్మాణం అయివుంది. ఈ లేలేత మృదుమధుర రసాలమ్మీదకి ఎండు పుల్లలగూడెలా వచ్చిందా? అన్నది వెంటనే పెద్దసమస్య అయిపోయినది నాలో నాకు. పుల్లకుపుల్ల విడదీసి చూచాను. అవి అన్నీ పుల్లలు కావు. అవి మనిషి ఎముకలు. మాంసం, మజ్జ, అంతా పోయి అతితేలికగా వున్నాయి. ఆ ఎముకల్తోపాటు ఒక ఎండు రెమ్మ వుంది. అప్పుడనుకున్నాను ఆ ముసీలివాని ఎముకలు ఆ మామిడి చెట్టుయొక్క కడాపటి ఎండు కొమ్మ, అవే అని. ఎముకలు కావు అవీ పుల్లలే అంటారా? అదీ నాకు సమ్మతమే! కథలో ఏమంటే ఏమి కాదు?

ఎన్నైనా కానచ్చుగాని తిరుగచూచిన ఆ లేలేత రసాలం మాత్రం నా చేతినుండి మాయమైన విత్తనమువల్ల మొలిచిందనడానికి ఒప్పుకున్నాడు కాదు, మా నిజం తోటమాలి. అప్పుడన్నాను, "ప్రాంచెట్టు విత్తనం వెళ్ళి స్వర్గంలో కల్పవృక్షమైం" దని. "హాహాహా!" అని నవ్వాడు నాడు నీళ్లు మొక్కలకు దొడదొడా పోస్తూ. కాని కడాపటి ఎండుకొమ్మమాత్రం నవ్వలేకపోయింది. పువ్వు పూయలేకపోయింది. గూడు ఎప్పుడైతే చెడిపోయిందో అప్పుడే విడిపోయింది. ఆదాకా చెట్టునే వున్నాననుకుంది పాపం!



చలిమంట

శ్రీ పి.


నియమ సమిధలు కాల్చి, నీవలపు చలివేళ
నెచ్చెలీ ! రగిలించె! వెచ్చవెచ్చని కీల,
చలికాచుకొన రమ్మ ! చెలి కౌగిలింతలో
వెలలేని పరువ మూర్ఛల నెగిరె ధూళిలో !

అధరమణిపాత్రయం దరుణశీధురసమ్మ
మథియించి మహిత జీవధనమ్మదో చెదము!
ఈ మైక మిది నాకసీమ లేనే లేదు !
హేమంత రాత్రి మనకై మరలి రాబోదు !

వలదు! వలదనువారు కల రెందరో ఘనులు!
వలవంత వేగి, ముదుసలులైన సోమరులు !
కనలేనివారు పలికినది రేపనుపదము,
వినుము కవిసూక్తి ఈక్షణమొక్కటే నిజము!

వెలలేని పరువ మూర్ఛల నెగిరె! ధూళిలో
చలికాచుకొన రమ్మ చెలి కౌగిలింతలో
నియమ సమిధలు కాల్చి, నీ వలపు చలివేళ !
నెచ్చెలీ! రగిలించె! వెచ్చవెచ్చని కీల!










లైఫ్‌బాయ్ సబ్బు

ప్రతిదిన మలినములోని క్రిములనుండి
మిమ్ములను కాపాడును



ఇండియాలో తయారుచేయబడినది

L. 245-X52 TL

మధురతంజావూరు నాయకరాజులనాటి ఆంధ్రవాఙ్మయము

(గత సంచిక తరువాయి)

శ్రీ నేలటూరు వేంకటరమణయ్య

యక్షగానము.

యక్షగానమాంధ్ర దేశమున గాకతీయుల కాలమునుండియు వ్యాప్తియందుండు నాటక విశేషము; ఇంతటి ప్రాచీనమైనదియైనను అప్పకవికి బూర్వము మన లాక్షణికు లెవ్వరును యక్షగాన ప్రస్తావము సేయరు. అటువెనుకనైనను పండితు లెవ్వరును ఆదరింపకపోవుటవలన యక్షగానము పామర సాహిత్యముగ మన తరముదాక పరిగణింపబడుచు వచ్చినది. ఇటీవలనే మన విద్వాంసుల దృష్టి దీనిపై బ్రసరించుటవలన నదియు నవ్యసాహిత్య శాఖలవలె నాదరపాత్రమను నభిప్రాయము జనానీకమునందు ప్రబలినది. కావున యక్షగాన విషయమైన చింతన యిప్పుడిప్పుడె ప్రారంభమగుట వింతకాదు. యక్షగానోత్పత్త్యభ్యుదయములనుగూర్చి యాంధ్రదేశముననె కాక దక్షిణభారతమంతటను చర్చలు పెరిగినవి. యక్షగాన పరిశోధనలో గొంత శ్రద్ధ వహించి పని చేసిన విద్వాంసులలో శ్రీ వేటూరు ప్రభాకరశాస్త్రిలవా రగ్రగణ్యులు. వీరి మతానుసారము యక్షగాన మీ క్రిందివిధముగ నుత్పత్తిల్లినది.

తొలుత ద్రావిడభాషలలోని దృశ్య రచనలు కురువంజులనబడునవి. కురవజాతివారు నటించునవి కావున వానికాపేరు వచ్చినది. ఆంధ్రదేశమున పుణ్యక్షేత్రయాత్ర—జాత్ర, తిరునాళ్లు—లయందు కురవలు నాట్యప్రదర్శనము జేసి ధనమార్జించువారు. మొట్టమొదట ఉత్తయాటగ ప్రారంభమైనది. క్రమక్రమముగ గేయ విశిష్టమైనది. ఆటయు దదర్థము విరచితములైన గేయ రచనలును కురవంజి యను పేర ప్రసిద్ధికెక్కినవి. ఈ కురవలు ఆటవిక వస్తువులమ్ముటకు నగరములకును పల్లెలకును వచ్చినప్పుడచట తమ గేయ నృత్య విశేషముల బ్రదర్శించుటచే నవి నాగరకదేశములందు వ్యాపించెను. ఆ గేయ విశిష్ట నృత్యమును జక్కులవారు-యక్షులు, కళావంతులు—తరువాత నగరములయందు బ్రయోగించుటచే నది యక్షగానమనబడెను. ఇది సుక్త సరిగ యక్షగానోత్పత్తినిగూర్చి ప్రభాకర శాస్త్రిలవారు ప్రతిపాదించిన సిద్ధాంతము. అలతి పునాదులపై నిర్మింపబడిన సౌధమువలె నిది నిలువజాలదు. కొరవంజె యను మాటపై నీ సిద్ధాంత మాధారపడి యున్నది. ఇది యరవమాట. సరియైన రూపము కొరవంజి. కొరవంజి యనగా నెలుకతె. తమ సిద్ధాంతమున కాధారము గల్పించుటకొరకు కొరవంజె యని దిద్దినారు ప్రభాకర శాస్త్రిలవారు. కొరవంజు లని యక్షగానములందు ఒక తరగతి నాటకము లుండుట వాస్తవమే. నాయికా నాయకులకు గద్దె చెప్పుటకందు ప్రవేశపెట్టిన యెలుకతెవలన దానికాపేరు వచ్చినది. మొట్టమొదట నీకొరవంజిని ప్రవేశపెట్టినవారు తంజావూరు యక్షగాన కర్తలు. ఆంధ్రదేశమున విరచితములైన యక్షగానములందు కొరవంజి ప్రసక్తిలేదు. తంజావూరు నాటకములనుండి నిది యాంధ్రదేశమునకు దిగుమతియైనది. మఱియు గొరవ లెప్పుడును నృత్య గేయములచే వాసికెక్కినటుల కాధారములేదు. కావున కొరవల మూలమున యక్షగాన ముత్పత్తియాయెనని తలచుట పొరపాటు.

యక్షగానములు మతప్రచారము కొఱకు ప్రభవించినవి గాని వేడుకకొఱకు కాదు. మతబోధకొఱకు మన ప్రాచీను లవలంబించిన మార్గములలో పురాణేతిహాసాదులలోని గాథలను జనసామాన్యమునకు గన్నుల గట్టునట్లు ప్రదర్శించి చూపుట యొకటి. బౌద్ధమతప్రచారమునకు అశోక చక్రవర్తి యీ మార్గము ననుసరించిన ట్లాతని శాసనమువలన దెలియుచున్నది. మతప్రచారమునకు మిక్కిలి యనుకూల

మైన సమయములు యాత్రలు; వీనిని మనము జాత్రలనియు, దిరునాళ్ళనియు జెప్పుదుము. ఆ సమయములందు కూడు వేలకొలది జనులను వినోదపెట్టుచు దమ్మాలమున ధర్మబోధన సేయుటకొఱకే ప్రదర్శనము లేర్పడినవి. ఇట్టి ప్రదర్శనము లాద్యమున కొయ్యబొమ్మల మూలమునను తోలుబొమ్మల మూలమునను సాగెడివి. సూత్రధారుడు—అనగా బొమ్మలకు గట్టిన దారములను ధరించువాడు—కథను గేయముగ బాడుచు దదనుగుణముగ దారములను లాగి బొమ్మల నాడించువాడు. ఇట్టి ఆటలు శివరాత్రి మహోత్సవ సమయమున శ్రీశైలమునందు ప్రదర్శించువారని పాల్కురికి సోమనాథుని పండితారాధ్య చరిత్రమున గలదు.

భారతాది కథల చీరములుగల
నారంగ బొమ్మల నాడించువారు
కడునద్భుతంబుగ గంబ సూత్రంబు
లహరంగ బొమ్మల నాడించువారు.

ఇందొకటి తోలుబొమ్మలాట. మఱియొకటి కొయ్యబొమ్మలాట. ఈ బొమ్మలాటల పరిణామమే మన యక్షగానము. కాలక్రమమున బొమ్మలకు బదులు మనుజులే ప్రదర్శించిన నెక్కుడు ప్రయోజనకర మగునను నభిప్రాయము గల్గినది. కథలయందలి పాత్రల కర్హమైన వేషముల ధరించి నర్తకులు ప్రదర్శింపగడంగిరి. తొలుదొల్త నిది బొమ్మలాట సంప్రదాయము ననుసరించి మూక నాట్యముగ బ్రారంభమైనది. సూత్రధారుడును నతని తోడివారును గేయరూపమైనకథను బాడుచుండగా నుచిత వేషధారులైన నర్తకులు తదనుగుణముగ నభినయము సేయుచు నాట్యము సల్పెడివారు. కేరళదేశమున నేటికిని వాడుకయందుండు కథకళి దీనికి తార్కాణ. నర్తకులు మూక నాట్యముతో జిరకాలము తృప్తి నందియుండలేదు. కొయ్య, తోలుబొమ్మలవలె సూత్రధారుని పాట కనుగుణముగ నాడుట వారికి నచ్చలేదు. రెండు కార్యములను దామే నిర్వహించిన స్వారస్యమితోధికముగ నుండునని యెంచి తామే పాడుచు తదనుగుణముగ నభినయము సేయుచు నటింపగడగిరి. అంతట మూకనాట్యము యక్షగానముగ బరిణామమందినది.

యక్షగాన మననేమి? పై జెప్పిన నాట్యప్రదర్శనమున కా పేరెట్లు వచ్చినది? అను ప్రశ్నలు సమాధానము గోరుచున్నవి. ఆంధ్రదేశమున జక్కులవారను నాటకప్రదర్శనమే వృత్తిగ గల యొక తెగ జనులున్నారు. "జక్క" శబ్దము సంస్కృత "యక్ష" శబ్దమునుండి పుట్టినది. కావున జక్కులాడెడి నాటకము యక్షగానమని ప్రసిద్ధికెక్కినది అని కొందఱు చెప్పుదురు. కాని జక్కులవా రాడుటవలన యక్షగానమున కా పేరు వచ్చెనో లేక యక్షగాన ప్రదర్శనమే బ్రతుకుతెరవుగ గల జనులు, నిజవృత్తి కారణముగ నొక ప్రత్యేక కులముగ నేర్పడి, జక్కులన బరగిరో నిశ్చయించి చెప్పుట కష్టము. జక్కులవారి వృత్తి యక్షగానప్రదర్శనమని నిరూపింపగల సాక్ష్యమును లేదు. జక్కులవాండ్లు అను మాటకు *wizards who worihip the fiend Camesvari, Circe* అని బ్రౌనుగారును, "జక్కులు" శబ్దమునకు "కామేశ్వరిని గొల్చెడి యొక జాతివారు", అని శబరత్నాకర కారులును, "కామేశ్వరిని గొలుచు మాంత్రికులగు నొక జాతివా"రని సూర్యారాయ ఆంధ్ర నిఘంటు కర్తలును అర్థము నిర్వచించిరే కాని "యక్షగాన ప్రదర్శకుల"ని యెవ్వరును జెప్పలేదు. కావున జక్కుల వృత్తి యక్షగాన ప్రదర్శనమనుట సంశయాస్పదము; వారిమూలమున దానికా పేరు వచ్చెనని ప్రబలమైన సాక్ష్యము లేక యంగీకరింపదగిన విషయము గాదు. యక్షగాన మనగా యక్షులుచేయు గానమని యర్థము. యక్షు లెవ్వరు? యక్షులు దేవయోనులలో నొకరని నామలింగానుశాసనము దెలుపుచున్నది. వీరి రాజు కుబేరుడు, ఇతనికి వైశ్రవణుడనియు బేరు కలదు. అష్టదిక్పాలకులలో నితడొక్కడు. ఉత్తర దిశకధిపతి. యక్షుల వృత్తాంతము మన పురాణేతిహాసములలోను, బౌద్ధమత గ్రంథములందును విస్తారముగ వర్ణింపబడి యున్నది. దక్షిణాపథమున వీరి కథలు గుణాఢ్యుని కాలమునుండియు వ్యాప్తియం దుండినవి. ఆటపాటలందు వీరి కాసక్తి మెండు. దేవయోనులుగ బరిగణింపబడినను వారు కేవలము మిథ్యాప్రపంచమునకు జెందినవారు కారు. నాగ రాక్షస పిశాచాదులవలె వారును మానవజాతికి జెందినవారే. బౌద్ధయుగమున యక్షులు వ్యాప్తినందిరి. బుద్ధుని శిష్యకోటిలో యక్షులు గొందరుండిరని బౌద్ధగ్రంథములందు కలదు. ఆంధ్రదేశమున యక్షులు బౌద్ధయుగమున ప్రబలియుండిరనుటకు గొంత యాధారము కలదు. గుంటూరు మండలములోని భట్టిప్రోలు స్తూపమందు లబ్ధమైన క్రీస్తుకు మూడు శతాబ్దములకుముందు వ్రాయించిన శాసనమునం దాప్రాంతమును బాలించుచుండిన కుబేరకుడను రాజు పేర్కొనబడి యున్నాడు. కుబేరునికి ధనదుడని నామాంతరము. ధనదప్రోలు నిర్మాపకుడైన ధనదుడీ కుబేరుడే కావచ్చునని చరిత్రకారుల

యభిప్రాయము. మధ్యయుగమందలి వేంగి దేశ శాసనములలో గోదావరి మండలాంతర్గతమైన పెనుగొండ యందలి వైశ్యులు తాము కుబేరుని వంశేము వారమని చెప్పుకొనిరి. ఈ యంశములనుబట్టి చూచెగా నాంధ్ర దేశమున బౌద్ధయుగమున యక్షజాతివారు కొందఱు వసించుచుండిరనియు యక్షగానమునకు వీరితో నెద్దియో సంబంధ ముండియుండుననియు దోచు చున్నది.

యక్షగానము దేశినాటకమని వాఙ్మయ విమర్శకుల యభిప్రాయము. దేశి యనగా సంస్కృత ప్రాకృతములకంటె భిన్నమైనది. ఆంధ్రదేశమునం దన్య భాషా సంప్రదాయములకు బద్ధముగాని రచనా విశేషమని చెప్పుదురు; కాని యక్షగానము కేవలము దేశి రచన గాదు. ఇందు విస్తారముగ గానవచ్చు ఛందము ద్విపద. ప్రారంభదశయందు యక్షగానము సంపూర్ణ ద్విపద రచనయై యుండవచ్చును. మనవా రనుకొను నట్లు ద్విపద దేశి ఛందము గాదు. ప్రాకృతమునుండి యెరవు తెచ్చుకొన్నది. ద్విపద రెండుపాదముల ముక్కనియు, ప్రాకృత పద్యభేదమనియు సంస్కృత నిఘంటువులలో గలదు. కాళిదాసు విక్రమోర్వశి యందు ద్విపదకమును జేర్చియున్నాడు. దీని లక్షణమును భరతుని చెప్పియున్నాడు. ఈ ద్విపదకమే మన ద్విపదయైనది. మఱియు యక్షగానముల వంటి రచనలు సంస్కృతమున లేకపోలేదు. ఆట పాటలతో గూడిన నాటకముల ప్రస్తావన భరతుని నాట్యశాస్త్రమున గలదు. కాళిదాసుని విక్రమోర్వశి యందలి చతుర్థాంక మిట్టి నాటకమని నాట్య విద్యా విశారదు లభిప్రాయ పడుచున్నారు. ఈ యంశములను వితర్కించి చూచిన యక్షగానము కేవలము దేశి రచన కాదనియు సంస్కృత ప్రాకృత వాఙ్మయములనుండి మనవారు గ్రహించి పెంపొందించిన దృశ్య ప్రబంధవిశేషమనియు దోచెడిని.

దాక్షిణాత్య భాషలం దన్నిటిలో యక్షగానములు గలవు. అవి యన్నియు దెలుగు యక్షగానముల బడి వ్రాయబడినవే. తెలుగు యక్షగానములు ప్రాచీనతమములు. తమిళ, కన్నడ యక్షగానము లా దేశములం దాంధ్రుల వ్యాపన మతిశయించిన పిమ్మట నే రచియింపబడెను. క్రీ. శ. 17 వ శతాబ్దమున గాని తమిళమున యక్షగానముల పొడ చూపలేదు. ఆంధ్రదేశమున యక్షగానములు పాల్కురికి సోముని కాలమునుండియు బ్రచారమున నుండెననుట కవకాశము గలదు. శ్రీనాథుని కాలమున యక్షగాన ప్రదర్శనము సర్వసామాన్యమై యుండెననుట నిస్సంశయము. వీరనరసింహ కృష్ణరాయల దినములలో జనానీకమునకు యక్షగాన ప్రదర్శనములం దభిరుచి హెచ్చగుటవలన భాగవతమేళము లర్పించు వర్షవర్షమును రాయల సామ్రాజ్యములోని గ్రామములందును పట్టణములందును నాటక ప్రదర్శనము సల్పుటకొఱకు సంచరింపసాగినవి. కూచిపూడి పోతవర భాగవతమేళములా కాలమున వాసికెక్కినవి. యక్షగాన ప్రదర్శనమున నిపుణులైన నటీనటుల నామములు కొన్ని వాఙ్మయమునను శాసనములందును పొడకొనిపోయినవి. భాగవతుల బుచ్చిగాడు, నట్టువ నాగయ్య, పెంచెల నాగి, గంగి, నట్టువ తిమ్మయ కుమారిత మున్నగువా రాంధ్రనాటకరంగము నలంకరించినవారిలో ప్రము[illegible] నము లాంధ్రదేశమం దింతటను జనాదరణమునకు పాత్రములైనను ప్రాచీన యక్షగానము లన్నియు నశించిపోవుట చిత్రము. 15 వ శతాబ్దాంతమున రచింపబడిన ప్రోలుగంటి చెన్నకవియొక్క సౌభరిచరిత్రము. 16 వ శతాబ్దాంతమున విరచితమైన 'తాయికొండ నాటకము'ను నామమాత్రావశిష్టమైనవి. కృష్ణరాయల యష్టదిగ్గజములలో నొక్కడైన కందుకూరి రుద్రకవి కృతి సుగ్రీవవిజయ మొక్కటి మాత్రము మనకు దక్కినది.

తంజావూ రాంధ్రనాయక రాజ్యస్థాపనతో యక్షగానరచనయం దొక నూతనయుగము ప్రారంభమాయెను. దీనికి ముఖ్యకారణము రఘునాథ విజయరాఘవనాయకుల యక్షగానాభిమానమే. మన కెఱుక పడినంతవఱకు రఘునాథుని కాలమున వెలువడిన యక్షగాన మొక్కటియే. అతడు రచించిన రుక్మిణీపరిణయము యక్షగానమని, "శ్రీరుక్మిణీకృష్ణ వివాహ యక్షగానం ప్రబంధానపి నైకభేదాన్" అను యజ్ఞనారాయణదీక్షితుని వాక్యములవలన దెలియుచున్నది. కృష్ణాధ్వరి కృతమైన కల్యాణకౌముదీ కందర్ప నాటకము యక్షగానమే యగునేని యది రఘునాథుని కాలమున విరచితమైన రెండవ యక్షగానకృతి కావచ్చును. అట్లయినయెడల రఘునాథ నాయకుడు యక్షగాన నాటకకర్తయు భర్తయు నగుచున్నాడు. రఘునాథ కృష్ణాధ్వరుల నాటకములు లభ్యపడలేదు. కావున వాని రచనా విధానాదులగూర్చి యేమియు జెప్పుటకు వీలుపడదు.

విజయరాఘవుడు తండ్రిని మించినాడు. తండ్రి యంతటి కవి గాకపోయినను నతనికంటె నధికుడైన

నాటకకర్త. విజయరాఘవుడు తన కృతుల నేబదింటిని ప్రహ్లాద చరిత్ర పీఠికయందు పేర్కొని యున్నాడు. అందు రాజగోపాల విలాస నాటకము, ఉషా పరిణయ నాటకము, రఘునాథాభ్యుదయ నాటకము, సముద్ర మథన నాటకము, మోహినీ విలాస నాటకము, పూతనా హరణనాటకము, మంజరీ ద్విపద ప్రబంధ నాటకము, కృష్ణవిలాస నాటకము, జానకీ కల్యాణ నాటకము, పుణ్యకవ్రత నాటకము, మున్నగు నీ పదియును యక్షగానములగుట నిస్సంశయము. ఇవిగాక ప్రహ్లాద చరిత్ర, విప్రనారాయణ చరిత్ర, కాళీయ మర్దనమును మూడును నాటకములే. తక్కినవానిలో మఱి యెన్ని గ్రంథములు యక్షగానములో తెలియదు. మనకు దెలియవచ్చునంత వఱకు నితడు పదమూడు నాటకములు రచించెను. ఇందు రఘునాథాభ్యుదయము, విప్రనారాయణ చరిత్ర, ప్రహ్లాద చరిత్రము, పూతనా సంహరణము, కాళీయమర్దనమును నుపలబ్ధమైనవి. మొదలి రెండును ఇటీవల ముద్రితమైనవి. కడపటి మూడును అముద్రితములు. తక్కిన నాటకము లన్నియు నష్టమైపోయినవి.

విజయరాఘవు డిట్లు యక్షగాన రచనా నిమగ్నుడు కాగా నతని యాస్థాన కవులెల్ల నాటక రచన కారంభించిరి. మొదట పేర్కొనదగినవాడు విజయ రాఘవుని పుత్రుడు మన్నారుదేవుడు. ఇతడు విజయ రాఘవాభ్యుదయము, హేమాబ్జ నాయికా స్వయంవరము అను రెండు గ్రంథములను రచించెను. ఇందు రెండవది మాత్రము దొరికినది. ఇది యక్షగానము. ఇందలి యితివృత్తము తంజావూరు సరస్వతీ మహాలు పుస్తక భాండాగారాంధ్ర గ్రంథపట్టికయందు సంగ్రహముగ నిట్లు చెప్పబడియున్నది. "మన్నారు కొలువుండగా నొకనాడు దేవతలువచ్చి వానితో సముద్ర మథన విషయము వివరించిరి. మన్నా రపుడు వెడలి పాలమున్నీట బుట్టిన యమృతంబు దేవతలకొసగి సముద్రుని కన్యయగు రత్నాబ్జయను నాపెను వివాహ మాడెను." సీతారామ భట్టాచార్యులవారు. "నాటకము గద్య పద్యోభయమయముగా నున్నది. తుదిని కొన్ని పాటలును గలవు. ఈయనకుకూడ సంగీత జ్ఞాన మున్నట్లు నాటకమును జదివిన స్పష్టముగా దెలియ గలదు." అని వక్కాణించియున్నారు. ఇతడు రచించిన విజయ రాఘవాభ్యుదయముగూడ యక్షగానమని భట్టాచార్యులవారి యభిప్రాయము, కాని యది యంగీకరింప దగినదికాదు. ఏలనగా మన్నారు దేవుడు హేమాబ్జ నాయికా స్వయంవరము కడపటి భరత వాక్యమున "విజయ రాఘవాభ్యుదయాది ప్రబంధ నిబంధన చాతురీ ధౌరేయుడ" ననియు "హేమాబ్జ నాయికా స్వయంవర నాటక" కర్తయనియు జెప్పియున్నాడు. కావున విజయ రాఘవాభ్యుదయము నాటకము గాదనియు పద్య ప్రబంధమనియు దోచుచున్నది ఇది మనకు లభింపలేదు.

రంగాజమ్మ మన్నారు దాసవిలాసమను నొక యక్షగానము రచించెను. మన్నారు దాస విలాస ప్రబంధ కథనే ఇందు నాటకముగ వ్రాసినది. కథానాయకుడు మన్నారు దాసనామాంతరము గల విజయ రాఘవనాయకుడే. అతడు మన్నారు గుడికి రాజ గోపాల చెంగమల బ్రహ్మోత్సవమును జరుపుటకు బోయినప్పుడచట రాజచంద్రుని కూతురు కాంతిమతి యతనిగాంచి మోహించి పెండ్లాడిన వృత్తాంతము ఈ నాటకమున వర్ణింపబడినది. ఈ నాటకము విజయరాఘవుని కాలమున వెలువబడిన నాటకములలో సుప్రసిద్ధమైనది. కోనేటి దీక్షితుడు విజయరాఘవ కల్యాణమును రచించెను. ఇందు విజయరాఘవ మదన మంజరుల వివాహము వర్ణింపబడినది. ఇతడు రామాయణమును విజయరాఘవున కుపదేశించి యతనిచే సార్వాగ్రహారతారహారాదులను బడసెనట; భారత భాగవతాదిశిష్టైనై దక్షుణ్యవిజిత విబుధాచార్యుడు. కోనేటి దీక్షితుడు శ్రీ వైష్ణవుడు, రామానుజాచార్యుని పుత్రుడు, శతక్రతు శ్రీనివాస తాతాచార్యుల శిష్యుడు. కామరసు వెంకటపతి సోమయాజి విజయ రాఘవ చంద్రికా విలాసమును వ్రాసెను. ఇతడు విజయరాఘవ పట్టభద్రుని పట్టంపుకవి యట. విజయరాఘవ చంద్రుని చంద్రికావిహార శృంగారవిలాస మిందు వక్కాణింపబడినది; కవి జిహ్వారంగ శృంగాటకంబుల ధాటి సల్పు భారతి ఘోటకంబుగా శృంగారరస వర్షావిర్భావంబునకు గర్భోటకంబుగా నతడీనాటకంబును నిర్వహింపబూనెను; నాటక మముద్రితమై దూర దేశంబున నిక్షిప్తమైయుండుటవలన కవి యెంతవఱకు దన పూనికను నెఱవేర్పగలిగెనో కనుగొనుటకు సాధ్యపడదాయె. పురుషోత్తమ దీక్షితుడను మఱియొక కవి తంజాపురాన్నదాన మహా నాటకమును వ్రాసెను. ఈ నాటకమునకు "సత్రమరల్" అను నామాంతరము గలదు. కైవారమునందు తాను రచించిన నాటక స్వభావమును బురుషోత్తమ దీక్షితు డిట్లు సూచించి యున్నాడు: "విజయరాఘవ నామధేయుండవై వెలయు నీవును, అనవరత శతలక్ష విప్రాభీష్టము

ష్ఠాన్న ప్రదాతలు గావున సకల జన శ్లాఘాపాత్రంబగు నీదు సత్రంబున భుజియింప వేంచేసిన...... తదీయారాధనంబు నతి హర్షంబున పురుషోత్తమ దీక్షితుండు...శృంగార హాస్య రసాద్భుత రసప్రధానంబుగా" తంజాపురాన్నదాన మహానాటకమును హవణించెనట. నాటకాంతమందలి,

"పౌరు లిరువురు సాని పడతులతో గూడి కూరిమి నటించిరి నేరుపుల్ మెఱయ"

యను దరువు ఇతని శృంగార హాస్యరసముల నించుకంత రుచి చూపుచున్నది. తంజావూరి ఆంధ్ర రాజుల చరిత్రయందు విజయరాఘవుని యన్నదానమును గూర్చిన కథ యొకటి కలదు. సంగ్రహముగా నాకథ ఇది. ఒక యేడు ముసురుపట్టి వర్షము సంతత ధారగా బహు దినముల పర్యంతము కురియసాగినది. చుట్టుప్రక్కల దేశమునుండి రాకపోక లాగిపోయినవి. వంటచెఱకు బొత్తిగ లేకపోగా నగరి సత్రమున ప్రతి దినమును భుజియించు పండ్రెండువేల బ్రాహ్మణ్యమునకు వంటసాగకపోయినది. విజయరాఘవునికడకు పోయి సత్రాధికారు లావిషయమును విన్నపము జేసిరి. నగరిలోని ప్రాత కట్టడముల నిడియ గొట్టించి యందలి కలప సామానుతో వంట సాగింపుడని యత డాజ్ఞ జేసెను. ఆ కొయ్య సామానంతయు మూడు దినములలో ముగిసినది. మరల సత్రాధికారులు విజయరాఘవునికి విన్నపముసేయగా నతడు నగరి బొక్కసంలోని వస్త్రములను బయటవేసి నగరిలోనివి బజారులోనివి నూనె నేతికుండలను తెప్పించి వస్త్రములను చమురున దడిపి రగుల బెట్టి వంటచేయునట్లాజ్ఞాపించెను. వంట ఎంతసేపటికి కాకపోవుటవలన బ్రాహ్మణభోజనమునకు జాల ఆలస్యమాయెను. అంతదనుక విజయరాఘవుడును నగరి జనమంతయు భోజనము సేయక ఉపవాసముండిరి. పురుషోత్తమ దీక్షితుడీ కథనె నాటకముగ రచియించెనేమొ. విషయము పరిశోధనీయము.

మధుర సంస్థానమునను యక్షగాన రచన కొంత సాగినది. విజయరంగ చొక్కనాథ నాయకుని యాస్థానాశ్రితకవులలో నిద్దరు యక్షగాన కర్తలుగలరు. కుందుర్తి వెంకటాచలకవి ద్రాక్షాపాకముగ బహు నాటకములను ఘటియించెను. కాని ఇతని నాటకములలో నొక్కటియైన నేడు కానరాదు. బాల సరస్వతిమఖి మనుమడు, వెంకటాధ్వరి కుమారుడు, తిరుమల కవి చిత్రకూట మాహాత్మ్యమను నాటకమును 'విద్యలరూఢిగన్న కవులెన్న వచన చమత్కార వైఖరి మీఱ నత్తనసౌభాగ్యముగ' రచనజేసెను. సంగీత సాహిత్య చతురుడగు విజయరంగ చొక్కావనీ రమణుడు కర్ణభూషణములు కరభూషణములు స్వర్ణాంబరములు సరిపెణలు తాళియంపలను అగ్రహారాది ఘన బహుమానములనిచ్చి సత్కరించెనట. చిత్రకూట నాటక మాహాత్మ్యమున వర్ణింపబడిన కథ తంజావూరు సరస్వతీ పుస్తక భాండాగార పట్టిక యందిట్లు సంగ్రహింపబడియున్నది. "సర్వేశ్వరుడొక్కనాడు ప్రమథగణంబుల గూడి కొలువుండి వారిని పార్వతి జాడయడుగ వారలామె చిత్రకూటమున తిల్లయను పేరునుగాంచి యున్నదనిరి. అప్పుడీశ్వరుడు పల్లవాకర నిపుడు నాయక సాంప్రసంధిల్లడు, ఆమె నాట్యమున దన వన్నెవాసి గరడిలో బోగపు వన్నెడెబాసి యొంటిగా దిల్లవనిని గొండ. అలవాటు గంటెని తలచుకొంటిని యని వేటాడు నెపమున నటకు వెడలి యచట నాల్గు దినంబులుండి పార్వతిని గలసి తమకుండనపు మేడకు" వచ్చెను. చిత్రకూట మాహాత్మ్యమునకు "తిల్లగోవిందరాజ నాటకము"ను నామాంతరమున్నట్లు తోచుచున్నది.

తంజావూరు నాయకరాజ్య స్థాపనతో యక్షగాన చరిత్రయందొక నూతన యుగము ప్రారంభమాయెననియుంటిని. బహుళముగ యక్షగానములు నాయక యుగమున వ్రాయబడుటయె కారణముగ పలికిన మాటకాదు ఇది. తంజావూరి నాటకకర్తల మూలమున యక్షగానస్వరూపము చాల మారినది. ఈ మార్పు ద్వివిధములైనది. నూతన రచనముల ప్రవేశపెట్టుటవలన గల్గిన మార్పు కొంత; నాటకరచనపద్ధతి యందు గల్గిన మార్పు మఱికొంత. ఈ ద్వివిధములైన మార్పులవలనను యక్షగానము రూపాంతరమందినదని చెప్పవచ్చును.

ఆంధ్రభాషయందుగల యక్షగానములలోనెల్ల సుగ్రీవ విజయము ప్రాచీనతమమైనది; ఈ సుగ్రీవ విజయ రచనబడి వ్రాయబడినవి విష్ణుమాయా విలాస నాటకాదులు కొన్ని కలవు గాని యవి యర్వాచీనములు. సంవిధానము ప్రాతదైనను నందు గన్పట్టు నూతన రచనములు వాని యర్వాచీనతను జాటుచున్నవి. కావున వానినిగూర్చిన ప్రసంగమున కిచట తావులేదు. మొదటి మార్పు నించుక విచారింతము: "యక్షగానమందలి ప్రధాన గేయ రచనములు దేశి రచనలగు రగడలలో గొంత మార్పు జరిపి—త్రిపుట, జంపె, ఏక, అట, అను తాళముల కనుగుణముగా

గల్పింపబడినవిగా గానవచ్చును. అప్పకవి రగడ రచనములను తాళముల పేర జేర్కొనెను. గాని వానికి పేరులు వేఱె తెలుపలేదు. పేర్కొన్న యీ రచనములే కాక యక్షగానములలో నింకను ననేకవిధములైన దేశిరచనలు చేరినవి. ఏలలు, జోలలు, సువ్వాలలు, ఆరతులు, ధవళములు, చందమామ సుద్దులు, వెన్నెల పదములు, విరాళి పదములు, తుమ్మెద పదములు, కోవెలపదములు, చిలుక పదములు అల్లో నేరెళ్లు, సీస కందార్థములు, త్రిభంగులు, ద్విపదలు త్రిపదలు, చౌపదులు, షట్పదులు, మంజరులు, జక్కు రేకులు మొదలగునవి." అని ప్రభాకరశాస్త్రిల వారు వ్రాసిరి. పై జేర్కొనిన రచనముల జాబితాను ఇప్పుడు మనకు లభించిన ముద్రితాముద్రిత యక్షగాన నాటకముల నన్నిటి పరిశీలించి చూచి తయారు జేసిరో లేక యక్షగానమం దివి యుండునని యూహించి గణుతి పెట్టిరో తెలియదు. పరిశోధించి చూచినగాని నిజమేర్పడదు. మఱియు యక్షగాన పరిణామమును చారిత్రదృష్టితో జూచిన నీ రచనము లన్నియు యక్షగానములం దాద్యమునుండియు గానవచ్చునవి యని యెంచుటకు వీలులేదు. ఇందన్నికాక పోయిన గొన్నియైనను కాలక్రమమున యక్షగానములందు పొడచూపినవని చెప్పవలసియుండును. ఒక యుదాహరణము. కందార్థము ప్రాచీన యక్షగానములందు లేదు. అధునిక యక్షగాన కర్తల రచనలయందిది బహుళముగ గానవచ్చుచున్నది. ప్రభాకర శాస్త్రిలవారు లెక్కపెట్టిన రచనలలో ననేకములు సుగ్రీవ విజయమున లేవు. ఇందు కానవచ్చునవి: ఉత్పలమాల 1. సీసము 2. తేటగీతలు 4, కందము 1. మఱియు రగడ వికారములని యప్ప కవి చెప్పు త్రిపుట, జంపె, కురుచ జంపె, ఆట యేకతాళములును, ఏలభవళార్థ చంద్రికలును ద్విపదలును వచనములును గలవు. ద్విపద యన్నిటికంటె దఱుముగ వాడబడినది. వచనములు చిన్నవి; ముఖ్యముగ పాత్రల ప్రవేశాదులను దెల్పుటకును, నాటక కథలోని సంధులను వివరించుటకును ఉపయోగింబడినవి. తాళములు జేర్కొనబడినను రాగముల ప్రస్తాపన లేదు.

తంజావూరి నాటకములలో నిప్పటివఱకు మూడు ముద్రితములై ప్రచారమునందున్నవి. విజయరాఘవుని వి రెండు, రఘునాథాభ్యుదయము, విప్రనారాయణ చరిత్ర; రంగాజమ్మ మన్నారు దాస విలాసమొకటి. వీనిని పరిశీలించి చూచిన యప్పటి యక్షగాన రచన విధానము గొంత తెల్లముగాగలదు. విజయరాఘవుని రఘునాథాభ్యుదయ నాటకమునందు గీత సహితసీస మొక్కటియు గందపద్య మొక్కటియు గలవు. సంస్కృతశ్లోక మొకటి ప్రాకృతశ్లోకములు రెండును గన్నట్టుచున్నవి, విప్రనారాయణ చరిత్రయందు సీస పద్యములు రెండును కందములు నాల్గును గానవచ్చుచున్నవి. ఇవిగాక ద్విపద, మంజరి, జతి, అష్టకము చూర్ణిక, యేల మున్నగునవి యీ రెంటియందును వాడబడియుండు అన్యవిధ రచనములు. రంగాజమ్మను మన్నారు దాస విలాసము వీనికంటె బెద్దది. అందు పద్యసంఖ్య యధికము. మన్నారు దాస విలాసము తన్నామ పద్య ప్రబంధమునకు నాటకీకరణముగుట వలన నేమొ పద్యము లిం దధికముగ బ్రవేశించినవి. పద్య ప్రబంధమునకును నాటకమునకును సామాన్యములైన పద్యములు గలవేమొ పరిశీలింప దగియున్నది. ఇందు పందొమ్మిది సీసపద్యములును, విడి గీతములు రెండును, కందము లాఱును మత్తేభ విక్రీడిత మొక్కటియు, చంపకమాల యొక్కటియు, లయగ్రాహులు రెండును మొత్తముమీద ముప్పదియొక పద్యము లున్నవి. సంస్కృత శ్లోకములు మూడును, మాళిక, డిండిమ, రూపక, తాళ, వర్ణములును, అపభ్రంశ, ప్రాకృత, పైశాచి, శౌరసేని మాగధి, దేశి మున్నగు ప్రాకృత శ్లోకములును గానవచ్చుచున్నవి. ద్విపద, మంజరి దిపద, దరువు, పదము, చూర్ణిక, సువ్వి, జోల, శోభనము, ధవళము మొదలగునవి ఇతర విధ రచనములు. వీనిని సుగ్రీవ విజయముతో బోల్చిచూడ వీనియందు లెక్కింటికందు తావులేదు. తంజావూరు నాటకములలో ప్రధాన రచనములైన దరువు పదము మొదలగునవి యందు గానరావు. మఱియు సుగ్రీవ విజయమున పొడగానరాని రాగములు తంజాపుర నాటకములందు గానవచ్చుచున్నవి. ఇందు ఆహరి, ఉసేని, కన్నడ, కళవాణి, కురంజి, (కురవంజి) కాంభోది. కాంభోజి (ఎఱుకల) (యదుకుల) గుమ్మకేదార, కేదారగౌళ, కేదారిపంతు, ఖాబి(బాబి) గౌడిపంతు (గౌళిపంతు) ఘంటారవము, తోడి, నటనారాయణి, నాగగాంధారి, పంతువరాళి, పూరిచి, బిలహరి, భైరవి, (మధ్యమావతి) (మధ్యమాది) మనోహరి, మారువ దన్యాసి, ముఖారి, మోహన, రేవగుప్తి, లలిత పంచమము, శంకరాభరణము, శుద్ధసావేరి, సామ, సామంత, సారంగ, సావేరి, సాళగసౌరాష్ట్రి,

సైంధవి, సౌరాష్ట్రి మొదలగు రాగములును, ఆట, అడ, ఏక, (జంపె), (ఝంప) త్రిపుట, రూపక, విజయభూషణ తాళములను వాడబడినవి. వీనిని సుగ్రీవ విజయమందలి రచనముతో బోల్చి చూచిన గానికిని తంజావూరు నాటకములకును నెంత వ్యత్యాసము గలదో తెలియగలదు.

నూతన విగరచనముల బ్రవేశపెట్టుట యొక్కటియె కాదు తంజావూరివారు చేసిన మార్పు; నాటక రచన విధానమునను మార్పులను దెచ్చి పెట్టి యక్షగానమును గ్రొత్తదారికి ద్రిప్పిరి. ఈ మార్పులకెల్ల బ్రధాన కారకుడు విజయరాఘవ నాయకుడు. అతడు కవిమాత్రుడు గాడు. సంస్కృతాంధ్రముల జక్కగ నెఱిగిన విద్వాంసుడు. ముఖ్యముగ సంస్కృత నాటక లక్షణమును అవగాహన జేసికొనిన రసికశిఖామణి. యక్షగాన రచనము నంతవఱకు వాడుకయందుండిన పద్ధతి యతనికి నచ్చలేదు. యక్షగానమునకు బ్రధాన లక్షణములగు నృత్యగీతాదులను వర్జింపక సంస్కృత నాటకముల త్రోవను నడిపిన నది వానికెక్కువని తలచెను. కావున నితడు స్వవిరచిత యక్షగానములలో గొన్ని క్రొత్త దారుల ద్రొక్కెను. విజయరాఘవుని నాటకములన్నియు నతని యిష్టదైవము మన్నారుగుడి రాజగోపాలస్తుత్యాత్మకమైన,

“భోజకన్యా ముఖాంభోజ మరాళ సత్యాఘన స్తన స్తబకభృంగ
జాంబవతీ విలోచన చకోర శశాంక మిత్రవిందా తటిన్మేఘరూప
భద్రావశావశ భద్రదంతావళ వరసుదంతా మనోవన మృగేంద్ర
లక్షణారూప కలాపినీపర్జన్య భాను సుతాలతా పారిజాత
షోడశస్త్రీసహస్ర చక్షుః ప్రసారహారసారమసార మోహన ...
విజయరాఘవ భూపాల భజనలోల కేలుమోడ్చెద రాజగోపాలనీకు.”

అను సీసపద్యముతో నారంభమగును. ఇందు విశేషమైన మార్పేమియులేదు. సుగ్రీవ విజయమును ఇట్లే దేవతా స్తోత్రముతో బ్రారంభమగుచున్నది; కాని యందు కవియొక్క పేరులేదు; ఇందున్నది. మఱియు సుగ్రీవ విజయమునందు కవీశ్వరుడే కృతిపతిని కొనియాడి షష్ఠ్యంతములు జెప్పి తాను రచించిన యక్షగానమునకు గథాక్రమంబు వివరింప గడగినాడు. ఇది ప్రబంధపద్ధతిగాని నాటకపద్ధతి కాదు. విజయరాఘవుని కిది నచ్చలేదు. కావున నతడు దేవతా స్తోత్రమునకు వెనుక కైవారమును జొప్పించెను. కైవారమనగా స్తోత్రము. ఇది సామాన్యముగ గొప్పవారియెందు స్తోత్రపాఠకులు పఠించు బిరుదగద్యం. దీనికె బిరుదాంకమాలికయను నామాంతరము. దినదినమును వందులు తన ముంగల సేయు కైవారమునకు విజయరాఘవుడు క్రొత్తయుపయోగము గల్పించినాడు. ఈ కైవారమును మేళగాండ్రచేత జెప్పించి వారి మూలమున స్వవిరచిత నాటక ప్రదర్శనమును బ్రకటించినాడు, చూడుడు, “రాజగోపాల చరణారవింద భజనానంద సాంద్ర, రఘునాథనాయక రత్నాకరావతీర్ణ సంపూర్ణ పూర్ణిమచంద్ర... నకుత్సిత కవితా నిర్వాహక సార్వభౌమ బిరుదాంగవిరాజమాన చరణాంభోజ, కవిసమాజభోజ, జనకచరణ రాజీవ సేవా విధాయక విజయరాఘవనాయక, పరాకు! స్వామివారు ఆవహించిన విప్రనారాయణ చరిత్రంబను విచిత్ర నాటకంబును నటపటిమగనుపించ వినుపించేము. విన నవధరించవయ్యా! పరాకు! స్వామి, పరాకు!” ఈ పద్ధతిని విజయరాఘవుని యాస్థానమున వర్థిల్లిన నాటక కర్తలు చెక్కండ్రును, శహాజీ యాస్థానమందలి వారు కొందఱును, విజయరంగ చొక్కనాథుని యాశ్రితుడగు తిరుమల కవియు నవలంబించిరి; కాని మన్నారు దేవుడు ప్రాత మార్గమును విడువలేదు. కామరుసు వెంకటాద్రి ప్రాచీన నవీన మార్గముల రెండింటిని సమ్మేళనము గావించినాడు. నాటకాంతమున గొన్ని యెడల విజయరాఘవుడు భరతవాక్యమును జేర్చెను. ఈ ప్రహ్లాద చరిత్ర తుద నీ వాక్యము చూడుడు: “ఇవ్విధంబున ప్రహ్లాదునకు త్రైలోక్య సింహాసనము పాలించిన నృసింహస్వామి అచ్యుత విజయరాఘవ భూపాలునకు ఆయురారోగ్య అయిశ్వర్యాభివృద్ధిని ధనకనక వస్తువాహన సమృద్ధిని అఖండ భూమండలాధిపత్యమును గలుగజేసి రక్షించు గాత!” తంజావూరి నాటక కర్తలందఱును విజయరాఘవుని మార్గమును బహుళముగ ననుసరించి తమ కృతులను భరతవాక్యముతో ముగించిరి.

కైవారము సంస్కృత నాటకములలోని నాంది ప్రస్తావనలకు సరియైనది. విజయరాఘవుని యనంతరము దంజనగరమున యక్షగాన రచనాపరాయణులైన మహారాష్ట్రరాజు లతడు తీసిన దారి పోవు గమ్యస్థానము గుర్తించి కైవారమును విసర్జించి బహి

రంగముగ దానికిబదులు సంస్కృత నాటకములందు వలెనాంది ప్రస్తావనలను జేర్చిరి. నటీ సూత్రధార పారిపార్శ్వకులను రంగస్థలము కెక్కించి ఋతువర్ణనలతో గూడ సంస్కృత నాటక సంప్రదాయమును సంపూర్ణముగ నవలంబించిరి. మఱికొందఱు అంక విభజనముగూడ గావించిరి.

కైవార భరతవాక్యములు మాత్రముగావు. యక్షగాన రచనయందు విజయరాఘవుడు తెచ్చిపెట్టిన మార్పులు. త్రిపుటాది తాళములు గేయములతోగూడ పూర్వమువలె జోడింపబడుచు వచ్చినను రగడను సంపూర్ణముగ విసర్జించి దాని స్థానమున దరువు పదము మున్నగు నూతన రచనముల ప్రవేశపెట్టెను. ఈ రచనములు, అందును ప్రధానముగ దరువు,తరువాతి యక్షగాన రచనలలో నెంత ప్రాముఖ్యమందెనో కనుగొంటిమేని ఈ మార్పుయొక్క ఆధిక్యము విశదము కాగలదు.

విజయరాఘవు డొనర్చిన మార్పులలో నెల్ల గడు ముఖ్యమైనది సంభాషణ. నాటక పాత్ర లొండొరులతో భాషింపుట సంభాషణ యనబడుచున్నది. పాటకు బదులు పాటయు గీతమునకు బదులు గీతమును బాడుటయు సంభాషణ కావచ్చును. విప్రనారాయణ చరిత్రయందు దేవదేవికిని దాని యక్కకును ఈరీతి సంభాషణ నడచినది :

చెల్లె : పందెము జెల్లెగదే, ఓ యక్క, పందెము జెల్లగదే.

అక్క : వీని కందుమాటల కరగించినపడె నీ పందెము జెల్లెనే బంగారు చెల్లె

చెల్లె : వలపించరా దంటివె, ఓ యక్క, వలపించరాదంటివే

అక్క : (అ) వలరాజునైనను వలపింప నేర్తువే, చెలి కలియుగరంభవు కావా నీవు

చెల్లె : నీ చిత్తము వచ్చునా, ఓ యక్కా, నీ చిత్తము వచ్చునా

అక్క : నీ చెల్వు చూచిన నిలువున కరగరె ఓ చెల్ల, భూచర ఖేచరులైనా."

ఇట్టి సంభాషణ సుగ్రీవ విజయమున లేకపోలేదు. కాని యీ రెంటిలోని సంభాషణకును కొంత భేదము కలదు. విప్రనారాయణ చరిత్రలో నీచరణమీ పాత్ర పాడినదని కవి ప్రత్యక్షముగ జెప్పక నేర్పుతో అక్క, చెల్లె యను పదముల ప్రయోగములవలన దెలియజెప్పినాడు. సుగ్రీవ విజయమునందట్లు కాదు. ముందు ఈ పాత్ర యీగీతము పాడుచున్నదని వివరించు వచనము లేక అందు సంభాషణ నడువదు. చూడుడు :

"అని పలికి వగవ సమయంబిది కాదు. జానకిని సాధించుటకు మున్నె వీని పగ తీర్తునని తలంచి సుగ్రీవునితో రామచంద్రుం డిట్లనుచున్నాడు.

'నమ్మి సుగ్రీవ యింద్రనందను వధించి
నిఖిల వానరరాజ్యంబు నీకు నిత్తు
నాక మీలోన మీకును వైరమైన
కారణం బేమి యనబల్కె కపివరుండు'
"అఘవర్తనుండు మాయన్న యనిరాజు నాకు
రఘువంశతిలక యొక్క రక్కసుడు గలడు..."

ఇత్యాది.

ఇది ప్రాచీన యక్షగాన పద్ధతి. కావ్యముల నుండి యొరవు తెచ్చుకొన్నది. పాత్రల కొండొరులతో వివరణపీఠిక లేని సంభాషణయే లేదు. నాటక ప్రదర్శనమును జూచు ప్రేక్షకులకు అక్కడక్కడ నాటకకర్తకాని ప్రదర్శకులలో నొకడు గాని ముందుకువచ్చి కథను వివరింపవలసి యుండెను. విజయరాఘవున కిది గిట్టలేదు. ఈ ద్రావిడ ప్రాణాయామమును విసర్జించి పైజూపిన పాత్రల నొండొంటితో ముఖాముఖి సంభాషింపజేసినాడు. పాటకు బదులు పాటను, పద్యములందును గీతములందును చరణమునకు బదులు చరణమును జెప్పుటను సామాన్యముగ సంవాదమందురు. అత్తకోడండ్ల సంవాదము, సవతుల కొట్లాట మున్నగునవి యక్షగాన మెఱిగినవారి కందఱకు సుపరిచితములే. కాని సాధారణముగ సంభాషణ యనునది ఇట్టిదికాదు. పాత్రలు వాడుకగ జను లాడునట్లు పరస్పరము వచనమున భాషించు మాటలె సంభాషణ యనబడుచున్నది. ఇట్టి సంభాషణ విజయరాఘవుని నాటకములందును రంగాజమ్మ మన్నారుదాస విలాసమునను గానవచ్చుచున్నది. విప్రనారాయణ చరిత్రయందు విపులముగ వాడబడినది. ఈ సంభాషణయం దింకొక విశేషము గలదు; అందు ప్రయోగింపబడిన భాష పాత్రోచితమైనది. పాత్రల యంతస్తులకుదగిన భాష నే వారిచే బల్కించినాడు నాటకకర్త. మఱియు పాత్రోచిత భాష నెపమున నాటక పాత్రలచే సంస్కృతాంధ్ర కర్ణాటక భాషల సంభాషింపజేసినాడు. విప్రనారాయణ చరిత్రనుండి—సంస్కృత సంభాషణ కొక్క యుదాహరణము :

విప్ర. హే తరుణి! కిమర్థ మత్రాగమనం? కిం వాసస్థానం? కిం నామధేయం? కాషాయాంబరాది విశేష వేషధారణం కిం కారణం? కిమేతాదృశే దీనతయా? మయా యాచిత కింకర కిం కరణీయం? తావకీనం కథయా వృత్తాంత మఖిలమ్.

దేవదే: అకర్ణయ మానిజనవరేణ్య. దేవదేతి నామ్నాహ్యహం దేవదాసీ. లోభాది దుర్గుణ సమేతాం మాతరం విహాయ నైరాశ్యేణ సమాగత్య శివద్దివ్య సందర్శనం లబ్ధ్వా స్వామినాం చరణారవిందసేవాం కరోమి. కరుణాకటాక్షే వీక్షణేన పరిరక్షణం కర్తవ్యమ్.

—ఆంధ్ర సంభాషణ :

తలారి : సామీ! యీ తూరుపు శేరిదాంక పూల పలిశె రేకులు గల యడుగుల జాడ కన్పించుచున్నది. గాని మానుసులు నడిచిన అడుగులు కావనరాదయ్యా!

అధికారి : అటువంటి యడుగులు గోపాలునికిని విజయ రాఘవ భూపాలునికేగాని యితరులకు లేవు గదరా! చోరుని యడుగులెత్తుమంటె నవనీతచోరుని యడుగులున్న యతని కుమారుని యడుగులున్న కంటి నంటావచ్చేవు. మాకన్న నీవె భాగ్యశాలివిరా!

కర్ణాటసంభాషణ(రఘునాథాభ్యుదయమునుండి):

కస్తూరి మాట : ఏనయ్య రంగయ్య సర్వోత్తమన మొదలాదలెక్క సముఖదల్లి హేళిదెల్ల కాణుపెలి. అవరవరు హిడిదలంచ, పరిధావనవేళ తేడాయందు నిసగె అవరవరు ప్రియ హేళిగ్రు నానరియనే?

అట్టవణ రంగయ్య : నీనేను బల్లెయయ్యా! అంథాద్దు ఉంటాదరె తోపిసు. యేను బగెబె తిద్దియా?

-అరవ సంభాషణ —విప్రనారాయణ చరిత్ర నుండి :

పూజారి : ఓహోహో! యిదెన్నాడా! యిదెన్నాడా! పంచపాత్రంగళిళే వ్వోరు పొన్నుకిణ్ణియై కాణోం. మోళం వందుడే, అడెకూరత్తాళ్వారే!

కూర : అడియేన్.

పూజారి : అడ యెంబెరుమానే!

ఎంబె : అడియేన్.

పూజారి : అడపరాంకుశా!

పరాం : అడియేన్.

పూజారి : సన్నిధియిల్ వోరు పొన్నుకిణ్ణం కాణోమే కాణోం? యిదెన్న పిన్నాడా?

పరాం : యిదెన్న సుహామ్యా, నమ్మక్కేన్ తెరియుమ్? నాంగ శెల్లా సేవదిల్ పిరిశ్శి అర్నవంపోం?

ఈ సంభాషణ సందర్భానుసారముగ పాత్రల మాతృభాషల కనుగుణముగ నాంధ్ర, కర్ణాట ద్రావిడ, భాషలయందు కలసియున్న మంచివచ్చును. రఘునాథాభ్యుదయమునందును, విప్రనారాయణ చరిత్రయందును ఇట్టి పట్టులు కొన్ని కలవు. కాని పాత్రోచిత సంభాషణను చాతుర్యముతో నడుపుటలో విజయ రాఘవుని రంగాజమ్మ యంతటి సామర్థ్యములేదు. ఆమె సంభాషణలందు పాత్రోచిత భాషను వదన చమత్కారముతోడను హాస్యరసముతోడను మేళవించినది. వినుడు ముత్తైదువుల మాటలను:—

రంగావొఝల తిమ్మక్క : యేమో ప్రోలు భట్ల యల్లమ్మ, నగరింటి పెండ్లినాడయినా వొక వక్క బద్ద వేసుకొని నములరాదమ్మవో.

యల్లమ్మ : అవునవే రంగావొఝల తిమ్మక్క. నాకు వక్కబద్దా వొక్కటి కావలె? చాలుచాలు. నిన్న మావారు సుక్కరారం సంతలో పిండికూర కంచున్న గానుగపిండి తెచ్చిరి. పెండ్లిపందిట్లో నోరు మెదిలించవలెనంచున్న యింత దిమ్మక తించున్నా నింకే.

తిమ్మక్క : ఔ! పొరుగింటి తిమ్మావధానుల పెండ్లాం వీరమ్మ పాటలు పాడుచున్నది. అంటుకొని నీవు పాడవమ్మవో.

యల్లమ్మ : యిందేందో నీవు నాగవసానిమై పెద్దతనం చేసుక వుండేదానవున్నా, కసెమువారు పాటలు పాడేవారూనా?

విద్వాంసుల వివాదము నింతకంటె బసందుగ వర్ణించినది :

మల్లుభట్లు : అవునోయి యెషుమంట్ట భ్రాంత్తుండయినా యిషువలె భ్రమసుకొనునా? భుజిధాతువుకు అనుభవ మర్థమని యెషువలె చెప్పుచున్నావోయి?

ఇంకొక పండితుడు : వజ్రసంత మల్లుభట్టి గాండు యేమోయి అనే అట్టు ఆయనా నాబ్రతుకు?

మల్లు : యిషుమంటి బ్రహ్మిష్ఠో బ్రహ్మకొడుకును యేమోయి అనవచ్చునా!

ఇంకొక : వోరి! నీవలె వృషభయతో బట్టి ప్రాయశ్చిత్తం జేసుకోక వుంటెనషరా?

మల్లు : వోరి! నీవు పుట్టి మూం డాయిత్తారాలు తే నిన్నటి సుమపడవు. నావంటి యోగ్యుణ్ణి జూచి యేమి వదరేవురా షనకంవలె. పాదరక్షలు తీసి రెండు ప్రహరింత్తుమో.

ఇంకొక : వోరి వృద్ధగార్దభమా! నోరుగలదం చున్న నెత్తినోరు బెట్టుక కూయవచ్చినాండవు. కపోలతాడనం శేతునో. త్వమేవ గార్దభః, త్వమేవ శునకః, త్వమేవ సూకరః.

వాకిటి గొల్లల సంభాషణయందు హాస్య మింత కంటె బహిరంగముగ వ్యక్తమగుచున్నది.

ఒక గొల్ల : వోరె! వోరె! చిన్నబొమ్మ యీడ యేంటిరా గుంప్పు?

మఱొకడు : వోరె! వీండ్లె విద్యావన్తులురా.

మునుపటివాడు : వోరె! నిత్యాపస్తులా, అయితే నామీద వోక పదం వింణ్డా,

"కూనలమ్మ పెద్దకొడుకు గొల్లమల్లుంగాండు,
బోనపుటిక యిరుచక తినెరా పోతురాజు వలెను."

ఒక గొల్ల : వోరె! చిన మల్లుగ! అల్లవాండె మద్దెల కొటుకుతా వుండ్డాండె తమ అబ్బది తరమా!

మఱియొకడు : వోరె! వోరె! అల్లవాండు నాగసరం మింగ్గుతా వుండ్డాండు గొంత్తున బడెనేమొ చూడర!

సంభాషణవలన యక్షగానమందలి జడిమపోయి చైతన్యమబ్బినది, వాస్తవికత యేర్పడినది. నాట్య, గేయ ప్రధానమైన యక్షగానము నాటకముగ పరిణామమందినది, సంగీత నాట్య శాస్త్రవేత్తలకేగాక జనసామాన్యమునకుగూడ గ్రాహ్యమగుటవలన నెల్లవారి యాదరాభిమానములకును పాత్రమైనది. ఇదియే విజయరాఘవుని సంస్కారములకు ఫలితముగ యక్షగానమునకు గలిగిన మేలు.

రంగాజమ్మనాటకమందు ఒక క్రొత్తవిశేషము గన్పట్టుచున్నది. రాజచంద్రుని పుత్రికకు, మన్నారుదాసునిజూచి వలవంతచే గుందుచుండిన కాంతిమతికి సోది చెప్పుటకు ఎఱుకత నగరు ప్రవేశించినది. ఇదియే యక్షగాన రంగస్థలమునకు యెఱుకతయొక్క ప్రథమాగమనము. తరువాతి యక్షగాన రచనలం దీ యెఱుకత యెంత ప్రసిద్ధికెక్కెనో మహారాష్ట్ర రాజులనాటి నాటకములను దిలకించిన తెల్లము కాగలదు. తన్మూలముననె కొరవంజి యను నూతనవిధమైన యక్షగాన రచనము బయలు వెడలినది.

యక్షగాన రచయిత లెవ్వరును కథాసంవిధానమున నేర్పు జూపలేదు. ఏపురాణగాథనో స్థలమాహాత్మ్యమునో యనుసరించి నాటక రచన గావించిరి. ఒకవేళ యెందేనియు నూతన కల్పన గానవచ్చినను, నందు నవీనత యుండదు. రఘునాథాభ్యుదయమునను మన్నారుదాస విలాసమునను నాయికల యుదంతములు కవి కల్పితములే. కాని యవి పూర్వ గ్రంథములనుండి సంగ్రహించినవే కాని క్రొత్తవి కావు. చక్కగ వితర్కించిచూచితిమేని రఘునాథాభ్యుదయ నాయిక చిత్రరేఖకును మన్నారుదాసవిలాస నాయిక కాంతిమతికిని సన్నిహిత జ్ఞాతిత్వము గలదు. పేరులు వేఱుగాని కథ యొకటియే. ఇద్దఱును పురవీథుల నూరేగు నాయకునిగాంచి మోహింతురు; తమ వలపును దెలుపుచు వర్తమాన మంపుదురు; నాయకుడు వారి ప్రార్థన నంగీకరించును; తరువాత నిద్దరును దమ నాయకుల గలియుదురు. ఇది చిరపరిచితమైన కథయె కాని క్రొత్తది కాదు. విప్రనారాయణ చరిత్రయు బురాతన గాథయె, కాని విజయరాఘవుడం దొక మార్పును సాహసించి చేసినాడు. వైష్ణవ గ్రంథముల ప్రకారము విప్రనారాయణముని వర్థిల్లినది చోళరాజుల కాలమున శ్రీరంగమునందు. ఈ నాటకమునందు విప్రనారాయణుని దన కాలమున దన యేలుబడియందలి మన్నారుగుడియందు రాజగోపాలస్వామి సన్నిధియం దుండినట్లును బంగారు గిన్నెకథ యచటనే నడచినట్లును దానా విషయమును విచారించి వైష్ణవాపచార భయముచే నతని శిక్షించుటకు సందేహించుచుండగా శ్రీరాజగోపాలదేవుడు ప్రత్యక్షమై నిజ మెఱింగించి విప్రనారాయణుని గారవించి, "ఈ యుపచార యోగ్యునివల్ల నపచార పడక సైరణ బూనితివి గనుక నీవు మా దయకు పాత్రుండవైతివి" అని యానతిచ్చినట్లును వక్కాణించినాడు. విప్రనారాయణ చరిత్ర పరిష్కర్తలు చెప్పినట్లు, "కవియొక్క స్వాతంత్ర్యము హద్దుమీఱి నడచిన దనుటలో సందేహము లేదు." కాని, "కవులు నిరంకుశులుగదా" యని యబ్బురపడుటకంటె విజయరాఘవు డీమార్పు నేల చేసెనో విచారించుట యుక్తము. విజయరాఘవుడు పరమ వైష్ణవుడు. తాను "వైష్ణవ పక్షపాతము"గలాడ

నని యాతడె వక్కాణించియున్నాడు. వైష్ణవాపచారము సహింపడు. వైష్ణవ గాథలందు చోళరాజు విప్రనారాయణుని శిక్షింప నాజ్ఞాపించినాడు.

"......యప్పుడా రంగవిభుని
తీర్పరిం బిలిచి చేతికినిచ్చికనలి
యీ చోరునకు నాజ్ఞ యేది శాస్త్రంబు
మాచి సేయింపు డచ్చుగ మీ రటంచు
డెలియ విద్వాంసుల దెస్క వీక్షించి
పలికిన......"

ఆ చోళరాజు స్థానమున దానె యుండిన నట్టి వైష్ణవాపచారము జరుగనిచ్చి యుండ నని తెల్పుట కీమార్పును జేసియుండవచ్చును. సరి, శ్రీరంగముననే పైకథ నడిచిన ట్లేల చెప్పరాదు? అను ప్రశ్న కలుగ వచ్చును, కాని దీనికి సమాధానము సులభము. శ్రీరంగము విజయరాఘవుని యేలుబడిలో లేదు; అది యప్పుడు ంతైన మధుర నాయకరాజులకు జెల్లుచుండినది. వైష్ణవగాథలలో నున్నట్లు శ్రీరంగమునందె విప్రనారాయణ చరిత్రి నడచినట్లు రచించిన విప్రనారాయణుని తప్పిదమును దాను విచారించి తీర్పుసేయుట పొసగదు; తత్కారణమున శ్రీరంగమునుండి విప్రనారాయణుని కథారంగమును మన్నారు గుడికి మార్చెను; కావున విజయరాఘవుని వైష్ణవమతాభిమానమె ఈ మార్పునకు కారణము.

కథాకల్పన యెట్లున్నను తంజావూరు నాటక కర్తలు పాత్రపోషణయందు గొంత శ్రద్ధ చూపి యున్నారు. ఇందును ప్రధానపాత్రలకంటె క్షుద్ర పాత్రలయందు జీవకళ యధికతరముగ తొలకాడు చున్నది. రఘునాథనాయక మన్నారుదాసు పాత్రల కంటె నతవణ రంగయ కస్తూరులును మల్లుభట్లు గొల్ల మల్లుగాడును, చిత్రరేఖ కాంతిమతుల కంటె పారోహిత ముత్తైదువులును నెక్కుడు చైతన్యము గలవారలై పాఠకుల హృదయసీమల స్థిరముగ నెక్కొను చున్నారు. దీనికి కారణము లేకపోలేదు. ప్రధాన పాత్రల నిర్మించునపుడు కవులు అలంకార శాస్త్రోక్త వర్ణనాయక నాయికా చిత్రముల ముందుంచుకొని తదనుగుణముగ వారిని దిద్ది తీర్చినారు; క్షుద్ర పాత్రలను సమకాలిక మానవ సమూహమునుండి గ్రహించినారు. ఉత్తమాధమ పాత్రలకుగల తారతమ్యమున కిదియె ముఖ్యకారణము.

8

గీతము

యక్షగానము నాట్యగీత ప్రధానము గదా; కావున యక్షగానముతోపాటు నాయక యుగమున గీతమభివృద్ధి నందుట వింత కాదు. విజయరాఘవుడు,

"గోపాలునకు వేణుకోలు విన్నపములు
దరువులొనర్చు నౌదార్యధుర్య
యేలలు విడి పదాల్ హెచ్చు సంకీర్తన
లధ్యాత్మ లొనరించు నతులచర్య
వాల్వచి గుజ్జరి విల్వేడు దండు
లాస్యము కందుకక్రీడ యల్లికయును
కోలవంజి శుభలీల గుజరాతి దేశి
చౌపదము జక్కిణి ధురుపదము మదన
పద దూత్యమును జోగి పదచాళి
శారదాసామ్రాజ్యమును చిందు నవతిమచ్చ
రంబులు నాట్యకదంబులు మొదలైన
నాట్యముల్ హావణించు నవరసజ్ఞ."

యని ప్రహ్లాద నాటకకైవారమున సంబోధింప బడినాడు. విజయరాఘవుడు పై జేర్కొనిన రచనముల నేర్పరియైనను వానిలో బెక్కింటి స్వరూప మిట్టిదని కనుగొనుటకు సాధ్యముగాదు. వేణుకోలు విన్నపములు వచన రచనములు కావచ్చును. విన్నపము విప్రనారాయణ చరిత్రయం దొక చోట గలదు. "రుక్మిణీ ప్రాణవల్లభ! ద్రౌపద్యభిమాన రక్షక! గజేంద్రవరద! అహల్యా శాపవిమోచన! కాళియ ఫణి ఫణారంగ నాట్యలీలా వినోద!..." ఇత్యాది. దరువు లేలలు, పదములు, సంకీర్తనలు, అధ్యాత్మ కీర్తనలు మున్నగునవి మన గీతా సారస్వతము నెఱిగినవారికి సుపరిచితములే. తక్కిన వాల్వచి, గుజ్జరి, విల్వేడు, దండు, లాస్యము, కందుక క్రీడ, అల్లిక, కోలవంజి, శుభ (? క) లీల, గుజరాతి, దేశి, చౌపదము, జక్కిణి, ధురుపదము, మదనపదదూత్యము, జోగి, పదచాళి, శారదాసామ్రాజ్యము, చిందు మొదలగునవి నాట్యభేదములు. నాట్య భేదముల ప్రస్తావన సాహిత్య విచారమునం దేలయన, నొక్కొకవిధమైన నాట్యమును ప్రదర్శించునప్పుడు నొకవిధమైన పాటను నాట్యమున కనుగుణముగ నర్తకులు పాడు వారు; ఈ యంశ మీ క్రింది యుదాహరణమువలన తెల్లమగుచున్నది. కోలవంజి నాట్య మన్నాడు విజయరాఘవుడు; క్రింది పద్యమునందు ఈ నాట్యము

సేయునప్పుడు పాడు పాటలుగూడ చేర్కొనబడి నవి :

ఎఱుకో ఎఱుక యటంచును
గొఱవంజి నటించె నొక్క సురుకుచ చంకన్
బురకడు బంగరు బుట్టియ
సొరిదిం గొల్లాపురమ్మ సుద్దులు వెలయన్.

తరకట బురకటగా దే
తరుణీ నామాట నీకు దాంక్కణగు నే
బురకనికి బువ్వ దేవే
యెఱుకడగవె యంచు నొక్కయింతి నటించెన్

రంగాజమ్మ మన్నారుదాసవిలాసనాటకమున గొఱవంజి నృత్యము సేయునపుడు పాడు వచన మొక్కటి కలదు.

"యెరుఖాడు గెరుఖాడు గెరుఖాడు గేదుంది
నీవుతలంసిన తలంపు నీవుతలంసిన తలంపు
నిజము గా చెప్పేనే చెప్పేనే, నిక్కముగా చెప్పేనే
తార్కాణగా చెప్పేనే,
తార్కాణగా చెప్పేనే, దుండి
అమ్మాయమ్మ అమ్మాయమ్మ యీ బురుకని
యీ బురుకని బువ్వదేవే, బువ్వదేవే
అవ్వగురిసూడ మొరంటెలో ముత్యాలు దేవేదుంది"

ఇత్యాది.

త్వర కవిరామకృష్ణయ్యగారి వీరభద్ర నాటకము నుండి కొరవంజిపాట :

రారే! నాయెఱుకవినిపోరే చెలియలార చెలియలార
వారిజాక్షులార చెలువారా చెప్పెగాని చెప్పెగాని,
రాజాధిరాజులకు రాజయోగులకు
తేజోల్లసద్దైవతులాకు తేటపరచేగాని పరచేగాని"

ఇత్యాది.

దేశియనగా నాయా దేశజనులకు హృదయ రంజకముగానుండు ప్రత్యేక సంగీతము—సంగీతములో వేఱొక భేదమార్గము—అని సూర్యరాయాంధ్ర నిఘంటుకర్త లర్థము జెప్పి శబ్దకల్పద్రుమమునుండి

"తత్తద్దేశస్థయా రీత్యా యత్స్యాల్లోకానురంజనం
దేశేదేశేతు సంగీతం తద్దేశీత్యభిధీయతే"

యను శ్లోకము నుదాహరించినారు. దీనిని నాట్యము సల్పు పాత్ర యిట్లు వర్ణింపబడినది. "అజినంబు చెలగుగా నభినయించుచు దేశిపాత్రమై యొక్క పేత పాత్రాలాడు"

రంగాజమ్మ దేశికొక యుదాహరణము నిచ్చియున్నది. తీహువణ కర్తారతునుంగణే సుదాతారుగాణ బయకౌరు సబురహాళబ్బొళదు నెదారు మహోదారు మన్నారు

చౌపదమునగా గిలకల పద్యమని యర్థము చెప్పినారు సూర్యరాయ నిఘంటు కర్తలు; దాని రూపమెట్టిదో వివరింపరైరి. ఈ నాట్యవిధ మీ క్రింది సీసపాదమువలన కొంత తెలియవచ్చుచున్నది:

"పంతిపంతమ్మలాలముగ త్రిప్పుచు నాడు చౌపదంబులకు ఓశావ మొకటెటి, అనగా చౌపద నర్తకుడు చేత ముంకుచుంపు కోలని త్రిప్పుచు నృత్యము సేయువాడని తోచుచున్నది. ఈ నాట్యము సేయునపుడు పాడుపాటయే చౌపది.

చౌపదమునకు ఉదాహరణము:—

1. సతత భక్తియుత సన్మునిజాలా
కృతనుతులను రాగిలు పృథుశీలా
కృతయుగముననును సుకృతమయి లీలా
క్షితివృషగిరి యన జెలగుసు జాలా

2. తావరదూర్తితముగ జేరుక
తెగనిన బారినిబోల్పారు
త్రేతనుహరిని ధరించిన చారు
ఖ్యాతిని గరుడనగంబన మీఱున్।

3. జలయు జవ్వనపు ప్రేతిలపొందుc
గలిగిన కృష్ణునికత లెందెందు
వెళము కొనంగ నగు ద్వాపరమందు,
నలశేషాచలమున జెలువొందు॥

4. కలియుగమునc జేకొన్కల నలరుc
గొలిచి యిచ్చు నక్కలదని సిరులు
బలు విడినొసcగెడు బహునైఖరులు
నలువుగ వెంకటనగ మనవిఱలు॥

జక్కిణి యన నాట్యభేదమని సూర్యరాయ నిఘంటుకర్తలర్థము జెప్పిరి. ఆ భేదస్వరూపమెట్టిదో తెలియదు; "లాగుమై సిరియు బల్లటియు గత్రియు, బెళుక్కను" దీని ముఖ్యమైన యంగములు; కాని తంజావూరు సరస్వతీ మహలు గ్రంథాలయ లిఖిత పుస్తక పట్టికయందు "సురతాణి జక్కిణి"యను నొక పుస్తకము చేర్కొనబడినది. అందు,

చంగల్వపురి నిలయ శ్రితముని హృదయా
రంగమున నిలచి తా రసికత మీఱ
కవి పుంగవులు శిరః కంపంబు సేయ

సురతాణి జక్కిణి సొంపుమీఱగను
ఒరపుగా నటియింతు నొప్పుగా నిపుడు.

అను గ్రంథారంభమునందలి ద్విపదవలన సురతాణి జక్కిణి యనునది జక్కిణి నాట్యమునందలి భేదమని తెలియుచున్నది. ఆ నాట్యమునందు పాడు మహారాష్ట్ర గేయమొకటి యందుదాహరింపబడి యున్నది.

"హేను జాణ సేరమేరుప, ఆకడిల్లి మేరటి మేరుడ" ఇత్యాది.

జక్కిణియే నాట్యశాస్త్రములలో పేర్కొనఁబడినజక్కరీ యని శ్రీ మానవల్లి రామకృష్ణ కవిగారు చెప్పినారు. జక్కరీ నృత్యమును వారు భరతకోశమున నిట్లు వివరించియున్నారు.

జక్కరీ-దేశీనృత్తమ్—

యవన్యాభాషయాయుక్తం యత్రగీతం సునిశ్చలమ్
కాలాదిగ జరాయుక్తం మహాస్తైన విభూషితమ్॥
విదధ్యాన్నర్తనం నానాలయత్రయ విచిత్రితమ్
కోమలాంగ్రైయదా నృత్యం భ్రమర్యాదివిరాజితమ్॥
సశబ్దాది క్రియాయత్ర ధ్రువకచ్ఛాదిభేదతః
యత్రచేష్టావిరహితం సన్నృత్తం జక్కరీమతమ్॥
పారసీకైః పఠ్యతేత్ర ఉద్గ్రాహాః స్వస్వభాషయా
యద్గీతం జక్కరీసంజ్ఞం యవనానామతిప్రియం॥

"అణునిభమధ్యలా క్రియలు నా పరిభాషలు నొప్ప
జిందు జక్కిణి కొరవంజి పేళముల జీలికసల్పిరి,"

అనుట వలన నీయాటలతోఁగూడ పాటలు పాడుట సంప్రదాయమని తెలియవచ్చుచున్నది. ఇట్లే పదచాళి యందును నాట్యముతోపాటు గీతమును వినిపింపవలయును.

"నెలకొని చక్కగా నిలిచిన నిలుకడ
మిహికుంపనపుబొమ్మ మహిని నిలుప
జికిలికొప్పులు కమ్మచేకత్తి మాష్టిని
చికిలిగోరి పొదలిక జెలువుగులుక
నభినయించుచును బహ్వార్థముల్ దెలుపుచో
రతిముద్దురాచిల్క రహివహింప
తీవిగా దిరువుగట్టి తటాన దిరుగుచో
నొలుకరి మెఱుగులు దులకరింప
గొసరు జూపుల బెళుకు బేడిసలునిగుడ
సొగసుముత్యాలచనుకట్టు బిగువుసూప
పలుకు తేంగాని కొంత విచిత్రము కాఁగ
వెలిగి పదచాళి వినిపించె జెలువరుకతె."

మహోదయ నీ నాట్యభేదములకు ఒగిసరిగాని వేణుగానము సేయుటయు గలదు :—

"గీతంబు పదువు జక్కిణి చిందు మొదలుగా
నొక్కొక్క వర్ణంబు నుగ్గడించి
సప్తసాంగ సంపూర్ణ గోష్ఠియులు
ప్రతులు సేయకుండ చెవులకు సొగసులుగ
వేణునాదంబు వెలయించె రాజముఖియు
మదన గోపాల మూర్తియమాత్యసుస్తంబు."

ఇట్లు నృత్యగీతములు రెండును అన్యోన్యాశ్రయములగుటవలన సమముగ నభివృద్ధినందినవి. గాంధర్వ విద్య స్వతంత్రమైనదికాదు; కవిత్వముపై నాధారపడియున్నది; గాయకుడు వాడును, అతడు పాడు పాటలను రచించువాడు కవి. ఈ కారణములచే నాట్యసంగీతములు తామరతంపరగ బెంపొందిన కాలమున కవులెల్లను సంగీతశాస్త్ర విశారదులై గీతరచయితలైరి. ఆ కాలమున నుత్పత్తియైన గాంధర్వ సాహిత్యమున జాల భాగము నశించిపోయినది. శేషించిన యల్ప భాగమునందును క్షేత్రయ పదములు ముఖ్యమైనవి. దాక్షిణాత్య నాయకులపై పదములు చెప్పి వారిచే సత్కృతుడైనను, క్షేత్రయ దాక్షిణాత్యుడుగాడు. దాక్షిణాత్య గేయ రచయితలలో నగ్రగణ్యుడు విజయరాఘవుడు; పదరచనయందు క్షేత్రయకు దీసిపోడు. ఇతని విడి గేయరచనములు కొన్ని తంజాపూరు సరస్వతీ మహాలు పుస్తకాలయమందు భద్రపఱచబడియున్నవి; కాని యవి బహుళముగ నతని యక్షగానకృతులందు ప్రకటితమైయున్నవి. తరువాత చెన్నదగిన గేయకర్తలు రంగాజమ్మ మొదలగు యక్షగాన కవులు. గాంధర్వ వాఙ్మయ పరిశోధన మిప్పుడే ప్రారంభమగుచున్నది. దీని విస్తారమెంత కలదో ఊహించుట ఇప్పుడు సాధ్యముగాదు. ఈ పరిశోధన సులభముగ సాగునది కాదు. దేశసంచారము దానియందు మొదటి మెట్టు. ద్రావిడదేశములో నాంధ్రులు నివసించుచుండు గ్రామములను సంచరించి నిక్షిప్తమైయుండు గ్రంథములనే కాక యువతీజన మండలమున నింకను జెలామణియగుచుండు పాటలు పదములు కీర్తనలను సేకరించినగాని మన సంగీత సాహిత్య స్వరూపమును నిర్ణయించుటకు వీలుకాదు.*

* తెలుగు భాషాసమితిపక్షమున మద్రాసు గవర్నమెంట్ ఆర్ట్సు కాలేజీలో ఉపన్యసించుటకై రచించిన వ్యాసము.

భా వ భా గీ ర థి

శ్రీ బెళ్లూరి శ్రీనివాసమూర్తి

పరిపూర్ణంబయి శోభలన్ జిలుకుచున్ పర్వెత్తు నీమూర్తి, అం
తరమాలిన్యము దోచె నీమధురవిన్యాసంబు; లోనొక్క సుం
దర స్వర్గంబు లభింపజేసితి, భవత్సాన్నిధ్య మాశించినా
చరమాధ్యాయములన్ ముగించెదను స్వేచ్ఛన్ భావభాగీరథీ!

హిమవత్పర్వతమున్నతోన్నతము తల్లీ, నీదు జన్మప్రదే
శము, విస్తారపుభూములందు బడి సంచారంబు గావింతు వీ
రములున్ కంటకపాళినీ గమనమార్గం బాపగాలేవు, సం
యము లీలోతుల ముక్కలెత్తగలరంబా! భావభాగీరథీ.

శివునైనన్ తలదన్ని పోయెదవు నీచే బందులోకమ్ము నీ
వ్యవసాయంబది సర్వసమ్మతము నీయాలింగనంబద్భుతం
బవు, నే యుత్తమలోక దర్శనమొ యీపాదించు నెంతేని సం
స్తవనీయంబులు నీచరిత్రములు మాతా! భావభాగీరథీ.

తమలోనన్ దొరకొన్న భక్తి బుధు లంతా నిన్నుపాసింతురా
గమసూక్తుల్ ప్రకటించు నీయలలు మ్రోగుల్ హృద్యమై, సంస్మ
రణమలో నీసహవాససౌఖ్యము సుధాసారంబుగా నెంతు, గో
ప్యము లెన్నోనివచింతు వర్థితుల కంబా! భావ భాగీరథీ!

నీ నైర్మల్యముజూచి స్వీయహృది నెంతే పూతమున్ జేసి, స
ద్యోనిర్మాణమొనర్చె ప్రేమరస సందోహంబు, యాత్రార్థి యై
నానాశైవలినున్ గమించి యొక తృష్ణాబాధితుండంబ! ఓ
జ్ఞానానంద రసస్వరూప సమభూషా, భావభాగీరథీ!




మీకు 14 రోజులలో ఆరోగ్యవంతమైన



మెక్లీన్ తెల్ల దంతాలు

అందమైన మెక్లీన్ తెల్ల దంతాలు కలిగియున్నామనే సంతృప్తినీ, సంతోషాన్నీ పొందండి. అంతేకాక ఆరోగ్యవంతమైన దంతాలనుకూడా పొందేమని సంతుష్టిచెందండి. 14 రోజులు, ఉదయము, రాత్రి సమయములలో మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్ పేస్టుతో బాగాపళ్లుతోముకొనండి. తత్ఫలితంగా కలిగినమార్పు చూసి మీలో మీరే ఆశ్చర్య పోగలరు. మెక్లీన్స్‌లో కలసిన ఒక ప్రత్యేక పదార్థం, పళ్లమీద గారను తొలగించి, దంతాలను, సహజమైన తెల్లదనముతో మెరయునట్లు చేయును. మీ దంతాలు ఎంతో ఆకర్షణీయముగా వుండును.
మీ నోరు ఎంతో శుభ్రముగాను,
హాయిగాను వుండును.



క్లోరోఫిల్‌తో కూడా దొరుకుతుంది. ప్రపంచములో సర్వోత్తమమైన మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్ పేస్టు. ఇప్పుడు ప్రకృతి సిద్ధమైన దుర్గంధ నివారిణియగు క్లోరోఫిల్ చేర్పబడి లభించుచున్నది.

మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్‌పేస్టు

MTY-34 TEL

గోపమ్మ తల్లి

శ్రీ వేమూరి వెంకటరామనాథం

రామయ్యా రంగయ్యా కొయ్యబారి నిల్చున్నారు. గోపమ్మ తల్లి తన జబ్బుకళ్ళతో వారిని దగ్గరకు పిలిచింది. నడవలేని కాళ్ళు ఈడ్చుకుంటూ మంచం ప్రక్కకు చేరారు.

"నాయనలారా, మీ ఋణం నాకు తీరింది —" అంటూ ఏదో చెప్పబోయి, పెదవులారక వారిద్దరి చేతులు నిమురుతూ కదలలేని కనుబొమలతో విషాద కావ్యాలల్లుతూ పెనుగులాడుతున్నది గోపమ్మ.

రామయ్య వెక్కి వెక్కి ఏడ్వ మొదలు పెట్టాడు. రంగయ్య కొంచెం ధైర్యం చేసుకు అన్నాడు, "నన్ను చిన్ననాటినుంచి పెంచావు పిన్నీ, తల్లి తండ్రిలేని నాకు నీవే తల్లిగా, నీవే తండ్రిగా—" అంటూ మొగం వేలవేసి అతడు బోరున ఏడ్చాడు.

రంగయ్య గోపమ్మ కొడుకుకాదు, కాని తెలియనివారు కొడుకని అనుకోవచ్చు. అతడు పదేళ్ళ బాలుడై ఉండగా అతని తండ్రి చనిపోయినాడు. అప్పటికే తల్లిలేని బిడ్డ. దానితో ఏకాకి అయిపోయినాడు. ఇంత ఆస్తిఅయినా యిచ్చిపోలేదు రంగయ్య తండ్రి. అతడు పొలం పుట్ర లేనివాడు. ఆకులు, అలములు, మూలికలు, ఏవో ప్రోగుచేసి వైద్యం చేస్తూ పొట్టపోసుకొనేవాడా ఊరిలో. రంగయ్యకు వాని ఆస్తిగా వాని జ్ఞాపకంగా మిగిలిన వా మందు దినుసులు కొన్నిమాత్రమే. నాటినుండి గోపమ్మ తల్లి ముద్దుమురిపెంతో పెరుగుతూ వచ్చాడు. నిజానికి రంగయ్య పూరికొంపలో తన ముసలి అత్తయ్య ఉండనే ఉంది, తుది అండగా. కాని గోపమ్మఅంటే వానికి తల్లిరూపు అయిపోంది.

ఆమె నిట్టూర్చుతూ అన్నది, "అబ్బాయి, ఏవేళకేమో, ప్రొద్దునే కరణంగారిని పిలిపించి విల్లు వ్రాయించాను."

రామయ్యకున్న ఆస్తిఅంతా తల్లిపేరనే ఉంది. తల్లిమాటలువింటూ బావురుమని ఏడ్చాడు రామయ్య. "అప్పుడే విల్లా! ఈ విల్లుతో నాకిక తల్లిలే" అంటూ తలగడదిండు పైకెత్తాడు.

గోపమ్మ విల్లు కాగితం పైకి తీస్తుండగా రంగయ్య అన్నాడు, "తొందరలేదు పిన్నీ; నీముఖం చూస్తే ఏదో తేటగానే అగుపడుతోంది."

గోపమ్మ అతని బుగ్గలు నిమురుతూ "నీ ఊహకేంనాయనా, నా స్థితి నాకు తెలుసు," అంటూ నిట్టూర్చి, "మీ నాన్న వాసన నీకింకా పోలేదు. ఆయన అన్నది వేదవాక్యంలా నిలిచేదిరా" అంటూ మెచ్చుకొన్నది.

ఓక్క మొగం పెట్టి రంగయ్య గొణుగుకొన్నాడు, "మా నాన్న వైద్యమైనా నాకు పూర్తిగా అంటలేదు."

"ఆయువుంటే అదెంత నాయనా" అంటూ రామయ్యకు విల్లు కాగితం అందించింది గోపమ్మ. రామయ్య అంతా ఏగాదిగా చూశాడు. మొగం చిట్లించుకొన్నాడు. ఇందాకటి విచారమంతా ఎగిరిపోయి, ముఖంలో కోపం తాండవించింది. త్రాచుపాములా బుసలుకొడుతూ కాగితం తల్లి కాళ్ళపైకి విసిరాడు గోపమ్మ మెల్లగా అన్నది, "నాయనా, నా పదమూడుఎకరాలలో పన్నెండు నీకే; ఒక్కటి మాత్రం రంగయ్యకు వ్రాశాను. పాపం, పేదవాడు. చిన్ననాటినుంచి నాదగ్గరే పెరిగాడు. నాకు వాడంటే —"అంటూ రామయ్యను దగ్గరకు తీసుకోజూచింది.

రామయ్య విదిలించుకొని అంతదూరంపోయి నిల్చొన్నాడు. "నీయిష్టం, పొలం నీదిగదా" అని మ్రోగాడు. రెండుమూడు నిముసాలుండి, "ఇందుకే స్త్రీపేర ఆస్తి ఉండకూడదన్నారు," అనుకుంటూ గదిబైటకు వెళ్లాడు.

రంగయ్య గోపమ్మతో అన్నాడు, "ఎందుకు పిన్నీ, నాకొక ఎకరమిచ్చి వాడిని బాధించటం?"

గోపమ్మ చిఱుకోపంతో అన్నది, "ఛా, వెఱ్ఱివెధవ, మా రాముడిమాటకే యింత ఇది అవుతావా?"

ఆనాటినుండి రామయ్యతీరు మారింది. తన ఖండంలో ఒక్క ఎకరం పోయిందని తన చిన్ననాటి రంగయ్యపై కోరు వహించాడు. గోపమ్మమాత్రం ఎన్నిసార్లో నచ్చచెప్ప చూచింది, కాని వ్యవహారంలో రామయ్య స్వార్థం విడువలేకపోయినాడు.

రామయ్య అదృష్టమో దురదృష్టమోకాని, గోపమ్మ తాను భయపడ్డట్లు వెంటనే చావలేదు. రంగయ్యనోటిచలవనేమో ఆమె మొగం తేటపడి, కన్నులు మలల తెల్లవడి, ఒడలంతా తిరిగి బలం చేకూరజొచ్చింది. ఆ జబ్బుకు గోపమ్మ బ్రదకటం ఊరివారందరికి ఆశ్చర్యంగా ఉంది.

రోజూ వచ్చిపోతున్నట్లే రంగయ్య గోపమ్మ యింటికి వెళ్లాడు. ఆమెకు పూర్తిగా స్వస్థతచిక్కింది. విల్లువ్రాసి ఇరువది దినాలయింది. కాని అది రిజిస్టరు చేయ లేదు. గోపమ్మ అన్నది, "రంగయ్యా, విల్లు రిజిస్టరీ చేయించాలి. కర్మంచాలక బ్రదికానుగాని—"

రామయ్య అప్పుడే గదిలోకి వచ్చాడు, "ఏం రంగయ్యా, అప్పుడే మంచమెక్కి కూర్చున్నావు. ఆ ఎకరం పొలం రిజిష్ట్రీ చేయించుకో, పో" అన్నాడు.

లేవపోతే రంగయ్యను కూర్చుండబెట్టి గోపమ్మ అన్నది, "పోదాం రా రామయ్యా" అది కొస్తా చేయించుకువస్తే నా మనస్సు కుదుట పడుతుంది."

"నేను రాను, ఈరోజు ఎండ మండిపోతోంది, చాపమీద కూర్చుండి రామయ్య విసనకఱ్ఱతో విసరు కొంటున్నాడు.

"పోదలచుకుంటే మీ అమ్మను నడిపించుకు నే తీసుకుపోవాలా రామయ్యా? మన రెండెడ్లబండీ కట్టించుకు పోరాదూ" అన్నాడు రంగయ్య.

విసనకఱ్ఱ నేలకొడుతూ రామయ్య అరిచాడు, "మన రెండెడ్లబండీ! మనదిట మనది! అదికూడా వ్రాయించుకొన్నావా? హుఁ...అది కొన్నది నేను, ఈమె ఎవరు వ్రాసేందుకు?"

రంగయ్య తెల్లపోయి "ఎందుకలా లేనిపోని అర్థాలు తీస్తావు?" అన్నాడు.

"నీ అర్థాలు నాకు తెలుసులేవోయి. నాకూ బుఱ్ఱ యిచ్చాడు దేవుడు" అంటూ చటుక్కున లేచాడు, వెళ్ళిపోవాలని.

తల్లి అన్నది, "ఒరే రామా, ఎందుకురా అంత మటమట లాడుతావు? బండి కట్టుపోదాం. రంగడు చెప్పేది బాగానే ఉంది."

"నేను రాను, నాకు పొలంలో పనిఉంది, అడుగో వాడినే తీసుకుపో, రిజిష్ట్రీ చేయించుకు వస్తాడు. హుఁ...బోడి రిజిష్ట్రీ, పొలం అయితే పైరు తన దయినట్లే!" అంటూ రామయ్య చరచరా బైటకు పోయినాడు ఎడ్లను తోలుకొని.

గోపమ్మ నిట్టూర్చి అన్నది, "రంగా, రాము డింకా కుఱ్ఱవాడు. ఏమీ ఇదికాదు. అన్నం తినిరా. ఇంతలో వాడు ఎడ్లు ఇంటికితెస్తాడు. త్వరగా రానాయనా, పొరుగూరుకూడ పోవాలి, పెందలకడ ఎండపడకుండా తిరిగివస్తాం."

ఒక జాము సేపటిలో రంగయ్య తిరిగివచ్చాడు. అప్పటికే రామయ్య ఎడ్లను త్రిప్పుకువచ్చాడు, అన్నంతిని వసారాలో నడుం వాల్చాడు. గోపమ్మ వాకిలి గుమ్మందగ్గఱ రంగయ్యకోసం ఎదురుచూస్తూ నిల్చుంది. రంగయ్య అలా దూరాన ఉండగానే బండీ దగ్గఱకు నడచింది. వస్తూనే రంగయ్య ఎడ్ల జతను విప్పి బండీకట్టాడు. అంతా సిద్ధమయింది. ఆమె బండీ ఎక్కబోతున్నది. రంగయ్య ఎడ్లమూపురం దువ్వుతూ మువ్వలు మ్రోగించాడు.

పడుకుని ఉన్న రామయ్య చర్రున లేచాడు, ఒక్కగంతున బండీ దగ్గఱ కెగిరాడు. ఎడ్లజతను తటాలున విప్పాడు. ఎక్కబోతూ ఉన్న గోపమ్మ కాలు జారి పడినంతగా అదురుతిన్నది. ఎడ్ల మువ్వలు మ్రోగిస్తూ, "నీ అబ్బగాడి సొమ్ములా కట్టావే, ఇప్పుడేగా పొలంలో చచ్చిపోయి వచ్చినాయి! నీకేం, ఇంత తిని వచ్చావు! గొడ్లకష్టంకూడా చూడాలిరా రంగయ్యా, మనకో ఎకరం వస్తే సరికాదు." అంటూ చావడిలోకి పోయాడు.

పదకొండుగంట లయింది. సూర్యు డంత తీక్ష్ణంగా లేడు. వచ్చేవి సంక్రాంతిరోజులు. ఆకాశమంతా లేతమబ్బులు తేలుతూ చల్లగా తెల్లగా ఉన్నది. రోజులు జరిగినకొలది పండుగపనులువచ్చి పడతాయి; తీరిక అన్నమాటే ఉండదు గోపమ్మకు. కొడుకుతరహా చూస్తే ఇలా ఉన్నది. ఏమనుకున్నాడో అనుకొన్నది, ఆనాడేపోయి రిజిష్ట్రీ చేయించుకు వస్తానని కాలినడకను ప్రయాణమయింది.

మైలున్నర నడవాలి. కాయకష్టంతో ముదుసలియైన గోపమ్మకు అదొక లెక్క కాదు. పైగా ఎక్కడ

లేని పట్టుదల లోపల దహించుకు పోతోంది, పాదాలను పురిగొల్పుతోంది త్వరితంగా.

రంగయ్య ఆమెవెంట పోలేదు. పోరాదనుకొన్నాడు. ఒంటరితల్లిని అలా పంపటమెలాఉన్నా రామయ్యకు తెలిసి వెంటపోలేదు. పోరి వ్రాయించుకొని, వెంటబోయి రిజిష్టరు చేయించుకొన్నాడన్న అపవాదు వేస్తాడని భయపడ్డాడు. అసలు తాను కోరాడా, ఇమ్మన్నాడా యీ ఎకరం పొలం! చావు భయంతో ఇచ్చిన గోపమ్మ బ్రతికి బాగానే ఉంది; పుచ్చుకొన్న తనకుమాత్రం చావుగా ఉంది

అలాగే ఆలోచనగా తన పూరి కొంపలో కూర్చున్నాడు రంగయ్య. తల పైకెత్తాడు. వసారా మూరులో ఏదో ప్రాతకట్ట కనపడింది. తటాలున అది తెఱచి విప్పాడు. ఒక్కసారిగా వేడి కన్నీరు వఱదలుగా కార్చాడు. ఎన్నడో పోయిన తండ్రి గుర్తు వచ్చాడు. అవి తన తండ్రి వైద్యపత్రాలు. అందులో ఏవో మందులపేర్లు, అవి చేసేపద్ధతులు, మూలికలు, ఆకులు, కాయలు...ఏవేవో వ్రాసి ఉన్నాయి. రంగయ్య వైద్యంలో అజ్ఞాని కాదు. చదివి అర్థం చేసికోగల శక్తి ఉన్నది అతని కెన్నో మూలికలు తెలుసు. అతడెన్నో ఆకుమందులు నూరాడు. ఎన్నో దినుసులు, వానితత్వం, ఎఱిగి ఉన్నాడు.

ఆ కాగితాలు దీక్షగా త్రిప్పాడు. గాఢంగా ఒక్క నిట్టూర్పు విడిచాడు. మనసులోనే దేవుడికి దణ్ణం పెట్టుకొన్నాడు. తన తండ్రివిద్యలో తానూ కృషిచేయ నిశ్చయించుకొన్నాడు. గబగబా గదిలోని ప్రాతబీరువా తెఱచాడు, అందులో మందు పదార్థాలెన్నో పొట్లాలుకట్టి ఉన్నాయి. ఆ పేర్లన్నీ చదువుకొన్నాడు. ఆనాడే తనకు వైద్యం కరతలామలకం అయినట్లు విఱ్ఱవీగాడు. ఆ క్షణంలోనే తాను ధన్వంతరి అయినంత తృప్తితో పొంగిపోయినాడు.

ఇలా ఎంతకాలం వెళ్లబుచ్చాడో కాని, తటాలున గోపమ్మ తల్లి కేక వినబడింది. "అప్పుడే వచ్చావా పిన్నీ? అసలు వెళ్ళలేదాయేం?" అంటూ బైటకు గంతువేశాడు రంగయ్య.

"అదేమి రంగయ్యా, వెళ్ళివచ్చానురా, ప్రొద్దు తిరిగింది. రా" అంటూ నడిచింది, ఆమెముందు; అతడు వెనుక.

మెల్లగా తన నడక కబుర్లు, త్రోవలో దాహమయినదని, ఆఫీసులో ఎంతసేపో కూర్చున్నానని, తిరిగి వచ్చేటప్పుడు కొంతదూరం ప్రక్కఊరి ఆసామి బండిలో వచ్చానని, అన్నీ చెపుతూ ఇల్లుచేరింది. రంగయ్య వాకిలి గడపలమీద కూర్చున్నాడు. గోపమ్మ "శ్రీ" అనుకుంటూ వసారాలో గుంజ నానుకు కూర్చున్నది.

రామయ్య చావడిలో ఉన్నాడు. ఈ అలికిడి విన్నాడు. వికటంగా నవ్వుతూ వాకిటిలోకి వచ్చాడు. రంగయ్య గడపలపైన లేచి ప్రక్కగా అరుగుమీదకు జరిగాడు.

"ఏం మళ్ళీ తయారయినావు...రిజిష్ట్రీ అయిందిలే, మహా వెంటపెట్టుకు వచ్చావు పిన్నిని. ఇక పొలం నీది! హుం...పొలం నిండా పంటపండి ఉంది. కోతలరోజులు వచ్చాయి." రామయ్య పళ్ళు బిగించి కటువుగా పలికాడు, "చెబుతున్నా విను రంగయ్యా, సంక్రాంతి నాడే నీ ఎకరం పైరు కోయిస్తాను. మొత్తంగా ఊడిపడివచ్చి కోసి పెడుతుందేమో నీకు! వ్రాతలేగాని, కోతలుకూడా చేయగలదా యీ తల్లి? సంక్రాంతినాడు పొలం పొలిమేరలోకి రావోయి, నీ మగతనం చూసాను."

రంగయ్యకుకూడా కోపం వచ్చింది. తాను కోరని ఎకరం తాను కాదనరాని గోపమ్మతల్లి తన ప్రాణాని కంటకట్టింది. రామయ్య బాస యిలా ఎంతకాలం సహిస్తాడు, మారుమాటాడకుండా? ధైర్యం చేసుకు అన్నాడు, "సరే రామయ్యా, దేవుడు నాకూ మగతనం ఇచ్చాడు. చూతాంలే."

రంగయ్య ఈ జవాబు ఈయగలడని రామయ్య అనుకోలేదు. కోపంతో అదరిపోయినాడు, "పడి చావు లేవోయి, ఎదురు వాదుకుకూడాను. నడు నడు గడపలమీద చతికిలపడి కూర్చున్నావు. ఈ రోజు నుంచి నా గడప త్రొక్కకు."

రంగయ్య మారుమాటాడలేదు. గోపమ్మవంక చూచి తలవంచుకొన్నాడు. వంచుకొన్న తల తన యింటిలోనికి పోయి పైకెత్తాడు.

ఆనాటి నుండి రంగయ్య రామయ్య గడప త్రొక్కలేదు. గోపమ్మ తల్లియె ఎప్పుడైనా అటు పోయివచ్చేది. ఈ క్రొత్త అనుభవం రంగయ్యకు దుర్భరంగా ఉండేదేకాని, అది మఱువజేసే మఱొక పట్టుదలలో మునిగి పోయినాడు. వైద్యగ్రంథాలు పఠించటం, ఊరిలోనివారికి తనకు తోచిన మూలికలు, దినుసులు, మందులు, ఈయటం. దీనితో అతనికి దినము దినమూ కాస్తగా

కనపడేది. చేతి చలవ మంచిదేమో ఇతని మందులు పనిచేస్తూనే ఉన్నాయి చిన్న చిన్న వ్యాధులకు.

వారం పదిరోజులు గడిచినాయి. నాడు సంక్రాంతి. పండుగపనులతో గోపమ్మ రెండుమూడు రోజులనుంచి రంగయ్యయింటికి రాలేదు. సంక్రాంతి ఉదయం లేవగానే రంగయ్యకు గోపమ్మను చూడాలనిపించింది. ఈ పదినాళ్లకతా మరచిన మైపొంగులో రామయ్య ఇంటిముందు ఆగి "పిన్నీ" అన్నాడు. మారులేదు. వంగి చూచాడు, గొళ్లెం పెట్టిఉంది తలుపు. చావడి చూచాడు, ఎడ్లులేవు. వసారామూలలు చూచాడు కొడవళ్ళు లేవు. ఒక్క త్రుటిలో అతనికి వచ్చింది, సంక్రాంతినాడే తనపైరు రామయ్య కోయించుకొంటాడని. గబగబా అలాగే పరుగెత్తాడుపొలంవైపు.

ఆనాటి ఉదయం ఆరు గంటలకే రామయ్య లేచి పదిమంది మాలవాళ్ళతో బయలుదేరి కొడవళ్లు తీసుకు కోరమీసాలు దూసుకుంటూ పొలానికి పోయినాడు.

సంజ వెలుతురు తళుక్కుమనే ముందే మాలవాళ్ళందరు పొలంగట్టుకు చేరారు. కొడవళ్ళు దింపుతూ, శూలాలలాంటి కఱ్ఱలు పైకెత్తి రంగయ్య పొలం కాపరులతో అన్నారు, "బతకాలంటే పరుగెత్తండి. చంపేస్తాం, పొండి."

రంగయ్య కూలీలు గుడ్లు వప్పచెప్పి నిల్చున్నారు. మాలవాళ్లు కొడవళ్లు చేతపట్టుకొని రెంపెడుగులు పొలంవైపు వేశారు. ఆ సస్యలక్ష్మి పైటచెంగులలో ఎక్కడ దాసున్నదో యింతదాకా, గోపమ్మ తల్లి ప్రత్యక్షమయింది వారిముందు.

పైటకొంగు బిగించి, "ముందు నన్ను చంపి, తరువాత పైరుకోయండి" అన్నది.

మాలవాళ్ళు తెల్లపోయినారు, ఒకరి మొగాలొకరు చూసుకున్నారు. "మరి రామయ్యగోరు—"

గోపమ్మ నవ్వుతూ అన్నది, "పిచ్చివాళ్ళల్లారా, మీకు రామయ్య మాట కావాలా, నా మాటరా? నే నున్నన్నాళ్ళూ ఏదో యిలా పోనీయండిరా."

మాలవాళ్ళు చల్లపడ్డారు. కఱ్ఱలు అక్కడ పారవేసి కొడవళ్లు బుజాలకు తగిలించుకు వెనుదిరిగారు. గోపమ్మ వాళ్ళను పిలిచింది; అందరు ఒక్కసారి ఆమె ముందుకువచ్చి నిలబడ్డారు. "ఒరేయి, వచ్చిన వాళ్లెలాగో వచ్చారు. రంగయ్య పేదవాడురా, ఈ ఒక్క ఎకరం కోసిపెట్టండిరా."

మాలవాళ్లు మఱుక్షణంలో పొలంలో పడ్డారు. అదేక్షణంలో రంగయ్య ఒకప్రక్కనుండి రామయ్య మఱొకప్రక్కనుండి వచ్చారు. రంగయ్య భయపడ్డాడు, రామయ్య అన్నంతపనీ చేశాడని. రామయ్యవిట్టిపిగాడు రంగయ్యను సాధించాడని. ఇద్దరు ప్రక్కకుచూశారు. ఒకేసారి గోపమ్మతల్లి కనపడ్డది. "ఇక్కడకు వచ్చావా" అని యిద్దరు అన్నారు.

"అవునురా నాయనలారా, రంగయ్యపంట రామయ్య కోసుకోకుండా వచ్చానురా. పదండి యింటికి."

* * * *

రోజులు గిఱ్ఱున తిరుగుతున్నాయి వైరంలో రోజులు జరిగేవేగంకూడ హెచ్చుతుంది. రోహిణి కార్తి చల్లపడ్డది. నిప్పుసెగలతో బుసలుకొట్టే నేల గాళ్ళన్నీ నీటి కాలువలతో నిగనిగలాడినాయి. మండువేసంగిలో తగలబడి అదిరిపడ్డ ప్రపంచమంతా వానకారులో తడిసి పచ్చ పచ్చనయింది.

అవి ఆకు మళ్ళరోజులు. రంగయ్యకూడ తన ఒక్క ఎకరానికి ఆకుమళ్లు పెట్టుకున్నాడు. రామయ్య ప్రక్కచేలలోనుండి ఈదృశ్యం కారుపగతో రేగె యీసుతో చూసి నీరయిపోయినాడు. నిలిచి కాలుతున్న తన కక్ష ఒక్కసారి చమురుతాకినట్లు భగ్గుమన్నది.

కోపంతో తొట్రుపడుతూ యింటికి వచ్చాడు. వీధికి మధ్యగా లంక మాలవాడు గొంతు కూర్చొని ఉన్నాడు. రామయ్యను చూస్తూనే లేచి ఎదురుపోయి, అంతదూరాన నిలబడి బిగ్గఅగా అన్నాడు, "మీ గేదెదూడలు తీసుకొచ్చా రామయ్యగారూ. దయయుంచాల. ఏంకాలం బాబయ్యా ఏంకాలం... మేత వేసేసరికి తాడుతెగేది."

ప్రక్కన నిలబెట్టిన ఆరుగేదెలను తేరపాఱి చూశాడు. అందులో నాలుగు తనవి, రెండురంగయ్యవి, కలసిమెలసి ఉన్న వెనుకటిరోజులలో అవి లంకకు తోలారు బాగా బలిసివస్తాయని. కాని అందులో మూడుగేదెలు మాత్రం దిట్టంగా ఉన్నాయి. మిగతి మూడు కొంచెం నదరుగానే ఉన్నాయి. రామయ్య చరచరా ఆమూడింటినీ, నదరువానిలో ఒకటి, తోలుకుపోయి చావడిలో కట్టివేశాడు.

మాలవాడు తెల్లబోయినాడు. "రామయ్యగారూ, అయన్నీ తమరేమంటే? అమచ్చలగేదె, అబోడికొమ్ము రంగయ్యగారియండి—"

అవి రెండూ బాగా బలిసినవే. అవి వదలలేక పోయినాడు రామయ్య, అందులో రంగయ్యకోసం. "ఛ, మఱచిపోయినావురా, ఇవే మావి." అంటూ గదమాయించాడు రామయ్య.

"నామాట యినండి బాబయ్యా, ఇయ్యండీ మనయి," అంటూ మాలవాడు మిగత రెండు బక్క గేదెలను చావడిలోనికి తోలుకువచ్చాడు.

రామయ్య గ్రుడ్లు పెద్దవిచేసి, "ఏంరా, మాదకు త్రోసుకువస్తావు" అన్నాడు.

మాలవాడు ఆమాట వినిపించుకోనక రంగయ్య రెండు గేదెల పలుపులు ఊడదీశాడు. రామయ్య మండిపోయినాడు, తనమాట వీడు పాటించలేదని. "ఓరి దున్నపోతా, నీ సొంతంలాగ ఇప్పుతున్నావేందోయి మా గేదెలని. నడుముందు చావడి బైటకు" అంటూ రామయ్య గర్జించాడు, చావడిలో నుండి తన మాల పాలేరొకడు కఱ్ఱ త్రిప్పుకుంటూ బైటకు వచ్చాడు.

"నడుత్తాలెండి బాబయ్యా, రంగయ్య గోరి గేదెలు తోలుకే నడుత్తా" అంటూ మాలవాడు గేదెలను బైటకు తోలాడు.

రామయ్య "నీకు మాటలతో కుదరదురా" అంటూ దరిచేరాడు. అతని పాలేరు "నిన్ను పోటు పొడవాలిరా" అంటూ కఱ్ఱ వాని బుఱ్ఱమీదకు విసిరాడు. పాపం మాలవాడి తల పగిలి నెత్తురు వఱదలయింది. లంక మాలవాడు కుంకయై వీధిలో సొమ్మసిల్లాడు. రామయ్య పాలేరు రంయిమని ఆ రెండు గేదెలను చావడిలోనికి లాక్కొని వచ్చాడు.

దొడ్లో ఏదో పనిచేసికొంటున్న గోపమ్మ యీ గల్లంతు విని చావడిలోకి వచ్చింది. "మన గేదెలు వచ్చాయిరా రాముడూ, ఇవాళ ప్రొద్దునే లేచి ఎవరి మొగం చూశానో...వచ్చాయా, మా బంగారు తల్లులు. ఎన్నాళ్ళయిందే, పిల్లులులాగా పెళ్ళారు లంకమేతకు," అంటూ గేదెల నంటి పొంగిపోయింది.

గేదెలు నాలుగింటిని పరిశీలించింది తన ముసలి కన్నులతో, వణుకు చేతులతో. నెమ్మదిగా పెదవి విరుస్తూ, "నాయనా, ఇదెక్కడిదిరా, ఈ మచ్చల గొడ్డు మనదికాదురా, ఇది వాడిదిరా" అంది.

రామయ్య కినిసి నిల్చాడు. "ఇదీ మనది కాదురా, బోడికొమ్ములది. ఇదీ రంగడిదేరా. మన గేదె కంటిలో సిరి ఉందిరా" అంటూ రామయ్యవంక చూసింది.

రామయ్య కోపంతో గొణిగాడు, "కాదు నీ కంటిలో పొర ఉంది, అంతే."

"పొర పడలేదురా రామయ్యా. ఇవి వాడివేరా, నా చూపింకా ఉడ్డిపెట్టుకు పోలేదురా."

"అవునులే పద, ఆ చూపుతోనే మా చావు వగ్గరకు వస్తోంది" అంటూ రామయ్య గేదెలను కట్టి బైటకు నడిచాడు.

గోపమ్మకూడ వెంట నడుస్తూ, "అయితే ఇదేమిరా అబ్బాయీ, వాడిని ఎందుకు కొట్టారురా? రామయ్య రంగయ్య గేదెల తగాదాలో లంక మాలవాడికి దేహశుద్ధ! బాగానే ఉంది." అంటూ నిట్టూర్చింది.

రామయ్య వేగంగా వీధిలోకి నడుస్తూ, "అవునులే, అసలువాడికే అంటించాలి గాని, మధ్య మాలవాడి కెందుకు," అనుకొంటూ పొలంవైపు పోయినాడు.

*　　*　　*　　*

వేసంగి రోషం వెనుకపడ్డది. వానల వయ్యారమూ వెలిసిపోయింది. కొలదిగా చలి వేస్తున్నదప్పుడే. ఆయేడు శీతాకాలం కొంచెం ముందుగానే వచ్చినట్లుంది.

రాత్రి పదిగంటలయింది. మాలవాళ్ళను పంపివేసి రామయ్య ఇంటిలోనికి వచ్చాడు. గోపమ్మ తల్లి యింకా నిద్రపోలేదు. కళ్లు నలుపుకొంటూ లేచి కూర్చుండి, "ఏంరా నాయనా, ఇంత రాతిరికూడ నిద్రపోలేదు" అన్నది.

రామయ్య అన్నాడు, "మామకు కబురు పంపానే నీవు వస్తున్నావని. మన సీతిగాడు వెళ్ళి వచ్చాడు."

వాకిటి వసారాలోనుండి సీతిగాడు కేక వేశాడు, "రేపు పొద్దున్నే గోపమ్మతల్లిగో రొత్తుండారని సెప్పొచ్చాను తల్లీ!"

గోపమ్మ ముఖం ఇంతయింది. ఎన్నాళ్ళకి వెళ్లబోతున్నది తన తోబుట్టువు యింటికి! ఎప్పుడూ వెళ్లవలెననుకోటం, ఏదో అడ్డురావటం! కాని యీమారు నిశ్చయించుకొన్నది వెళ్ళాలని. వెను

కటి సంక్రాంతికి వెళ్లకపోతేనే తమ్ముడికి ఇంత కోపం వచ్చింది.

రామయ్యా మళ్ళీ అన్నాడు, "అమ్మా, రేపు వేకువజామునే లేచి, పోవే; చల్లగా ఉంటుంది."

"రేపే! వేకువనే!" అంటూ గోపమ్మ సందిగ్ధపడ్డది. కనుబొమ్మలు బరువుగా ఆడిస్తూ, కన్నులు లోతుగా త్రిప్పుతూ, మెల్లగా అన్నది "ఉహుం... వెళతా లేరా... రేపే యేం తొందర రా—"

తిగాడు తిరిగి కేక వేశాడు, నే సెప్పొచ్చా దొరసానీ" అని.

గోపమ్మ కిటికీవద్ద నిల్చొని, "ఒరే సీతిగా, అర్ధరాత్రి అయింది ఇంటికి పోరా" అన్నది. వాడు తుర్రున ఇంటిదారి పట్టాడు.

గోపమ్మ కొడుకు బుజం తట్టుతూ "నాకేమీ తోచటం లేదురా. ఈ అర్ధరాత్రి వేళ, ఇందరు మాల మాళ్ళను పిలిపించి యేం మంత్రాంగం జరుపుతున్నావో అని భయం వేస్తున్నది. వాళ్ళను దేనికి పురికొల్పుతున్నావో యేం కర్మమో."

రామయ్యా ముఖం చిట్లించుకొన్నాడు. తల్లి చేయి విదిలిస్తూ, "నీ వెప్పుడూ ఇంతేనే. నేను ఏంచేసినా, అనుమానం, భయం! నీ కొడుకు సుఖంగా ఉండటం నీకు గిట్టదు!"

రామయ్యాపోయి మంచంమీద వ్రాలాడు. ఇక అతనిని కదిలించరాదనుకొని గోపమ్మ తన మంచం మీద తాను పడుకుంది. ఇరువురికి బాగానే నిద్రపట్టినట్లుంది, తెలతెల వారే వేళదాకా ఎవ్వరూ నల్లి కుట్టినట్లుకూడా కదలలేదు. తొలి పక్షుల కూతలకు రామయ్యా ఇటు అటు దొర్లుతూ, "అమ్మా అమ్మా... మరి లేచి వెళ్ళవులే" అన్నాడు. గోపమ్మ నిద్ర కన్నులు తెరవకుండానే, "శీతాకాలపు ఎండలేగా, ఇంత చద్దితినే వెడతాలే" అన్నది.

ఉదయం తొమ్మిది గంటలయ్యేసరికి రామయ్యా అన్నం తిన్నాడు. గోపమ్మకూడా భోజనం పూర్తి చేసి, గిన్నెలు తోముకు ఇల్లంతా సద్దుకుంటూ తన ప్రాతబట్టలు రెండుమూడు కలిపి చిన్న మూటగా కట్టుకొన్నది. మేనకోడళ్ళకోసం దాచిఉంచిన రెండు చుక్కల రవికల గుడ్డలు భద్రం చేసికొన్నది. మరదలి ముచ్చటకోసం కొన్ని విత్తనాలు పొట్లం కట్టి ఉంచింది. మేనల్లుళ్ళకు తేగ లిష్టమని అయిదారు తేగలు, మూటలో వేసికొన్నది. హడావుడిగానే ప్రయాణ ప్రయత్నం చేసింది గోపమ్మ.

రామయ్యా పొలానికిపోతూ, "మధ్యాహ్నం వచ్చి నే పెట్టుకుతింటాలే. నీవు వెళ్ళవే," అన్నాడు.

రామయ్యా వెళ్ళాడు. కాని గోపమ్మకు రామయ్యాను విడిచి వెళ్ళాలన్న దుగ్ధ మధ్యమధ్య మనసులో తళుక్కుమంటున్నది. తను లేకపోతే ఒంటరిగాడు, చిన్నవెధవ, దుడుకుమనిషి, విసువెక్కువ...ఎలా ఉండగలడో ఆమెకు తోచలేదు. ఈ వెఱ్ఱి ఆలోచనలతో మంచంమీద నడుం వాల్చింది. ప్రయాణపు ఉడుకు కొంత చల్లపడ్డది. పోనీ, రామయ్యాకు మధ్యాహ్నంకూడా అన్నం పెట్టి సాయంత్రం వేళనే పోవచ్చును, పైగా అప్పుడు వ్రాలే పొద్దుకూడా, అంత ఆయాసం అనిపించదు ప్రయాణం. గోపమ్మకు చల్లగా నిద్రపట్టింది.

ఒంటిగంట అయింది. ఈలలు వేసికొంటూ రామయ్యా తిరిగివచ్చాడు. మధ్యమధ్య ఏవో పదాలు కూడా అంటున్నాడు. గోపమ్మ తన గాఢనిద్రలో ఈ రామయ్యా ఈలలు పాటలు వినపడ్డాయి, అదేం చిత్రమో. తటాలున మంచం దిగి తలుపు తెరిచింది.

రామయ్యా తెల్లపోయినాడు. "నీవు వెళ్ళనే లేదూ?" అన్నాడు. ఆ ఉత్సాహమంతా నీరసించింది. "వెళ్లావనుకున్నానే," అన్నాడు. ముఖమంతా మబ్బులు క్రమ్మినట్లయింది.

"కాదురా నాయనా, నీకు అన్నంపెట్టి మరీ పోదామని—" అంటూ దీర్ఘాలు తీయబోయింది, చెక్కిళ్ళు చేటలంత చేసికొని. "సరే పద. అన్నం పెట్టి పంపించి, నీవూ వెళ్ళవే" అంటూ రామయ్యా వంటయింటిలో ఒక్క గంతు వేశాడు.

గోపమ్మ తల్లి మురిపెంతో మ్రోగింది. "మేనమామ పోలికరా నాయనా. వాడంటే ఎంత ఆపేక్షరా నీకు! వారి యింటికి నేను పోయి చూసిరావాలని కాదూ నీ మనసు!"

క్షణంలో భోజనం పూర్తి చేశాడు రామయ్యా. మరుక్షణంలో మరల పొలానికని బయలుదేరాడు. పోతూపోతూ, "నీవు మాత్రం ఇప్పుడే బయలుదేరి వెళ్లు, ఏం" అన్నాడు బిగ్గరగా.

గోపమ్మ యింట్లో పని పూర్తిచేసికొని ఒక క్షణం విశ్రమించి బయలుదేరింది. తన తమ్ముడిది

నాలుగుమైళ్ళ దూరంలో ఉన్న చిన్నలంక, వాగులో నీరు బాగా ఉన్నందువల్ల పడవలు వెళతాయి. ఆ డొంకదారులలో నడిచి ఎన్నాళ్లయిందో!

పది గజాలు నడిచిందో లేదో, రంగయ్య యిల్లు సమీపించింది. "రంగయ్యా ఈమధ్య కనపడనేలేదు" అనుకొంటూ ఇంటిబైట ఆగి పిలిచింది. అతని ముసలిఅత్త లోనుండి సమాధానమిచ్చింది, "వైద్యానికో పొలానికో వెళ్లా"డని, "ఇప్పుడు పొలంలో ఏంపని వైద్యానికే" అనుకొంటూ ముందుకు సాగింది. ఏనాటికైనా రంగయ్య తన అయ్యలాగా వైద్యుడనిపించుకొంటే చాలునని మురిసింది.

ఊరి బయటకు వచ్చింది. ఇక పొలాలగుండా పోవాలి. ఏ వేసంగిలోనో అయితే పొలాలమధ్య ప్రయాణం ఎడారిప్రయాణంలాగానే ఉంటుంది. కాని యీరోజులలో లన్నీ, పచ్చపచ్చని పండు ముత్తైదువులలా ఉన్నాయి. రత్నగర్భ అన్నపేరు సార్థకం చేసికొంటున్నది భూదేవి. సస్యలక్ష్మి నీలి పైటలవాలులో ముత్యాలకోవలలాగా ధాన్యరాసి దాగొని ఉంది ఆపైరుగాలుల జోలపాటలలో ప్రకృతి మాత వయ్యారంగా ఉయ్యాల లూగుతున్నది.

గోపమ్మ తల్లికి పొలాలన్నా పైరులన్నా ఏదో సహజానందం పొంగిపోతుంది. తెఱచిన కన్నులు తెఱచినట్లే పంటవంక చూస్తూ పదములు కదిలిస్తోంది. ఇంకా రెండు నెలలలో ఈ పైరులన్నీ కోతకు వస్తాయి. పైరుకోతలలోని అందచందాలు గోపమ్మ తల్లికి తెలుసు. ఇరవై అయిదేండ్లనాడు తానూ తోడి వారితో కలిసి పొలంగట్లపై దుముకుతూ, వరికొంకెల గుబురులలో దాగుతూ పాడుతూ, కొడవళ్ళ తళ తళలో పొంగుతూ వంగుతూ, పైరుకోతల బడలికలో తూలుతూ సోలుతూ, సస్యలక్ష్మికి హారతు లెత్తిన మధురస్మృతులు వెల్లివిరిసినాయి గోపమ్మ హృదయంలో. గోపమ్మ గుండెలలో, గోపమ్మ దేహంలో ఇరవైయేళ్లనాటి యౌవనం క్షణికంగా తొంగితొలకరించింది.

కాని అది క్షణికం...కనుఱెప్పలు తిరిగి తెరిచేసరికి జారిపోయింది, అకస్మాత్తుగా ఆమె గుండెలదిరినాయి, కన్నులు వణకినాయి, ఒడలే కూలపడినట్లయింది. తన కన్నులు తానే నమ్మలేకపోయింది. పది గజాల దూరంలో రంగయ్య! రంగయ్య కనిపించిన ముద్దుకాదు, రంగయ్య స్థితికి ఆమె గుండెలు దహించుకుపోయినాయి. ఆ ఒంటరిగాడి చుట్టు పది మంది మాలవాళ్ళు మూగారు, వెదురుకర్రలు చేతపట్టుకొని.

గోపమ్మ ఒక్క పరుగున రంగయ్యను దరిచేరింది. మాలవాళ్ళు అదిరిపోయినారు. పిడుగుపడ్డ తాటితోపులా ఒరిగిపోయినారు.

గోపమ్మ ఏదో అనబోతున్నది. మాలవాళ్ళు ధైర్యం చేసుకుని అరిచారు, "గోపమ్మ తల్లిగారూ, మీ కాళ్లకి వెయ్యి దండాలు. మాపని ఏదో చేయనివ్వండి మీదారిని మీరు పొండి" అంటూ రంగయ్యమీదకు దూకారు.

రంగయ్యను దరిచేరే మాలవాళ్లు తన నెత్తురు నాళాలను ఒత్తుతున్నట్లనిపించింది గోపమ్మకు. తన ఊపిరితిత్తులు పిండుతున్నట్లు అనిపించింది గోపమ్మకు. తన మాట క్రిందపెట్టి ఎదురుగా నిల్చొని పల్కింది గోపమ్మ, "రండి. మీ పని ఏదో కానీయండి. కాని నన్ను చంపి మరీ మా రంగడిమీద చెయ్యి వెయ్యండి"

గోపమ్మ కొంగు బిగించింది చేతులు దృఢంగా రొమ్ములకు కట్టుకుంది. పొంగిపొరలే పట్టుదలతో, విచారాన్ని మ్రింగివేసిన దీక్షతో, ఆమె రొమ్ములు, రొమ్ములతోపాటు చేతుల బిగింపులు, పక్షి ఱెక్కలలా రెపరెపలాడినాయి

మాలవాళ్ళు బెదరుతున్నైనారు. చేతులు కాళ్లు ఆడనట్లు కొయ్యబారినారు. కఱ్ఱలు అవే జారినాయి క్రిందకు. కొందరి తలపాగాలు ఊడి సిగ్గిల్లిన చిన్న మొగాలను కప్పివేసినాయి కూడ, "గోపమ్మ తల్లి గోరూ" అంటూ అందరు నేలమీద పడి దండాలు పెట్టారు.

దూరాన ఉన్న రామయ్య ఇదంతా చూస్తూనే ఉన్నాడు. రోషంతో రుసరుసలాడుతూ త్రోసుకు వచ్చాడు తల్లిముందుకు.

గోపమ్మ అప్రయత్నంగా అన్నది "నీవుండేనా రామయ్యా, రంగయ్యకిలా చేయిస్తున్నావు!

రామయ్య బొబ్బలు పెట్టాడు, "ఇందుకేనా తల్లీ నీవు ఇంతవఱకు ఊరు దాటిపోలేదు?"

"ఎందుకురా అంత కారు రంగయ్య అంటే. వాడు నీ తమ్ముడు కాదురా? రామయ్యా, నేనున్నంతవఱకు వాడిమీద ఈగవాలనీయను," అంటూ గోపమ్మ వెనుకదారి పట్టింది.

రామయ్య అన్నాడు, "అవునులే, నీవు బ్రదికి నన్నాళ్ళే వాడి ఆయువూను."

అమాటలు వినలేక గోపమ్మ వేగంగా నడుస్తోంది. రంగయ్య వెంటనే వెడుతున్నాడు. రామయ్య అరిచాడు, "ఏం మళ్ళీ ఇంటిదారి పట్టావు! ఇంత చేశావు...ఇక...మఱి మామయింటికి పోవూ?"

"ఊహుఁ..." అంటూ గోపమ్మ గబగబా తిరిగి తన యింటికే పోయింది. వాకిటి వసారాలోనే మూట విప్పి, అందులోని తేగలు నాలుగూ రంగయ్య కిచ్చి దీవించింది. రంగయ్యవారి గడప త్రొక్కకుండానే తేగలందుకొని తిరిగిపోయినాడు.

మఱునాడు ఉదయం గోపమ్మ నిద్రలేచేసరికే తనతోబుట్టువు ప్రత్యక్షమయినాడు, "నిన్న రాలేదేం అక్కా" అనుకొంటూ.

"ఆఁ...ఏదో ఒంట్లో ఉబ్బరం చేసి. అన్నది గోపమ్మ.

"అలాగా, మన రంగయ్య ఇప్పుడు వైద్యుడయినాడటగా! పోనీ పిలుచుకురానా అక్కా" అన్నాడు.

రామయ్య ఛర్రునలేచి, "ఏడిశాడులే వాడి వైద్యం వాడూను—" అని కసిరాడు. గోపమ్మ మాత్రం "ఏమో నాయనా, ఎప్పుడైనా ఏదో కషాయం, మూలిక ఇస్తానే ఉంటాడు. మఱి ఆ రోగం ఉద్ధృతమూ తగ్గుతుంది...సరే నా రోగానికేం, యిది జన్మ రోగం కాని, పిల్లలు బాగున్నారా?" అంటూ కుశల ప్రశ్నలు వేయసాగింది.

"ఆఁ. బాగానే ఉన్నారే, పసిపిల్లలు ఎప్పుడూ కలవరిస్తూ ఉంటారు, అత్తయ్య అత్తయ్య అని. నీవు మాత్రం ఒక్కరోజైనా వచ్చి ఉండవు."

"నేనేం చేయనురా నాయనా......వాడి నడుగు—"

"పోనీ, ఈమాటు సంక్రాంతికైనా రావే అక్కా!"

రామయ్య ముఖం వికసించింది. "అవునే అమ్మా, పాపం మామయ్య ఎంత ముచ్చటపడుతున్నాడో తోడబుట్టు పడుచును తీసుకుపోవాలని. పోనీ వెళ్ళి రాకూడదు లే? ఆఁ......అయినా రాతి గుండెవే నీవు—"

గోపమ్మ నిట్టూర్చుతూ, "రాతిగుండెనయితే నిన్ననే వెళ్ళేదాన్నిరా" అన్నది. సంక్రాంతిపండుగ అనగానే గోపమ్మకు గుండెలవిసినాయి. సంక్రాంతి అంటే నిజంగా ఆడువారి కొక కాంతి. సంక్రాంతి పండుగలో బొమ్మలు, గొబ్బెమ్మలు, ముగ్గులు, గంగిరెద్దులు, మేళాలు, తాళాలు, ఎంతో ముచ్చటగా ఉంటుంది సంక్రాంతి రోజులలో చుట్టాలు పక్కాలు, ప్రాత నేస్తాలు, క్రొత్త ఆపేక్షలు...ఎన్నో...

పైగా సంక్రాంతి రోజులలోనే భూదేవి ప్రసవిస్తుంది, వరిపైరును కంటుంది. ఈ ఆలోచన తట్టగానే గోపమ్మ అప్రయత్నంగా చలించింది, తనకు తెలియని కుదుపుతో గుండెలు కొట్టుకున్నా మెల్లగా తలయెత్తి, "తమ్ముడూ, ఈపండుగకు రాను లేరా, సంవత్సరాదికి వస్తానులే తప్పకుండా" అన్నది.

అతడు చిన్నబుచ్చుకు లేచాడు, "ఏమోలేవే.. ఎప్పటి కెలా ఉంటుందో! ఈ దేహాలు శాశ్వతాలా? నలుగురూ ముచ్చటగా కలుసుకోటం నీకు పడదు." అంటూ తన లంకకు తాను పోయినాడు.

రామయ్యకు కోపం వచ్చింది తన తల్లి మొండి పట్టుకు. మంచందగ్గరగా వచ్చి, "నాకు తెలుసులే నీవు సంక్రాంతికి పోని దెంగుకో. కాని యీమారు చూసుకో—" అంటూ మీసం త్రిప్పాడు.

"నా ఒంట్లో ఇంతమాత్రంగా ఉంటే—" అంటూనే గోపమ్మ "అబ్బ, ఏం నొప్పిరా, తలంతా పగిలిపోతోంది" అనుకుంటూ మళ్ళీ మంచంమీద వాలింది.

ఆ పడక పడక ఒకటే "ఏక పడక" అయిపోయింది. ముసలితనంలో ముదిరిన వ్యాధి వానకాలము మబ్బులాగా మధ్య మధ్య సద్దుకొంటుందే కాని సాంతం పోవటం అసహజం. అందులో రంగయ్యకు తాను పాలమిచ్చి వాని నెత్తికి ఇడుములు పులిమిన మనోవ్యధ కూడ గోపమ్మకు లేకపోలేదు.

రంగయ్యకు తెలిసింది గోపమ్మ స్థితి యేమీ బాగుండలేదని. పది పదునైదు రోజులు ఓపిక పట్టి ఉన్నాడు. కాని పిన్నిని చూడకుండా ఇక ఉండలేక పోయినాడు.

ఒకనాడు ఉదయం తొమ్మిదిగంటలవేళ రామయ్య ఇంటికివెళ్లి, బైట నిల్చొన్నాడు. మిత్రి చూస్తూ ఎదురుకుండా రామయ్య ప్రత్యక్షమైనాడు. అతడు పొలానికివెళ్ళి ఉంటాడని నమ్మివచ్చాడు

రంగయ్య. అతనినిచూసి తప్పుచేసిన వాడిలా తల వంచుకున్నాడు. రామయ్య ఎగతాళిగా కేక వేశాడు, "ఏమోయి రంగయ్యా, ఆవిడకు మళ్లీ జబ్బు చేసింది. ఏం, ఇంకొక ఎకరం వ్రాయించుకో వచ్చావా? ఆ ఎకరం పైన నిల్చుకోపోయి చూతాం."

రంగయ్యకు తల పగిలినట్లయింది. గిర్రున తిరిగి యింటికిపోయినాడు. వారం రోజులు గడిచాయి. ఎంత వద్దనుకొన్నా రంగయ్యకు గోపమ్మ పిన్ని యింటి గాలి తిరగనేలేదు. తన్ను ఇన్నియేళ్లుగా పెంచినతల్లికి జబ్బుచేస్తే తాను చూడపోవద్దా? తన్ను అడ్డగించేందుకు రామయ్య ఎవడు? గోపమ్మతల్లి రిగువాత రామయ్యగాని, రామయ్యమూలే రాజ్యమేలదుగా! అనుకుంటూ సాగివచ్చాడు.

ఈనాడూ రామయ్య ఇంటిముందే ఉన్నాడు. ఇతడిని చూడగానే, గభాలున లేచి నిల్చున్నాడు. "ఏమోయి, నేను లేకుండా చూసి చేరతారాదుతున్నావే! ఇది పాముతోపగ అనుకో, నరములు విరుగుతాయి గడపత్రొక్కితే, పెగవఎకరానికి ఇంత నిబ్బరమా? మనోవర్తి ఎకరం!"

రంగయ్య మౌనంగా నిల్చోనలేక మెల్లగా "రామయ్యా" అని పిలిచాడు.

"ఏం రంగయ్యా" అంటూ రామయ్య వికటంగా వాని పిలుపు అనుకరించాడు. "ఈవిడు సంక్రాంతి పైరు కోసుకోవోయి, చూతాం నీమగతనం. గోపమ్మతల్లి గూళ్లు కదిలిపడుకుంది, నిన్ను వచ్చి యిక రక్షించలేదు. సంక్రాంతి ఉదయాన ఖాలంలో కాలుపెట్టావా, మా పాలేరు మాలవాళ్ళ పలుగు పోట్లకు గురిఅవుతావు."

రంగయ్యవెంట తనపాలేరు సుబ్బిగాడు ఉన్నాడు. రంగయ్యను మించిన పౌరుషంతో సుబ్బిగాడి కళ్ళు ఉబ్బిపోయినాయి. రంగయ్య వెనుదిరిగి యింటిదారి పట్టాడుగాని, లేకపోతే సుబ్బిగాడు సుద్దులు చెప్పేవాడే రామయ్యకు.

మెల్లగా నడిచే రంగయ్యకు ముందుగా నిల్చొని సుబ్బిగాడు బొబ్బలు పెట్టాడు, "ఏంటయ్యా రంగయ్య దొరా, ఆరే మారాజులా, ఆరే మనుషులా? ఏంటా పళంగా ఊరుకుంటారు?"

రంగయ్య నెమ్మదిగా అన్నాడు, "ఒరేసుబ్బిగా, రామయ్య డబ్బుగలవాడురా, ఇంత ఉన్న ఆసామి!"

'అయితే గొనారికయ్యా? ఈన దబ్బేంటి సేసాటికి? పనం నిలుస్తుందా బాబుగోరూ. పలుకు నిలుస్తుంది, పనులు నిలుత్తాయి గాని పలుకు చలవ, మీ చేతి చలవ మీకు తెలీదు మారాజా. నమ్మినండి, ఏంసేత్తారో సంకురాత్తిరికి. ఈనకే వత్తారా మాలోళ్లు, మీకు రారూ? సేం సేత్తాసుంటండి—" అంటూ ఉబ్బిపోయినాడు సుబ్బిగాడు.

సంక్రాంతి పండుగ సమీపిస్తోంది. ఊరు ఊరంతా పండుగ పనులతో కోలాహలంగా ఉంది. ఎటుచూచినా క్రొత్త ముగ్గులు, క్రొత్త సున్నాలు, క్రొత్త రంగులు. రామయ్య రంగయ్యల ఇళ్లుమాత్రం మార్పులేని ఎప్పటి కొంపలుగానే ఉన్నాయి. వారి వైరం మాత్రం క్రొత్త క్రొత్త కుయుసంతో క్రొత్త క్రొత్త రోసంతో బుసలుకొట్టే నాగుపాములా విషమంగా పెరిగిపోతోంది.

రామయ్య పదిమంది మాలవాళ్ళను తయారుచేసి ఉంచాడు. రంగయ్యకూ పదిమంది మాలవాళ్ళు అండ నిల్చారు. రామయ్య కర్రలకు వెండిపన్నులు వేయించాడు. రంగయ్య మాలవాళ్ళు తమ కొరుకోరలే పన్నులుగా మిడిశారు. రామయ్య కొడవళ్లకు పదును పెడుతున్నాడు. రంగయ్య మాలవాళ్ళు తామే కొడవళ్ళై గొంతుకు చూస్తున్నారు కోతకు.

ఇది వారి వైరం కథ. కాని గోపమ్మ రోగం కథ వేరు. రంగయ్య హృదయం కథ వేరు. ఆమెకు రోగం హెచ్చినట్లే గాని తగ్గినట్లు రంగయ్య వినలేదు. అతని హృదయం క్రుంగినట్లేగాని పొంగినట్లు అతనికి తోచలేదు. గోపమ్మ తనకోసం ఎంత కలవరిస్తున్నదో! గోపమ్మ ఒడిలో తాను చిన్నిగంతులు వేశాడు, గోపమ్మదగ్గఱ పాలుత్రాగాడు, గోపమ్మ చేతిలో చద్దిపెరుగు తిన్నాడు, గోపమ్మ ముద్దులో పెద్దవాడయినాడు. నేటికి తాను ఆమెను చూడరాదు, ఆమె తనయొద్దకు రాలేదు! ఆమె రోగిష్ఠి! తాను మాత్రం వైద్యుడు.

గంటలు గంటలు ఆలోచన తెగక అటమటలాడిపోయినాడు, జాములు జాములు గడిచినాయి. పవళ్లు రాత్రులు పరుగెత్తుకుపోయినాయి. ఇక రేపు సంక్రాంతి. సంక్రాంతినాడు తానెన్నడు గోపమ్మ పిన్నిని చూడకుండా ఉండలేదు. క్రిందటి సంక్రాంతి గురువచ్చింది...అప్పుడూ గోపమ్మ సితి జబ్బే! అప్పు

రంగయ్య

మరి తాను వైద్యుడే నేను. తన వైద్యం తన తల్లికి కాకపోతే యింకెవరికి?

భోగిపండుగ నాటిల్లా ఆలోచించాడు. పండుగ నిండు లేనేలేదు వానిలో. ఆలోచనతో, దుఃఖంతో, తాపంతో, అర్థంకాని వేగంతో, హృదయం నిద్రాదేవి పైటకొంగులలో ఊగులాడించే కాని, గాఢంగా కౌగిలించుకోలేకపోయింది. అతనికా రేయిఅంతా ఒకటే దృష్టి, ఎపుడు తెల్లవారుతుందా, అని.

తొలికోడి కూసింది. తూర్పు కొండకు వెల్ల వేసినట్లు తెల్లవారింది. కొండకోనలలో ఎర్ర రంగులు తోచాయి. క్షణంలో మింటిపందిరి సర్వం వజ్రవర్ణమయింది.

వేఱు ఆలోచనలు లేని మనస్సుతో రంగయ్య సరాసరి గోపమ్మ యింటికి బయలుదేరాడు. దారిలో సుబ్బిగాడు ఎదురైనాడు కత్తి కొడవళ్లతో. "మంచి శకునంరా సుబ్బిగా" అంటూ ఆగకుండా సాగిపోయినాడు రంగయ్య.

రంగయ్య వెంటపడి, "మఱి రండి బాబయ్యా అప్పిడే మనోళ్లంతా యెల్లారు," అన్నాడు.

రంగయ్య తటాలున అన్నాడు, "ఆఁ... సమయానికి వచ్చావురా దేవుడిలాగా. గోపమ్మ పిన్నికి మందు వెయ్యాలి. అందులో కొన్ని అడివి ఆకులు, పూవులు కావాలిరా. మన మాలవాళ్లనందరినీ పిలవరా, మీరంతా ఏటిగట్టుకుపోయి యివి రావాలి, అరగంటలో రావాలిరోయి" అంటూ కొన్ని ఆకులు పూవులు పేర్కొన్నాడు. సుబ్బిగాడు కత్తి నేలను కొడుతూ బుర్ర గోకుకొంటూ, "మఱి కోత మాటేంటి దొరా" అన్నాడు.

"నామాట వినరా" అంటూ రంగయ్య గోపమ్మ యింటికి వెళ్ళాడు: బైట గదిలోనే పడుకుంది గోపమ్మ. రంగయ్యను చూస్తూనే ఆమె ప్రాణాలు లేచివచ్చాయి. "లేవవద్దు పిన్నీ, హైరాన పడకు" అంటూ వచ్చి మంచంమీద కూర్చొన్నాడు. నాడి చూశాడు, నిరాశగా పెదవి విఱిచాడు. "పిన్నీ, రోగం స్థితి—"

గోపమ్మ వాని పెదవులు నిమురుతూ "ఇంకా రోగంస్థితి యేముంది? ఇక మీ స్థితి చూసుకోండి. ఈ గోపమ్మ కిక—" అంటూ కళ్లనీళ్లు పెట్టుకొంది.

రంగయ్య అన్నాడు, "కన్నీరు వద్దు పిన్నీ. కన్నులలో ఆనాటి తేట అంతగా కనపడదే! అనుకున్నంతా అయింది."

రంగయ్య ధైర్యంగా లేచాడు. దీక్షగా కిటికీ యొద్దకు పోయి నిల్చున్నాడు. "కాని పిన్నీ భయం లేదు. కావలసిన మూలికలు తెప్పిస్తున్నాను. పది నిముసాలలో మాలవాళ్ళు తీసుకవస్తారు. రోగం ఎందుకు కుదరదో చూస్తా" అంటూ బెంగ మ్రింగుకొంటూ పలికాడు.

"ఇటురా రంగా" అంటూ గోపమ్మ అతనిని కౌగిలించుకొన్నది. ఆకౌగిలి మురిపెంలో తాను చనిపోతే బాగుండు ననిపించింది రంగయ్యకు. అంత వేడిగా, ముద్దుగా, స్వర్గంగా ఉన్నదా కౌగిలి!

ఇంతలో మాలవాళ్లు వచ్చిపడ్డారు మూటెడు మూలికలతో, రంగయ్య ఆత్రతతో అవన్నీ అందుకొన్నాడు. వాకిలి తలుపు వేశాడు. గచ్చు నేలను దినుసులు, ఆకులు, పూవులు పోసి నూరటం మొదలు పెట్టాడు. మాలవాళ్లు తిరిగి పొలంవైపు కాబోలు వెళ్లారు.

పొలంలో ఉన్నది సంక్రాంతి పొలుపంతా! మావికొమ్మలలో కోకిలమ్మలు కూశాయి. పూలపొదపులో చివురు రెమ్మలు విరిశాయి. పైరుగాలులలా తీపి తేనెలు రాలాయి. పంటకాడలలో గుబురుగింజలు వ్రాలాయి. పొలంగట్లు కొడవళ్ల వరవళ్లతో కలగిపోయినాయి. పొలంపైరు కొడవళ్లవడులలో, కొడవళ్ళ నడలలో, కొడవళ్ళ వంపులలోసురిగి నేల కొరిగింది.

రామయ్యతాలూకు మాలవాళ్లు యమభటులలా పనిచేశారు, రంగయ్య ఎకరంపైరు ఒక్క జాముసేపటిలో కోసి రాసివేశారు. నిండుకుండ పగిలి నీళ్లు చిందినట్లు, నిండుపైరు నేలపై పండుకొన్నది. భూదేవి పూర్ణగర్భంనుండి ధాన్యలక్ష్మి బైటపడి తల్లి పొత్తికడుపులో ఒత్తుకు పోయింది.

వస్తూనే దూరాన రంగయ్యపాలేర్లు చూశారీ విపత్తు. పొలానికి పరుగులెత్తటం వ్యర్థమని తిరిగి గోపమ్మతల్లి యింటికే పరువెత్తారు.

రంగయ్యదృష్టి గోపమ్మమీదనే ఉన్నది. మనసు మందు మీదనే ఉన్నది. వాక్కు ధన్వంతరీ స్తోత్రంలో ఉన్నది. శరీరం తిరిగి దక్కని ప్రియపరిసరాలలో ఉన్నది.

కిటికీ బైట సుబ్బిగాడు. "రంగయ్యగారూ" అని కేక వేశాడు. తదేందీక్షతో వున్న రంగయ్యకు ఆ పిలుపు వినబడలేదు. సుబ్బిగాడు గండుపిండం. అదేపనిగా పిలవసాగాడు. రంగయ్య ఉండిఉండి "...ష్..." అన్నాడు. కాని కదలలేదు, మెదలలేదు.

సుబ్బిగాడు అరిచాడు, "అదుగో బాబూ, రామయ్యగోరు తిరిగే వత్తుండారు పైరంతా కోసుగుండి."

రంగయ్య మారుపలుకలేదు. మందు నూరుతున్నాడు. శ్లోకాలేవో పఠిస్తున్నాడు. నవ్వుతూ తలుపు తీసుకు లోనికి వచ్చి తనకు వెనకగా నిల్చున్న రామయ్యనుకూడా గమనించలేదు.

సుబ్బిగాడు భయపడుతూ, పౌరుషంతో కిటికీ బైటనుంచి అంటూనే ఉన్నాడు, "ఏం దొరయ్యా రంగయ్యగోరూ—"

రంగయ్య కోపంతో తలయెత్తి "ష్..." అన్నాడు కటువుగా.

"ఏం ఇస్నులు బాబూ, నిండు పైరు కొత్తా కొట్టుకు పోయారు. ఇక్కండేటో నూరుతుండారు మీరు."

"ష్...గోపమ్మ తల్లికన్న నాకా పైరు ఎక్కువ కాదు," అంటూ లేచి కిటికీ మూసివచ్చాడు. ఇప్పటికీ రామయ్యను గమనించనేలేదు, తన కన్నులు మాత్రం వెలుగుతునే ఉన్నాయి.

ఆ ఒక్క మాటకు రామయ్య గుండెలు తటుక్కొనిపోయినాయి. తాను గోపమ్మ కన్నకొడుకు. రంగయ్య గోపమ్మకు ప్రక్కయింటివారి అబ్బాయి. పరాయివాడి ఎకరం పైరుకోసం తాను పరుగెత్తాడు, తల్లి చావుబ్రదుకుల మధ్య వ్రేలుతుంటే. రంగయ్య, పరాయివాడి తల్లిని బ్రతికింప పరువులెత్తి వచ్చాడు, తన ఎకరం పైరుకారు దొంగలపాలు చేసి. తన కన్నుల ముందు కనపడేది అనుక్షణము ఆ ఎకరం పైరే. రంగయ్యకు ప్రతి నిముసం కనిపించి గుండెలు తట్టేది తన తల్లిరూపు!

గోపమ్మ రంగయ్యకెందుకు ఎకరమిచ్చిందో, గోపమ్మ రంగయ్య పైరు ఎందుకు కోయించి యిప్పించిందో, గోపమ్మ రంగయ్య గేదెల నెందుకు ఇచ్చివేయమన్నదో, గోపమ్మ రంగయ్య శరీరాన్ని ఎందుకు కాపాడి రక్షించిందో, గోపమ్మ రంగయ్య మందుకై ఎందుకు అర్థించిందో, కనులు కప్పిన రామయ్యకు నేటిదాకా తెలియనేలేదు. ఆ నిముసంలో, రంగయ్య ముఖంలోని ఏకాగ్రతలో, గోపమ్మ తల్లి ముఖంలోని పుత్రానురాగంలో, ఆ గదిలో ఆనాడు తాండవించే స్వర్లోక సౌందర్యంలో, ఇవన్నీ రామయ్యకు తటిల్లత మెఱుపులా స్ఫురించినాయి. తటిల్లత కన్న పటుతరరయంతో పోయి కౌగిలించుకొన్నాడు రంగయ్యను.

రంగయ్య ఉలిక్కిపడి వెనక్కు చూశాడు. "తమ్ముడూ" అంటూ రామయ్య కన్నీరు కాల్వలుగా నిల్చియున్నాడు.

రంగయ్య కన్నులుకూడ చెమ్మరించినాయి. క్రిందనూరే మందులో కన్నీరు చిందుతుందని ఏడుపు దిగమింగుకొన్నాడు.

రామయ్య ఏడుపుగొంతుతో అస్ఫుటంగా, కాని నిర్మలంగా, అన్నాడు "తమ్ముడూ, నీ ఎకరం నీవు తీసికో; నీ పైరు నీవుతీసికో, నీ గేదలు నీవు తీసికో. రంగయ్యా, ఆ పూరికొంపలో ఏముంటావు, వానకు తడుస్తూ ఎండ కెండుతూ. రా, మాయింటిలోనే ఉండు. నేనూ ఒంటరిగాడిని—"

ఇక మాటాడలేకపోయినాడు. ఇద్దరూ గోపమ్మతల్లివంక చూశారు. గోపమ్మతల్లి కన్నులతో నవ్వింది. అది తుది నవ్వు. ఆరే దివ్వెలా భగ్గున వెల్గింది. దివ్యజ్యోతిలా అవతరిస్తూనే అంతర్ధానమయింది.

నేలతల్లి

శ్రీ వేముగంటి నరసింహాచార్యులు

నీగుండెలో కోటి నాగళ్లు నడిపించి రైతులు మధురాన్న రాసులెత్త
నీ శిరమ్మునలత నీలనీరధములు చినుకు ముత్యాలు వర్షించిపోవ
నీ మోవిలో వాహినీ సహస్రముజారి అమృతపూరమ్ముల సందజేయ
నీ కన్నులందనంతాకాశ తారకల్ వెలుతురు తోరణమ్ములు రచింప

యుగయుగమ్ముల భారమ్ము నోర్చుకొనుచు, విశ్వజీవన రథము నడిపించుకొరకు
బ్రతుకు సర్వము పంచిపెట్టెదవుగాదె ? నీకు జోహారు వేయూరు నేలతల్లి !

వచ్చిన మబ్బుదొంతరల వద్ద సుధామధురాంబుధారలన్
బిచ్చము పట్టి బువ్వదినిపించి కుమారుల బెంచుచున్న ఓ
పచ్చని తల్లి! పున్నెములు పండిన నీ చరణమ్ము గొల్వగా
తెచ్చితి తెల్గుకానుకలు తీయని కావ్యకళా ప్రసూనముల్.

అనలకణములు చెరుగు మార్తాండచండ, కిరణ గణములు సోకి శుష్కించిపోవ
నిన్నుగని కొండరేని గుండెలు ద్రవించి, వాగులై పారి నీదు తాపమును మాన్చె

నీవు వెచ్చవెచ్చగా విహ్వలించిన, కండగలుగు నరుల గుండెలెండు!
నీవు పచ్చపచ్చగా వెల్గినప్పుడు, కరవుపోయి పసుల కడుపునిండు!

శ్రావణ మేఘమాలికల చక్కని చిక్కని నీలినీడలన్
పై విహరించి వచ్చి నవవర్షకణమ్ములు చల్లి నీమెయిన్
ప్లావన మాచరింపగ హలమ్మున నీ ముఖమందు భాగ్యరే
ఖా విసరమ్ము దిద్దుదురు కాదె? కృషీవలు లింపుమీరగన్.

కొలతకందని నీ గర్భగోళసీమ, త్రవ్విచూచిన మాకు దర్శన మొసంగు
[illegible] జగత్కళా నిగమరాశి.

వలపుదోయిలివట్టి పడుచుకన్నెలవోలె పూలతోటలు చెల్వుపోహళింప
నమ్రభావమ్మునన్ దనరి సాధుల తీరు పండ్లతోటలు సుఖప్రదముగాగ

నిలువెల్ల మాధుర్యమొలికి కైతలరీతి చెరుకుతోటలు సుధాఝరులు గురియ
పసుపువన్నెలపెండ్లి పందిళ్లమాదిరి వరిచేలు నేత్ర పర్వమ్ము సేయ
జలముసోకిన తనువెల్ల పులకరించి, హలముదాకిన పంటల పలకరించి
కణకణమ్మున బంగారు కణికలెత్తు, వసుమతీ! నీవు సార్థకాహ్వయవు నిజము.

బ్రౌనుదొరజీవిత విశేషములు - భాషాసేవ

(1798—1884)

(గత సంచిక తరువాయి)

శ్రీ కొత్తపల్లి వీరభద్రరావు

తెలుగు కావ్యములకు చేసిన సేవ:—

బ్రౌనుదొర చేసిన కృషులలో ఉత్తమోత్తమ మయినది, అతని నామమును ఆంధ్రసాహిత్య చరిత్ర యందు శాశ్వతముచేసినది, అతడు తెలుగు కావ్యము లకు చేసినసేవ. ఆనాడతడు మేరుధీరుడై నిలిచి, ఆంధ్రకావ్యముల నుద్ధరింప బూనకుండినచో, నేడు మహాకావ్యములని ప్రఖ్యాతిపొందిన చాల కావ్య ములు మనకు లేకపోయెడివే. విస్మృతమై కొన్ని, అజ్ఞాతముగ కొన్ని, బహుళప్రచారములేక కొన్ని, ఆంధ్రకావ్యములు మ్రగ్గుచుండగా, బ్రౌనుదొర ఆ "పుడమి కానుపు పద్మినులకు ఇనకరముద్ర చూపి నెల యించెను" ఇందులకు ఆయన అధికారముద్రకూడ చాల సాయము చేసెను. ఆ కాలమందు ఏ తెలుగు వాడును, అంతటి ఘనకార్యము—అధికార ముద్ర లేదు గనుక—చేయలేదు. నాడది ఇంగ్లీషువారికే సాధ్యము. ఇది గుర్తించియే బ్రౌనుదొర తన పలుకు బడిని వినియోగించి, తెలుగుకావ్యముల నుద్ధరించెను. సాహిత్య స్థాపకులకు, ఉద్ధారకులకు మన మిచ్చు గౌరవమునకు బ్రౌనుదొర పూర్ణముగ అర్హుడు.

తెలుగు కావ్యములను, నాటకములను పరిశోధించి, నిర్దుష్ట ప్రతిని, వ్యాఖ్యలతో సిద్ధము చేయుటను ప్రారంభించినట్టివాడు బ్రౌనుదొరయే అనవచ్చును. పండితులను పోషించి, వివిధ ప్రాంతములనుండి వ్రాతప్రతులను తెప్పించి, వానిలోగల పరస్పర భేదములను తొలగించి, పద్య సంఖ్యలను, ఆశ్వాస విభజనలను నిర్ణయించి, శుద్ధ లిఖిత ప్రతులను నాడు బ్రౌనుదొర సిద్ధము చేయకుండినచో, నేడు మనకు ప్రాచీన సాహిత్యములో చాలభాగము నామమాత్రా వశిష్టముగ నుండెడిది. రాజరాజు, శ్రీకృష్ణరాయలు, రఘునాథనాయకుడు కావ్యసృష్టివిషయమున పోష కులు కాగా, బ్రౌనుదొర యుగసంధ్యలో నిలిచి కావ్య రక్షణమున బాధ్యతవహించినాడు. ఇది సామాన్యమైనది కాదు. ఈవిషయమును మనము జ్ఞప్తియందుంచుకొని నచో, బ్రౌనుదొర మన కృతజ్ఞతకు ఎంతగా పాత్రుడగు కావలెనో వ్యక్తమగును. అతడు పరిష్కరింపించిన గ్రంథములే—మనుచరిత్రాదులు—మనకు లేకుండి నచో మన సాహిత్య మెక్కడ?

తప్పులులేకుండ, పాఠభేదముల నన్నింటిని గుర్తించి, శోధించి లిఖితప్రతిని సిద్ధముచేయు పద్ధ తిలో బ్రౌనుదొర, పాశ్చాత్యవిధానమును అవలం బించెను. తన కాలమునాటి పండితులు చదువు చెప్పెడి పద్ధతిని, గ్రంథములను పరిశీలించు పద్ధతిని గూర్చి, బ్రౌనుదొర వ్రాసినది మనము గుర్తింపవలెను. నాటి పండితులనే పూర్తిగ నమ్మి చదివినచో, మన కుపయోగించునది చాల తక్కువగా తెలియుననియు ఛందోబద్ధమైన పదజాలమును (నిఘంటువు) కంఠస్థము చేయ, మనలను ప్రోత్సహింతురనియు, దానివలన విశేషముగ ఉపయోగము లేనట్లు తోచినందున, తాను పాశ్చాత్యవిధానమునే అవలంబించినట్లు బ్రౌను దొర వ్రాసెను.2

ఈ విధముగ, పాశ్చాత్య విమర్శన పద్ధతులకు మన దేశములో బ్రౌనుదొర పునాదులువేసెను. ఈ విధానమును, అతడు తాను తెలుగు నేర్చుకొనుటలో

---

1. "....Indeed there were always from ten to twenty Brahmans and Sudras in my pay; employed in transcribing native authors, in preparing correct editions, in framin indexes and commentaries."

.Were we to submit entirely to their guidance we should learn little that is profitable. They exhort us to learn by rote long vocabularies framed in metre; but I rejected these, preferring the European method of study."

ఉపయోగించుటయే గాక, తాను ముద్రించిన గ్రంథముల సంస్కరణ విషయమున, వ్యాఖ్యలు రచించుటయందు, లిఖితప్రతులు—వివిధపాఠభేదములు గుర్తించుట—సిద్ధము చేయుటయందును కూడ ఉపయోగించెను.

ఇంక వ్యాఖ్యాతలనుగూర్చి వ్రాయుచు, వారికి, తమ పాండిత్యమును ప్రకర్షించుకొనుటయందిచ్చు ఎక్కువ అనియు, మూలమును పాఠకులకు అర్థమగునట్లు చేయుటకు పుట్టినది వ్యాఖ్యానమను భావము తక్కువ అనియు వ్రాసెను. ఆనాటికి ఉన్న వ్యాఖ్యానములలో చాలవరకు, వ్యాఖ్యాతలు తమ పాండిత్యప్రకర్షకై వ్రాసినవే గాని, ప్రారంభకున కుపయోగించునవి కావనియు బ్రౌనుదొర ఊహ. ఈ సందర్భమున 'రామస్తవ రాజము'ను[4] గ్రంథమును సంస్కరించునప్పుడు బ్రౌనుదొరకు కలిగిన అనుభవము గుర్తింపవలసినది. ఆ పుస్తకములోని ఒక భాగము, బ్రౌనుదొరకును, వ్యాఖ్యానము వ్రాయుచున్న పండితునకును గూడ 'కొరుకుపడని కొయ్య కాగా', దానిని విడువవలసినదని బ్రౌనుదొర సలహా ఇచ్చెను. కాని పండితుడైన వ్యాఖ్యాత అట్లు విడువక, కొన్ని దినములు పోయినపిదప, దానికొక వింత అర్థము, అతిప్రయత్నపూర్వకముగ చెప్పెనట! అప్పుడు బ్రౌనుదొర. ఆ అర్థమునకును గ్రంథస్థ విషయమునకును సంబంధము లేదని నిరూపింపగా, ఆ వ్యాఖ్యాత, "ఆ సంబంధము లేని సంగతి పాఠకులు గ్రహించుటకే దీని నిట్లు[5] ఉంచెదను" అని పలికెనట!

ఇట్టుల వ్రాసినను బ్రౌనుదొరకు మన పండితుల పాండిత్యమందు గౌరవము లేకపోలేదు. సహజమైన తన నిష్కపట దృష్టిలో, వారు పాండిత్యమున తనకంటె అన్నివిధముల అధికులని వ్రాసెను. ఈ సత్యనిష్ఠయే అతనిని మనము గౌరవించునట్లు చేసినది. పండితుల ఆర్థికదుస్థితికి మిక్కిలి వగచెను వారు దారిద్ర్యమందు మునిగియున్నారనియు, సామాన్య సేవకున కిచ్చు జీతమునకే వారు సంతోషింతు రనియు వ్రాసెను.[6] నాటికి నేటికికూడ విద్వాంసుల—ముఖ్యముగా దేశభాషా పండితుల—స్థితి మారినట్లు తోచదు ఈసందర్భమున బ్రౌనుదొర, శ్రీ రావిపాటి గురుమూర్తిశాస్త్రిగారి (1770—1836) పాండిత్యమునుగూర్చి వ్రాసిన మాటలను పరీక్షించినచో, అతడెంత పండితపక్షపాతము కలవాడో తెలియును.

"That distinguished scholar, the late Head Telugu Exminer of the Collage, Gurumurthy Sastry, who died about three years ago fully Concurred in the opinions given in the present essay. (Essay on Telugu Literature) I mention his name because, his talents, learning and good sense always entitled his judjement and respect."[7]

ఈవిధముగ పండితులను గౌరవించుచు, లోపములను ఎత్తిచూపుచు, అనన్యసామాన్యమైన కార్యదీక్షతో కృషిచేసి తెలుగుభాషకు బ్రౌనుదొర మహోపకారము చేసెను. నాడు తెలుగుభాష మిక్కిలి హీనస్థితిలో నుండెను. అది సంధియుగము. రాజుల పోషణము లేక భాషాసాహిత్యములు వన్నెదరిగియుండెను. వర్తకమునకు వచ్చినవారు పాలకులైరి. తెలుగుజాతి స్తబ్ధత వహించియుండెను.

---


3. "They were written more to glorify the acumen of the critic and less to aid the learner."

4. "రామస్తవరాజం a poem in three books; by మల్లనార్య teaching mysticism."

5. "........I read it and observed that it was ingenious, but readers would complain that it had nothing to do with the text. He laughed and said "I shall leave them to find it out"...."

6. "I discovered some excellent scholars, poets grammarians and critics, half of whose learning I never attained, living in poverty, mere mendicants; and they were glad to be thus employed on wages as moderate as those we pay to our menial servants."


7. Essay on Telugu Literature, by C. P. Brown; Madras, Journal of Literature and Science, July 1839.





ఆటలలో
టీ
జీవం పోస్తుంది





టీ సే స్తుంది
వాడిచూడండి

సెంట్రల్ టీ బోర్డుచే జారీచేయబడిం

ప్రాతదినములను జ్ఞప్తికి తెచ్చుకొని, ఉత్సాహము సంపాదించి కృషిచేయుటకు చాలిన గట్టిదనము లోపించి యుండెను. అట్టిస్థితిలో ఆంధ్రసాహిత్య దీపము 8 మినుకుమినుకు మనుచు, కునుకుచుండెను. దీనిని చూచిన వెంటనే బ్రౌనుదొర తన కర్తవ్యమును గుర్తెరింగి దాని నుద్ధరింపబూనెను. ఇట్లు ఆరిపోవు చున్న ఆంధ్రసాహిత్యదీపమును స్నేహపుష్టిచేసి ప్రజ్వలింపచేసినాడు బ్రౌనుదొర. ఆ చిరుదీపము పూర్వపుటౌన్నత్యమును స్మరణకు తెచ్చుకొని అఖండజ్యోతియై వెలుగజొచ్చెను. 1813 లో స్థాపింపబడిన మదరాసు కళాశాల, ఆ చిరుదీపమునకు కొంత అండయై నిలిచినను, బ్రౌనుదొర 'స్నేహము' సంపాదించువరకు దానికి 'కంపము' వదలలేదు. నాటి కళాశాల పండితులు, బ్రౌనుదొరతో తమ కష్టములను

8. "When I began these tasks, Telugu literature was dying out, the flame was just glimmering in the socket."

9. "... the pandits expressed to me their grief, that the ruling powers regarded them as useless pensioners"

10. "The ancient Telugu classics were in a diplorable state; like that of Greek and Latin authors before the invention of printing."

11. "....a revision made in my house, grounded on a collection of manuscripts, has successfully reproduced the leading Telugu poems in a pure and complete state."

12. "Hindus are jealous of lending manuscripts, and are shocked at the idea of selling them; but when they find us punctual in restoring volumes lent, they will freely aid us."

13. "... but having read of the processes used by Lambinus, Erasmus, Heinsius, Casaubon, Kennicott and other restorers of learning, I followed their example so as to elicit an authentic text."

గూర్చి చెప్పుకొనుచు, దొరతనము తమను, ఎందుల కును కొరగాని పింఛనుదారులుగ పరిగణించుచున్నా రని వాపోయిరి! ఈ 'పింఛను' పండితుల సహాయముచే 9 ఆతడు గొప్ప సారస్వతసేవను చేయించెను. ఈ 'పింఛను' పండితులలో శ్రీ రావిపాటి గురుమూర్తి శాస్త్రి వంటి మహాపండితు లెందరో కలరు.

ఆ కృషిని ప్రారంభించుటకు పూర్వము తెలుగు కావ్యముల స్థితి, ముద్రణము రాకపూర్వము గ్రీకు, లాటిన్ కావ్యముల స్థితివలె పాడైయుండెనని, బ్రౌనుదొర వ్రాసెను.10 సమర్థులగు పండితుల సాయముతో ఆతడు చేసిన నిరంతరకృషిఫలితముగ 11 ముఖ్యమైన తెలుగు కావ్యములన్నియు, నిర్దుష్టముగా సిద్ధమయ్యెను.

వ్రాతప్రతులను సేకరించుటకుగాను ప్రతులను దేశమునలుమూలలనుండి తెప్పించవలసి వచ్చెను. ఇందులకు బ్రౌనుదొర తన సహనమును, మర్యాదను మిక్కిలి ఉపయోగించెను. హిందువులు లిఖితప్రతులను ఎరువు ఇచ్చువిషయమున చాల సంశయము కలవారనియు, పుస్తకమును అమ్ముట అనిన సహింపరనియు, మంచిమాటలతో వారిని లోబరుచుకొని, వేళ తప్పకుండ ఎరువు తెచ్చుకొనిన పుస్తకము తిరిగి ఇచ్చివేసినచో వారు నిస్సంకోచముగ సాయము చేయుదురనియు, తనకు ఈ విషయమున వారివద్ద చాలవరకు పనిచేయగలిగెనని బ్రౌనుదొర వ్రాసెను.12 ఈ లిఖితప్రతులకొరకు బ్రౌనుదొర దూరగ్రామముల కెన్నియో జాబులు వ్రాసెను. ఈ విషయమున బ్రౌనుదొర వ్రాసిన ఉత్తరము లెన్నియో గలవు. అవి, నాటి జనజీవిత విధానమునుగూర్చి తెలిసి కొనుటకు ముఖ్యముగ నుపయోగించును. ఆజాబులలో కొన్ని, ముక్త్యాలనుండి ప్రచురింపబడిన 'సరస్వతి' పత్రికలో కొంతకాలము క్రిందట ప్రకటింపబడినవి.

"I had to write letters in Telugu to distant villages sending my requests for manuscripts through local magistrates........I found that by courtesy and gentleness I easily obtained every volume, however sacred or secret. Herein money has no power."

వివిధ లిఖితప్రతులనుండి శుద్ధప్రతిని సిద్ధపరచుటకు బ్రౌనుదొర అవలంబించిన పద్ధతి, గ్రీకు, లాటిన్ సాహిత్య గ్రంథముల విషయమున పాశ్చాత్య విద్వాంసు లవలంబించినది. 13 అతనికంటె ముందే

'మదరాసు కాలేజి బోర్డు' కొన్ని పుస్తకములను అచ్చొత్తించుటకు ప్రయత్నించినను అవి జయప్రదములు కాలేదు. దీనికి ముఖ్యకారణము బోర్డు అధికారులకు పాశ్చాత్య విద్వాంసుల పరిశోధనపద్ధతులు తెలియకపోవుటయే. పరస్పర విరోధముగనున్న సాక్ష్యములనుబట్టి జడ్జి 'డిక్రీ' (*Decree*)ని తయారు చేయునట్లు ఇటలీ, జర్మనీ దేశములలోని విద్వాంసులు, లోపభూయిష్ఠమైన గ్రీకు పుస్తకములనుండి సరియైన పాఠములు సంపాదించెడివారనియు, ఈపద్ధతి 'కాలేజి బోర్డు' వారికి తెలియదనియు బ్రౌనుదొర వ్రాసెను.14

బ్రౌనుదొరకు చిన్ననాటినుండి పాండిత్య సంపాదనమునందు శ్రద్ధయు, వివిధ భాషలయందును, సాహిత్యములయందును రక్తియు కలదు గనుకనే, తాను తలపెట్టిన సాహిత్య పునరుద్ధరణ కార్యమున విజయము పొందెను. నల్లవారిని పశువులవలె పరిపాలించుటకు మాత్రమే వచ్చిన చాలమంది తెల్లవారివలె బ్రౌనుదొర సంస్కృతి లేనివాడే అయినచో ఈ కార్యము తలపెట్టియేయుండడు. తల పెట్టినను, దానిని నడుపజాలిన ఓరిమిగాని, పాండిత్యము గాని లేక, ఆరంభించి సగములో విడిచిపెట్టెడివారి తెగకు చెందియుండెడివాడు. కాని బ్రౌనుదొర, నాటి తెల్లవారిలో తప్పబుట్టినవాడనవచ్చును. ఇట్టివారు, ప్రతిదేశమందును, ప్రతికాలమందును కొందరుందురు గనకనే జాతులు పరస్పరము అర్థము చేసికొనుట కొంతవరకైన జరుగుచున్నది. లేనిచో, మానవ సంస్కృతి ప్రవంతి ఏనాడో ఇంకిపోయెడిది!

పరస్పరము పొందికలేని వివిధ లిఖిత ప్రతులనుండి శుద్ధప్రతిని తయారుచేయుటకై బ్రౌనుదొర చేసిన కృషి అతని నోటివెంటనే వినుట మంచిది.

"I first had a copy made from any manuscript of tolerable accuracy the alternate pages being left blank, and the verses duly numbered; then the volume was bound. I collected twelve or fifteen other manuscripts (few of them complete) lent me by various natives. A clerk sat with the newly written copy ready; and before him were two, each having charge of five or six manuscripts, the oldest I could discover. Three professors sat by, masters of Grammar and prosody, both Sanskrit and Telugu; but the others knew only their mother-tongue. Each assistant in turn read a stanza, which thus was recited ten or twelve times; the scribe recorded every deviation, the pandits formed their judgements on each line, and then one of them taking the blotted copy, selected the pure text, and dictated it to reader."

ఈ వాక్యములు చదివిన ప్రతి సాహిత్యపిపాసువునకును, కంటి ఎదుట ఆ గంభీర దృశ్యము గోచరమగును. బ్రౌనుదొరయందు భక్తి, గౌరవములు కలుగును. ఏ తెలుగురాజు ఆస్థానమో జ్ఞప్తికి వచ్చును. వెంటనే బ్రౌనుదొర పాశ్చాత్యుడన్న విషయము జ్ఞప్తికి వచ్చినచో, ఆశ్చర్యచకితుడగును. ఏ జన్మాంతర సౌహృదమువలన బ్రౌనుదొర ఈ సేవకు గడంగెను, అని భావసమాధిలో పడును.

ఆంధ్రభాషా సాహిత్యములయందు విశేషాభిమానమున్న వ్యక్తి కూడ బ్రౌనుదొర చేసిన సేవ చేయలేడేమో అనిపించును. బ్రౌనుదొర వెచ్చించిన ధనము మాట చెప్పనే అక్కరలేదుగదా! దొరకినన్ని వ్రాతప్రతులు! పాఠభేదములను పరీక్షించి పాఠనిర్ణయమును గావించుటకు ముగ్గురు మహావిద్వాంసులు! వివిధ ప్రతులనుండి పాఠములను చదివి వినిపించుటకు ఇద్దరు! వ్రాయుటకు ఒకడు!—ఈ పరిషత్తునకు అధ్యక్షుడు బ్రౌనుదొర. ఈ కృషికి బ్రౌనుదొర ఆశించిన ఫలితము—ఆంధ్రభాషా సాహిత్యముల అభివృద్ధి. ఇంతకన్న నిష్కామ కర్మాచరణమున్నదా? వ్రాసిన పుస్తకములుగాని, అచ్చొత్తించిన కావ్యములుగాని అతనిని ధనికుని చేయలేదు. ఇతరులెందరో

---

14. "The members were not aware of the methods whereby the learned in Italy and Germany had elicited a pure Greek text out of defective manuscripts; just a judge frames a decree out of conflicting evidence."

ఆతని కృషివలన ధనికులైరి.15 కొన్నింటివలన ఆతనికి వెచ్చించిన ధనము నష్టమయ్యెనట! కాని సాహిత్యాభివృద్ధి జరిగెను.

ఈ విధముగ శ్రమపడి అచ్చొత్తించిన [illegible] ఉద్గ్రంథములను గూర్చి మాత్రము కొంత విపులముగ వ్రాయుదును. అవి—మనుచరిత్ర, వసుచరిత్ర [illegible] వీనిలో మనుచరిత్ర 1851 లో మొదటిసారిగా [illegible] త్తించబడినది. దీనికి జూలూరి అప్పయ్య పండి[illegible] వ్యాఖ్యానము వ్రాసినారు. దాని ముఖపత్ర[illegible] న్నది—

Swarochisha
Manu - Charitra
A Celebrated Poem in the
Telugu Language
Written About The Year A·D· 1550,
By
Allasani Peddanna

with a Commentary written in
Telugu, at the Desire of
Charles Philip Brown
By
Zuluri Appayya

Published By Bhuvanagiri
Chinn Rangaya Setti
Madras
1851

ఇంక, "శ్రీవక్షోజకురంగనాభ మెదపై చెన్నొంద" అను మొదటి పద్యమునకు వ్రాయబడిన తాత్పర్యము ఇది.

"[illegible] కస్తూరి అంటినట్లు [illegible] గూడా లక్ష్మీదేవి [illegible] చేత [illegible] కృష్ణ [illegible] గా సనందనాదులకు తో [illegible]"

ఇది జూలూరి అప్పయ్య [illegible] వ్యాఖ్యానకర్తకము. ఆశ్వాసములను—"మొదటి ఆశ్వాసం; రెండో ఆశ్వాసం; మూడో ఆశ్వాసం; [illegible] ఆశ్వాసము; అయిదో ఆశ్వాసము;

అని పిలిచినారు. Canto అను [illegible] నారు.

ఇంక ప్రతి ఆశ్వాస [illegible] చివరను—
[illegible] లూరి అప్ప[illegible] [illegible]
[illegible] ఒడ్డి [illegible] గారైన [illegible]
గారు యిందునసురించి
1832 సంవత్సరములో జరిగించినారు
1832 నాటికే [illegible] వ్రాయించి 1851
[illegible] అచ్చొత్తించినారు. [illegible]
[illegible] ఇట్టి మహాకృషి గావించిన వ్యక్తి [illegible] న్యుడా! ఆతనికి ఆంధ్రజాతి ఎంత ఋణపడియున్నది!

ఆరవ ఆశ్వాసము చివరమాత్రము ఇట్లున్నది—
"[illegible] నామ సంవత్సర [illegible] ఆ [illegible] 1831 సంవత్సరం [illegible] 29 [illegible] మహారాజశ్రీ చార్లీసు ఫిలిప్సు [illegible] గారి [illegible] ప్రకారం జూలూరి అప్పయ్య యీ వ్యాఖ్యానము [illegible] సంభవమునకు అనగా మనుచరిత్రకు [illegible] మైనది."

ఇప్పుడు, తృతీయాశ్వాసములోని 123వ పద్యమను 16 "మనసు కకుపాటి మెల్లన [illegible] గాంతుని జబ్బుగా గౌగిలిడము" అను పద్యము "బ్రౌను దొర వారి పుస్తకములో లేదు." ఈవిషయము పైనిట్లు వ్రాయబడి యున్నది. "[illegible] ఆశ్వాసములో 158 పద్యములయిన తర్వాత [illegible] చెప్పెటప్పుడు కొన్ని ప్రతులలో యీ పద్యము చెప్పి యున్నది. దొరవారి పుస్తకములో లేదు. దీనిపై పద్యము అంత [illegible] అని" గ్రంథము చివర "1851 లో సంవత్సరము—మహారాజశ్రీ - సీ - పి - బ్రౌనుదొరవారి అనుమతిప్రకారము భువనగిరి చిన రంగయ్యసెట్టిగారు [illegible] అచ్చు వేయించినారు" అని యున్నది.

వసుచరిత్ర [illegible] మనుచరిత్రకంటె [illegible] అచ్చొత్తించబడినది. దాని ముఖపత్రమిట్లున్నది—

15· "My books may prove valuable to some publishers, but I was never a penny the richer for any of them, and by some I lost the sum I expended; but I looked for this result and was satisfied·"

16. ఆర్. వెంకటేశ్వర్ అండ్ కంపెనీవారిచే 1936 లో ప్రకటితమైన ప్రతి.

వసుచరిత్ర
సప్రతిపద టీక
చార్లిసు ఫిలిప్ బ్రౌన్ దొరవారి అనుమతిని
జూలూరి అప్పయ్య పంతులవారిచేత వ్రాయబడ్డది.

The
Vasu Charitra
A Celebrated poem in the Telugu Language written by Bhattu Murti
About A. D. 1450 (?)
With Commentary written in the same Language
By Zuluri Appaya

Madras
Printed by R. W. Thorpe. At the Christian Knowledge Society's Press
1844

ఈ గ్రంథమునకు బ్రౌనుదొర ఇంగ్లీషున వ్రాసిన పీఠిక ఉండుట పరిశీలింపదగిన విశేషము. ఆ 'నోటీసు'ను ఇచ్చుచున్నాను

Notice

The Vasu Charitra, written by Bhattu-Murti (about the year A. D. 1450) is esteemed the most perfect poem in the Telugu Language. Three Commentaries have been framed to explain it and of these the third, (in familiar Telugu) written at my desire by a learned Brahmin in my employ, (in the year 1833) is now printed. The former annotators have chiefly criticized the peculiarities of rhetoric, rhyme, or arthography; but the present notes have a very different object: being intended to explain the text, word by word, in the clearest manner, so as to do away the necessity of oral instruction. Similar Commentaries have been prepared, explaining the Manu Charitra, the Vijaya Vilasm, the Tara sasanca Vijayam, the Cavi Carna Rasayanam, the Sarangadhara Charitra, the Dasavatara Charitra and several other Telugu poems of celebrity.

Madras, Feb. 1844. C. P. Brown.

గ్రంథాంతమున ఇట్లున్నది—

"శ్రీ న 1834 సంవత్సరం యేప్రల్ నెల 5 ది. చార్లిస్, ఫిలిప్ బ్రౌన్ దొరగారి ఉత్తర్వు చొప్పున వసుచరిత్ర ఆరు ఆశ్వాసములకున్ను జూలూరి అప్పయ్య పండితులు యీ ప్రతిపద టీక వ్రాయడమైనది."

పోతరాజు వ్రాసిన భాగవతమునుగూడ చక్కగ పరిష్కరింపించి, 1827 లో బ్రౌనుదొర సిద్ధము చేయించెను. అది క్వార్టో సయిజులో 1770 కీలక నామ సంవత్సరములో, అనగా A. D. 1848 లో అచ్చయినది. దీనికయిన వ్యయమును బ్రౌనుదొరయే భరించెనట.17

పింగళి సూరనార్యుని కళాపూర్ణోదయమునకు గూడ బ్రౌనుదొర వ్యాఖ్యానము వ్రాయించి దాని సుద్ధరించెను. అది ఎనిమిది ఆశ్వాసముల గ్రంథమనియు దానిని గౌరవించి ప్రచురింపవలెననియు కూడ వ్రాసెను.18

---

17. "A corrected edition was prepared at my expense in the year 1827. The Telugu Bhagavat was printed in quarto at Madras "in the yaer Kilaca, 1770" that is, A. D. 1848." (Telugu-English Dictionary 1852-page VIII)

18. "A Telugu Commentary was written, at my desire, explaining it. The work is well worthy publication." (Page X) T-E-Dictionary.

19. "The work was carefully edited, under my directions (in the year 1827) and the text is corrected from six manuscripts. I employed three learned men to frame a commentary, explaining each word: and a verbal index has also been prepared." (page XI) T-E-Dictionary.

బ్రౌనుదొర పంచతంత్రమును జాగరూకతతో పరిష్కరింపించి శుద్ధప్రతిని, తన స్వీయ అధ్వర్యమున 1827 లో సిద్ధము చేయించెను. దీనిని సిద్ధముచేయుటకు ఆరు లిఖితప్రతులను పరీక్షింపవలసి వచ్చెనట. ఈ ప్రతి సిద్ధమయిన తరువాత ముగ్గురు పండితులచే, దానికి ప్రతిపదార్థిక వ్రాయించి, గ్రంథాంతమున 'మాటల పట్టిక' నిప్పించెనట. 19

ఆంధ్రులకు అతి ప్రియమైనదియు, తెలుగు జాతి నాటి యుపన్నలలోని జీవితమును మనకు చూపజాలినదియు నగు 'పల్నాటి వీరచరిత్ర', ద్విపదను బ్రౌనుదొర మిక్కిలి అపేక్షించి, దానిని పండితులచే తన పర్యవేక్షణమున, పరిష్కరింపించి శుద్ధప్రతిని సిద్ధము చేయించెను. ఈ గ్రంథమును కొందరు నిరసించినను, ప్రారంభకులకు ఇది పనికివచ్చునని వ్రాసెను. 20

తారాశశాంక విజయము, విజయవిలాసము, వైజయంతీవిలాసము మొదలగు పుస్తకములన్నియు కూడ సంస్కరింపబడినవి. వీనిపై వ్యాఖ్యానములు రచియింపబడినవి. వ్యాఖ్యానముతో కలిసిన 'వైజయంతీ విలాసము' 1849 లో అచ్చొత్తింపబడినది. రాఘవుడు వ్రాసిన 'నల - ద్విపద' 1841 లో మదరాసులో ముద్రింపబడినది. ఇంకను ఎన్నియో కావ్యము లిట్లు ముద్రింపబడినవి.

20. "The volume is despised by the learned but is of value to the student....An edition of this has been prepared·" T-E-Dictionary(page XI)

21. "When any doubt arose about the meaning of a word or verse I directed that the result of the consultations should be at once recorded in Telugu; thus opening the way to the preparation of a verbal commentary."

22. "The New Commentaries thus framed have been greeted with much applause, as illustrating and perpetuating Telugu Literature."

23· "Vexatious failures."

24 "....baffled by the dishonesty of the Englishman I employed."

ఈ విధముగ ఉత్తమకావ్యములు చిన్నంటికి టీకలు వ్రాయించి ... అభ్యసింపజేసి, ఆంధ్ర కావ్యములు 'కని ... కాకుండ ... రక్షించెను. వి శబ్దార్థములగాని, వ్యాఖ్యములగాని సులభముగా కుదురనిచో, ఆ విషయమున జరిగిన ప్రతివాదములను వ్రాయించి, ఆ ప్రతులకు వ్యాఖ్యలు రచించుటకు ముఖ్యము మూలకృషికలిగా, ఇరువది సంవత్సరములలో ప్రముఖమైన తెలుగు కావ్యములన్నింటికి వ్యాఖ్యలు బయలుదేరినవి. 21

'...in twenty years. notes were appended to all the leading Telugu poems."

ఈ విధముగ సిద్ధమయిన తెలుగు కావ్యములను చూచి నాటి తెలుగువారు మిక్కిలి ఆనందించిరట! తెలుగు సాహిత్యము శాశ్వతముగ ఉండునని సంతోషించిరట! వ్యాఖ్యానములను అత్యుత్సాహముతో ఆదరించిరట. 22

ఈ సందర్భమున నే వ్రాయుచు, తనకు వచ్చినవి అన్నీ జయములే కావనియు, చిరాకు పుట్టించే అపజయము లెన్నో వచ్చినవనియు బ్రౌనుదొర వ్రాసెను. 23 ఈ సత్యకథనమందే అతని ఘనత కలదు. అతడు ఈ కార్యమును చేబట్టుటకు పూర్వము, మన దేశములో పండితులు లేకపోలేదు. వారికి మన భాషాసాహిత్యములయందు ప్రేమ లేక పోలేదు. కాని, వారీ మహాకృషిని చేయలేకపోయిరి. దానికి ముఖ్యకారణము, వారికి వివిధ శక్తులను సంఘటితపరిచి, వానిని సమీకరించెడి ప్రజ్ఞలేకపోవుటయే. బ్రౌనుదొరకున్న అధికారము లేకుండుట, ధనాభావము కూడ కారణములుగ చెప్పవచ్చును. ఈపనికి తానే తగినవానిని బ్రౌనుదొర గ్రహించెను.

గ్రంథములను పరిష్కరించి శుద్ధప్రతులను సిద్ధముచేయు విషయమునందే గాక, వాని ముద్రణ విషయమునను బ్రౌనుదొర తన ప్రభావమును చూపి ఎన్నియో మార్పులను తెచ్చెను. అతనికిముందే తెలుగులో ముద్రణమున్నను, దానిని ఆంధ్రదేశమున విశేష ప్రచారమునకు తెచ్చి, పూర్ణముగ ఉపయోగించుకొనినవాడు బ్రౌనుదొర. 1832 లో అతడు, మచిలీపట్టణమున ఒక తెలుగు ముద్రణాలయమును స్థాపింప యత్నించినను, అది ఫలించలేదు. అతడు నియమించిన ఇంగ్లీషువాని, అయోగ్యత బ్రౌనుదొరను ఆశ్చర్యచకితుని చేసెనట. 24

వసుచరిత్ర
సప్రతిపద టీక
చార్లిసు ఫిలిప్ బ్రౌన్ దొరవారి అనుమతిని
జూలూరి అప్పయ్యా పంతులవారిచేత వ్రాయబడ్డది.

The
Vasu Charitra
A Celebrated poem in the Telugu
Language written by Bhattu Murti
About A. D. 1450 (?)
With Commentary written in
the same Language
By Zuluri Appaya

Madras
Printed by R. W. Thorpe. At the
Christian Knowledge Society's Press
1844

ఈ గ్రంథమునకు బ్రౌనుదొర ఆంగ్లమున వ్రాసిన పీఠిక ఉంకుటు పరిశీలింపదగిన విశేషము. ఆ 'నోటీసు'ను ఇచ్చుచున్నాను.

Notice

The Vasu Charitra, written by Bhattu-Murti (about the year A. D. 1450) is esteemed the most perfect poem in the Telugu Language. Three Commentaries have been framed to explain it and of these the third, (in familiar Telugu) written at my desire by a learned Brahmin in my employ, (in the year 1833) is now printed. The former annotators have chiefly criticized the peculiarities of rhetoric, rhyme, or arthography; but the present notes have a very different object: being intended to explain the text, word by word, in the clearest manner, so as to do away the necessity of oral instruction. Similar Commentaries have been prepared, explaining the Manu Charitra, the Vijaya Vilasm, the Tara sasanca Vijayam, the Cavi Carna Rasayanam, the Sarangadhara Charitra, the Dasavatara Charitra and several other Telugu poems of celebrity.

Madras, Feb. 1844.   C. P. Brown.

గ్రంథాంతమున ఇట్లున్నది—

"శ్రీ న 1834 సంవత్సరం యేప్రల్ నెల 5 ది. చార్లిస్, ఫిలిప్ బ్రౌన్ దొరగారి ఉత్తర్వు చొప్పున వసుచరిత్ర ఆరు ఆశ్వాసములకున్ను జూలూరి అప్పయ్యా పండితులు యీ ప్రతిపద టీక వ్రాయడమైనది."

పోతరాజు వ్రాసిన భాగవతమునుగూడ చక్కగ పరిష్కరింపించి, 1827 లో బ్రౌనుదొర సిద్ధము చేయించెను. అది క్వార్టో సయిజులో 1770 కీలక నామ సంవత్సరములో, అనగా A. D. 1848 లో అచ్చయినది. దీనికయిన వ్యయమును బ్రౌనుదొరయే భరించెనట. 17

పింగళి సూరనార్యుని కళాపూర్ణోదయమునకు గూడ బ్రౌనుదొర వ్యాఖ్యానము వ్రాయించి దాని నుద్ధరించెను. అది ఎనిమిది ఆశ్వాసముల గ్రంథమనియు దానిని గౌరవించి ప్రచురింపవలెననియు కూడ వ్రాసెను. 18

---

17. "A corrected edition was prepared at my expense in the year 1827. The Telugu Bhagavat was printed in quarto at Madras "in the yaer Kilaca, 1770" that is, A. D. 1848." (Telugu-English Dictionary 1852-page VIII)

18. "A Telugu Commentary was written, at my desire, explaining it. The work is well worthy publication." (Page X) T-E-Dictionary.

19. "The work was carefully edited, under my directions (in the year 1827) and the text is corrected from six manuscripts. I employed three learned men to frame a commentary, explaining each word: and a verbal index has also been prepared." (page XI) T-E-Dictionary.

బ్రౌనుదొర పంచతంత్రమును జాగరూకతతో పరిష్కరింపించి శుద్ధప్రతిని, తన ఆధ్వర్యమున 1827 లో సిద్ధము చేయించెను. దీనిని సిద్ధముచేయుటకు ఆరు లిఖితప్రతులను పరీక్షింపవలసి వచ్చెనట. ఈ ప్రతి సిద్ధమయిన తరువాత ముగ్గురు పండితులచే, దానికి ప్రతిపదటీక వ్రాయించి, గ్రంథాంతమున

ప్ర

ఆంధ్రులకు ప్రియమైనదియు, తెలుగు జాతి శౌర్య యశస్సులలోని జీవితమును మనకు చూపజాలినదియు నగు 'పల్నాటి వీరచరిత్ర, ద్విపద'ను బ్రౌనుదొర మిక్కిలి ఆదరించి, దానిని పండితులచే తన పర్యవేక్షణమున, పరిష్కరింపించి ప్రతిని సిద్ధము చేయించెను. ఈ గ్రంథమును కొందరు నిరసించినను, ప్రారంభకులకు ఇది పనికివచ్చునని వ్రాసెను.20

తారాశశాంక విజయము, విజయవిలాసము, వైజయంతీవిలాసము మొదలగు పుస్తకములన్నియు కూడ సంస్కరింపబడినవి. వీనిపై వ్యాఖ్యానములు రచియింపబడినవి. వ్యాఖ్యానముతో కలిసిన 'వైజయంతీ విలాసము' 1849 లో అచ్చొత్తింపబడినది. రాఘవుడు వ్రాసిన 'నల - ద్విపద' 1841 లో మదరాసులో ముద్రింపబడినది. ఇంకను ఎన్నియో కావ్యము లిట్లు ముద్రింపబడినవి.

ఈ విధముగ ఉత్తమకావ్యముల కెన్నింటికో టీకలు వ్రాయించి, వానిని అచ్చొత్తించి, ఆంధ్ర కావ్యములు 'చెదలపాలు' కాకుండ బ్రౌనుదొర రక్షించెను. ఏ శబ్దార్థముగ పద్యార్థముగాని సులభముగా కుదురనిచో, ఆ విషయమున జరిగిన ప్రతివాదములను వ్రాయించి, ఉత్తమకావ్యములకు వ్యాఖ్యలు రచించుటయందు మార్గము చూపెను. ఈ ప్రయత్నఫలితముగా, ఇరువది సంవత్సరములలో ముఖ్యమైన తెలుగు కావ్యముల కన్నింటికి వ్యాఖ్యలు బయలుదేరినవి.21

"...in twenty years, notes were appended to all the leading Telugu poems."

ఈ విధముగ సిద్ధమయిన తెలుగు కావ్యములను చూచి నాటి తెలుగువారు మిక్కిలి ఆనందించిరట! తెలుగు సాహిత్యము శాశ్వతముగ ఉండునని సంతోషించిరట! వ్యాఖ్యానములను అత్యుత్సాహముతో ఆదరించిరట.22

ఈ సందర్భమున నే వ్రాయుచు, తనకు వచ్చినవి అన్నీ జయములే కావనియు, చిరాకు పుట్టించే అపజయము లెన్నో వచ్చినవనియు బ్రౌనుదొర వ్రాసెను.23 ఈ సత్యకథనమందే అతని ఘనత కలదు. అతడు ఈ కార్యమును చేబట్టుటకు పూర్వము, మనదేశములో పండితులు లేకపోలేదు. వారికి మన భాషాసాహిత్యములయందు ప్రేమ లేక పోలేదు. కాని, వారీ మహాకృషిని చేయలేకపోయిరి. దానికి ముఖ్యకారణము, వారికి వివిధశక్తులను సంఘటితపరిచి, వానిని సమీకరించెడి ప్రజ్ఞలేకపోవుటయే. బ్రౌనుదొరకున్న అధికారము లేకుండుట, ధనాభావము కూడ కారణములుగ చెప్పవచ్చును. ఈపనికి తానే తగినవాడని బ్రౌనుదొర గ్రహించెను.

గ్రంథములను పరిష్కరించి శుద్ధప్రతులను సిద్ధముచేయు విషయమునందే గాక, వాని ముద్రణ విషయమునను బ్రౌనుదొర తన ప్రభావమును చూపి ఎన్నియో మార్పులను తెచ్చెను. అతనికిముందే తెలుగులో ముద్రణమున్నను, దానిని ఆంధ్రదేశమున విశేష ప్రచారమునకు తెచ్చి, పూర్తిగ ఉపయోగించుకొనినవాడు బ్రౌనుదొర. 1832 లో అతడు, మచిలీపట్టణమున ఒక తెలుగు ముద్రణాలయమును స్థాపింప యత్నించినను, అది సఫలము కాలేదు. అతడు నియమించిన ఇంగ్లీషువాని, అయోగ్యత బ్రౌనుదొరను ఆశ్చర్యచకితుని చేసెనట. 24

---

20. "The volume is despised by the learned but is of value to the student....An edition of this has been prepared." T-E-Dictionary(page XI)

21. "When any doubt arose about the meaning of a word or verse I directed that the result of the consultations should be at once recorded in Telugu; thus opening the way to the preparation of a verbal commentary."

22. "The New Commentaries thus framed have been greeted with much applause, as illustrating and perpetuating Telugu Literature."

23. "Vexatious failures."

24 "....baffled by the dishonesty of the Englishman I employed."

ముద్రణమును ప్రచారమునకు తెచ్చుటయే గాక, తెలుగు అక్షరముల నిర్మాణవిషయమున కూడ బ్రౌనుదొర కృషిచేసి, నాడుపయోగింపబడుచున్న తెలుగు అక్షరముల ఆకారములో కొన్ని మార్పులు తెచ్చెను. కొన్నిటికి క్రొత్తగురుతులు ఏర్పాటు చేసెను. వీనిలో ముఖ్యమైనది రేఫమునకు సంబంధించినది. ఇప్పుడు 'రావడి'కి చిహ్నముగ నుపయోగింపబడుచున్నది, నాటి చిహ్నముయొక్క సంతతియే. ఈవిషయమున బ్రౌనుదొర చేసిన మార్పులనుగూర్చి, అతడు వ్రాసినది పూర్తిగా ఉదాహరింతును—

On some Telugu Types.[25]

"The letter R as in క్ర ప్ర వ్ర cra· pra, vra, was formerly a semicircle placed under another letter. Thus క్ర, ప్ర. The Compositors complained that this gave continual trouble and delayed the work. I therefore substituted the forms ౹ and ౢ as క్ర ప్ర వ్ర or కౢ & c. This improvement was copied from the shape seen in some ancient inscriptions. It has removed the difficulty, and Telugu can now be printed as rapidly as English. The type ౹ is now called the బ్రౌకారము.

As the letter ప Pa may easily be mistaken for వ Va; and as స Sa resembles న Na, I have substituted the Karnataca types ప Pa and స Sa·

This improvement removes doubts in many places.

The small Telugu type used in this Dictionary is the best that has appeared. But the large letters used as Capitals are not always well shapped.

Two letters found in the ancient Telugu alphabet are now obsolete. One is [ఁ] the అర్థబిందువు ardha binduvu or Semi circule: also called అర్ధానుస్వారము the 'half N'. In some words, as అతడు, తమ్ముడు atadu, tammudu, the (semicircle being inserted అతఁడు, తమ్ముఁడు (atandu, tammundu) is the spelling used in elder ages. This was sounded as the N in the French words facon, son, ton, sans. But this letter, or nasal accent has for atleast four hundred years been disused. Occasionaily the circle is used, as అతండు, తమ్ముండు, or else a mere dot, as అత.డు, తమ్ము.డు. But the semicircle "ఁ" has long since disappeared in writing: though the nasal sound is still used in speaking.

The other obsolete letter is ఱ R, called బండిరేఫ or శకటరేఫ "The car, or chariot·" The words వెరవు మరచి, ఎరుగు, గుర్రము, కర్ర, and a few others were written వెఱవు, మఱచి, ఎఱుపు, గుఱ్ఱము, కఱ్ఱ, Veravu, marachi, erupu, gurramu, carra. This character is still used in Cannadi: but we cannot often find it even in ancient Telugu manuscripts or inscriptions upon marble."

ఈ సందర్భమున నే వ్రాయుదు బ్రౌనుదొర, ఈ రెండు చిహ్నములనుగూర్చి కొంత చర్చ చేసెను. ఆ చర్చ, నాటి అభిప్రాయములను తెలిసికొనుటకు పనికివచ్చును గనుక. పూర్తిగా ఉదాహరించుచున్నాను.

"Some grammarians who wrote about the year A.D. 1500 attempted to bring these two characters again into use: and in modern days some natives are again striving to revive these obsolete forms: which are absurdly used in Telugu newspapers: and some teachers carefully instruct their pupils in these idle elegancies·

But the nation having for five centuries laid aside these antiquated

25. Telugu-English Dictionary (1852) page-XV

characters, the attempt to revive them will be of no avail. These refinements are disregarded by sound scholars among brahmans: who have been my guides. And I mention these matters because some pretenders to learning have disapproved the national method, which I follow "[26]

అర్ధానుస్వార శకటరేఫలకు నిల స్థానమును గూర్చి నేటికిని చర్చలు సాగుచునే యున్నవి. కాని,

---

26. Telugu-English Dictionary (1852) Page-XVI

27. "Numerals of pages, runnings titles, printers' stops, divisions of Chapters, and (in a slight degree) spaces between words; all these and other innovations are coming more into vogue; as I perceive in the Telugu volumes printed in 1860, and 1870."

28. "The Hindus read their national poems with delight; yet the printing of their authors was regarded as a profanation."

29. "These (Telugu poems) have been printed; and to these are added many Sanscrit volumes in the Telugu character."

30. "I have done what I could to awaken the Telugus to the advantages of printing and aften more than twenty years exhortation they are following my leading."

31. "I now see my advice is followed, and in 1865 the Telugu printing trade is as fairly established as the Bengali was eighty years before, and the Tamil earlier still."

"I knew that this literature would never flourish until the booksellers took it up as a profitable business."

ఇప్పుడు మనము గుర్తింపవలసినవిషయము — అగెంటికి బ్రౌనుదొర నాటికే చాలవరకు పదచ్యుతి కలిగినదని. బ్రౌనుదొర వానిని గౌరవించలేదు. అతనికి మార్గదర్శకులైన పండితప్రకాండులు వానినంతగా పాటించినట్లులేదు. నాటి పండితులకు, వ్యవహార సంబంధమైన భాషవిషయమున; నేటివారికిని పంటిపట్టింపు లేనట్లున్నది. కాని, కావలసినచోటులందు వ్యావహారిక భాష నుపయోగించుటకు, నేటి వారివలె జంకలేదు. నాటి పండితులు బ్రౌనుదొరకు వ్రాసిన ఉత్తరములను, వారు వ్రాసిన వ్యాఖ్యానములను, పరిశీలించినచో ఈ విషయము సువ్యక్తమగును.

ఈవిధముగా, ముద్రణమును బ్రౌనుదొర తెచ్చుటకై చేసిన కృషుల ఫలితముగా 1860, 1870 నాటికి పేజీలను అంకెలు, విరామ చిహ్నములు, పరిచ్ఛేద[27]ములు, ప్రకరణవిభజనలు మొదలగునవి అన్నియును వచ్చెను. ఆ దినములలో ముద్రణ విషయమున పండితుల కింకను ఛాందసము వదలలేదనియు, హిందువులు వారి జాతీయ కవుల రచనలను చదువుటకు సంతోషించినను, ఆ రచనలను అచ్చువేయుట అనిన ఆ గ్రంథములను, ఆ కవులను అపవిత్రము చేసినట్లుగనని ఎంచెడివారనియు, బ్రౌనుదొర వ్రాసెను.[28]

కాని కాలక్రమమున ఈ మూఢత్వము పోయినది. ప్రజలును, ప్రచురణకర్తలును గూడ ముద్రణముయొక్క వైశిష్ట్యము గుర్తించిరి. ప్రజల ఆదరణాభివృద్ధితో బాటు, ముద్రణాలయముల సంఖ్యయు, ముద్రితగ్రంథముల సంఖ్యయు, విశేషముగ పెరిగినది. ఎన్నో తెలుగు గ్రంథములు, తెలుగు లిపిలో ఎన్నో సంస్కృత గ్రంథములు ముద్రింపబడినవి.[29] ఈ అభివృద్ధికి, బ్రౌనుదొర విరామ మెరుగని కృషి విశేష దోహదము చేసినది. ఈ అభివృద్ధిని చూచి, బ్రౌనుదొర మిక్కిలి సంతోషించెను. తాను తలపెట్టిన కార్యము, ఇంక నిర్విఘ్నముగ, దినదినాభివృద్ధి నొందుచు జరుగునని గ్రహించి ఆనందించినాడు. ఈ ఆనంద వ్యక్తీకరణమంటే అతని హృదయ వైశాల్య వ్యక్తీకరణము జరిగినది.[30]

బ్రౌనుదొర, ఇరువది సంవత్సరములు, 'చెవిని ల్లు కట్టుకొని పోరిన' ఫలితముగ, తెలుగు దేశములో 1866 నాటికి ముద్రణము బాగుగా స్థిరపడినది. ఈ ముద్రణమే అభివృద్ధి పొందనిచో తెలుగు సాహిత్యమునకు భవిష్యమే లేదనియు, పుస్తక విక్రేతలు, అచ్చువేయుటను వ్యాపారదృష్టితో అభివృద్ధి చేసినగాని సాహిత్యవికాసము కలుగదనియు బ్రౌనుదొర వ్రాసెను.[31] తెలుగులో ముద్రణము బాగుగా స్థిర

పడుటకుముందే బెంగాలులోను, అంతకుముందే తమిళదేశములోను ముద్రణము స్థిరపడినది.

ఇంత దోహదము, తెలుగు సాహిత్యాభివృద్ధికి చేసిన బ్రౌనుదొరకూడ, తాను విదేశస్థుడ ననియు, తా నెంత చేసినను పూర్తిగా ఒకభాషయొక్క సాహిత్యమును ఉద్ధరించుట సులభసాధ్యము కాదనియు వ్రాసి తన వినయమును ప్రకటించెను.[32] ఇంత జరిగినతరువాత, ముద్రణము లాభదాయకమని హిందువులు గుర్తించినారని కూడ బ్రౌనుదొర వ్రాసెను.[33] ఈ పరమరహస్యమును గుర్తించినవెంటనే దేశములో ముద్రాలయములు చకచక స్థాపింపబడినవి. గ్రంథముద్రణము అధికమైనది. బ్రౌనుదొర తన తెలుగు—ఇంగ్లీషు నిఘంటువు కూర్చునాటికి (1852) హిందువులే అధిపతులుగా నున్న ఎన్నో ముద్రాలయములు, పాశ్చాత్యులు నడుపుచున్న ముద్రాలయములు, వార్తాపత్రికలు బయలుదేరినవి కాని, ఈ వార్తాపత్రికలలో కులనిందలు, మతనిందలు.[33] ఉన్నగాని ప్రజాదరణమును అవి పొందలేవని బ్రౌనుదొర వ్రాసెను. తెలుగులో ముద్రణమున కింత దోహదము చేసిన, కావ్యముల కింత సేవచేసిన బ్రౌనుదొర మనకు చిరస్మరణీయుడు.

"At present many volumes continually issue from Telugu presses managed by Hindus alone. There are at least eight such presses, at work, besides those which are under the management of Englishmen. Native newspapers, both Telugu and Tamil, exist; but are ill supported unless they deal in vituperation regarding points of religion or caste."(page-VI) T-E-Dictionary.


కాని, నేడు తెనుగు కావ్యములను అచ్చువేసి లాభమును పొందుచున్న ప్రచురణకర్తలు, బ్రౌనుదొర శ్రమకు ఫలితమును పొందుచు, ఆతనిని ఎచ్చటను స్మరింపకుండుట శోచనీయము. ఇప్పు డచ్చగుచున్న ఏ తెలుగుకావ్యమునందును—దానిని మొదట సంస్కరించి, అచ్చు వేయించిన బ్రౌనుదొర పేరుగాని, దాని మొదటి ముద్రణ సంవత్సరముగాని—కానరాదు. ఈ పద్ధతి, ప్రథమ సంస్కర్తలను తృణీకరించుటయే గాక, పరిశోధకులకు కావలసిన విషయములను తెలియజేయకుండుటనుకూడ ప్రోత్సహించుచున్నది. సాహిత్యవేత్త 'లీ విషయమును గుర్తింపవలెను.

చీటికి మాటికి ముద్రాలయములను ఉపయోగించుకొను మనము, అవి లేకుండుటను ఊహింపలేని మనము, బ్రౌనుదొర కృషియొక్క విలువను గుర్తింపవలెనన్న, విశేష భావనాశక్తిని వినియోగింపవలెనేమో! విద్వా నేవ విజానాతి విద్వజ్జన పరిశ్రమమ్ *

32. "To revive the literature of a language was an arduous task for one man, and he a foreigner"

33. "The Hindoos have at last discovered that printing is lucrative"

* దీనిలో ఉదాహృతములైన ఇంగ్లీషు భాగములు (వేరుగా చెప్పనివి) బ్రౌనుదొర స్వయముగ వ్రాసిన వ్యాసములోనివి.



అరణ్యంలో మానవయంత్రం

శ్రీ [illegible]

బంగారయ్య కోయపల్లె జేరి వరదలనాటికి రెండేళ్ళు దాటింది. అసలు బంగారయ్య కోయపాలెం జేరటమే పెద్దకథ.

ఖమ్మంమెట్టులో ఎరువుల వ్యాపారం జేయబోయి బురదలో కాలుబెట్టాడు. కులంవాళ్ళంతా బంగారయ్యను చీవాట్లు పెట్టారు. [illegible] వచ్చి "అరే, బంగారూ, మన కులంలో లేని వ్యాపారం నీకెందుకురా? నాకు తెలియక అడుగుతాను! ప్రపంచకం గొడ్డోయిందంటరా — ఎరువులు ఎరువులని పశువుల దీస్తివి. ఆటి మంచీ, చెబ్బరా చెల్పిన గటం అయితే మళ్ళీ ఆటి జోలికి బోద్రా" అని అందరిముందూ అల్లుణ్ణి కూకలేశాడు.

బంగారయ్యకు ఎరువుల వ్యాపారం జెయ్యమని జెప్పింది వాళ్ళ పినబాబు రాగవయ్య. (అప్పటికి ఎరువుల ధరలకు కంట్రోలు వుందిలేండి.) రాగవయ్య ముఖం తప్పించితప్పించి ఒకరోజున తప్పనిసరిగా — ఎదురైనప్పుడు కొన్ని హితవాక్యాలు పలికాడు — "అదేందిరా, బంగారం! తేటమానివాళ్ళందరూ ఆరు మొగ్గలు దొడిగి, మూడు పువ్వులేసి మెరిసిపోతుంటే నువ్విట్టా జేశావేందిరా బంగారం? ఒరే, ఆ అంగ్రేజి లెక్కలు మనకు అబ్బవురా. అచ్చిరాంది బంగారం బట్టినా మట్టవుద్దిరా. ఉప్పు, మిరపకాయ అమ్ముకునేవాళ్ళం. కంట్రోలు లెక్కలకి, ఇంకంటేక్సులకు అతకలేమురా అంటే యిన్నావంటరా — పెపసరం? ఇప్పుడు పదిమందిలో నాకు తలబోయిందంటావా, నీకు బోయిందంటావా?"

ఆకులు మాడ్చుకొని చేతులు గాల్చుకొన్న బంగారయ్య పినబాబు వంకజూసి నోరెత్తబోయినాడు; అతను అప్పు సంగతి హెచ్చరించకముందే, రాగవయ్య వీధిమలుపు దిరిగి మాయమైపోయినాడు.

ఉన్నవూళ్ళో బంగారయ్యకు అప్పుపుట్టలేదు. పిల్లనిచ్చిన మామగూడా పెదవి విరిచాడు. బంగారయ్య కాలిబురద ఎవ్వరూ కడగలేదు.

ఇక రెండోకంటికి తెలియకుండా రాత్రి మంచెలో అతనున్న నానుతాను తాకట్టుబెట్టి — బస్తా వుప్పు, అరబస్తా పప్పు, [illegible] అగ్గిపెట్టెలు (కోడి రకం ఒంటెమార్కు), మూడుసీసాలు లంకపొగాకు బుట్ట బెల్లం (అనకాపల్లి ముక్కలు), ([illegible] అగ రూపాయల చిల్లర వేసుకొని) పడవలో వేసి, గోదావరి దాటి బంగారయ్య కోయపాలెం [illegible]. [illegible] కోయదొరలు [illegible] మధ్యలో బంగారయ్యకు యిల్లు గట్టారు. ఇంటి [illegible] ఆ పాలెనికి మొట్టమొదటి సాహుకారుగా దుకాణం వెలిసింది.

బంగారయ్య కోయపాలెం జేరి వరదలనాటికి రెండేళ్ళు దాటింది.

* * * *

బంగారయ్య ఈ రెండేళ్ళుగా ఎవ్వరికీ వుత్తరం రాయలేదు. జ్ఞాతులందరూ పీడా వదిలిపోయిందని అతనిమీద పుకార్లు పుట్టించారు. "మన్యంలో చలిజ్వరం వొచ్చి చచ్చిపోయాడండీ" అని అతని పాతబాకీదార్లకు గుమాస్తా [illegible] పని గిల్పించుకొని చెప్పాడు. "కోయవాళ్ళు తలగొట్టి మొలేశారు గదండీ. ఆడి బుద్ధి మంచదైతేనా, కోయాళ్ళయినా, కోనంగాళ్ళయిగా ఆదరించేందుకు. అయ్యా, నోరు మంచయితే వూరు మంచంది. వట్టి ఆశపోతుమడిశండీ" అని కర్ణంగారితో ఆకుల సినపుల్లయ్య మనవి చేసుకొన్నాడు. అన్నీ గాలి కబుర్లు.

కోయపల్లె జేరింతర్వాత బంగారయ్య గడ్డి బొద్దు అయినాడు. ఆడమ్మకు మన్యం నీళ్ళు పడి మూర్ఛలు పోయినాయి. పెద్దాడు వెంకటరత్నం కాలికీ చేతికీ అక్కరకు వచ్చాడు.

బంగారయ్య కొట్లో కూచొంటాడు. ఆడమ్మ పొయ్యిదగ్గర వడలు పకోడీలు వండుతుంది — వుల్లిపాయ లేసి. పెద్దాడు వెంకట్రత్నం అడవిలో గుల్ల చింతకాయలు కొట్టించి, గింజ దీయించి అందరికన్నా అణా తక్కువ జేసుకొని, చింతపండు బస్తాలు

పోలవరంమీదుగా రాజమండ్రికి పడవలో వేస్తాడు. అందువల్లనే బంగారయ్య గడ్డి బొద్దయినాడు. యెంకట్రత్నానికి బట్టతల వచ్చింది. ఆదెమ్మకు మెళ్ళో పాతనాన్తాడుకు తోడు, గట్టికంటె, కాసులపేరు అమరినవి. పచ్చిపులుసు గుర్నాథం, ఆకుల సినపుల్లయ్య ఎంత వంకలు గొట్టుకున్నా బంగారయ్యకు చలిజ్వరం వచ్చి చచ్చిపోలేదు; కోయవాళ్ళు తలగొట్టి మొలెయ్యనూ లేదు.

బంగారయ్య కొట్టువెలిసింతర్వాత కోయదొరలు వుప్పుకూ, పప్పుకూ గోదావరిదాటి పోలవరం పోవాల్సిన అవసరం తప్పింది. వర్షాలు దబాటుగా కురిసినప్పుడు గుబులుగా, దిగులుగా వత్తిగిలకుండా బంగారయ్య లంక పొగాకు లభిస్తున్నది. మల్లుదొర చిన్నకొడుకు పెళ్ళికి అరవైరూపాయలు బాకీగూడా యిచ్చాడు బంగారయ్య. పోలుమల్లు అడివిగొట్టి చదరంజేసుకొన్న కొత్తమడిలో జల్లే విత్తనాలకు వేలుముద్దర వేయించుకొని అప్పుగూడా యిచ్చాడు. అయితే పెళ్ళిజేసుకొన్న మల్లుదొర చిన్నకొడుకు, విత్తనాలుజల్లిన పోలుమల్లు వచ్చే యేడాదంతా అడివిలో వాళ్ళుగొట్టిన చింతపండు బంగారయ్యకే తోలుతామన్నారు, అదునులో అక్కరపడ్డందుకు. అప్పుడు బంగారయ్య తనకు పోటీగా చింతపండు కొంటున్న పాత రాజమండ్రి వ్యాపారి యెన్నపూస గురవయ్యవంక జూశాడు. యెన్నపూస గురవయ్య పడవదిగి కోయపల్లెకు మళ్ళ తిరిగి రాలేదు. ఇప్పుడు యెంకట్రత్నం (పెద్దాడు) అందరికన్నా జేబ ఎక్కువజేసుకొని పోలవరం మీదగా పట్నానికి చింతపండు ఎగుమతి చేస్తున్నాడు. బంగారయ్య రెండు గడ్డిబొద్దులయినాడు.

2

భద్రాచలం యాత్ర జేసుకొని తిరిగిపోతూ కోయపాలేనికి బాలహరిదాసు వచ్చాడు. బాల హరిదాసంటే బాలకుడనిగాదు. "నాపేరే బాలదాసు" అని హరిదాసన్నాడు. కోయదొరలంతా తలకాయలు జేర్చి కథ జెప్పించాల్సిందేనని తేల్చారు.

"ఎందుకొచ్చిన యాసాలు జెప్పండి యీ కరువుకాలంలో, కూటికొచ్చునా? గుడ్డకొచ్చేనా మల్లుదొరా?" అని బంగారయ్య అన్నాడు.

ఆ మాటలకు ఆదెమ్మకు బాగా కోపంవచ్చింది. "ఇక బతే మడిసివేలే. రామా కృష్ణా అనుకోకుండా యింకెందుకంట గటాలు? ఏం యేలియ్యాల్లా, లచ్చివియ్యాల్లా హరిదాసుకు?"

బంగారయ్య యిక మాట్లాడలేదు. ఆరాత్రికి హరిదాసుకు భోజనం పెట్టటానికి వప్పుదల అయినాడు. మొగుడు ఎరక్కుండా ఆదెమ్మ కోయదొరలకు రూపాయి చందా యిచ్చింది. బంగారయ్య యింటిముందే హరికథ.

పాతాని హరిదాసు అసలు కథకన్నా పిట్టకథలే ఎక్కువ జెప్పాడు. అందులో పేరాశకుబోయి పేలపిండి పిడత పగలగొట్టుకొన్న బ్రాహ్మడికథ, ఊరికే కొబ్బరికాయ సంపాదించాలని చెట్టెక్కి నడిలో బద్ధపీనాసి పావుకొరుకథ ఒకటి ఉన్నాయి. అసలుకథ "కలియుగాంతం." హరిదాసు బాగానే కీర్తనలుపాడేడు. చెవుల్లో పూలు పెట్టుకొని, బంగారయ్య అడవి మానుతో కొత్తగా జేయించిన చిడతలు విరిగేటట్టుగా నృత్యం జేశాడు. నాటిమాటికీ, వీరభోగవసంతరాయలనే కలియుగ పురుషుడు, ఘలానిచోట వుద్భవించి పెరుగుతున్నాడనీ, తెల్లగుఱ్ఱంయెక్కి, పదును ఖడ్గం ధరించి కలియుగ నాశనానికి బయలుదేరుతున్నాడనీ, పుణ్యంజేసుకొన్న పది కుటుంబాల్ని మినహాయించి యీ లోకాన్నంతా నేలమట్టంజేసి, అగ్నిప్రళయం, జలప్రళయం మొదలైన ప్రళయాలను సృష్టిస్తాడనీ, బంగారయ్య వంకకే తిరిగి రాగాలుతీస్తూ చెప్పాడు.

"అయ్యా, చూడండి, మహాజనులారా! ప్రపంచంలో ధర్మదేవత నాలుగుకాళ్ళమీద సంచారం చెయ్యటంలేదని చెప్పటానికి ఒక్కటే నిదర్శనం చాలును. ఈ పాలెంలో ఈరాత్రికి నాఒక్క పొట్ట కోసం, యీ బీద హరిదాసుడు జానెడు పొట్టకోసం గడప గడపా తిరగాల్సివచ్చిందంటే, అన్నపూర్ణ అయిన మన భారతావనిలో."

హరిదాసు కళ్ళుమూడలేక బంగారయ్య ఆదెమ్మ వంకగా తిరిగాడు. ఆదెమ్మ నేత్రాలనిండా నీళ్ళు నిలిచి వున్నాయి. వీరభోగ వసంతరాయలవారు నిలపబోయే పదియిళ్ళల్లో తనదిగూడా ఒకటని ఆ దెమ్మ ఆత్మతృప్తితో ఆనంద బాష్పాలు రాల్చినది.

* * *

బంగారయ్యకు ఒడలు జలదరించింది. చుట్టకాడ పారేసి యింటికి బయలుదేరబోతున్న మల్లుదొరను ఆపి—"మల్లుదొరా, యివ్వాళ ఎట్టాగో వుంది

నావంటోళ్ళో. ఇద్దరు కోయల్ని బంపితినా, బయట బతుకుంటారు వాళ్ళిల్లో" అని అడిగినాడు.

మల్లుదొర కిదేమీ అర్థం కాలేదు. "ఏంది చెట్టి దొరా! పెద్దరంగులమేకాన్ని మొన్న సెంగా మట్టి బెట్టింది. మేకం వాసనేస్తే కోయనోర్లకు కునుకుంటదా కంటిమీదకి?"

"కాదులే మల్లుదొరా. మా పెద్దోడు పట్టిపప్పు చూడ్డ. చుద్దిపేరయ్యాం టే సమ్మ. ఆడు కళ్ళుమూస్తే మల్లీ తెరిచేదానికి బెమ్మంతాయన దిగి రావాలి."

కోయదొర యిద్దరు మనుషుల్ని పంపినాడు. వాళ్ళతోపాటు బాల హరిదాసుగూడా అక్కడే పడుకొన్నారు. బంగారయ్య తెల్లవారుఝాము దాకా హరిదాసుతో మాట్లాడుతూనే గడిపాడు.

హరిదాసు వెళ్ళిన క్షణంనుంచి బంగారయ్యని దిగులు యినుమడించింది. గల్లాపెట్టె దగ్గిర మతిమరుపుగా ఎక్కువ చిల్లర యిచ్చాడు. తూకంలో సవాశేరు రాయికి వీశెరాయి, వీశెరాయికి అద్దశేరు నవటాకురాయి వేశాడు. మల్లుదొర కినుమరాలికి అణాకు అయిదు కానులు యిచ్చాడు. కంచంముందర కూచొని దిగులు కళ్ళతో, లోతు పొట్టతో లేచిపోయాడు. పెద్దోడు యెంకట్రత్తాన్ని జూసినప్పుడల్లా కళ్లనీళ్లు దిరిగినవి అతనికి.

అదెమ్మకు యీ వెన్నెముకలేని మానవప్రవృత్తి చూడగానే కోపం వచ్చింది. "అయ్యో, యిద్దూరమా, యిద్దూరమా! ఏం మడిశేంటి మాయదారి మడిశి. పెపంచకమంతా గొడ్డుబోయి అయనికి మనిల్లే దొరుకుద్దంటా? అయితే తెలీకడుగుతాను, ఆ హరిదాసుమాత్రం ఏం జెప్పాడు. అన్యాయం జేసినాళ్లకు పెళయంలో సిచ్చన్నాడు గాని మనకేం దంట— మేకలంటి మడుసులం, అన్నెం పున్నెం యెరగనోళ్లం. లెస. లెస. మా బాగావుందిలే నీ యిద్దె"

మూడు రోజులకుగాని ఆయిల్లు తిరిగి నిండు కంచాలు కడగలేదు. పెద్దాడు యెంకట్రత్నం జబ్బుబడ్డప్పుడు ముడుపు కడతానన్న అర్ధరూపాయ బంగారయ్య గబగబా పసుపుగుడ్డలో మూట గట్టినాడు.

మప్పుడు మొక్కుకొన్న నిలువుదోపిడి మురుగులు ... డుసవర్త వెరశి బంగారం) ... రంగుకాయి తంలో ... గల్లాపెట్టెపై అరలో దాచింది ఆదెమ్మ. అడపాదడపా కొడతామని మొక్కుకొన్న అరడజను కొబ్బరికాయలు ఆంజనేయస్వాములవారి పేరున పగలగొట్టాడు బంగారయ్య. పెద్దాడు ప్రసాదాన్ని కోయగొర్రెకు సంచిపెట్టాడు. (మిగిలిన కొబ్బరి చెక్కలు గొరిమి ఆదెమ్మ కెంకరపాకే చేసింది.) ఇక కాగా పోగా పెట్టె బాకీ—చింతపండు వ్యాపారంలో కలిసొస్తే చేస కొంటాడుని పైకి అన్నమాట, సత్తెన్నారాయణవ్రతం ఒక్కటే మిగిలి వున్నది.

బంగారయ్య పెళ్ళాన్ని తొందర పెట్టాడు. ఆదెమ్మ అన్నది. "రేపు పౌర్ణమికి బ్రామ్మల్ని పిలిపించు." మల్లుదొర పోలవరంపోయి బ్రాహ్మడికి చెప్పి వచ్చాడు. పెద్దాడు యెంకట్రత్నం చింతపండు ఎగుమతుల పాలబాకీల బాపతు వసూళ్లకు రాజమండ్రి ఎట్లా గూపోతున్నాడు ... పని బ్రాహ్మడికి ... పంచ ... , ... పడిపెంపుల కింద ... చేసిరె, బంగారయ్యకు నాటకానికి గూడా పనికొచ్చేట్లుగా సల్లకట్టు ధోవతులు తీసుకురావాలని నిశ్చయం జరిగింది. పెద్దాడికి బోటుఖర్చు కింద బంగారయ్య రూపాయిన్నర ఇచ్చాడు. "అరే పెద్దాడా. చెప్పినప్పుడే చక్కంగా యిను. అదలే మతిమరుపు కొనుక్కొని. బోటుకింద ఆరణాలు. పూటకూలు తొమ్మిదణాలు. పోతే సత్రానికి పావలా. ఇంకేం వుంటది?" అన్నాడు.

పెద్దోడు యెంకట్రత్నం తాతకింద లెక్కల్లో లియాగెనాడు.

"యింకెంతేంటే అయిదణాలు గాదంటే"

"అవున్నా పెద్దాడా. ఎటు బోయి ఎటొచ్చుద్దో. కాలం సమ్మరాందయింది దాని తస్సాదియ్యా. ఆ అయిదణాలు జేబులో దాసుకో. సుట్టలు తాగొద్దని కచ్చితంగా జెబుతున్నా. బాకీలు చూస్తాగా వసూలు జెయ్యి. ఇదుగో, పంచెలూ, సీరెనూలు యెంకట్రామయ్య కొట్లోనె బేరంజెయ్యి. ఆఁ. సౌకలో అన్నాడని జెప్పు మా అయ్య. బాకీలు వదిలిపెట్టేవుగనక ఆటకాయితనానికిబోయి. పేర్లారిది పెద్ద పద్దు. జాగర్త. ఆరి...నీ పిల్లాడు దొంగలు దోలా. మా లావుచిక్కే వచ్చింటే నీతో. పెద్దోడా...నీ కన్ని సార్లు ... టావురా పై, బొడ్డో గట్టుకోమని.

పెద్దోడు యెంకట్రత్నం ... రహస్యంగా దాచుకొన్న చుట్టలచోటు తప్పించి, పక్కగా దోపుకొన్నాడు రూపాయిన్నర రొక్కం.

3

మంగళవారానికి తిరిగి రావాల్సిన వెంకట్రత్నం బుధవారం పొద్దుటికి గూడా పత్తా లేడు. ఆపొద్దుటి లంఖణాల బోటులో రేవులో దిగి మల్లుదొరతో పాటు సుబ్బావధాన్లుగారు వచ్చారు. అప్పటికప్పుడే పూజంతా పూర్తయింది అయిదు అధ్యాయాలు తప్ప కుండా. ఇక సుబ్బావధాన్లుగారు కథను గూడా ప్రారంభించారు. వ్రతంకథ అయిపోగానే కట్నాలు. మల్లుదొర అపవిత్రముగలో డొంకదారిదాకా ఎదురు బోయినాడు పెద్దోడు యెంకట్రత్నం దారి చూస్తూ.

రెండు ఘామములు దాటిం తర్వాత గాని వెంకట్రత్నం పొడిపడలేదు. ఊపిపటం పూరికే పూడి పడలేదు. బంగారయ్య జాతరతోయిచ్చిన కొత్త గుడ్డలతోపాటు ఒక పెద్ద అట్టల పెట్టెగూడా మోసుకు వచ్చాడు. అట్టల పెద్దపెట్టెలో ఏమి వచ్చిందీ—బ్రాహ్మడువెళ్ళి, ప్రసాదం పంచటం అయిన తర్వాత గాని—పెద్దాడు యెంకట్రత్నం బయట బెట్టలేదు. యెంకట్రత్నానికి చిన్నప్పట్నుంచీ నాయనంటే అంతభయం. అసలు పెద్దాడు సుబ్బారాయుడి షష్ఠి నాడు పుట్టాడు. పెద్దాడంటే దేవుడి సమానం ఆదెమ్మకు. అందుకని ఆదెమ్మకు అట్టల పెద్దపెట్టె తెరిచి చూపించినాడు వెంకటరత్నం.

ఆదెమ్మ ఒక్కక్షణం తనకళ్ళు తాను నమ్మలేదు. అట్టల పెద్దపెట్టెలో రేడియో వుంది, మిసమిస మెరిసిపోతున్న కొత్తరేడియో ఆదెమ్మకు మొదట్లో అర్థం కాలేదు. కాని తర్వాత గుర్తుకు తెచ్చుకొన్నది. ఖమ్మంమెట్టులోను విజయవాడలోను వీధుల నడిచే వారలకు శాంతి లేకుండా, లౌడ్‌స్పీకర్లతో హోటళ్ళ నుండి మోగే రేడియో యిదేనని గ్రహించింది. తన కొడుకు యింత ప్రయోజకుడని ఆదెమ్మ యిదివరకు తెలుసుకోలేదు. పెద్దోడు యెంకట్రత్నం అమ్మ పెట్టేవి రెండూ తప్పినవని పళ్ళికిలించాడు. అసలే యెంకట్రత్నంపైపళ్ళు కొద్దిగా ఎత్తు.

ఆ రాత్రిదాకా బంగారయ్యకు యీ సంగతి తెలియనే తెలియదు. చివరకు వంటగదిలోకి వచ్చి చూశాడు.

"అరే పెద్దాడా—వచ్చి నేళనుంచి వంటింట్లో అమ్మతో గుసగుసలాడతావుగాని తెచ్చిన పద్దులెక్క జెప్పమంటే అంత తప్పించుకు తిరిగావేరా. పోతే నీకాడ అయినకాలుండాలి. అడ్డించి జెప్పుతురా... అరి నీయిల్లు. -నీ లెస్స...యిదేందిరా...రేడియో... అది"

బంగారయ్య గుండెలు బాదుకున్నాడు.

"ఇక నెత్తిన చెంగేసుకొని అచ్చయం పాత్ర బట్టి పోదాం పదరా పెద్దోడా, దేశంమీద. మనం గూడా ఆ బైరాగాళ్ళలో గలవాల్సిందేలే. ఇంకేం వుందిలే మల్లుదొరా—కొంప గుండమైబోతే."

ఆదెమ్మ కొడుకును వెనకేసుకొచ్చింది.

"ఆడుమాత్రం యేం తెలివితక్కువ జేశాడంట. ఫుల్బులో గలిచే అప్పుకింద కట్టుకొచ్చాడు అంత మడిశివి నువ్వే బోయి వసూలు జేసుకోలేకపోయినా. అయ్యో—పీడా బోయిన పురుసుడే—ఒక్కగా నొక్క బిడ్డ. అడ్డె రంపాన రాస్తానంటావ్. అహా!"

* * * *

ఏ వేళ నొచ్చిందో యేమో రేడియో అచ్చిరాలేదు—బంగారయ్య వ్యాపారానికి. సాయంత్రాని కల్లా కోయదొరలంతా ఆకలి మరిచిపోయి, యెంకట్రత్నం తీగె వేళ్ళాడదీసిన చెట్టుకింద జేరుతారు. వెంకటరత్నం తిప్పలుబడి ముల్లుదిప్పి విజయవాడ కేంద్రం తెచ్చేసరికి గ్రామస్థుల కార్యక్రమమో, సినిమా పాటలో మోత మోగుతూ వచ్చేవి. కోయ దొరలు చప్పట్లుగొట్టి గమ్మున కూమంటారు. ఇక రాత్రి పదయితేనే కదిలేది.

బంగారయ్య "వ్యాపారం పడిపోయింది." అని అందరితో చెప్పుకొన్నాడు. ఆ మాటగూడా నిజం. వెంకట్రత్నం గుల్ల చింతకాయలు కొట్టించటం మరి రేడియోమీద పడ్డాడు. నెల దిరక్కముందే "బ్యాట్రీ" అంటూ రాజమండ్రి పోయొచ్చాడు

కాని పీడ అంతటితో ఆగలేదు. మన్యం తాసీల్దారు పూల్లో క్యాంపువేసి బంగారయ్య యింటి ముందు ఆకాశం తీగెలు చూశాడు.

"ఏం బంగారయ్యా, మాంచి జోరులోవుందే నీ వ్యాపారం. ఎంతకొన్నావేమిటి రేడియో?" అని యింటిముందు నిలిచి అడిగాడు.

"సిత్తం. మా పెద్దాడు యెంకట్రత్నాందండీ. సిత్తం, యాపారం పడిపోయిందండి."

"ఓహో! నీ కొడుకు మాంచి ఘటికుడన్న మాట. అయితే కొంచం లైసెన్సు కాగితం యిట్లా చూపించు."

బంగారయ్య తెల్ల మొగం వేశాడు.

జైలుకే. మధ్యలో మళ్ళీ మజిలీ వుండదు" అని తాసీల్దారన్నాడు.

బంగారయ్య పీకకు వచ్చింది. లైసెన్సు సంగతి యెంకట్రత్నం (పెద్దాడు) చెప్పలేదు. చివరకు కాళ్ళు గడ్డాలు పట్టుకోంగా, తాసీల్దారు పెద్దపోష్టు మాష్టరున్న పోలవరం బోయి, అక్కడ గాకుంటే రాజమండ్రి పోయి లైసెన్సు తెమ్మన్నాడు రేడియోకోసం. ఈమాటు పెద్దాడు యెంకట్రత్నంతో పాటు బంగారయ్య గూడా ప్రయాణమై వెళ్లాడు.

4

ఆకాశం కోపగించినట్లు వారం రోజులనుండీ కురుస్తున్న కుంభపోత వానలకు తెరిపిలేదు. కొత్త చీర కట్టుకుని అడవంతా పచ్చ సోయగంతో లజ్జతో తల వంచుకొని వుంది. కోయపాలెంనుంచి గోదావరి రేవుదాకా పరచుకొన్న మన్యపు డొంక బంగారయ్య మెదడువలె చిత్తడి చిత్తడి అయినది. దేవర చెట్లమీదుగా దూరాన్నుండి పాపికొండలు తెల్లమబ్బుల్లో నీలినీలిగా నిక్కి నిక్కి చూస్తున్నవి.

వానల్లోనే ఆదెమ్మకు చలి జ్వరం వచ్చింది. బంగారయ్యకు భయం వేసింది. హరిదాసు చెప్పిన వీరభోగ వసంతరాయులవారి ఆగమన చిహ్న ప్రళయమేమో యిది? మల్లుదొరను పిలిపించాడు. మల్లుదొర వచ్చి ఆకు పసరుతో ఆదెమ్మకు మందు యిచ్చాడు. బంగారయ్య పాత ముడుపులన్నీ పోగుజేసి ఆదెమ్మ తలగడకింద బెట్టాడు. ఆదెమ్మకుగూడా భయసందేహాలు వేసినవి. తనమెళ్ళో బైరాగి యిచ్చిన రాగి తాయెత్తుతీసి బంగారయ్య జబ్బకు కట్టింది. గల్లాపెట్టెలో మూలదాగివున్న జపవిభూదినిగురించి అతనికి జప్తి చేసింది.

బంగారయ్య తాయెత్తు కట్టుకొన్న మధ్యాహ్నమే వాన కొంచెం తెరిపి యిచ్చింది. అప్పటిదాకా రేడియోముల్లు దిప్పి "గర్ గర్ గుర్ గుర్" వింటున్న పెద్దాడు యెంకట్రత్నానికి బెజవాడ మళ్ళీ అందింది. అందటమే, పెద్దాడు ప్రాణంబోయినట్లుగా అరిచాడు.

"అయ్యా, ఓఅయ్యా! రాజమండ్రంతా కొట్టుకపోయిందట"

కొడుకు మాటలకు బంగారయ్య కొయ్యబారిపోయాడు.

"అరి యెర్రిపేరయ్యా, మళ్లీ బోయి యిన్రా. సింగారంగారిల్లు గూడా కొట్టుకపోయిందో వుందో"

పెద్దాడు గబగబా రేడియోదగ్గర కెళ్ళాడు. గల్లాపెట్టెలో లెక్కబెడ్తున్న చిల్లరంతా మూసి బంగారయ్యగూడా వణుకుతూ కొడుకు వెనకనే నిలబడాడు—పరుగునబోయి.

వార్తలు మరొక క్షణంలో ముగిసినవి. గోదావరి వరదలు యింకా పుష్కలంగానే వస్తున్నవి. గండ్లు పడుతునే వున్నవి.

బంగారయ్యకు మతి చలించి పెద్దాడుమీద ఉగ్రకోపం వచ్చింది.

"అరి నష్టకాలం వచ్చిందిరా—యిప్పుడు సింగారం కొంపగూడా బోతే ఏంగావాలిరా మన అప్పు? నామాట గమనం లేకపోయె తాడు తెగినాదెకి.—అప్పుడేయెల్లి గుమ్మంకాడ గూచొని యిస్తావా సస్తావా సింగారయ్యా? యియ్యకపోతే యింటిటితోనే సెల్లు నాపాణం అని పీకమీద కూసుంటె యాడికి బరిగెత్తేవాడ్రా? ఇప్పుడు నీతాత ఎవడు గడతాడ్రా?"

పెద్దాడు నిజానికి తెలివిగల ఘటమే. ప్రాణం మీదికి వచ్చేట్టుగావుంది యీ పరిస్థితి. వెంటనే నిజం చెబితేనేగాని పరువు దక్కదు

"ఇళ్లు కొట్టుకుపోయినై యని ఎవడో అంది. గోదావరమ్మ పొంగి పట్నంలోకి వరద లొచ్చినయ్యంటనే. అంతేలే."

* * * *

ఒక్క క్షణంలో కోయపాలెమంతా బంగారయ్య కొట్టుముందే నిలిచివున్నది. పోలుమల్లును దేవర చెట్టెక్కించి డొంకమీదుగా చూడమని మల్లుదొర ఆదేశిస్తున్నాడు.

వరద వచ్చింది. వరద వచ్చింది. గోదావరమ్మ పరవళ్లు తొక్కి పొంగింది.

ఆ సాయంత్రానికి దిగువలో వరదలకు మునిగిన కోయగూడాల్లోని నిర్భాగ్యులందరూ పాలెం చేరటం ప్రారంభించారు. నెత్తిమీద గంపల్లో యిల్లంతా సర్దుకొని మగవాళ్లు, పిల్లల్ని వీపులకు గట్టుకొని ఆడవాళ్లూ, బురదలో కావిళ్లు మోస్తూ కోయ యువకులూ, అడవిలో కొత్త లోకం యీనినట్లుగా, వారం రోజుల వానలకు ప్రతి పచ్చ చెట్టు మానవు

పైన్యాగా ఊరంతా కొత్త కాంతి వెలుగుతో నిండి పోయింది. ఆ రాత్రి అంతటి ప్రాణాలూ అరచేత పెట్టుకొని ప్రతిఫలించి కూర్చున్నవి.

పల్లెగొప్ప పెద్ద జల్లుగా కోయదొరల్ని చూర్చాను ఒప్పటి వచ్చాను. అడివి తడి బొబ్బ చినుకుల్లోనే దివిటీలు కొంగడాలూ కట్టించారు. గోదావరకు దిక్కుగా జట్లను కాపలా పెట్టారు. దివిటీలు ఆరిపోతూ ఉంటే, కోయపాలెం గూడా గోదావరి బలిగోరినట్టే. దివిటీలు వెలిగినంత సేపూ సంతోషంగా అరిచేలా పలుకుతాయి. ఆ రాత్రి అడివిలో చీమచిటుక్కుమనలేదు. మనుషులు ఉచ్ఛ్వాస నిశ్వాసాలు మరిచిపోయి దివిటీలమీద దృష్టినిల్పి ఆ రాత్రంతా జాగరం చేశారు. ఆడంగులు వీపుకు కట్టిన పిల్లల్ని దింపకనే కునికిపాట్లు పడ్డారు.

ఉదయానికి దివిటీలవాళ్ళు తిరిగి వచ్చారు. వరదలు తీస్తున్నవి. నీళ్లు నిలిచివున్నా, వుప్పెనగా ముందుకు సాగటంలేదు. కోయదొరలు చిరకాలాల నుండి సంతోషం పొందినప్పుడు, మానవుడిని ప్రకృతి రక్షించినప్పుడు తృణంలో, అప్రయత్నంగా పొంగి పరవశుల్లై ఒక్క ఆదినృత్యం చేశారు. బాలహరిదాసు మాట బూటకమయిందని బంగారయ్యా సంతోషించాడు. వానలు సాగకముందే బంగారయ్యా సరుకుల పడవ వచ్చింది. అందువల్లనుకొణం సంక్రాంతి నాటిధాన్యపుపురి గా వుంది.

బంగారయ్యకు తిండి తింటానికిగూడా తీరిక చిక్కటం లేదు. ఊరిమీద పదివూళ్ళవాళ్ళు వచ్చిపడ్డారు. కోయలు కడుపు నింపుకొంటున్నది ఎదురుబియ్యం గంజయినా ఉప్పక్కర్లేం దెవరికి? కోయయినా, కలెక్టరయినా వుప్పులేనిదె పూట గడవదు.

బంగారయ్య పెద్దాణ్ణి పిలిచి కేక వేశాడు.

“రేడియో రేడియో అని రేడియై పోతా వేరా నాపసన్నాసీ. ఎప్పటికైనా తిండిపెట్టేది తరాజే ననుకో దొంగరినాగమ్మా. బేరం నేర్చుగోరా అంటే బింకం పోతావ్? అదనుబట్టి పదును బేరంరా పప్పు చుద్దకొనా...అంతాడి కొపేసి, లోనికెళ్ళి వుప్పు బస్తా లెన్నో లెక్కెట్టొచ్చి జెప్పు.”

యెంకట్రత్తం లోపల్నించే కేకేసినాడు.

“నాలుగేనే అయ్యా.”

“అరి నీగొంతుగొయ్యా. అరి నీపీక యములాడు నొక్క. ఏం పోగాలం వచ్చిందిరా పెద్దాడా! బేరమనుకొన్నావా, అల్లాటప్పా అనుకొన్నావా పెద్దాడా?”

మరొక్క క్షణంలో కోయపాలెంలో ఉప్పు ధర హఠాత్తుగా లేచింది.

5

రేడియో వచ్చింతర్వాత బంగారయ్యకు ఒక ఆత్మతృప్తి వచ్చింది. సాయంత్రం సాయంత్రం దేశంలో పప్పులు, నూనెలూ, మిర్చికి, పసుపుకూ తాజామార్కెట్టు ధరలు తెలుస్తాంటవి. బంగారయ్యా తన ధరలన్నీ మనసులో గుణించుకొని పెద్ద మార్కెట్టు ధరలతో పోల్చుకుంటాడు. ఇదివరలో వ్యాపారం జేసేవాళ్లు యింత తెలివితక్కువ వాళ్ళని అతనికి గట్టి నమ్మకం కలగలేదు. ధరలు హెచ్చటం చేతుల్లో బెట్టుకొని యింకా చచ్చు ధరలకు కట్టుబడి, పైపెచ్చు రేడియోల్లోగూడా చెప్పుకొనేవాళ్లు తెలివిలేనివాళ్లు గాక మరేమిటి?

ఏమయితేనేం కానీక, అర్ధణాకు వుప్పుదర్శనం దుర్లభమైంది. అణాకు చారెడిచ్చినా యిచ్చినట్టే— కోయపాలెంలో. ఇక పప్పు కొత్త పెళ్లికూతురై కూచున్నది. మిర్చి దేవుడి వరమైంది. అడివిలో దొరికే గుల్లచింత తప్పితే మిగతా దినుసులన్నీ మింటి కెక్కిపోయినవి.

మల్లుదొరగ్గూడా చివరకు వుప్పు దొరకలేదు.

“ఏం శెట్టిదొరా, ఉప్పు బొత్తిగా అన్యాయమయిపోయింది” అని అడిగాడు.

“నువ్వు జూస్తానేవుంటివిగదా మల్లుదొరా. పడవలో ఏసుకొచ్చిందే అరబస్తా. దానిమీద వరదలొస్తాయని ఆ చచ్చినాళ్ళకు దెలుసో యేమో, బంగారం దూచినట్టు గొలిచి బుడ్డోణ్ణి అన్యాయం జేసినారు రాజమండ్రిలో. ఎందుకైనా మంచిదని మా పెద్దోడు యింటివాడకానికి నాలుగుచిప్పలు తెల్లుప్పుదెచ్చి నాడే. కావాలంటే నీకు గాదంటామా మల్లుదొరా, పొద్దునాలలేస్తే మొగాలు మొగాలు జూసుకుంటం? పిల్లొచ్చి అడిగినాక మల్లీ బేడ్డబ్బులికి కూస్తంతే వచ్చిందని అంటార్లే అని వుప్పులేదమ్మా అని తాతకు జెప్పమన్నా. అంతేలే. గావాలంటే బేసుప్పుపొట్లాం గట్టియ్యరా పెద్దోడా” అని బంగారయ్యా గల్లాపెట్టె ముందునుంచి లేచి లోపలికిపోయి, పెద్దాడు యెంకట్రత్తం వేళ్ళమీద ఒక్కదెబ్బేసి ఉప్పురాల్పించి,

చిన్నపొట్లాం బయటికి బంపి వేళ్ళతో సైగలసంజ్ఞ చేశాడు.

మల్లుదొరన్నాడు. "రాసుగో తెల్సిందా. పాత పొగుకింద రాయించు."

"అట్లాగలే. నిరాకంటూనా. సైగచేసిని మా పెద్దోడు సైగలడిగింకుతే"

సాయంత్రం గాకముందే బంగారయ్య ముందు కొట్టుకట్టేశాడు. చేరం జోరుగా సాగటంజూసి ఆరోజు నుంచి ఆడెమ్మగూడా లేచి తిరిగి బంగారయ్య చెయ్యికింద నిలిచింది. ఆడెమ్మ ఖాళీ చేసిన మందంలో బంగారయ్య పసుకొని "బలిష్టోరం అని జెప్పరా పెద్దోడా—" అన్నాడు. ఆడెమ్మ, పెద్దాడు రెంక ప్రత్తిం వెనకనుండి బంగారయ్య జెప్పిన ధరలు పలికి తేనే వుప్పమ్ముతున్నారు. పాతధరలకు ఉప్పలేదు. అసలు లేదు, నల్లవుప్పగాని తెల్లవుప్పగాని. బంగారయ్య ముసుగువన్ని యింకా నెలదాకా పడవలు నడవకపోతే బాగుంటుందని కళ్ళు మూసుకొన్నాడు.

* * * *

బాహ్యప్రపంచంతో సంబంధాలు తెగిపోయిన కోయపాలెం ముసుగులో నిద్రిస్తున్న మానవుడివలె గోచరించింది. ముసుగులో మనిషికి ఏ స్వప్న సందర్శన మవుతున్నదో ఎవరికీ తెలియదు. అన్ని దృక్కోణాలకు చైతన్య రహితంగా కన్పిస్తున్న కోయపాలెం గూడా ఏ అంతర్వాహినులవల్ల కదలింపబడుతున్నదో బాహ్యదృష్టితో తెలుసుకొనటం అసంభవం. స్వప్న దశలోని మానవుడిని స్వప్నదశ హఠాత్తుగా మేల్కొలిపినట్లే తరతరాలనుండి చేతి మూలలో, అంగుళం అంగుళములోనూ పొంచిచూచే మృత్యువుతో పోరాటం సల్పుతూ శాంతియుతంగా జీవయాత్ర గడుపుతూన్న కోయపాలాన్ని గూడా ప్రస్తుత నిస్సహాయ వాతావరణంనుండి రెండు జ్ఞాన చక్షువులు మేలుకొలుపు పాటను వినమని నిర్దేశించినాయ్. ఈ జ్ఞానచక్షువులు గోదావరి పాలబడకుండా నిర్వాసులుగా వచ్చిన యిద్దరు యువకులు బాలదొర, గంగుదొర.

బాలదొర, గంగుదొర అన్నదమ్ములు. ఆటవిక జాతుల్లో యుగయుగాలుగా నెలకొన్న వీరోచిత సాంప్రదాయాలకు వాళ్ల కుటుంబం పెట్టింది పేరు. ప్రతితరంలోనూ స్వాతంత్ర్యరక్షణార్థం కత్తిచేపట్టి బాణం సంధించిన కుటుంబరక్తం వాళ్ళనాళ్లల్లో ప్రవహిస్తూవుంది. మహావీరుడు అల్లూరి సీతారామరాజు మన్యం పితూరీలో బ్రిటిష్ సామ్రాజ్యవాద సేనలను ముప్పుబెట్టిన కోయసైన్యంలో వాళ్ల తాత వీరోచిత మరణం పొందాడు. అతని నాన్న కుటుంబం భద్రాచలం దాటి నైజాంలోకి వలసపోయింది. బాలదొర, గంగుదొర పసివాళ్ళుగా పట్టుకపోతున్నప్పుడు తల్లిని అవమానించబోయిన ముస్లింజాగీర్దారు గుండాలతో పోట్లాడుతూ తండ్రిగూడా దుర్మరణం పాలయినాడు. అయితే నలుగురు గురక కోడీలను మట్టుబెట్టి గాని అతను భూమికొరగలేదు. అతర వాతలు వంతే వచ్చింది. ఏ స్వాతంత్ర్యసంగ్రామమూ తనకు తానై అది శిలాశాశ్వతమై, సంపూర్ణమై పరిపూర్ణతపొంది చరిత్రపుటలలో మాత్రమే నిద్రించలేదు. తంత్రాలు జయించినామనుకొన్న స్వాతంత్ర్యం చిగుళ్లు తిరిగి [illegible] మోడ్చి నిలబెట్టుకోవాలి. చిగుళ్లపోరాటాన్ని తరతరంవాళ్ళు కొనసాగించకపోతే, దానిసత్వం, తాడన, పీడన కొత్తరూపంలో కొత్తనిరంకుశుల ద్వారా, కొత్త యుద్ధోన్మాదులద్వారా, కొత్త మత దురహంకారులద్వారా వచ్చి వాకిలిముందు నిలుస్తాయి. స్వేచ్ఛావృక్షానికి తరతరములోనూ నిరంకుశులదో, యుద్ధరాక్షసులదో రక్తం ఎరువుగా కావాలి. మొగ్గతొడిగి, పూలుబూసి, పిందెవేసి, కాయకాచి, పండునిచ్చే ఆ వృక్షాని కదే నీరు.

బాలదొర, గంగుదొర తండ్రి తరవాత పిలుపునందుకొన్నారు — మాతృదేశపు ఆర్తనాదంతో. నైజాంలో యిత్తేహాద్ ముస్లిమీన్ నరహంతకులు, రజాకారు పచ్చిరక్తంతాగే గుండాలు కోయగూడేల మీదపడి, తెలుగుకోయ వనితలను చెరిచి, పురుషుల్ని చంపి, హిందువన్నవాడి ఆస్తినంత దోచుకొని లోకానికి పీడబెట్టినప్పుడు ఈ చదువురాని అడవి కోయలు తిరిగి బాణాలు లంకించుకొన్నారు. అడవిలో మెకాల్ని చంపేబాణాలు వాళ్ళ ఈటెలు, బాణాలు నిరంకుశ మత దురహంకారులను వెతికి చంపినవి. ఆ బాలదొర గంగుదొర తిరిగి వరదలో ప్రాణాలు దక్కించుకొని ఆశ్చర్యకరంగా చుట్టూ నీళ్ళలో లంకగా తేలుతున్న కోయపాలెం చేరుకున్నారు.

బంగారయ్య కొట్టుముందు జనంమూగి తిరిగి పోతున్నారు. ఆ జనంలో మొదటిరోజునే బాలదొరకు వుప్పుదొరకలేదు. తరవాత గంగుదొర వెనకగా వెళ్ళితే ఆడెమ్మ తేడకు చారెడు వుప్పుపొట్లాం

గట్టి యిచ్చింది. గంగు బుజంపట వుప్పుకోసం వేచి వున్నప్పుడు, పెద్దాడు వెంకట్రత్నం, బంగారయ్యా సిడిమోలో మార్కెట్కి సరుకు నింపుతున్నారు. ఉప్పు తీసుకొని యావలకు వచ్చి గంగు పాలగోరకు వెళ్ళు విరానుంచి బంగారయ్య యింటిదాకా ప్రోగు పన్న తీగల్ని చూపించాడు. ఆ తరవాత చేతిలో వుప్పును పైకెత్తి చూపాడు.

ఆ యిద్దరూ అక్కడే నుంచున్నారు. వచ్చిన కోయాల కండరమూ పైన తీగెలూ, చేతిలో వుప్పు చూపించసాగాడు. చీకటిబడ్డదాకా అదే పని. మల్లు దొరవచ్చి "ఏందిరా, భద్రాచెలం బాలా?" అని వాళ్ళ దగ్గర నిలిచాడు. బాలు పైన తీగెలు చూపాడు. గంగుగోర చేతిలో వుప్పుపొట్లం చూపినాడు. మల్లు దొర కళ్ళు ఒక్కసారి మెరిసినవి.

*   *   *   *

అర్ధరాత్రి యింట్లో చప్పుడుకు బంగారయ్యకు మెలకువ వచ్చింది. దీపం పెద్దదిచేసి లేచి చూచాడు. పెద్దాడు, వెంకట్రత్నం నిద్రబోతున్నాడు. ఆడెమ్మ చిన్నగురకలో మార్పేమీలేదు. బంగారయ్య దీపాన్ని పైకెత్తి చూచాడు. ఎదురుగా నలుగురు ముసుగు మనుషులున్నారు. వాళ్లకు ముఖాలనుండి కాళ్లదాకా ముసుగే వున్నది. బంగారయ్య కాళ్ళు గజగజ వణికినవి. చెయ్యి చలిజ్వరంనాడులాగా కదలిపోయి దీపం జారవిడ్చబోయ్యాడు. ఒక ముసుగు ముందుకొచ్చి అతని చేతిలో దీపం తీసుకొన్నది. బంగారయ్యకు నోరు పెగిలిరాలేదు. ఆ ముసుగువంక చూడలేక ప్రాణభయంతో తలవంచుకొన్నాడు. పారిపోదామన్నా పాదాలు కదలవు. బంగారయ్య తలవంచుకొన్నప్పుడు నాలుగు ముసుగు పాదాలు కనబడ్డవి. ఆ పాదాలు మల్లుదొర పాదాలకువలె ముద్దగావున్నాయ్. ముసుగు కదలలేదు. లాంతరు తగ్గించి అతనిముందే పోగుకు నించొన్నది.

మిగతా మూడు ముసుగులూ కదలినవి. ఆ కదలికలో కొంచెంకూడా తేడా లేదు. భయం అసలే కానరాదు. ఒక ముసుగు పెద్దాడు వెంకటరత్నాన్ని దాటి రేడియో వున్న కావిడి పెట్టెదాకా నడిచి, రేడియో నందుకుని మళ్లీ పెద్దాడిమీదుగానే యింకో ముసుగుకు అందించి. ఆ ముసుగు మరొక ముసుగుకు. చివరకది దీపం పట్టుకొన్న ముసుగువద్దకొచ్చింది. బంగారయ్య కూలబడి చూచాడు. తనను వాసన చూపిమన్నట్లు ముసుగు వంగి పెద్దాడి "రేడియోను" అతని ముక్కుకు దగ్గరగా తెచ్చినది. మరుక్షణంలో నాలుగు ముసుగులూ మాయమైపోయినవి— రేడియోతో సహా.

—

మర్నాడు మల్లుదొర వెళ్ళినప్పుడు ఆడెమ్మ గుమ్మంలో పెట్టెముందు వున్నది.

"చలిజ్వరం వచ్చిందిగా" అన్నది.

"అఁ! యేంలేదులే. శెట్టిగోర రేవులోకి పడవ లెప్పుడో తెస్తామ్యా లేడియోమీద అడిగి చెపుతనన్నాడే అని మల్లుదొర అన్నాడు. "మరి పడవలో తెస్తే గద వుప్పుబస్తాలు"

మల్లుదొర కదలిపోతుంటే బంగారయ్య లేచొచ్చాడు. "ఉప్పుగెందే మల్లుదొరా! మా పెద్దోడు మూడుబస్తాలు పప్పుకింద గట్టాడు. తీచికెళ్ళు. తీకెళ్ళు. పాతవరేలే!"

స్వాతంత్ర్యము - సాంఘిక క్షేమము

శ్రీ పోరనంకి జగన్నాథరావు

స్వాతంత్ర్యవిచారణలో సంక్రమించే పదార్థాలలో సంఘము అనే పదార్థానికి అసందిగ్ధ నిర్వచనము లేనందున సంఘక్షేమము అనే దానివిషయమై భిన్నమతాలకు అవకాశము ఎక్కువైనది. సంఘము అంటూ ఒక సిద్ధ వస్తువు లేకపోవడము ఇందుకు ముఖ్యకారణము. వ్యక్తుల సమూహానికే సంఘము అనే వ్యవహారము శాస్త్రీయము కాదు. మానవజాతి సంతతిని ఒక సంఘముగా భావించిగాని లేక అల్పవ్యాప్తిగల నాటక సంఘము, వర్తకసంఘము మొదలైన వ్యవహారములోని పదార్థముగాగాని సంఘక్షేమము అనే దానికి కుదరదు. సంఘక్షేమార్థములోని సంఘము అనే పదాన్ని ప్రత్యేకదేశముతోగాని లేదా ప్ర మంతటతోగాని సమాన వ్యాప్తిగలదానిగా భావించవచ్చును. అలాగని దేశ ప్రపంచాల విస్తృతిరీగాక, అందలి ప్రజాసామాన్యాన్ని గ్రహించవలసి వస్తుంది. సాధారణముగా మాత్రము ప్రత్యేక ప్రత్యేక దేశాలనే గ్రహిస్తూ ఆయా దేశాల ప్రజాసామాన్యముతో సమాన వ్యాప్తికలదానిగానే భావిస్తున్నారు. దేశమందున్న ప్రజను ఏకవస్తువుగా గ్రహించే పదము జనత అనేది; దాని విధానానికి సంఘరచన అనేది నిర్వచనము. ఆ విధానాలలో ప్రప్రధానమైనది దేశపరిపాలన సంస్థ. ఈ సంబంధాన్ని అపేక్షించి కొందరు విమర్శకులు పరిపాలన విధానానికిన్ని సంఘమన్నదానికిన్ని తాదాత్మ్యాన్ని నిరూపిస్తున్నారు.

ఈ తాదాత్మ్యాన్ని ఆమోదించిన రాజకీయ తత్వశాస్త్ర పండితులు ఈ పరిపాలన సంస్థను సంఘ ప్రతినిధి అని వర్ణించి సంఘానికి వ్యక్తిపై గల అధికారమంతా పరిపాలన సంస్థకు సంక్రమించినదని ప్రతిపాదిస్తారు. సంఘానికి వ్యక్తిపై ఉన్నదన్న సర్వవిధ నిరంకుశాధికారాన్ని పరిపాలన వినియోగించేటప్పుడు, వ్యక్తికి ధిక్కరించే హక్కు ఏమాత్రమూ లేదని వారి నిర్ణయము. ఈ అభిప్రాయాన్ని దృఢపరుస్తూ ప్రాచీనులైన ప్లేటో మొదలైనవారు, ఆధునికులైన స్పెన్సరు మొదలైనవారు ఒక ఉపమానాన్ని ఆధారముగా చేసుకొని తర్కించారు. పరిపాలన సంస్థను శరీరముతో పరిపోల్చి, శరీరము వలెనే పరిపాలనసంస్థ కూడా ఏకవ్యక్తిగలది అనిన్ని ప్రాణివంటిది అనిన్ని వారు తర్కించారు. ప్రాణికి అంగములవంటివారు వ్యక్తులు, వ్యక్తుల సమూహాలు, వ్యక్తుల కూడికలున్నూ. శరీరములోని అంగాలకు ఎట్టి ప్రత్యేకత లేదో, అలాగే వ్యక్తులకు ప్రత్యేకత లేదు. అంగాలవ్యాపారాలన్ని ప్రత్యేకములైనట్లు ఎంత కనబడినా, అవన్ని అంగియైన శరీరాన్ని పోషించి నిలబెట్టడానికే ఉపయోగించేట్లు, వ్యక్తులంగనూ పరిపాలనను నడిపించే అంగాలుగాని మరి వేరువిధమైన ప్రత్యేక ప్రయోజనము కలవారు కారు. పరిపాలన సాధ్యము, వ్యక్తులు సాధనాలు. సంఘము అంగి కాబట్టి దాని అంగాలు దానికొరకే ఏర్పడి ఉంటవి. సంఘమే అంతా. వ్యక్తిత్వము అంటూ ఏదీ లేదు. ఏ అంగమునైనా శరీరారోగ్యముకొరకు శస్త్రవైద్యుడు ఎలా ఛేదించునో, అలా సంఘముకొరకు ఏ వ్యక్తినైనా నిర్మూలించవచ్చును. నిర్ణీత వ్యాపారాన్ని అంగాలు నెరవేర్చునట్లు వ్యక్తులుకూడా ఏవ్యాపారము ఎవరికి నిర్ణయింపబడునో దానిని నిరపేక్షగా నెరవేర్చవలెను. శంక, ప్రశ్న, సమాధానము, చర్చ, ఏదీ ఏమాత్రమూ వలనుపడదు.

మరియొకతర్కాన్ని ఉపయోగించి హెగెలు పండితుడు, ఆధ్యాత్మిక తత్వ విచారణలో ఉద్దండుడని పరిగణింపబడిన విచక్షణుడు, ఈ సారాంశాన్నే సాధించాడు. వ్యక్తి జనతా ప్రతిబింబము, వ్యక్తియొక్క పరిపూర్ణత జనతావిర్భావాన్ని పొందడము. దానిని సాధించడానికి మార్గము జనతదాల్చే రూపముతో వ్యక్తి ఐక్యము పొందడము. అనగా జనతాక్షేమము వ్యక్తి పురుషార్థము. జనతయొక్క రూపము పరిపాలనసంస్థగా నిష్పన్నమగును. జనతఅన్నా పరిపాలనసంస్థఅన్నా దేశముఅన్నా సంఘముఅన్నా ఒక్కటే. వీటి ప్రతిఫలమే వ్యక్తి కావడమువలన వీటికొరకు వ్యక్తి పాటుపడడమే వాని ముఖ్యధర్మము. ఈ ఏకతాతర్కాన్ని హెగెలు పండితుడు తనకు ప్రధానమైన ఆధ్యాత్మిక తత్వవిచారణలో ఉపపాదించాడు. అతనికి రాజకీయ - ఆర్థిక - శాస్త్ర విచారణ

ప్రా[illegible] కాదు. అందుచేత ఈ ఏకత్వా [illegible] ఆధ్యాత్మికపరంగానే గ్రహించవలసినదే అయినా, ఈ [illegible] చెప్పవలసిన సంఘ [illegible] తను వాదాలకు నిజముగా [illegible]. [illegible] తరింపచేయడానికా [illegible] సమతావాదం[illegible] అని పేరుబడిన మార్క్స [illegible] అనే [illegible] ఆధ్యాత్మికము అనేదానిని [illegible] గా [illegible], కేవలము [illegible] వాస్తవమని [illegible], ఈ వాగలు [illegible] నిక [illegible] నవ్వుచెప్పారు. ఇతను [illegible] వ్యక్తికి ఇష్టానిష్టములు [illegible]. [illegible], [illegible], పరిపాలన [illegible] వస్తున్నాయి. [illegible] క్షేమము అన్న [illegible]. [illegible] ఒక ప్రత్యేక సంకల్పము కల [illegible], అది ప్రజాభిప్రాయములోనే వ్యక్తము కాగల దనిన్నీ, అది నిలిచియున్నప్పుడే వ్యక్తి జీవించిడానికి అవకాశము ఉంటుందనిన్నీ, అందుచేత దానికి సరి పెట్టుకొని గలిగినవాడే సంఘములో అనగా దేశ ములో ఉండడానికి అర్హుడనిన్నీ ఆ మతవాదానికి బీజతర్కము. మానవుని స్వరూపము కేవలము ఆర్థి కము; ఆధ్యాత్మికము అన్నది మిథ్య. జీవనానికి ఆవ శ్యక మైనవి కూడు గుడ్డ ఇల్లు గాని ఆధ్యాత్మిక సర్గోప దేశాలు కావు. ఈ అలంబనాన్ని సామాన్య ప్రజ లముందు నిలబెట్టి, దేశపరిపాలన ప్రాముఖ్యాన్ని వ్యక్తిత్వ నిరసనాన్ని అతడు సంపాదించగలిగినాడు.

ఈ మతాన్ని స్థాపింప యత్నిస్తూ చేసిన తర్కము మరొకటికలదు. వ్యక్తికి వ్యక్తిత్వము చెప్పి నట్లు సంఘానికి సాంఘికత్వము స్థాపించడము ఆ విమ ర్శకుల ఆశయము. ఒకటి ఒకటి ఒకటి ఇట్లు వెయ్యి వరకు కలిపినట్లు ఒక వ్యక్తి ఒక వ్యక్తి అని వెయ్యి మంది కలిసి పని చేస్తే, వచ్చే ఫలము కేవలమూ కల పడమువలన వచ్చినదే కాదు. పదిమంది కలిసినప్పుడు పదివ్యక్తుల శక్తులు కలిసి ఒక శక్తిగా పనిచేస్తే, ఆ కల సిన శక్తి పదిశక్తుల కూటపుశక్తికంటె వేరైన విశే షము ఉంటుంది. నూరుమంది కలిసి వ్యవహరించే టప్పుడు ఆ నూరుగురు శక్తి పదిమంది శక్తికి పదింతలే కాకుండా ఎక్కువ శక్తికలది అవుతుంది. ఒక వ్యక్తి శక్తికి "వ్య" గురుతు అంటే, పదిమంది కలిసినప్పుడు అయ్యే శక్తి 10 వ్య + క శక్తి అవుతుంది. క అనేది కలియకవలన సంక్రమించే విశేషశక్తి. నూరుమంది అయితే 100 వ్య + 10 క + x అవుతుంది. ఆలాగు క్రమశః ఎక్కువ విశేషము సంక్రమిస్తూ ఉంటుంది.

ఆ ఎక్కువ కావడములో క్రొత్త క్రొత్త గుణాలు కూడా ఆవిష్కరిస్తవి. వ్యక్తుల కలయికకు ఒక ప్రత్యేకత ఉన్నందున, దానిని కేవలము సమూహముగా భావింపరాదు. రాళ్ళ సము దాయమువంటి సముదాయముకాదు వ్యక్తులకలయిక. అందుచేత సంఘము అనే వ్యక్తుల కూడికలో ఒక విశేషము భావరూపంగా ప్రాదుర్భవించి, ఆ కల యికకు ఒకభిన్నమైన విశేషమును ప్రసాదిస్తుంది. ఇదే సాంఘికత్వము. ఇది కేవల వ్యక్తిత్వానికి భిన్నమైన పదార్థము. కాబట్టి వ్యక్తివలెనే సంఘమును ఒక పదార్థముగా భావించాలని వారి వాదము.

సంఘక్షేమము అనేదికూడా ప్రత్యేక పదార్థ ముగా భావించవచ్చునని ఈ తర్కముల ఈ మతముల సారాంశము. కాని ఇది చెప్పినంత నిర్వివాదమైన అంశము కాదు. మీదను సూచించిన అన్నిటిలోను సారము వ్యక్తిని వ్యక్తిత్వాన్ని నిరసించడము. ఎన్ని తర్కాలుచేసినా వ్యక్తి గోచరమైనట్లు సంఘము ఒక ప్రత్యేక వస్తువుగా విశదపడదు. సంఘక్షేమము అనేదానిని ఇట్టి సంఘమునుండి ఊహించి కల్పిస్తే నిర్వచనములో చాలా అపవాదాలు బయలుదేరుతవి. సంఘములోని వ్యక్తుల ప్రత్యేకక్షేమానికి సంఘ క్షేమానికి సంబంధము ఎట్టిది అనే ప్రశ్న పుట్టుతుంది. వ్యక్తుల ప్రత్యేక క్షేమాల కూడికా? ప్రత్యేక వస్తు సద్భావము లేనిదానికి క్షేమము అంటే ఎట్టిది? క్షేమము భావనకాదుగదా. క్షేమాలకు కూడిక ఉండదు గదా. కూటానికి వచ్చే వస్తువులు కావు క్షేమాలు. వ్యక్తులక్షేమాలు అన్నవి పరస్పరము విరోధించనివి కావు. ఈ అనౌచిత్యాన్ని దాటడానికి సంఘములోని ఎక్కుమంది క్షేమము సంఘ క్షేమము అని అందా మన్నా తర్కము కుదరదు. ఆ ఎక్కువమందిమాత్రము పరస్పర భేదాలు లేనివారా? ఆ. ఎక్కువమందికైనా ఒకే క్షేమము ఉండదు.

ఇట్లు తర్కబలముద్వారా సంఘక్షేమపద నిర్వ చనము కుదరకుండా విమర్శించగలిగినా, అనుభవ ములోమాత్రము ప్రజాభిప్రాయము అన్నట్లు సంఘ క్షేమము అన్నది ఒక పదార్థముగా విచక్షణుల బుద్ధిలో స్ఫురిస్తూ ఉంటున్నది. వ్యక్తి వేరుగను సంఘము వేరుగను స్ఫురణ కలదు. ఇందుకు కారణము సంఘత్వము వాస్తవమైనది కాబట్టి. సంఘమునుండి సంఘత్వము సంక్రమించలేదు అన్ని భావదార్ఢ్యాలలో

వలెనే; సంఘత్వమునుండికల్పింపబడినది సంఘము. ఈ సంఘత్వము మానవపరిణామములో సంక్రమించిన గుణము. కాని క్రమశః దీనిరూపాలు అయినవికొన్ని - దేశము, జనత మొదలైనవి. మానవచరిత్రలో అత్యధిక ప్రాముఖ్యానికి రావడమువల్ల, ఈ సమస్య క్లిష్టపడి నది. జనతవంటిది దేశము కాకపోవడమువలన, దేశము ఒక ప్రత్యేక పదార్థముగా గోచరము కావడమువలన వ్యక్తి సంఘ సమస్యరూపము దాల్చినది. దేశాలు యుద్ధాలలో ప్రవేశించినకొలదీ వ్యక్తి దేశానికి వశము కావడము ప్రసక్తమైనది. ఇట్టి పరిస్థితులలో దేశక్షేమము, దానినుండి సంఘక్షేమము అనేది ప్రత్యేకత వహించింది. వ్యక్తిక్షేమానికి సంఘ క్షేమానికి వైరుధ్యము అన్నట్లు నిష్పన్నమైనది. అట్టి వైరుధ్యము కలదన్న భావనవలన దేనికి ఏది లొంగవ లెను అనే సమస్య, ఆ సమస్య పరిష్కారముకొరకు భిన్నమతాలు వ్యాపించినవి.

వ్యక్తి వేరు సంఘము వేరు అనే భావము ఈ వైరుధ్యవాదానికి బీజము. వ్యక్తులు అనేకులు, సంఘము అన్నది ఒకటి. వ్యక్తుల కోరికలు అనేక రీతులగా రూపించగానే, ఎటుచూచినా భేదమే గాని ఐకమత్యము లేనందున, సంఘక్షేమము అన్నదానికి భంగము తటస్థించినట్లు కనబడుతుండెను. సంఘరూప మైన పరిపాలనసంస్థ వ్యక్తులకు అతీతమై ఈశ్వరుని వలెనే అమోఘమై, వివాదాలకు అవకాశ మివ్వని అధికారబలము కలది కావలసివచ్చింది. వ్యక్తులను లొంగదీసి దేశములో శాంతి, దేశానికి విజయాదిబల ములు కల్పించే బాధ్యతి వాక్కులు ఆ సంస్థకు సంక్ర మించినవి. క్రమంగా ప్రభుత్వాధికారము వ్యక్తులకు కూడా ఉపచరించవలెను అనే న్యాయ్యముకంటె సంఘక్షేమముకొరకే అనే దృష్టి ప్రబలివర్తించడము తటస్థించింది. వ్యక్తులకు నోరుఉంది, వారి క్షేమాదుల కొరకు వారు ఘోషించగలరు. సంఘమనేది ఏదీ ఘోష పెట్టడానికి లేదు; కాబట్టి పరిపాలనసంస్థ దృష్టిలో సంఘస్థైర్యము అనే ఘోష విజృంభిస్తూ ఉంటుంది. ఈ దృష్టిలో ఒక దురభిప్రాయము సంక్రమించింది. వ్యక్తులు ఏకీభవించరు కాబట్టి వ్యక్తులకు స్వాతంత్ర్యమంటే పరిపాలనసంస్థ నడవదు అనేది ఆ దురభిప్రాయము. సాంఘిక ప్రయోజనాలను దేశమంతా కలిసి సాధించ వలెను కాబట్టి, సంఘరూపమైన పరిపాలన సంస్థ ఆ ప్రయోజనాలకు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవా లనేది ఆ దురభిప్రాయము.

సంఘము స్థిరముగాను క్షేమంగాను ఉండ డానికి నియమాలు ఆవశ్యకములు. ఆ నియమాలను అనుసరిస్తూ వ్యక్తులు ప్రవర్తిస్తున్నంతవరకే సంఘము చక్కగా నడువగలదు. అలాగు నడిచినంతవరకే వ్యక్తులస్థానముకూడా శాంతిగాను స్థిరముగాను క్షేమంగాను ఉంటుంది. అట్టి పరిస్థితులకు ఏదో భంగ మైనా వాటిల్లినప్పుడు సంఘవిరోధులైన వ్యక్తిని వ్యక్తిసమూహాలను సంఘమునడుపుటకొరకు వ్యక్తిస్వా తంత్ర్యముకొరకు శిక్షనపరముకొను అవసరము కలుగును. ఈ ఫలము సంపాదించుటకొరకు, సంఘనియమాల అను సరణకొరకు పరిపాలనసంస్థ నిర్బంధాన్ని ఉపయో గించవచ్చును. సహనము విడిచి దండనమును పాలింగ వచ్చును. పరిపాలన బలమును కనబరచవచ్చును. ఇట్లు వాదించినవారిలో ప్రసిద్ధికెక్కినవారు హిట్లరు, ముస్సో లిని నీచే మొదలైనవారు. వీరు సంఘమునే ఏకైక లక్ష్యముగా ఉపపాదించి రాజ్యాంగ తత్వశాస్త్ర ములో ఒక ప్రత్యేకమతాన్ని స్థిరపరచ గలిగినారు. ఈమధ్య జరిగిన ప్రపంచ ఘోరసంగ్రామానికి మూల కారణము ఈమతావిర్భావమే. దీనివలననిరంకుశ నియం తృత్వపరిపాలనసంస్థలు బయలుదేరినవి. దేశమే సర్వ మూ; వ్యక్తిని దేశముకొరకు ధారపోయాలి; వ్యక్తి అనే రూపమే దేశములో ఉండకూడదు. అనే ప్రచారము చేశారు. పరిపాలనసంస్థ సర్వము. పరిపాలక నియంత సర్వము, అని స్థాపించారు. ఈ నిరంకుశత్వాన్ని ప్రతి ఘటిస్తారేమో అని అనుమానించిన వ్యక్తులను అణచి వేసి, నిర్బంధించి చంపివేసి పరిపాలనను సేనా బల సాహాయ్యముతో సాగించారు. సర్వదా యుద్ధప్రస క్తితప్ప మరొక ఘోష లేదు. ఈ ప్రయోగంవలన వ్యక్తిని రూపుమాపుచేసి, ప్రజలనందరిని ఒక ఫ్యాక్టరీగా పనిచేయించి, ఒకేప్రయోజనం ఒకే ఫలం నిర్వ హించాలని ఆ పరిపాలకుల ఆశయము. ఒకేశిక్షణ, ఒకేబాధ్యతి ఒకే జబాబుదారీ. పరిపాలన పూర్తిగా కేంద్రీకృతము; కార్యాలన్నీ అక్కడినుండి తయారై దేశముకొనలకు ప్రసరిస్తాయి. "ఒకటంకశాలలో తయా రయేనాణాలలాగు ప్రజలు తయారుకావాలి" నియం తనుకలిసి మాట్లాడి సంప్రతిస్తే ప్రజలనందరిని కలిసి మాట్లాడినట్లే; ఒకేమాట ఒకే ఆలోచన, ఒకే ఆన ర్థము, ఒకే ఉత్సాహము, ఒకే ప్రయత్నము. ఈ

విధానాన్ని తమలము దేశాలలోనే కాకుండా ప్రపంచమంతా విస్తరింపచేయడానికి యుద్ధము ఆవశ్యకమైంది అని వారి ప్రచారము. యుద్ధము సాధనమే అయినా ఈ ప్రణాళికవలన సంఘానికి దేశానికి ప్రపంచానికి క్షేమమే కలిగిందా, కలుగుతుందా అనే విషయమై భేదాభిప్రాయాలు ఉండవు. సంఘక్షేమమని లోకకళ్యాణమని పేరుపెట్టి జరిగించిన ఈ విధానాన్ని ఈ ఫలితాపేక్షయైనా విచక్షణులు ఆమోదించలేరు. వీరి విధానంలో కాలముస్య యుద్ధాల వలన ప్రపంచాన్ని పరిపాలించాలని సంకల్పము ఎప్పుడో, అలాగే దేశాంతరములలో పోలీసు బలమును కూడా ఉపయోగించాలని ప్రతి యుద్ధబలమువలన దేశాలు చిన్నచిన్నవి ఎప్పుడు భయమోహితులై వశపడునో, అలాగే అట్టి భయంకరమైన పోలీసు బలము ద్వారా ప్రజలను వశపరుచుకోవాలని ఆ నియంతృత్వం ఏర్పాటు.

ఈ మతానికి విరుద్ధమైనదియు వ్యక్తిత్వ ప్రాముఖ్యవాదము. వీరిలో తీవ్రవాదులు సంఘాన్ని పూర్తిగా నిరసిస్తారు, వ్యక్తిత్వాన్ని పూర్తిగా ఆరాధిస్తారు. వ్యక్తే సర్వము; వ్యక్తిత్వసాధనకొరకు నిర్మింపబడిన సామగ్రిలో సంఘమనేది ఒకటి; సంఘమనగా పరిపాలనసంస్థ; సంఘము అనేది ప్రత్యేకముగా ఏదిలేదు; వ్యక్తులుకలిసి నిర్మించిన పరిపాలన సంస్థకే ఈ నామకరణం వచ్చింది; ఈ నిర్మాణ ప్రయోజనమంతా వ్యక్తిక్షేమము, వ్యక్తిత్వ పూర్ణప్రకాశము.

ఈ మతాన్ని సమర్థించడానికి వారిముఖ్యమైన ఉపపత్తి మానవుని తత్వముపై ఆధారపడినది. మానవుని స్వరూపము ఆధ్యాత్మికముగాని కేవలమూ భౌతికము కాదనిన్నీ, ప్రతిపక్షులు ఉపపాదించే అర్థమూ ద్రవ్యమూ పురుషార్థ సాధనముగాని పురుషార్థ ఫలము కాదనిన్నీ మానవజీవితానికి మూలము బుద్ధికార్యము గాని బాహ్యకార్యము కాదనిన్నీ వారి వాదబీజము. ఆర్థికవాదము భ్రమాత్మకమైనది; మానవుని ఔన్నత్యమునుండి అథఃస్థానానికి పడద్రోయునది ఈ బుద్ధిబలము ఎప్పుడైనా వ్యక్తిగతముగాని సమాజజన్యము కాదు. మానవుని ఆత్మత్వము అపరిహార్యమైన స్వతంత్రవస్తువు. ఈ మూలసూత్రాన్ని ఒంటపట్టించుకొంటే ఈ విరుద్ధప్రసంగానికి తావే ఉండదు. దీనిని లెస్సగా గ్రహించని వాదము లోపభూయిష్ఠము. ఈతత్వాన్ని గ్రహించినపుడు పరిపాలకసంస్థయొక్క వాస్తవస్థానము విశదపడుతుంది. పరిపాలన సాధనము గాని సాధ్యము కాదని నిస్సందేహముగ స్థిరపడుతుంది. వ్యక్తులమధ్యనుండే భేదాలలో కొన్ని సహజమనిన్నీ, అనివార్యమనిన్నీ గ్రహింపబడగానే పరిపాలనయొక్క ఆవశ్యకత వ్యక్తులను కీలుబొమ్మలుగా తయారుచేసే నిరంకుశత్వము కాదని బోధపడుతుంది. వ్యక్తులకూ వ్యక్తులకూగల భిన్నత వైరుధ్యము కాదనిన్నీ పరిపాలనయొక్క బాధ్యత ఆ భిన్నతను మాపుచేయడము కాదనిన్నీ, ఎంత నియంతృ నిరంకుశత్వము విజృంభించినా వ్యక్తులు యంత్రాగారభాగాలుగా తయారుకావడము సంభవము కాదనిన్నీ నిశ్చయమవుతుంది.

వ్యక్తి సాంఘికజీవి, నిజమే. సంఘాన్ని విడిచి వ్యక్తి ఉండడము అసిద్ధము. అడవిలో ఏకాకిగా ఒక వ్యక్తి ఉండినా, ఆ వ్యక్తియొక్క జీవనవ్యాపారాలలో, మానసికవృత్తులలో, హృదయంగతభావాలలో సాంఘికత్వము ప్రతిబింబిస్తూ ఉంటుంది. అదేవిధంగా వ్యక్తులువినాగా సంఘమనేదానిని గ్రహించడము అసంభవము అసాధ్యమున్నూ. రెండింటిమధ్య వ్యక్తిని గమనించగలిగినట్లు సంఘమనేదానిని గమనించడము అసంభవము. ఇంద్రియగోచరమనేకాకుండా వ్యక్తిని పదార్థముగా నిరూపించగలిగినటు సంఘమనేదానిని నిరూపించలేము. ప్రత్యేక వ్యక్తివలె సంఘము ఒక ప్రత్యేకవస్తువు కాదు. వ్యక్తులకూడిక అయిన సముదాయ నామవాచకముమాత్రముగనే కాకుండా, అందరి వ్యక్తులకు సంబంధించిన భావవాచకముగా సంఘమనే పదాన్ని గ్రహించవలెను. భావవాచకముల అర్థమునకు ప్రత్యేకసత్తను నిరూపించరాదుగదా.

ఇట్లు సమన్వయించేటప్పుడు సంఘంకంటె వ్యక్తి ప్రధానుడగును. వ్యక్తులు సమాజాలైనవాటిలో గుంపు, ప్రజ, జనత, దేశం అనేవి వస్తాయి. వీటిలో ఏదో ఒకటి వ్యక్తికి తప్పదు. అలాగని ఆ సమాజాన్ని విడవ వీలు లేదని నియమంలేదు. ఒకదేశాన్ని విడిచి మరొక దేశానికి వెళ్ళవచ్చును; అప్పుడు ఆ జన్మసిద్ధమైన కొన్ని గుణసంప్రదాయాదులు పూర్వ వృత్తాంత జ్ఞాపకములుగా ప్రవర్తించినా పరంపరాగతమైన సాంఘికత్వము మానసికముగా, తప్పనిది అయినా రాజకీయాది విషయకమైన జనత మారిపోవును గదా. అంతవరకు, సంఘక్షేమ సంబంధియైన శాశ్వతత కూడా మారిపోతుంది. సంఘము తప్పదు వ్యక్తికి అనే ఉపపత్తి ఆభాసికవాదము అవుతుంది గదా అట్టి పరిస్థితిలో. వ్యక్తి వ్యక్తిత్వము అట్టిది

కాదు. వ్యక్తి సంఘాలమధ్య ఉన్న లక్షణభేదమును పూర్వపక్షమతావలంబకులు బాగా గ్రహించాలి. ఈ భేదాన్ని పట్టే వ్యక్తి సంఘ సంబంధ విచారణలో సంఘముకంటె వ్యక్తికి ఎక్కువ ప్రాముఖ్యము కలదని సిద్ధాంతీకరింపబడవలసి వచ్చింది.

ఈ సిద్ధాంతము ప్రకారము వ్యక్తిక్షేమము సంఘక్షేమము విరుద్ధములు కావనిన్ని వ్యక్తిక్షేమాన్ని నిరసించకుండా సంఘక్షేమానికి వ్యాఘాతం రాకుండా సామరస్యము కుదర్చవచ్చుననీ సూచితమవుతుంది. వ్యక్తి, సంఘం అన్యోన్య సంబంధులు అవడము చేత, వారి క్షేమాలు పరస్పరము ఆధారపడిఉండును. సంఘములోని వ్యక్తులందరి మధ్య అన్యోన్యము కల్పితాలయే సంబంధాలవలన, ఏయొక వ్యక్తియొక్క క్షేమ – ఆపదలు ఆ ఒక వ్యక్తికీ చెంది విరమింపవు. సముద్రములో లేచే ఎంత చిన్న అలయినా సముద్రమంతటికీ సంబంధించినది ఎట్లు అవుతుందో, గాలిలో ఉద్భవించే చిన్న కలత ప్రపంచ వాతావరణానికి సంబంధించినది ఎట్లు కాగల్గునో, అట్లే వ్యక్తి మానసిక వ్యాపారమండలములో,-సముద్రజలానికి, అంతరిక్ష వాయువుకుగల స్థూలత ఏమాత్రమూ లేని మానవుని చైతన్యములో, ఉద్భవించే ఒక క్షోభ సంఘమంతటా వ్యాపించి అందరి వ్యక్తుల హృదయాలలోనూ, ఆ వ్యక్తికి వ్యక్తమైనంత తీవ్రంగాను స్పష్టంగాను గాకపోయినా, ప్రతిస్పందించవలసిందే. సంఘముయొక్క ఐక్యంవలన ఇతరులకు ఆ కార్యఫలములో పాలు ఉండక తీరదుగదా. ఆ ఫలము ఎట్లు వారి హృదయాలను మార్చునో విశదపడనంత మాత్రాన వారిపై ఎట్టి ప్రభావమూ ఉండదని వాదించకూడదు. ఇట్లు భావించినప్పుడే వ్యక్తిసంఘాలకు గల అన్యోన్య సంబంధ సిద్ధాంతము స్థిరపడినట్లు అవుతుంది. వ్యక్తిని సంఘము నుండి విడదీయ వీలుకాదు. కాబట్టి సంఘక్షేమము వ్యక్తిక్షేమము భిన్నపదార్థాలు కావు అని స్పష్టపడుతుంది. పరిణామములో వ్యక్తియందు మిలితములై ఉన్న రెండుగుణాల అపేక్షతో సిద్ధమైన వ్యక్తిక్షేమము సంఘక్షేమము పరస్పరానోన్యతలో సామరస్యము పొందును. జన్మాది మరణపర్యంతము వ్యక్తికిని మానవసృష్ట్యాదినుండి అంతమువరకు (అంతము ఉంటే) సంఘానికి ఈ అవినాభావము తప్పదు. ఒకటి వస్తువు రెండోది గుణముగా విలసిల్లునవి వ్యక్తిసంఘములు రెండున్నూ.

వ్యక్తుల పరస్పర సహకారము అన్యోన్య సహనము సంఘక్షేమానికే కాకుండా వ్యక్తియొక్క అభివృద్ధికికూడా ముఖ్యావసరములు. ఈ సహకారము కేవల జీవన వ్యాపారాలకేగాక వ్యక్తిత్వ పరిపూర్ణతకుకూడా ఆవశ్యకము; సాంఘికానోన్యత అనేది వ్యక్తి జీవిత పరిణతిలోను సంఘాభ్యుదయ సేవలోను నిష్పన్నము అవుతుంది. ఇది ఈ సిద్ధాంత వివక్ష. ఈ దృష్టిలో విచారిస్తే సంఘపరిపాలన తాదాత్మ్యము రుజువు అవుతుంది. వ్యక్తుల పరస్పర భేదాలు, తారతమ్యాలు వ్యక్తుల శ్రేయోభివృద్ధికి లాభకారకములని స్పష్టము కాగలదు. వ్యక్తులు అందరూ మేకలవలె యంత్రవత్తుగా ఒకేమార్గాన నడచుటకంటె, వివిధ బుద్ధులను గరచి, భిన్నప్రయోగాలను అవలంబించి అన్యోన్య సహకారములో ప్రవర్తించుట ఎక్కువ ఉపయోగకరము. జడప్రాయమైన ఏకత్వముకంటె, భిన్నవ్యాపారశీలము గల ప్రాణి అవుతుంది మానవ సంఘము. వ్యాపారము చేయవలసినవాడు వ్యక్తి. సేవచేయడానికి శరీరము ఎంత దృఢముగాఉండాలో అంతకంటె అధికంగా ఆత్మసంబంధమైన శక్తులన్నీ వీర్యవంతములై ప్రసరించవలెను. వ్యక్తులు స్వతంత్రులై స్వబుద్ధిప్రేరణననుసరించి సుమార్గముల దూరదృష్ట్యా అనువర్తులైనప్పుడే సాంఘిక జీవులుగా ప్రవర్తిస్తారు. నూతనభావాలను కల్పిస్తూ, క్రొత్తసృష్టిచేస్తూ, అనుభవయోగ్యమైన అభివృద్ధిని కాంక్షిస్తూ వ్యవహరించేవారు వ్యక్తులుగాని గుంపులు కావు. మానవాభ్యుదయానికి ఆవశ్యకమైన త్యాగశీలము, పరార్థసేవ, సహృదయము, ఇవన్నీ వ్యక్తిగత ధర్మాలుగాని సమాజమునకు చెందినవి కావు. ఆత్మ, బుద్ధి, భావన అనుభవము, ఔన్నత్యానికి తీసుకు వెళ్ళవలసిన గుణాలు. అవి వ్యక్తిని ఆశ్రయించుకొని వ్యక్తిని ప్రజ్వలింపజేసేవి.

ఇట్లు పరిశీలించినపుడు ఉజ్వలమైన ఆశయాలు విశదపడును. స్వాతంత్ర్యము వ్యక్తిహక్కు అని

కాకుండా సంఘానికి అవసరమని నిర్వచనము స్ఫురిస్తుంది. ఇరుగుపొరుగువారికి అల్లరి ఉండకూడదని కాదు; ఇరుగుపొరుగువారు ఆత్మలు గల మానవులు కాబట్టి వారివారి హక్కులను గౌరవించుట తనను గౌరవించుకొనుటే అని బోధపడుతుంది. స్వాతంత్ర్యము అనగా సేవా భాగ్యలగాని కేవలము హక్కే కాదు. స్వాతంత్ర్యము క్షేమము వ్యక్తిత్వము సమాన వ్యాప్తిగలవి అవుతవి; ఇవన్నీ వ్యక్తిని ఆశ్రయించుకొని ఉండే ధర్మాలు.

ఇదే సిద్ధాంతమైనా రాజకీయ వ్యవహారాలలో సర్వసాధారణంగా వ్యక్తిస్వాతంత్ర్యానికిన్నీ సాంఘిక క్షేమానికిన్నీ వైరుధ్యమును కల్పించే ప్రచారము కనిపిస్తూ ఉంటుంది. ఈ కల్పనకు ముఖ్యకారణము అధికారము చెలాయించే పరిపాలకవర్గము ఒకటి ఉండడము. అది అధికారము చెలాయించడము ఒక విధమైన మానసిక జాడ్యము. ఇది ప్రబలులైనవారిని ఆక్రమించుకొని ఉంటుంది. పశువు కేవలము బలముపై ఆధారపడి తనకు దొరికిన జంతువులను హింసిస్తుంది. కొన్ని జంతువులు తోడేళ్లు మొదలైనవి గుంపులుగా నివసించడానికి అలవాటుపడంగానే వాటిలో బలమైనది బలహీనమైన వాటిపై అధికారము వినియోగించడము నేర్చుకొంటుంది. ఇదే అనాగరక జాతులలో స్పష్టము. ఇదే క్రమేణ రాజు ప్రభువు నాయకుడు అనే సంజ్ఞలతో మానవచరిత్రలో రూపాలు పొందింది. ఈ భావమే ఈ అధికార వాంఛకు మూలము. అధికారులు తమ అధికారాన్ని నిలిపి ఉంచుకోవడానికి చెప్పే తర్కము—తర్కము కావలసిరాగానే—బలహీనులను బలముగలవారు అణచకుండా ఉండడానికి రాజు, ప్రభుత్వము నాయకుల అధికారము పరిపాలనసంస్థ పరిపాలకవర్గము అనే పేర్లతో విధానాలు సిద్ధమైనవి. వీటి అన్నిటికీ ఒకటే మూలసామ్యము; అధికారవాం[illegible] అల్పులను రక్షించడము అనే దానికి నామాంతరము సాంఘిక తత్వవిచారణ శాస్త్రవాచకాలలో సంఘక్షేమము. ఈ [illegible]దాన్ని ఇంద్రజాల దండమువలె ప్రభుత్వాధికారులు త్రిప్పుతూ ఉంటారు తమ అధికారానికి విచ్ఛేదము రాకుండా ఉండాలని. ఇది ప్రచారముగా నడుస్తూ ఉంటుంది. ఒకమారు అధికార రుచికలగగానే రక్తమాంస రుచిఎరిగిన వేటకుక్కవలె ఆ రుచి కొరకు యావత్తు శక్తిని వినియోగిస్తూ ఉంటారు అధికారులు. ఏ కత్తివాడైనా సరే అధికారానికి రాగానే స్వాధీనపరచుకోవాలనే వాంఛను విడనాడలేకున్నారు. అందుకు ఉపయోగించే తంత్రాలను వ్యాపారాలను ఉపయోగిస్తారు. వాటిలో ప్రాముఖ్యము కలది సంఘక్షేమఘోష.

సంఘక్షేమము అనగా సంఘనియమాల స్థైర్యము అనే నిర్వచనము వారి ప్రచారములోనిది. ప్రజ సంఘ నియమాలను అనుసరించనియెడల సంఘానికి విచ్ఛేదము వాటిల్లును అని వారి ప్రచారము. ఆ స్థైర్యాన్ని నిలిపి ఉంచడానికి మార్పులను అంగీకరించరు. ఏమార్పులైనాచేస్తే అధికారవర్గమువారే చెయ్యాలి. తాము సంకల్పించని మార్పులు నియమవిరుద్ధములని ప్రకటిస్తారు. ఎందుకు? తమ అధికారానికి న్యూనత కలగరాదని. మార్పులు కావాలని కోరేవారిని సంఘస్థైర్య భంగకరులని నిందిస్తారు వారు.

మార్పులు రాకతీరదు. సరేకదా, మార్పులు ఎప్పుడూ క్రొత్తజ్ఞానానికి క్రొ[illegible] అనుభవానికి సూచనలు. ముఖ్యముగా జ్ఞానాభివృద్ధికి మార్పు, నిరాటంక చర్చ, బుద్ధిస్వాతంత్ర్యము ఆవశ్యకములు. అధికార మత్తతలో ఉన్నవారికి ఇవి అంతగా [illegible]ట్టవు [illegible] తాము నిశ్చయించినవాటిపై విమర్శ రూపకముతే అయినప్పుడు, అధికారాహంకారానికి అధిక్షేపము కలిగినట్లు మార్పులను సహించలేరు. బుద్ధికి ఎప్పుడైనా విలువ ఇచ్చి తీరవలసిందే అందరూ. ప్రతిపక్షులబుద్ధి తనుబుద్ధికంటె తక్కువైనట్లు తలంచడము అహంకార చిహ్నము. ఒక అభిప్రాయము, ఒక మార్పు సంఘక్షేమానికా సంఘహానికా అనే పరిష్కారానికి తగిన ఉపపత్తులకొరకు విచారించాలి గదా. క్షేమముగాని హానిగాని ఆ మార్పుకాలంలో వ్యక్తమయేవి కావు; ముందుముందుగా వ్యక్తము కావాలి. అలాగు ఫలము వ్యక్తమైనదాకా ఆగక అభిప్రాయము వెడలగానే తొందరపడతారు. కాబట్టి


బలము తమకున్నంత మాత్రాన తమ పరిష్కారము న్యాయ్యమని భావించరాదు అధికార వర్గమువారు. తర్కానికి ఉచితమైన ప్రత్యుత్తరము బలముకాదు, అని వారు గ్రహించాలి. అలాగు విచారించకుండా శాంపరసపడేవారు ప్రభుత్వానికి అర్హులుకారు. తాము అలవడిన విధానమే క్షేమంకరమని ప్రచారముచేస్తూ, తాము ఒనరించుకొనవలచిన చిన్నచిన్న తాత్కాలిక లాభాలను పురస్కరించుకొనే వాదాలను ఉపపాదిస్తూ తమ విమర్శకులను తమ ప్రతిపక్షులను విప్లవకారులని దూషించే పరిపాలకులు ఈ సంఘక్షేమమనే సాకును పట్టుకొని ఈడ్చ ప్రయత్నిస్తారు.

పరిపాలకుల అధికారానికి కంటకమువలె వారి హృదయాలను గ్రుచ్చేది వ్యక్తిస్వాతంత్ర్యము. అధికారకాంక్షలో మగ్నులైనవారు వ్యక్తిస్వాతంత్ర్యాన్ని సంఘక్షేమవిరోధిగా నిలబెట్టుతారు. కాని పరిపాలనకు సంఘక్షేమము అనేది ఎంత కర్తవ్యమో వ్యక్తిశ్రేయస్సుకూడా అట్టిదేగదా. ప్రభుత్వాధికారాన్ని ధిక్కరించేవ్యక్తులు ఎంత స్వాతంత్ర్యప్రియులైతే అంత శరీరక్లేశమును మనోవ్యథను భరించ సంసిద్ధులై ఉంటారు. ధిక్కరించడమే వారి ఆశయమై ఉండదు; వారిని ప్రోత్సహించే బలమైన కారణము ఒకటి ఉండాలి. సాంఘిక విన్యాసములో ప్రమాదకరమైన ఒక పెద్దలోపాన్ని వారు గమనించి, దానిని సరిచేయవలెననే బాధ్యతనువహించి, సాధారణ పద్ధతులద్వారా దానిని చక్కజేయ సాధ్యపడకగదా వారు వారి తిరస్కారపథాన్ని అవలంబిస్తారు. తిరుగుబాటు వారికి రి బాధ్యతా నిర్వహణోత్సాహములో ఒక సాధనము. ఈ వ్యక్తిస్వాతంత్ర్యముయొక్క పరమార్థాన్ని గ్రహించి ఆ వ్యక్తులపూనిక ఉత్సాహాలను గౌరవించి, వారి ప్రచారాన్ని గమనించవలసిన పూచీ ప్రభుత్వాధికారులపై ఉంటుంది. అలాగు చేయక ఆ వ్యక్తులను అణచివేయాలని పోలీసువారిని పురికొల్పడము, లాఠీలను ప్రయోగించడము, తుపాకీ కాల్పులను జారీ చేయడము సంఘక్షేమానికా సంఘహానికా? ఈ ప్రతికూల వ్యక్తులు సంఘాంగములే గదా. వారికి అంగవైకల్యము, ప్రాణహాని, మనఃపీడ కలుగజేసే ప్రయోగాలు సంఘక్షేమానికా అవుతున్నవి? చరిత్ర చదివిన ప్రతీవారికి సులభముగా తెలిసిన తత్వమును ఈ అధికారులు ఎందుకు మరచిపోతారో తెలియదు. జీసస్ క్రైస్టు మొదలయిన వీరులు వ్యక్తులుగా ఆనాటి ప్రభుత్వముచే సంఘభంగకరులనే నేరము క్రింద బాధపడిన వారే గదా. స్వాతంత్ర్యము, భ్రాతృత్వము, సమానత్వము, అనే సర్వాంగీకృత సూత్రాలు పూర్వము వాటి ప్రచారారంభమందు విప్లవ చిహ్నాలుగా బహిష్కారము పొందినవేగదా. ఒకనాడు తీవ్ర నిరసన క్రింద తృణీకరించబడిన పరిణామము ఇప్పుడు సుస్థిర సిద్ధాంతమైనదిగదా. అవి అన్నీ వ్యక్తి స్వాతంత్ర్యము యొక్క రూపాలు, సంఘక్షేమ భంగకులనే బాధను ఓర్చినవినీ, గదా. కాబట్టి సంఘక్షేమమనే అభాసక్రింద వ్యక్తి స్వాతంత్ర్య నిరసన ఎప్పుడూ కళ్యాణదాయకముగాదు. ఇట్టి వ్యక్తులను పోషించి వారి క్షేమముకూడా తమ బాధ్యతే అని పరిపాలించినదే చక్కని ప్రభుత్వము. స్వాతంత్ర్యము కోరే వ్యక్తి అట్టి పరిపాలన సుస్థిరంగా నడిచేటట్లు వ్యవహరిస్తాడు.

ఈ స్వాతంత్ర్యము వ్యక్తిగతముగాని, దేశానికి సంఘానికి చెందేదికాదు. స్వాతంత్ర్యము మానవుని జీవితవిలువను కొలిచే కొలబద్ద. వ్యక్తి అప్పుడు పరిపూర్ణతను సాధించ వీలుకలుగుతుంది. వ్యక్తి క్షేమానికి స్వాతంత్ర్యము ఎట్లు ప్రధాన బీజసూత్రమో, అట్లే సంఘక్షేమమనేదానికికూడా, వ్యక్తిస్వాతంత్ర్యానికి గాని వ్యక్తిక్షేమానికిగాని ఎట్టి హానిరాకుండా ఉండే రచన అనగా రాజకీయ - ఆర్థిక - నైతిక రచనను నిర్వహించే ప్రభుత్వమే సఫలము కాగలదు. జాతిగాని దేశంగాని అభివృద్ధికి రావాలంటే వ్యక్తికి ఇట్టి ఔన్నత్యం కల్పించే విధానాలను పరిపాలన సంస్థ కల్పించాలి; అప్పుడే ఆ జాతి అభ్యున్నతిని పొందగల్గి "జాజ్వల్యమానంగా వైభవోపేతంగా సర్వాంగ సుందరంగా ఆకర్షణీయంగా గౌరవప్రదంగా వర్ధిల్లగలదు." ఇట్టి రచన దుస్సాధ్యము కాదు. మానవుడు ఆత్మవంతుడు, పశువుకాడు అని పూర్తిగా గ్రహించి ఆ దృష్టితోనే అన్ని సంఘ

రచనలుగావిస్తే ఈ ఆదర్శము ఆచరణ ప్రాయము కాగలదు. వాస్తవమైన స్వాతంత్ర్యప్రియులు ఇతరుల స్వాతంత్ర్యాన్ని పోగొట్టే ఏర్పాటుకు సమ్మతించరు. శౌర్యము, అహంభావము, అధికారకాంక్ష పరస్పరసంబంధమైనవి; ఇవి మానవప్రభుత్వములో ఎప్పుడు వినియోగముకావో అప్పుడే ఈ ఆదర్శ — ఆచరణ సాధ్యమవుతుంది. ప్రజలు ధర్మయుక్తముగా ప్రవర్తించలేదని నిందించడముకంటె తమ ప్రభుత్వము ధర్మయుక్తముగా ఉన్నదా అనే విమర్శనకూ పర్యాలోచనకూ ప్రభుత్వాధికారులు దిగితే ఈ ఆదర్శము ఆచరణకు వస్తుంది పరిపాలితులకంటె పరిపాలకులు అన్నివిధాల ఉత్కృష్టులుగదా. ధర్మానికి ఆదర్శానికి వారు ముందంజవేస్తూఉండాలి. మానవజీవితము బాహ్యాకృతములైన నియమావసరములకు అనగా, సంఘముయొక్క ఆర్థిక నైతిక రాజకీయ వ్యవహారములకు అతీతమైన స్థానాన్ని ఆక్రమించిన వ్యక్తి ధర్మము. సాంఘికరచనలకంటె వేరై సాంఘికసంస్థలు అన్నీ చేకూర్చిన ప్రయోజనాలకు మూలాధారమైన ప్రత్యేక విశేషము మానవాత్మపదార్థము. వ్యక్తి కల్పించిన సంస్థలైన సాంఘికవిధానాలు వాటి సృష్టికర్తయైన వ్యక్తికంటె ఎక్కువ ప్రతిష్ఠగలవి కాగలవా? సంఘము పురుషార్థసాధనము. వ్యక్తిని మానవునిగా భావిస్తూ వాని ధర్మాన్ని, వాని సర్వశక్తులనూ, వాని ఆర్థికాది ప్రయోజనాలనూ, వాని గౌరవమూ, వాని కార్యప్రారంభక సామర్థ్యాన్ని వ్యక్త బరచగలిగే సాధనము పరిపాలనావిధానము. సాంఘిక ప్రవాహములో ఈదుతూ మంచివాడు అనే పేరును సంపాదించడమూ లేక తన ఆత్మప్రేరణను అనుసరించి నూతన కల్పనలను సృజించ ప్రయత్నించడమూ అనే సమస్య ఈ చర్చలో ఇమిడియున్నది. ఇట్టి వ్యక్తిత్వాన్ని సంపాదించినవాడే తనకు గాని సంఘానికి గాని, ప్రపంచానికిగాని క్షేమము చేయగలిగినవాడు. ఈతథ్యాన్ని పురస్కరించుకొని ప్రభుత్వనాయకులు తమ ధర్మాన్ని నిర్వహిస్తే సంఘక్షేమమున్న ఆభాసలో పడక వ్యక్తిత్వాదర్శాన్ని పాలిస్తారు.

ఈ చర్చలో వ్యక్తుల బాధ్యత విశదపడింది. వ్యక్తిలో ఇమిడియున్న వ్యక్తిత్వ సాంఘికత్వాలను సమరసపరిచే సంస్కృతిని వ్యక్తులు కలిగియుండాలి. సాంఘికత్వాన్ని వ్యక్తిత్వముచేత సహృదయంగా రాణింపజేసే ఆత్మదీక్షగల సంస్కృతి అది అయి ఉండాలి. ఈ సంస్కృతి వ్యక్తిలో లీనావస్థలో ఉంటుంది. దీనిని ప్రయత్నపూర్వకముగా వ్యక్త బరచవలెను ప్రతీవ్యక్తిన్ని. అందుకు ముఖ్యము బాధ్యతాయుత జీవనవ్యవహారము. బుద్ధి తర్కములచే నియోగింపబడిన బాధ్యత కావలెను. మనవలెనే అందరు వ్యక్తులు అనే ఆత్మౌపమ్యముపై ఆధారపడిన బుద్ధిసంకల్ప భావములచే సానపెట్టబడిన ప్రవర్తన ద్వారా పూర్ణవ్యక్తిత్వసంపాదన జరిగినప్పుడు వ్యక్తిత్వ - సాంఘికత్వాలు హృదయములోను బాహ్యముగాను సామరస్యము పొందును.



జానకీ నివేదనము

శ్రీ చేబ్రోలు సుబ్రహ్మణ్యశర్మ

ఓయీ! లక్ష్మణ! నాకుమూపణము న
య్యుర్వీశు ప్రేమోలన్ దయా
చ్ఛాయాభాసుర వర్ణనాదముల
స్వచ్ఛంబైన మార్గంబులో
నాయాసం బొకయింత లేనితరి నా
యాథార్థ్య సంప్రార్థనన్
దీయంగీయుని తీయనైన సరణిన్
చెల్పందగున్ భక్తిమై!

ఏమది కారణంబనుచు నేమియు
జెడ్డగ నామనస్సు తా
దామసమంది ప్రశ్నల వితాకు
జనింపగ జేయు లేదటం
చా మనుజాధి నాథునకు
నంజలితో వచియించి చెప్ప, "మీ
సేమమె నాదు సేమ" మని
చెప్పు కథాశ్రుతిగాగ లక్ష్మణా!

ధర్మ మధర్మమంచు నొక దారి
విధింపగ నుండబోదు; స
త్కర్మమె ధర్మమౌననుచు
దత్త్వవిదుల్ వచియింత్రుగాని, దు
ష్కర్మము గూడ ధర్మమయి
శాంతి నొసంగుట గానవచ్చు నీ
మర్మ మెరుంగలేరుగద!
మౌర్ఖ్యమె యడ్డుగనిల్చియుండుటన్.

సర్వసర్వం సహాసతికి జన్మించిన
నన్ను రాముండు లో నెన్నుసతిగ
వసుమతీదేవి గర్భంబు వెలువడిన
నన్ను లక్ష్మిగ హరి యెన్నుచుండు
గోత్రామహాదేవి మైత్రి జనించిన
నన్ను జ్ఞానినిగ దా నెన్నుచుండు
క్ష్మాదేవి కడుపారగన్న కానుపునైన
నన్ను నోర్పుగ హరియెన్నుచుండు!
సతికి, లక్ష్మికి, జ్ఞానినీ శ్యామకును, స
హనమునకును రామునిదృష్టియందుకొనగ
సాగి, సాగుమనోవల్లరీగతులకు
మన్మనస్తరుతలి బెంతు మరగి రుచుల.

పూవులసౌరభంబుల న
పూర్వ కథాశ్రుతులుల్లసిల్లగా
నా విహితంబులన్ విధుల నన్నిటి
భక్తి నొనర్చుచుండి, నా
పూవుల గంధపీఠముల
బూర్ణమనోరథసిద్ధి నిచ్చు నా
దేవవిభున్ మదిన్ గొలుతు
దివ్యజగత్తుల సృష్టిసేయుచున్
ఆర్యపుత్రుండు నాకయి యటమటింప
నిన్ని వాక్యంబులని జెప్పి యింగితజ్ఞ
గాగ జేసి లక్ష్మణ! పుణ్యకార్యకర్త
వగుమ! నీదు ఋణంబు దీర్పంగజాల!

తమిళవేదకర్త తిరువళ్లువనాయనార్

శ్రీ చల్లా రాధాకృష్ణశర్మ

సారస్వతము సామాజిక జీవనానికి దర్పణం వంటిది. ఇది ఉత్తమ సాహిత్యంయొక్క విశిష్టలక్షణంగా ఎంచబడుతున్నది. మన ప్రాచీనులు వ్రాసిన గ్రంథాలు చాలావఱకు నీతిప్రధానంగాను, వేదాంతపరంగాను ఉన్నవి. ఇందుకు ముఖ్యకారణం ఆనాటి సామాజిక జీవనమే అని చెప్పవచ్చును. ప్రాచీనభారతీయులు ధర్మమార్గావలంబకులూ, ఆధ్యాత్మిక సంపన్నులూ అయిఉండడంవల్ల వారు వ్రాసిన గ్రంథాలు నీతి ప్రధానగ్రంథాలుగా ప్రతిభాసించడంలో ఆశ్చర్యమేమీ లేదుగదా! సంస్కృత సాహిత్య సుందరోద్యానంలో హితోపదేశ, పంచతంత్రములూ, భర్తృహరి సుభాషితాలూ మొదలైనవి సౌరభము లెగజిమ్మే సుమరాజములు. మన తెనుగు వాఙ్మయంలో ఆణిముత్యాలుగా గణింపబడుతున్న వేమన పద్యాలూ, శతకపద్యాలూ (భక్తి, వైరాగ్యశతకములు) నీతిప్రబోధకంగాను, వేదాంతపరంగాను రచింపబడినవే అని పేర్కొనవచ్చు. అట్లాగే తమిళ సాహిత్య వినువీధిలో ధ్రువతారవలె వెలుగొందుతున్న నీతిగ్రంథం తిరువళ్లువనాయనార్ ప్రసాదించిన తిరుక్కురళ్ అనే ఉత్తమగ్రంథం. ఇది ఒక్క తమిళ సరస్వతికే కాక ప్రతి భాషామతల్లికీ కూడ సభక్తికంగా సమర్పింపబడిన పూజాప్రసూనము!

దిశాష్టకమావరించే కీర్తిగడించిన తత్త్వవేత్తా, మహాకవీ అయిన తిరువళ్లువర్ చాలా ప్రాచీనుడు. ఈయన సంగకాలపు కవులలో ఒకడనీ, క్రీస్తుశకం మొదటి శతాబ్దంలో జీవించి వుండెననీ తెలుస్తున్నది. వళ్లువర్ కాలమును గుఱించి భిన్నాభిప్రాయము లున్నట్లుగానే, కులం గుఱించికూడా అభిప్రాయభేదాలు లేక పోలేదు. తిరువళ్ళువర్ శైవుడని కొందరూ, జైన మతావలంబకుడని మఱికొందరూ భావిస్తున్నారు. అసలు ఈ కవి నిజనామధేయమేమిటో చరిత్రకు ఇంతవఱకు తెలియరాలేదు. వళ్లువర్ అనే మాటకు వింతగొలిపే అర్థాలు కల్పించబడినవి. పూర్వకాలమున ఏనుగుపైఅధివసించి నగారా మోగించుచు రాజాజ్ఞలను ప్రజలకు తెలియజేసేవారు వళ్లువు లనే పేరుతో వ్యవహరింపబడేవారట. వళ్లువర్ ఈ వర్గానికి చెందినవాడని కొందఱి విశ్వాసము. ఆదిద్రావిడులలో పురోహితవృత్తి నాధారంగా చేసుకుని జీవించేవారికి వళ్లువులనే ప్రసిద్ధనామం కలదు. వళ్లువర్ పుట్టుకను గూర్చి అనుశ్రుతంగా చెప్పబడునే కథకూడా కొంతవఱకు ఈ విషయాన్ని బలపరుస్తుంది.

భగవానుడనే బ్రాహ్మణుడు మరొక బ్రాహ్మణుని గృహంలో పెంపుడుకూతురుగా పెరుగుతున్న ఆది అనే మాలపడుచును వివాహం చేసుకోగా, ఆ ఇద్దరికీ అవ్వై, ఉప్పై, అధిగమాన్, ఉరువై, కపిలన్, వళ్ళి, వళ్లువన్—అను ఏడుగురు కలిగిరట! వళ్లువర్ మదరాసులోని మైలాపూరులో జన్మించినట్లు ప్రతీతి. ఇందువల్లనే కాబోలు ఈ పుణ్యపురుషుని ఆలయం మైలాపూరులోనే నిర్మించబడింది. తమిళ మహర్షియైన కుంభముని (అగస్త్యుడు) సంతతికి తిరువళ్లువర్ చెందినవాడని కొందరు భావిస్తున్నారు. ఇటువంటి పుక్కిటి పురాణాలు తప్ప వళ్లువరుకు సంబంధించిన స్పష్ట చారిత్రికాధారాలు లభించకపోవడం శోచనీయం—

వళ్లువర్ జీవితగాథ ఒక మధుర మనోహర గేయం వంటిది. దుఃఖ భూయిష్ఠంగా గణింపబడే సంసారం ఈయనకి స్వర్గంగాకన్పించింది. సన్యాసం కంటె కూడా గార్హస్థ్యం మహోత్కృష్టమైనదని ఈయన గడిపిన నిరాడంబరమూ, నిష్కల్మషమూ అయిన జీవితంవల్ల స్పష్టమవుతుంది. నేత వృత్తిని ఆధారంగా చేసుకుని వళ్లువర్ జీవితయాత్ర చేసెను. ఏలేలసింగన్ అనే సముద్ర వ్యాపారి వళ్లువరును ఆదరించి, ఉచితంగా నూలు యిచ్చేవాడట. ఆ నూలుతో వస్త్రములు నేసి, అందువల్ల లభించే కూలినిమాత్రం గ్రహించేవాడు వళ్లువరు. సాంసారిక జీవనం సౌఖ్యప్రదంగా ఉండాలంటే సహధర్మచారిణి చల్లని చూపు లెంతైనా అవసరంగదా! ఈ మహద్భాగ్యం తిరువళ్ళువరుకి పూర్తిగా లభించింది. వళ్లువర్ సతీతిలకము సర్వవిధాలా ఆయనకి తగినట్టిది. భర్త మనఃప్రవృత్తిని అనుసరిస్తూ సంసారం చేసింది

ఆ పరమసాధ్వి. ప్రేమైకజీవులైన ఆ దంపతుల్ని గురించి రుచికరములైన కథలు కొన్ని ఉన్నాయి.

వివాహోత్పూర్వం తన కాబోయే భార్య యొక్క వినయ విధేయతల్ని పరీక్షించాలనే ఉద్దేశంతో వళ్ళువర్ ఆమెను, "ఇనుపముక్కల్ని వుడుక బెట్టి తీసుకురాగలవా?" అని అడుగుతూ గుప్పెడు యినుపముక్కలు ఆమెకు ఇచ్చాడట. నిశ్చలమైన మనస్సుతో గ్రహించడమే కాకుండా, వాటిని ఆమె వుడుక బెట్టిందట. అప్పుడు తిరువళ్లువరుకి మేరలేని సంతోషం కలిగింది. పిమ్మట ఆమెను వివాహం చేసుకున్నాడు. ఆమెతో వళ్ళువర్ సౌఖ్యంగా సంసారయాత్ర సాగిస్తూ వుండగా—ఒకప్పుడు—సాంసారిక జీవనంలో నిజంగా సౌఖ్యం వున్నదా? అంటూ ఒక సాధువు వళ్ళువరును సమీపించాడు. తిరువళ్లువర్ ప్రత్యుత్తర మివ్వకుండా తన యింట్లో కొన్నాళ్ళపాటు వుండమని ఆ సాధువుని కోరాడు. సాధువు కూడా అందుకు సమ్మతించాడు. ఒకనాడు చద్దిబువ్వ తింటూఉన్న సమయంలో వళ్లువర్ భార్యను బిగ్గరగా పిలిచెను. అప్పుడామె పెరట్లో ఉన్న బావిలోంచి నీళ్లు తోడుతూ ఉంది. మగని పిలుపు చెవిని ప తోడుతూఉన్న కుండను కూడా అట్లాగే విడిచిపెట్టి ఆమె భర్తను సమీపించింది. ఈ చద్దిబువ్వ చాలా వేడిగాఉంది. కొంచెం విసరగలవా? అని తిరువళ్లువర్ భార్యను ప్రశ్నించగా వెంటనే ఆమె లోనికివెళ్ళి, విసనకఱ్ఱ తెచ్చి విసరసాగింది. ఆశ్చర్యమేమంటే ఆమె విసురుతూ ఉన్నంతసేపు ఆ చద్దిబువ్వలోంచి పొగలు పైకి వచ్చాయట!

ఒకనాడు పట్టపగలు వళ్లువర్ ఏదో నేస్తూ ఉండెను. అప్పుడు బుద్ధిపూర్వకంగా నాడెను క్రింద పడవేసి, 'నాడె కిందపడింది. దీపం తీసుకురా?' అని భార్యను పిలిచెను మారుమాటాడకుండా అప్పటికప్పుడే దీపం వెలిగించి, ఆ దీపంతో భర్తవద్దకు వచ్చింది. ఈ విచిత్రదృశ్యాలు సాధువుకి సంభ్రమాశ్చర్యాలు కలిగించాయి. 'వళ్లువర్ భార్యవంటి సతీతిలకం లభించినప్పుడు సంసారం నిజంగా స్వర్గమే. ఇటువంటి సాంసారిక జీవనం సన్న్యాసాశ్రమంకంటె ఎంతో ఉత్కృష్టమైనది.' అని అనుకున్నాడు సాధువు. మాటలవల్ల కాకుండా చేతల మూలంగా సమాధానమిచ్చిన వళ్లువరును మనసారా అభినందించాడు.

ఇట్టి విశిష్టగుణ సంపన్నురాలైన సతీతిలకం కాలధర్మం చెందినప్పుడు తిరువళ్లువర్ హృదయం శోకాక్రాంతమయింది. పిమ్మట ఆ శోకం పద్యరూపం తాల్చింది

'తీయని బువ్వకంటె కడు
తీయనిదానవు, కాళులొత్తుచున్
రేయి బరుండి తానుసిలి—
రేపకడన్ వడిలేచుదాన, వ
య్యో! యలినీలవేణి! యెటు
లోర్తును? నిన్నెడబాయు నాదుకం
దోయికి నిద్రపట్టదు మ
నోహరభాషిణి! ప్రేమరూపిణీ!"

ఆధ్యాత్మిక సంపన్నుడూ, అతులిత మనస్కుడూ అయిన తిరువళ్లువర్ సంస్తుతిని సముపార్జించిన ఈ దొడ్డయిల్లాలి మధురనామం వాసుకి. ఈమె శ్రీమంతుడైన ఒక కర్షకస్వామికి గారాబు కూన. ఈ విషాదసంఘటన జరిగిన పిమ్మట వళ్లువర్ సన్న్యాసం స్వీకరించాడు.

తిరువళ్లువర్ మహోన్నత భావాలను గాని, ఆయన జీవిత సందేశాన్ని గాని తెలుసుకోవాలంటే తిరుక్కురళ్ గ్రంథపరిశీలన మెంతైనా అవసరం. ఈ గ్రంథంవల్లనే వళ్ళువరుకి శాశ్వతకీర్తి లభించింది. అంతేకాదు. తిరువళ్ళువరుకె నాన్ముగనార్ (చతుర్ముఖుడు) ముదల్ పావలార్ (ఆదికవి) దైవప్పులవర్ (దేవకవి) అనే పేర్లు కలిగినవి. అటులనే తిరుక్కురళుకుకూడా తమిళ్ మరై (తమిళవేదము) దైవనూల్ (దేవగ్రంథము) అను నామాంతరము లేర్పడినవి సార్వజనీనమూ, సార్వకాలీనమూ అయిన యీనీతి గ్రంథంలోని సూక్తులు సుధారసోక్తులు. ఇందు వర్ణింపబడిన విషయాలన్నీ సహజంగానూ, స్వాభావికంగాను ఉండడమే కాకుండా కళ్లకు కట్టినట్లుగా ఉన్నాయి. అందువలనే యిది లాటిన్, ఇంగ్లీషు మొదలైన పాశ్చాత్యభాషలలోనికి, హిందీ, తెలుగు మున్నగు ప్రాచ్య భాషలలోనికి అనువదింపబడింది. శ్రీ పూతలపట్టు శ్రీరాములురెడ్డి, ముదిగంటి జగన్నశాస్త్రి ప్రభృతులు తిరుక్కురళుకు కడు ప్రశస్తములైన అనువాదాలు తెలుగులో వెలయించారు. ఇట్టి ఉద్గ్రంథాన్ని ఆనాటి మధురసంగకవులు మొట్టమొదట ప్రామాణిక గ్రంథంగా సమ్మతించలేదనీ, ప్రసిద్ధ తమిళ కవయిత్రియైన అవ్వైయార్ తిరుక్కురళ్ గ్రంథప్రాశస్త్యాన్ని తెలియ

జేసిన పిమ్మట మధుర సంఘ కవులందరూ కురళును గౌరవించారనీ ఒక కథ కలదు. ఇందులోని సత్యాసత్యాలు సర్వసాక్షికే ఎఱుక !

తిరుక్కురళ్ అనగా పవిత్రములగు పద్యములు. రెండేసిపంక్తుల పద్యమును కురళ్ అని పేరు. మొదటి పాదంలో నాలుగు గణాలూ, రెండవపాదంలో మూడు గణాలూవుంటాయి. తిరుక్కురళ్ లో మొత్తం 1,330 పద్యములుకలవు. అమిత వేదమనబడే యీ గ్రంథంలోని భావాలు అతి రమణీయములు, రసోదంచితములును. త్రవ్వినకొద్దీ ఊటలో క్రొత్త నీరు ఊరే విధంగా చదివినకొద్దీ ప్రతి కురళ్ లోను నవ నవోన్మేషభావాలు స్ఫురించుచుండును. ఒక సహృదయుడు కురళును కొనియాడుతూ యిలా అన్నాడు. "నీటి చుక్కలో ప్రతిబింబించే మహావృక్షంవలె మహోన్నతమూ, మనోజ్ఞమూ అయిన భావం రెండేసిపంక్తుల పద్యంలో కుదించబడింది."

తిరుక్కురళ్ లో ధర్మార్థకామములకు సంబంధించిన విషయాలు వివరించబడినవి. ఈ కారణం చేత దీనికి ముప్పాల్ (త్రివర్గము) అని పేరువచ్చింది. దైవస్తుతితో ఆరంభమైన ధర్మభాగములో ప్రవృత్తి, నివృత్తి మార్గములు విశదీకరింపబడినవి. అర్థభాగమున రాజ్యాంగవిధానము, కోశపద్ధతి, మిత్రత్వము మొదలైన విషయాలతోపాటు పాలకులూ పాలితులకూ సంబంధించిన ముఖ్యాంశములు కూడ పేర్కొనబడినవి. కామభాగములో ప్రేయసీ ప్రియుల ప్రథమ సమాగమము, దినదినాభివృద్ధి చెందు వారిఅనురాగము, పిమ్మట వారి పెళ్ళి పేరంటములు, అటుపిమ్మట ఆ దంపతుల మధ్య విధివశాత్తు ఏర్పడే భేదాభిప్రాయములు, వియోగంవలని దుఃఖము—మున్నగు విషయాలు కడు మనోజ్ఞంగా వర్ణింపబడివున్నవి. వళ్లువర్ కవితాశక్తినీ, కల్పనాచాతుర్యమును తెలుసుకునేందుకు ఈ భాగం చక్కగా తోడ్పడుతుంది.

వళ్లువర్ దృక్పథంలో గృహస్థజీవితము చాలా ఉత్కృష్టమైనట్టిది. విధ్యుక్త ధర్మ నిర్వహణమూ, అతిథి సత్కారము మొదలైనవి గృహస్థుని జీవిత సౌఖ్యానికి సోపానములు. అట్లని సర్వసంగ పరిత్యాగం చేసి సాంప్రదాయకసీమలలో తప మాచరించే సాధువుల్ని నిరసించలేదు. వారును పూజ్యులే. అయినా ప్రేమ, దయ, కృతజ్ఞత, ఆత్మనిగ్రహము—మున్నగువాటిని అలవరుచుకుని సంసారం సాగించే గృహస్థుడే పుణ్యుడుగా భావింపబడతాడు. పాలకులు, పాలితులు వీరినిగురించి వళ్లువర్ యీవిధంగా పేర్కొన్నాడు.

"వానోక్కి వాళుం ములగెల్లా మన్నవన్
కోనోక్కి వాళుంకుడి."

వానకోసం యీ ప్రపంచం ఆకాశముపై ఆధారపడివుంది అట్లాగే తమ రక్షణార్థం ప్రజలు రాజుపై ఆధారపడి వున్నారు. పాలకులు ధర్మమార్గావలంబకులై వుండాలి. పాపభీతిని కలిగివుండాలి. కఠినోక్తులతో పాలితులను బాధించకూడదు. తన్ను దూషించే వారిని సైతము మన్నించాలి. అట్టి పాలకుడు దేవుడుగా గణింపబడతాడు. పాలితులు కూడా ధర్మమార్గావలంబకులై వుండాలి.

సేద్యవృత్తిని కొనియాడినట్లుగా వళ్లువర్ మరి ఏ యితర వృత్తిని కొండాడలేదు. కృషి చేయని వారిని కూడా కర్షకులే రక్షిస్తున్నారు కొబట్టి విశ్వశ్రేయమును సాధించే వారిలో కర్షకులు ముఖ్యులని వళ్లువర్ పేర్కొన్నాడు. పొలము పేరలుక గల పడతి వంటిదట! అటువంటి పడతిని సంతోషపరచుటకుగాను, పొలముగల కర్షకుడు సదా పొలము పనులలో నిమగ్నుడైవుండాలి. అప్పుడుగాని ఆ పొలము పడతికి సంతోషం కలగదట. కృషి చేయకుండా తన పేదరికమునుతలుచుకుంటూ విలపించునట్టి నిర్భాగ్యుని చూచి పొలము నవ్వుతుంది.

పిమ్మట కామమును వివరిస్తూ తిరువళ్ళువర్, 'మద్యమును సేవించిన తరువాతగాని మత్తుకలుగదు. అయితే కామము మాత్రము చూపులవల్లనే కలుగుతుంది.' అని పేర్కొన్నాడు. తొలిసారిగా ప్రేయసీ ప్రియులు ఒకరినొకరు కలుసుకొన్నప్పుడు వారిలో మధురాతి మధురమైన భావాలు కలుగుతాయి. ఇద్దరూ గాఢంగా ప్రేమించుకుంటారు. కాని విధివశాత్తు వియోగ మేర్పడేసరికి వారు భగ్నమనోరథులవుతారు. కొందరు తమ్ముచూసి పరిహసిస్తున్నారేమో అని యిద్దరూ కూడ చెప్పనలవికాని బాధ చెందుతారు.

"ఇన్బం, కడల్ మఱ్ఱు కామం,
అఃదడుం గాల్
న్బం అదనిఱ్ పెరెదు—"

ప్రేమ సంతోషసాగరం వంటిది. కాని వియోగమేర్పడిన తర్వాత కలిగే దుఃఖం ఆ సముద్రం కంటెను చాలా పెద్దది—అని తిరువళ్ళువర్ ఒక కురళ్‌లో చక్కగా పేర్కొన్నాడు.

తిరుక్కురళ్ ఆసాంతమూ చదివిన పిమ్మట పాఠకుడికి ఈ ఒక్క విషయం ప్రధానంగా స్ఫురిస్తుంది. పాలకులూ, పాలితులూ—అందరూ ధార్మికులై వుండాలి. అధర్మమార్గంలో సంచరించినా సంతోషమూ, లాభమూ కలిగినప్పటికీ, అధర్మమార్గం అనుసరణీయం కాదు. శాశ్వతసౌఖ్యాన్ని ప్రసాదించే ధర్మమార్గమును అవలంబించడం మానవుని కర్తవ్యమై వుండాలి. మానవుని కష్టాలకు కారణభూతములు కామ, క్రోధ, మోహాదులు. కావున ఈ మూడింటిని కూడా మానవుడు త్యజించవలసి వున్నది.

"కామం, వెకుళి, మయక్క మివై మూన్ఱి
నామం కెడక్కె

అని తిరువళ్ళువర్ పెక్కువిషయాలను స్పష్టం చేశారు. ఈ విధంగా లౌకిక జగత్తుకు సంబంధించిన విషయాలన్నీ కూడా ఈ నీతి ప్రధానగ్రంథంలో ఉదాహరించబడినవి. మనుస్మృతి, భగవద్గీత, అర్థశాస్త్రము, మహాభారతము—మున్నగు సంస్కృత రచనలందలి భావములు కొన్ని తిరుక్కురళ్‌లో కన్పిస్తున్నవని శ్రీ వి. ఆర్. రామచంద్ర దీక్షితులుగారు పేర్కొన్నప్పటికీ, తిరుక్కురళ్ స్వతంత్ర రచన అని చెప్పవచ్చు.

"అల్పాక్షరముల ననల్పార్థ రచన
కల్పించుటయ కాద కవి వృషభంబు."

అని మహాకవి పాల్కురికి సోమనాథుడు చెప్పినట్లుగా అల్పాక్షరములతో అనల్పార్థ రచన చేయడం మహాకవులకే వీలవుతుంది. కొండంత భావాన్ని రెండడుగుల పద్యంలో కుదించిన ప్రతిభాశాలి తిరువళ్ళువనాయనార్.

పృథ్వీగీతము

శ్రీ ఉత్పల సత్యనారాయణాచార్య

నిన్నటిరోజునే మరల నేడును చూపెడి యీ ప్రభాతభా
స్వన్నవ దేవదూత ప్రతివత్సర దివ్య రథాధిరోహణ
క్లిన్నత గాఁడి పాఱిన ధరిత్రి కనంబడు దొక్క విప్లవ
చ్ఛిన్నము నొక్క ఘర్షణ మసృక్పరివేష్టిత చిహ్నమేనియున్

ఇమ్మహి శాంతిగీత మిదియే - సతమీ సువిశాల విశ్వరం
గమ్మున దుఃఖదైన్య మరణమ్ములు గల్గెడు నా అమంగళాం
శ మ్మిల శాశ్వతమ్ము - చరమమ్మును కాదొక బుద్బుదంబదృ
శ్యమ్మయి పోయినన్ గొఱతయయ్యెడి దేమి మహాపయోధికిన్.





కలగూరగంప

పంచదార

సర్వసాధారణంగా, మన దేశంలో మధ్యతరగతి వారంతా ఆహారపానీయాలలో పంచదారను ఉపయోగిస్తున్నారు. నిత్యావసరమైన పప్పు, బియ్యం, కూరలు, పాలు మొదలైన ఆహారపదార్థాల వలె పంచదార ఒక అవసరమైన ఆహారపదార్థం అనే విషయం అందరూ అంగీకరిస్తారు. అసలు నిజం చెప్పాలంటే, నాగరికతకు నిదర్శనంగా నేటికీ నిలచి ఉన్న కాఫీపానీయం, పంచదార లేనినాడు ఎందుకూ పనికిరాదు. పల్లెలలోను, పట్నాలలోను, పాటకజనమూ, పట్నవాసులూ—అంతా పంచదారను ఒక సామాన్య తినుబడి పదార్థంగా ఉపయోగిస్తున్నారనుట నిర్వివాదాంశమే—

పంచదారలోని ప్రత్యేకత ఏట్టిది? అది మన శరీర ఆరోగ్యానికి మంచిదా లేక చెడ్డదా అనే విషయం అటు విజ్ఞానశాస్త్రజ్ఞులనీ, ఇటు వైద్యశిఖామణులనీ చిరకాలం కలవరింపచేసింది. దానిగూర్చి ఎన్నో పరిశోధనలు జరిగాయి; అనేక నూతన విషయాలు సిద్ధాంతీకరింపబడ్డాయి. పంచదార మంచి చెడ్డలను యిదమిద్ధమని, నేటికీ, ఎవరూ నిర్ధారణగా నిశ్చయించలేకపోతున్నారు. కొంతమంది విజ్ఞానుల అంచనా ప్రకారము పంచదార మానవ దేహారోగ్యం పాడుచేస్తుంది. కొంతమంది, పంచదార శరీరపోషక పదార్థమని నిర్ణయించారు. ఆయా సిద్ధాంతాలకు నిదర్శనంగా, విజ్ఞానులు ప్రయోగాలనుచేసి విషయాలను ప్రత్యక్షంగా నిరూపించగలిగారు.

పంచదారను గూర్చి విజ్ఞానలోకంలో రెండు భిన్నమైన అభిప్రాయాలు ఉన్నాయి. పంచదార దేహపుష్టిని కలిగించే ఒక ఆహారపదార్థం అని కొందరు నిర్ణయించారు. మరికొందరు పంచదార, మన పంటి వ్యాధులను కలిగిస్తుందనీ, ఆకలిని మందగింపచేస్తుందనీ, నిర్ధారణ చేశారు. అంతేకాకుండా, శరీరపోషణకు పనికివచ్చే తదితర ఆహారపదార్థాల జీవశక్తిని, పంచదార నశింపచేస్తుందని కూడా నిర్ణయింపబడింది.

సుప్రసిద్ధ వైద్యశిరోమణి అయిన డా. రాబర్ హాకెట్, పంచదారను శరీరపుష్టిని కలిగించే ఒక మధుర పదార్థమని ప్రశంసించాడు. అతడు చేసిన ప్రయోగాల ఫలితంగా పంచదార, మానవ దేహారోగ్యానికి ఎంతమాత్రము హానికరము కాదనీ, అది అవసరమైన తినుబడి పదార్థమనీ, శరీరపుష్టిని కలిగించే శక్తిగలదనీ, అది నిజంగా మానవజాతికి అంతటికీ వరప్రసాదమనీ, తేలింది. సరియైన సమతులిత ఆహారం తినేటప్పుడు పంచదార విశేషంగా భుజించినట్లయితే శరీరమునకు మంచిది అనే విషయం కూడా డా. హాకెట్ కనిపెట్టాడు.

దీనికి సంపూర్ణంగా వ్యతిరేకంగా ఉన్న అభిప్రాయం - పంచదార శరీర ఆరోగ్యమునకు హాని కలిగిస్తుందనే వాదం. పంచదార కనిపెట్టబడకపోయి ఉండినట్లయితే, మానవజాతి ఇంకా ఆరోగ్యంగా ఉండేది అనే విచిత్ర విషయాన్ని డా. మెక్కే వెల్లడిచేశాడు.

అన్నిటికన్నా విచిత్రమైన అభిప్రాయాన్ని డా. డేనియల్ ట్విగ్గీ వెల్లడిచేశాడు. అతనిదృష్టిలో పంచదార ఒక విషపదార్థం—విషభక్షణ శరీరానికి ఎంత హానికరమో పంచదార కూడా అంతే హానికరమని ఈ విజ్ఞానిశేఖరుడు కనిపెట్టాడు. మానవ సంఘక్షేమం, దేశశ్రేయం, దృష్టిలో పెట్టుకొనే ప్రతీ ప్రభుత్వమూ పంచదారను ఒక విషపదార్థంగా నిర్ణయించి, దానిని శాసనపూర్వకంగా నిషేధించితీరాలి అనే తీవ్రమైన అభిప్రాయాన్ని డా. ట్విగ్గీ వెల్లడిచేశాడు. ఈ అభిప్రాయంలో అతిశయోక్తి ఉన్నదా? పంచదార విషపదార్థమే అయితే ప్రపంచంలో ఎంతమంది ఉపయోగిస్తున్నారో, వారి ఆరోగ్యం నశించిపోతూందా? ఈ విషయం అజ్ఞానులనీ విజ్ఞానులనీ సమానంగా కలవరపరిచిందేమో!

ఏమైనప్పటికీ, నేడు మనమంతా పంచదారను తదితర ఆహారపదార్థాలవలె పరిగణించి వాడుతున్నాము. పంచదార వాడకములేని మధ్యతరగతి కుటుంబాలు బహుశా మన దేశంలో ఉండిఉండవు. దేశీయమైన, అంతర్జాతీయమైన, ప్రధానమైన భారీ పరిశ్రమలలో పంచదార ఒకటి. వ్యక్తిగతంగా,

సాంఘికంగా, ఆర్థికంగా, పంచదార, నేటి ప్రపంచంలోని పెక్కు దేశాలలో ఒక పరిశ్రమగా రూపొంది నాగరికతకు, నవీనతకు లక్షణంగా నిలచి ఉంది.

కాఫీ, టీ, పాలు, రొట్టె, పాయసం మొదలైన పదార్థాలలో పంచదార విరివిగా ఉపయోగింపబడుతూంది. వివాహాలలో, విందులలో, దైనందినంగా మనము తినే ఆహారపదార్థాలలో పంచదార విశేషంగా వినియోగింపబడుతూంది. దినదినమూ, మన దేశంలో పంచదార వాడకము వృద్ధిఅవుతూంది.

పంచదారనుగూర్చి వెల్లడి అయిన అభిప్రాయాలను గమనించినట్లయితే, ఈ మధురపదార్థం, మన జీవితాలకు ఒక విషపదార్థమనే విషయాన్ని అంగీకరించవలసి ఉంటుంది.

రెండవ ప్రపంచయుద్ధం ముగిసిన పిదప డా. మెక్కే, పంచదారనుగూర్చి కొన్ని యేండ్లు పరిశ్రమచేసి, పరిశోధనలు చేసి, అనేక విషయాలను వెల్లడిచేశాడు. మనము పంచదారను వాడుటలో చాల ప్రమాదమున్నదని ఈతని ప్రయోగాలు నిరూపించాయి. రాసాయినికంగా, స్వతస్సిద్ధంగా, పంచదార, ప్రమాదకరమైన పదార్థంకాదు. పంచదారను వాడినవెంటనే శరీరారోగ్యం చెడిపోదు. కాని కాలక్రమంలో, పంచదార, మన శరీరారోగ్యమును నాశనంచేస్తుంది. కొంతకాలమైన తర్వాత, ఇది పంటివ్యాధులను కలిగిస్తుంది—మనము తినే ఆహారములోని జీవశక్తినీ, పుష్టినీ, నాశనంచేసి, బలహీనత కలిగించి, క్రమంగా శరీరముయొక్క ఆరోగ్యమును పాడుచేస్తుంది. అయితే యీ ప్రమాదము అందరి విషయంలో ఒకేమాదిరిగా సంభవించదు. మనయొక్క దేహదారుఢ్యం బట్టి దీని ఫలితం కనిపిస్తుంది. కొందరు విశేషంగా పంచదారను వాడినా, ఆరోగ్యము చెడిపోదు. కొద్దిగా పంచదారను వాడినా, కొందరి ఆరోగ్యం పాడయిపోతుంది. పంట్లవ్యాధులు లేనివారు పంచదారను అధికంగా వాడినా ఏమీ ప్రమాదముండదు ఈ విషయాలను డా. మెక్కే ప్రయోగపూర్వకంగా, నిరూపించాడు.

శరీరపోషణకు, శరీరపుష్టికి, ప్రోటీన్స్ కొవ్వు పదార్థములు, కార్బోహైడ్రేట్లు, కాల్షియం విటమినులు, మొదలైన వాటితోపాటు పంచదార కూడా ఒక జీవితావసరమైన ప్రధానాహార పదార్థంగా కొందరు విజ్ఞానులు పరిగణిస్తున్నారు. శరీరారోగ్యమును రక్షించుటకు పై పదార్థములు సరియైన పాళ్ళలో మనము భుజింపవలెను. మన శరీరానికి చైతన్యమిచ్చి, పెంపొందించి, నష్టపడిన జీవపదార్థ సముదాయాన్ని పునరుద్ధరించడానికి సుమారు నలుబది రకాల తినుబ పదార్థములను మనము వాడుతుంటాము. అందులో అతిప్రధానమైన జీవరక్షణమును ప్రసాదించె పదార్థములు ఏడున్నాయి. అవి పాలు, పాలనుండి తయారగు పదార్థాలు, వెన్న, మాంసము, చేపలు, గ్రుడ్లు, పప్పు లేక రొట్టె పదార్థములు మొదలైనవి.

పై పదార్థాలతో నిండిన సమతులిత ఆహారముతో సరితూగగల పంచదారను వాడినప్పుడు శరీర ఆరోగ్యమునకు హాని కలుగదు. పుష్టికరమైన సమతులిత ఆహారము లేనినాడు మనము తిను పంచదార శరీర ఆరోగ్యాన్ని పోగొడుతుందని విజ్ఞానులు కనిపెట్టారు. సామాన్యంగా, మానవ శరీరానికి ఆవశ్యకమైన ఉష్ణంలో (ఇది క్యాలరీలలో ఉంటుంది) సుమారు పదియవభాగం పంచదార సరఫరాచేస్తుంది. పుష్టికరమైన మిశ్రమఆహారం తినినప్పుడు పంచదార శరీరానికి ఆరోగ్యం కలిగిస్తుంది.

సమతులిత ఆహారము లేని శరీరంలో పంచదార నష్టం కలిగిస్తుంది. దీనికి ప్రోటీన్స్ అనబడే వాటిని పారద్రోలు శక్తి ఉంది. ప్రోటీన్సు శరీరముయొక్క పెరుగుదలకు, నష్టపడిన జీవకణముల పోషణకు హాయపడుతాయి. పంచదార ప్రోటీన్సు జీవశక్తిని నాశనంచేసినపుడు మానవుని ఆరోగ్యం క్రమంగా పాడవుతుంది. పంచదార, ఇటువంటి పరిస్థితులలో, క్రమంగా శరీరాన్ని కుష్కింపచేసి, అనతికాలంలోనే ఆరోగ్యాన్ని పూర్తిగా పాడుచేస్తుంది. సమతులితమైన, పుష్టికరమైన, మిశ్రమాహారంతో స్వీకరింపబడిన పంచదార శరీరానికి పుష్టిని ప్రసాదిస్తుంది.

డాక్టరు కొగిల్, పంచదార శరీరానికి ప్రమాదం కలిగిస్తున్నదని నిరూపించాడు. ఆకలిని మందగింపచేసే గుణం పంచదారకు గలదనీ, జీర్ణకోశము యొక్క కార్యక్రమానికి పంచదార హాని కలిగించి, క్రమంగా, మానవుని ఆరోగ్యం వాడుచేస్తుందనీ, ఈ విజ్ఞాని వెల్లడిచేశాడు.

అమెరికా దేశంలో, పంచదార, బాలుర జీర్ణకోశాన్ని పాడుచేస్తున్నదను కారణంచేత వైద్య సంఘాలు కొన్ని, పంచదారను పూర్తిగా నిషేధించాయి. బాలురు అజ్ఞానంచేత, మధురంగా

ఉంటే, పంచదారతో తయారైన పదార్థాలను ని సంగా ఉపయోగించి, ఆరోగ్యాన్ని పాడుచేసు కుంటున్నారని అనే భయంగానే ఈ నిషేధం ఇ గురించి తెలిపింది.

పంచదార, పంటిసంబంధమైన వ్యాధులను ఎలా కలిగిస్తున్నదో గమనించినచో పంచదార పూర్తిగా ప్రమాదకరమైన ఆహారపదార్థమని అందరూ అంగీకరిస్తారు. సర్వసామాన్యమైన పంటివ్యాధులన్నిటికీ, పంచదార మూలకారణమని నిస్సందేహంగా చెప్పవచ్చును. ఏ దేశంలో చూచినా, లక్షలాది ప్రజలు ఏదోవిధమైన పంటివ్యాధులకు లోనై బాధపడు తున్నారు. వైద్యులూ, విజ్ఞానశాస్త్రవేత్తలూ, పంచదార మాత్రమే, పంటివ్యాధులకు ప్రధానకారణమని కని పెట్టారు. సుప్రసిద్ధ పంటివైద్యుడు డా. ప్రీమాన్, విశేషంగా పంచదార వినియోగించడమే, నేటి మన పంటి జబ్బులకు కారణమని ప్రత్యేకంగా నిరూపించాడు. పంచదారతో తయారైన పదార్థాలను భుజించినప్పుడు, మన నోటిలోని లాలాజల గ్రంథులతో పంచదార కరిగి, ఒక విధమైన సూక్ష్మజీవుల ప్రక్రియ (*Bacteria*) ప్రారంభమై, ఒక ప్రమాదకరమైన ఆమ్లము (*Acid*) ఉత్పన్నమవుతుంది. ఈ ఆమ్లమే మన నోటిలోని ఎనామిల్‌ను, తదితరమైన, సున్నితమైన, దంత భాగాలను నశింపచేసి అనేకవిధములైన పంటివ్యాధులను కలిగిస్తుంది. దీనినిబట్టి, పంచదారను పూర్తిగా నిషేధించినవారికి ఏవిధమైన పంటివ్యాధులు కలుగవని తేలుతుంది. కొద్దికొద్దిగా పంచదార వాడినా, పంటివ్యాధులు రావని వైద్యులు కనిపెట్టారు. ఇందుకు దృష్టాంతంగా చైనాదేశంలో పంటి వ్యాధులు తక్కువ—అతిమాత్రపు వ్యాధులుకూడా తక్కువే—దీనికి కారణం, అచట ప్రజలు, పంచదారను బహు కొద్దిగా వాడటమే అని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. చైనాతరువాత, పంచదారను తక్కువగా ఉపయోగించే దేశాలు జపాన్, ఇటలీలు. పంటివ్యాధులతో బాధపడేవారు పంచదారను ఎంతమాత్రం ఉపయోగించరాదని మనకు తెలుస్తూంది. ఒకప్పుడు పంచదారతో తయారైన పదార్థాలను భుజించినప్పటికీ, వెంటనే, కుంచెతో దంతాలను, శుభ్రమైన జలముతో, కడిగివేస్తే, దంతములవద్ద సూక్ష్మజీవుల ప్రక్రియను నిరోధించవచ్చును.

డాక్టరు హాకెట్, పంచదార, శరీర పోషణకు, పెరుగుదలకు అత్యవసరమని వాదిస్తున్నాడు. అతని దృష్టిలో, పంచదార ఒక విచిత్రమైన రసాయనిక పదార్థం. ఇది, మందులు, పిండుసుండు సామగ్రి, రంగులు, రబ్బరు మొదలైనవి తయారుచేయుటలో విశేషంగా ఉపకరిస్తూంది. ప్రాటీన్సుకు బదులుగా పంచదారను వినియోగించేవిధానం గురించి విజ్ఞానులు పరిశోధనలు సాగిస్తున్నారు.

సమతులితమైన, మిశ్రమమైన, ఆహారంతో ఎంత పంచదారను వాడినా శరీరానికి హాని కలుగదని హాకెట్ నిరూపించాడు. అయితే అందరికీ, సమతులితాహారం లభించుటలేదు. దీనినిబట్టి పంచదార వాడకము, చాలామందికి హానినే కలిగిస్తున్నదనుటలో సంశయములేదు.

పంచదార ఒక ఆహార పదార్థం - ఇది రుచికి చాలా మధురంగా ఉంటుంది. ఇది శరీరానికి, చైతన్యమూ, శక్తి కలిగిస్తుంది. ఆహార పదార్థాలలో అతి త్వరగా జీర్ణకోశంలో ప్రక్రియ సాగించేది పంచదార ఒక్కటే. ఇది 5 నిముషాలలో 22 సార్లు రసాయనిక మార్పులకు లోనై, అభిరుచి రక్తంగా మారుతుంది.

పంచదార ఆటగాండ్రకు, మేలు కలిగిస్తుంది. అలసిపోయినప్పుడు జవసత్వాలను ప్రసాదించే శక్తి దీనికి విశేషంగా ఉన్నది. పంచదార శక్తినిమాత్రమే ప్రసాదించగలదు. దీనిలో విటమినులుకాని, ఇతర శరీరపోషణ పదార్థాలు కాని లేవు.

కాబట్టి పంచదారను, జాగ్రత్తగా ఉపయోగించాలి. జాగ్రతలేనట్లయితే మన శరీరానికి తప్పకుండా హాని కలుగుతుంది. దీనిని గూర్చి సామాన్య ప్రజలకు విపులంగా బోధపరిచినట్లయితే, దేశం ఆరోగ్యసంపద బాగుపడుతుంది. ప్రమాదకరమైన మందుల విక్రయంపట్ల ప్రజలూ, ప్రభుత్వమూ బాధ్యతతో ప్రవర్తించినట్లే, పంచదారవాడకములో కూడా బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తే, మానవుల సామాన్య ఆరోగ్యసంపద తప్పకుండా పెంపొందుతుంది.

—శ్రీ వసంతరావు రామకృష్ణరావు.

వాల్మీకి : రామరాజ్యము

త్రేతాయుగ మహా పురుషుండై లోకైకవీరుండై యవతరించిన శ్రీరాముడేనాడు రాజ్యము చేసినాడో నాటినుండియు నీమాట యఖిల భారతి వర్షీయులనోట

వచ్చుచున్నదిగాని నేడు పుట్టినది కాదు, వాల్మీకి రామాయణము వెలయించిన పిదప బుట్టినది కాదు. ఆ యాద్యకవి నాటికే రామేతిహాస మార్యజాతి కస్థిగతమై యున్నది. అదే, ఆ మహర్షివాక్కున బడి గ్రంథ రూపము దాల్చినది. భక్తులకు తరణోపాయమును సంస్కృత భాషకు మూలాధారమునైన యదే జీవత్కావ్యరూపమున నిత్యమై నిఖిలజగ మావరించి యున్నది. అది యటులుండ, వీతరాగుడును లోకానుగ్రహకాంక్షియునైన గాంధిమహాత్ముడే నాడు ఖండమున మరల రామరాజ్యము స్థాపింపవలెనని సంకల్పించెనో నాటినుండియు మరియు నీ మాట హిందూదేశమందలి నాబాలగోపాలము వాడుకలోనికి వచ్చినది. ఆ సత్యసంకల్పుని కోరిక నెఱవేఱి హైందవులకు స్వరాజ్యము వచ్చినది. కాని అది రామరాజ్యము కాకుండగానే, ఆ మహాత్ముడు పరమాత్మైక్యమందెను. అయినా, అతడభిలషించిన రామరాజ్యము లోకప్రసిద్ధమైన రామరాజ్యముకంటె భిన్నము కాదనుకొని దాని స్వరూపస్వభావముల నొకింత స్మరింతము.

ఆ కాలమున ప్రకృతిరంజకమైన యుత్తమ క్షత్రివంశములోని జ్యేష్ఠపురుషుడు క్రమముగా సింహాసన మధిష్ఠించుట యాచారమైనా, అతడు యథోక్త రాజలక్షణములు కలవాడై ప్రజాసమ్మతిని గాంచియే మూర్ధాభిషిక్తుడగుచుండెడివాడని రామాయణ భారతాదులు వక్కాణించుచున్నవి. దానం జేసి యానాడీనాటి యెన్నికలు లేకపోయినా, ప్రజల యేకవాక్యమునకు గుఱియగువాడే రాజగుచుండెడి వాడని విశ్వసింపవలసినదే.

శ్రీరాముని యువరాజు గావింపగోరిన దశరథుడు సకల సామంత పౌర జానపదులను పిలిపించి పరిషత్తు గావించి విన్నవించిన విన్నపములో నొకింత1:—

"నా పూర్వులైన యిక్ష్వాకు వంశరాజులు సుభిక్షముగా సుప్రసన్నముగా పరిపాలించుచు వచ్చిన రాజ్యమును వారి మార్గముననే యనుసరించి యేలుచువచ్చుచున్నానని మీ కెల్లరకు విదితము. వార్ధకమున జీర్ణించిన నా శరీరము విశ్రాంతి నభిలషించుచున్నది. నా పెద్దకొడుకు రాముడు సకల రాజధర్మము లెఱిగిన సుశీలుడు. అతనికి మర్పింప మీ రనుమతించి నాకు విశ్రాంతి కలిగింతురు గాక."

పై విజ్ఞప్తి నాలకించిన పరిషత్తువారి మాటలు కొన్ని :—2

"శ్రీరాముడు సకలసద్గుణసంపన్నుడు. అతనిని యువరాజు గావించుట మా కభిమతము. విద్యావంతుడు, సర్వధర్మములు తెలిసిన సత్యసంధుడు, ప్రజల మేలు కోరువాడు, సర్వసమబుద్ధివ్యసనదూరుడు, శూరుడు, ధీరోదాత్తుడు, ప్రజాపాలన తత్త్వజ్ఞుడైన శ్రీరాము నభిషేకింపుము."

పై వాక్యములనుబట్టి యానాడు ప్రజల కెటువంటి వర్తనుడై ప్రభువు ప్రభుత్వము నెఱపుచుండెడివాడో, ఎట్టి ప్రభుని విభుత్వమును ప్రజలు కోరుచుండెడివారో, ఆదరించుచుండెడివారో తెల్లమగుచున్నదికదా! ఈ సందర్భమునందొక్క మాట— ఈకాలమున బరిపాలకులైన రాజనువారు లేరు గావున నయ్యా రాష్ట్రములందెన్నుకొనబడుచున్న ప్రతి ప్రధానమంత్రియు ముఖ్యపాలకుడని భావించి, ఆయా ప్రభుత్వమునకును పాలనీయ ప్రజలకును, వలసిన ధర్మములు పరిశీలించుట సముచితము— వేదముల తరువాత వెలసిన నూతనచ్ఛందోఽవతారమైన రామాయణమున నెడనెడ సందర్భోచితముగా పాల్యపాలక ధర్మములు కనవచ్చుచునేయుండును గాని, అయోధ్యాకాండలోని కచ్చిత్సర్గ యనబడెడి నూఱవసర్గ వాటికి నిధి యనవచ్చును. చిత్రకూటాశ్రమమందున్న తన్ను జూడవచ్చిన భరతుని రాముడడిగిన యంతలి ప్రశ్నలలో కొన్ని :—అందు మంత్రినియోజనమును గూర్చి—(రుచికొక్క శ్లోకముతో)

"కచ్చిదాత్మ సమాశ్శూరా
శ్శ్రుతవన్తో జితేన్ద్రియాః,
కులీనా శ్చేఙ్గితజ్ఞాశ్చ
కృతాస్తే తాత! మన్త్రిణః ॥"

నీతో సమానులు శూరులు చక్కగా జదువుకొన్నవారు పరేంగితజ్ఞానము కలవారు సత్కులమున జన్మించినవారు నగు పురుషశ్రేష్ఠులు మంత్రులుగా నియోగింపబడినారుకదా! మూర్ఖులు వెయ్యిమందిని కాదు, పదివేలమందిని చేరదీసినా లాభము లేదు. మేధావియు దక్షుడు పండితుడు విచక్షణుడునైన యమాత్యుడొక్కడు చాలును. అతడు రాజునకు రాష్ట్రమునకు గూడా మహోపకారము చేయగలడు. ఈ విషయ మెఱిగి మంత్రులను నిర్ణయించుచున్నావు కదా!

1. 2-రామా. అయో. 2. సర.

ఈ విధముగా రాజ్యతంత్ర ప్రవర్తకులను యుద్ధతంత్ర నిపుణులను ప్రజాక్షేమంకర కార్యనిర్వాహకులను ఉత్తమ మన్యసూచన రాజపురుషులను భృత్యులను నిర్ణయించువిషయమున నడిగిన ప్రశ్నములన్నియు సర్వకాల సర్వావస్థలయందును రాజునకు లేక ప్రభుత్వమునకును ప్రజలకును హితోపదేశకములై మనోహరములగు నవి యనుట నిజము.

“తక్కువవ్యయముతో ప్రజల కిష్టమగు ప్రయోజనము లభించు కార్యములు తలపెట్టి వెంటనే చేయించుచున్నావా?”

“సత్యవాది, ప్రతిభాశాలి, విద్యావంతుడు, దానపరుడునగు పండితుని మంత్రిగా నియమించుకొన్నావా? కృషిగోరక్షణ జీవుల నాదరించుచున్నావా?”

రాష్ట్రములోని మంచి చెడ్డలు కష్టసుఖములు ప్రజలెట్లుండుటను వార్త నడపుట యావశ్యకము. అది యున్నదున్నట్లును జరిగినది జరిగినట్లును నడచుచున్నదా?

అపాత్రులకై ధనము వ్యర్థము కాకున్నది కదా! నిర్దోషులను శిక్షించుటగాని దుష్టులను విడుచుటగాని లేదుగదా! ధర్మార్థకామములు పరస్పర విరుద్ధములు గాక ప్రజలలో యథోక్తముగా నడచునట్లు పరిశీలించుచున్నావా? నాస్తిక్య మనృతము ప్రమాదము మొదలగు పదునాల్గు దోషములు లేకుండ ప్రభుత్వము చేయుచున్నావుగదా! ఇత్యాదులన్నో! ఇట్టి ప్రభుధర్మములతోడి ప్రభుత్వముకంటె రామరాజ్యమను వేరుగా నుండునా? ఇంక శ్రీరాముడు రాజ్యము చేయుచున్నప్పటి దేశస్థితి యొకింత:—

రాముడు రాజ్యముచేయు కాలమున దొంగతనములు బందిపోట్లు అకాలమరణములు బాల్యవైధవ్యములు ప్రాణాంతకములైన రోగములు లేవట. ఈ మాటలు నేటి నాగరికుల కత్యుక్తులుగా దోచవచ్చును గాని, యది సరికాదు. సర్వవర్ణములవారును స్వధర్మము తప్పక తమతమ వృత్తు లాచరించుకొనుచు నిత్యసంతుష్టులై పరహింసా పరాయణులుగాక పరస్పర కలహములు లేక సుఖజీవనము చేయుచుండునటు ప్రభుత్వము వేయికన్నులతో దాముచుండెగా దేశీయుల కకాలమరణాదు లేల సంభవించును? ఎప్పుడో త్రేతాయుగములోనే కాదు, తన నాడు గాంధి ధర్మపరిపాలనమును ప్రజల సుఖజీవనమును యుద్ధోక్తముగా నుండుట రాజిగిరియే వాల్మీకి [illegible] వర్ణించె ననుకొన్నచో విప్రతిపత్తి కలుగకుండదా!

ఇంతకును ధర్మపరిపాలనమున ప్రజలు కీడుకంటె మేలే యెక్కువగాందుచు సుఖింతురన్న పై బహూక్తిని విమర్శింప నేల? ఆమాట త్రికాలములయందు సత్యమే.

లోకారాధనమే ప్రజారంజకమగు ప్రభుత్వము విధి. దానియెడ భయభక్తులతోను నీతి ధర్మనిష్ఠతోను ప్రవర్తించుటయే ప్రజల విధి. అట్లు పాల్యపాలక ధర్మములు పరస్పరానుకూలములై యథోక్తముగా నడచెనేని యది ధర్మరాజ్యమగును. అదే రామ రాజ్యము. వాల్మీకి గ్రంథాంతమునందు చెప్పిన యీ క్రిందిమాటలు కూడా ధర్మనిరతినే యుపదేశించుచున్నవి.

“బ్రాహ్మణాః క్షత్రియా వైశ్యాశ్శూద్రా లోభ
వివర్జితాః,
స్వకర్మసు ప్రవర్తంతే తుష్టాః స్వైరేవ కర్మభిః,
ఆసన్ ప్రజా ధర్మరతా రామే శాసతి నానృతాః
సర్వే లక్షణసంపన్నా స్సర్వే ధర్మపరాయణాః.”

శ్రీ చల్లాది సూర్యనారాయణశాస్త్రి

గ్రంథ విమర్శనము

గురుజాడ రచనలు: వ్యాసచంద్రిక.

రచన: మహాకవి గురుజాడ. సంకలనము. అవసరాల సూర్యారావు. ప్రకాశకులు: విశాలాంధ్ర ప్రచురణాలయం. విజయవాడ. వెల: మూడు రూపాయిన్నర.

విశాలాంధ్ర ప్రచురణాలయంవారు గురుజాడ అప్పారాయ కవి రచనలన్నీ సంపూర్ణంగా వెలువరించాలని సంకల్పించారనీ, ఆ సంకల్ప ఫలితంగా ఈ తొలి సంపుటం వెలువరిస్తున్నాగనీ సంకలన కర్తలు–శ్రీ అవసరాల సూర్యారావుగా రీ గ్రంథపీఠికలో తెలియజేస్తున్నారు. దీనిలో ఇంతకు పూర్వంనించీ అప్రకటితంగా ఉండిపోయిన అప్పారాయక అమూల్య రచనలుకూడా కొన్ని చేరిఉన్నాయి.

కావ్యాలలో శృంగారం, విశ్వవిద్యాలయాలు సంస్కృత మాతృభాషలు, మద్రాసు కాంగ్రెసు మహాసభ, ఆధునిక వచనరచన మొదలైన విషయాలెన్నింటినో గూర్చి గురుజాడకవి ఆయా వ్యాసాలలో చర్చించారు. ఈ వ్యాసాలలో అంతటా, వస్తుతత్త్వం సూటిగా సూక్ష్మంగా అవగాహన చేసుకుని విశదపరిచే మేధానైశిత్యము, ప్రత్యర్థులను సైతం కవ్వించి నవ్వించే సుకుమారహాస్యము అడుగడుగునా హృదయాలలో మిరుమిట్లు గొలుపుతూ మెరిసిపోతూంటాయి.

వ్యాసచంద్రిక చదివినవారికి అప్పారాయకవి ఆధునికయుగం సృజించిన మహారచయిత మాత్రమే కాదనీ, ఆయా భాషలలోను, విషయాలలో అపార పాండిత్యం కూడా కల వ్యక్తి అనీ మొట్టమొదటగా స్ఫురిస్తుంది. ఈవ్యాసాలలో ఏదిమొదలుపెట్టినా చివరిదాకా చదవనిదే విడిచిపెట్టడం కష్టము.

దీనిలో అప్పారాయకవి ఆంగ్లంలో వ్రాసిన వ్యాసాలు కొన్ని తెలుగులోకి అనువదించారు. ఈ అనువాదాల్లో అప్పారావు వచనరచన అనుకరించే ప్రయత్నం కొంతవరకే ఫలించింది.

బాగా ప్రసిద్ధికెక్కిన కన్యాశుల్కంలోని హాస్యోక్తులవంటివి ఈ వ్యాసాల్లో చాలాచోట్ల కనిపిస్తున్నాయి.

"ప్రాచీన కవుల గ్రాంథికభాషలో రాయడమన్నది గరిడీ విద్య. భగవంతుడు కాళ్ళు ఇచ్చినందుకు సుఖంగా నడవక గెడలెక్కుదురు; యేమి చెయ్యను?"

–గ్రామ్యశబ్ద విచారము.

ఈ వ్యాసాలలో మద్రాసు కాంగ్రెసు మహాసభ అనే వ్యాసం ఆనాటి కాంగ్రెసు 'ప్రదర్శనాన్ని గురించి' చేసిన విచిత్రమైన వ్యంగ్య రచన. దీనిలో ఈ క్రింది వాక్యం పరిశీలింపదగ్గది—

"చరిత్రను నిర్మించడమనే ప్రయత్నం కాంగ్రెసు యెన్నడైనా చేసిందీ అంటే అది ఒకే ఒకసారి. సూరత్‌లో శ్రీ బాలగంగాధర తిలక్ చర్చిబు గాలిలో యెగిరేటట్టు చేసినప్పుడు."

సాంతంపూచి ఈ వ్యాసం చదువుతూంటే అప్పారావు వ్రాసిన కథ ఏదో చదువుకుపోతూన్నట్టుంటుంది.


ఇది 'హిందూ'లో ప్రకటించిన ఆంగ్లవ్యాసానికి అనువాదం. ఈ అనువాదంలో అక్కడక్కడ పట్టి అనువాదాల్లా వినిపించే వాక్యవిన్యాసాలు, పదాలు కనిపిస్తున్నాయి. 'అలిసిపోయిన చిన్నపిల్లాడిలా చూస్తూ కూచుంటాను.' అనే వాక్యంలో అలిసిపోయిన అనే విశేషణం కొంచెం కృతకంగా వినిపిస్తున్నది.

ఇల్లాంటివి అక్కడక్కడ సకృత్తుగా కనిపిస్తున్నాయి.

ఇంతేకాక ఇలాంటి పుస్తకంలో దొర్లిన చిన్న చిన్న అచ్చు తప్పులుకూడా కొంత మనఃక్లేశం కలిగిస్తున్నాయి.


అయితే ఇవన్నీ ద్వితీయ ముద్రణంలో సులభంగా సరిదిద్దుకోడానికి వీలయిన దోసగులు.

విశాలాంధ్ర ప్రచురణాలయంవారు ఈ వ్యాస సంపుటి ప్రకటించి ఆంధ్రసాహిత్యాని కొక అమూల్యాలంకారం చేకూర్చారు. క్రమంగా వీరు అప్పారాయకవి రచనలన్నీ సంపుటాలుగా ప్రకటించగలరనీ, ఆవిధంగా అజ్ఞాతంగా ఉండిపోయిన అప్పారాయకవి వాఙ్మయం తెలుగువారి కందించగలరనీ ఆశిస్తున్నాను.



Printed & published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, Madras. Editor: S. Sambhu Prasad.





వాహినీ చిత్రము

పెద్దమనుషులు

రచన:
డి.వి.నరసరాజు



నిర్మాత-దర్శకుడు:
కే.వి. రెడ్డి B.Sc. (HONS)

మనిషికి ప్రాణంకంటె గూడ నీతిప్రధానం!
యీపరమసత్య నిరూపణే యీ చిత్రానికి
ప్రధాన లక్ష్యం!